ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha
Published from Srikakulam ,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
15-3-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 44 పేజీలు: 16 వెల: 6.50

## బీహార్‌లో 11 లోక్‌సభ స్థానాలకు మజ్లిస్ పోటీ!
5లో

## 18 ఒటిటిలపై కేంద్రం నిషేధం




## యేడాదిలో పెరిగిన భారతీయుల సగటు ఆయుష్షు
### ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి సూచి నివేదిక

**న్యూఢిల్లీ, మార్చి 14:** 2022లో భారతీయుల సగటు ఆయుర్దాయం ప్రస్తుతం 67.7 సంవత్సరాలని, ఇది అంతకుముందు యేడాది సగటు ఆయుర్దాయం 62.7 సంవత్సరాలని ఐక్యరాజ్య సమితి మానవ అభివృద్ధి సూచిక (హెచ్‌డిఐ) పేర్కొంది. అలాగే 12 నెలల కాలంలో దేశంలో స్థూల జాతీయ ఆదాయం 6.3 శాతం వృద్ధి చెంది 6,951 డాలర్లకు పెరిగిందని ఆ నివేదికలో పేర్కొన్నారు. అలాగే పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య కూడా హెచ్‌డిఐ అంచనా వేసిన దానికంటే 12.6 శాతానికి పెరిగిందని ఆ నివేదికలో పేర్కొన్నారు. మొత్తంమీద.. మానవ అభివృద్ధి సూచిక 2022లో 0.644గా స్కోరు నమోదైంది. 2023-24లో 'బ్రేకింగ్ ది గ్రిడ్‌లాక్: రీఇమేజినింగ్ కోఆపరేషన్ ఇన్ పోలరైజ్డ్ వరల్డ్' నివేదిక ప్రకారం ఐక్యరాజ్య సమితిలోని 193 దేశాల్లో భారత్ 134 ర్యాంక్‌గా నిలిచింది. తద్వారా మధ్యస్థ మానవ అభివృద్ధి కేటగిరిలో పైవిధంగా స్థానాలు దక్కించుకుంది. దేశ మానవ అభివృద్ధి సూచిక 2022లో అంతకుముందు సంవత్సరంకన్నా గణనీయంగా పెరుగుదల కనిపించింది. ఇది అంతకుముంద సంవత్సరాల్లో నిలకడగా ఉండింది. 1990లో భారదేశ మానవ అభివృద్ధి సూచిక 0.434గా ఉండగా మూడు దశాబ్దాల తర్వాత 2022 సంవత్సరం నాటికి సానుకూల మార్పు చెంది 48.4 శాతంగా నమోదు చేసింది. మానవ అభివృద్ధికి సంబంధించి ప్రాధనంగా మూడు కోణాలు.. సుదీర్ఘ, ఆరోగ్యకర జీవన విధానం, విద్యకు గల సానుకూల అవకాశాలు, మెరుగైన జీవన ప్రమాణాలపై హెచ్‌డిఐ సగటు విజయాల అంచనాలను సూచిస్తుంది.

గత కొన్నేళ్లుగా మానవ అభివృద్ధిలో భారతదేశం అద్భుతమైన ప్రగతిని సాధించింది. 1990 నుంచి జీవించే ఆయుర్దాయం జననాలరేటు 9.1గా నమోదైంది. అలాగే పాఠశాలకు వెళ్లే బాలల సంఖ్య కూడా 4.6 సంవత్సరాలకు పెరిగిందని ఐక్యరాజ్య సమితి దేశ అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన ప్రతినిధి కైట్లిన్ వియెసెన్ తెలిపారు. అలాగే దేశ స్థూల జాతీయ ఆదాయం కూడా దాదాపు 287 శాతానికి పెరిగిందన్నారు.

### 34 మందితో టిడిపి
# రెండో జాబితా



## 27 మంది పురుషులు, ఏడుగురు మహిళలకు స్థానం
### అభ్యర్థుల ఎంపికలో ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యం: చంద్రబాబు

**అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసే అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థుల రెండో జాబితాను గురువారం పార్టీ విడుదలచేసింది..మొత్తం 34 మంది అభ్యర్థులు ఈ జాబితాలో ఉన్నారు. ఇందులో 27 మంది పురుషులు, ఏడుగురు మహిళలకు స్థానం కల్పించారు. పిహెచ్‌డి చేసిన ఒకరికి చోటు కేటాయించారు..అంతేకాకుండా 11 మంది పీజీ చేసినవారు, 9మంది గ్రాడ్యుయేట్లు ఉండగా, ఇంటర్ పూర్తిచేసిన 8 మంది, టెన్త్‌పూర్తి చేసిన అయిదుగురు ఉన్నారు.

**అభ్యర్థుల ఎంపికలో ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత: చంద్రబాబు**

ఈసందర్భంగా టిడిపి అధినేత చంద్రబాబు గురువారం ట్వీట్ చేశారు.. టిడిపి అభ్యర్థుల మొదటి జాబితాను ఇప్పటికే ప్రజలముందు ఉంచటం జరిగిందని, తాజాగా మరో 34 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను మీముందుకు తెచ్చామని తెలిపారు.. అభ్యర్థుల ఎంపికలోఎప్పటి లాగే, ఈ జాబితాలోకూడా ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇచ్చామని >>2

# ప్రజాశక్తితో ఎదుర్కొంటా

### గుంపులుగా వచ్చేవారికి ఇదే నా సమాధానం
### ఒక్క హామీని నెరవేర్చని చంద్రబాబును ప్రజలు నమ్మరు
### అర్హులైన పేదలకు ఇంటిస్థలాలు
### బనగానపల్లెలో 'ఇబిసి నేస్తం' పంపిణీ చేసిన సిఎం జగన్



గురువారం బనగానపల్లెలో ఇబిసి నేస్తం మెగా చెక్కును లబ్దిదారులకు అందిస్తున్న సిఎం జగన్

**బనగానపల్లె,మార్చి14,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని హైస్కూల్ గ్రౌండ్ ఆవరణంలో మూడవ విడత వైఎస్సార్ ఇబిసి నేస్తం మరియు రూ.22కోట్లతో నూతనంగా నిర్మించిన బనగానపల్లె వంద పడకల ఏరియా ఆసుపత్రి భవనాన్ని ముఖ్యమ ంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు.ముందుగా బేతంచెర్ల రహదారిలోని ఆటోనగర్ వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకున్న సిఎం నేరుగా రోడ్డు మార్గం ద్వారా హైస్కూల్ గ్రౌండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన బహిరంగ సభ స్థలానికి చేరుకున్నారు.అక్కడ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళుల ర్పించి జ్యోతిప్రజ్వలన నిర్వహించారు.ముందుగా వైఎస్సార్ ఇబిసి నేస్తం ద్వారా లబ్దిపొందిన మహిళ ప్రసంగించిన అనంతరం ముఖ్యమ ంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రరాష్ట్ర ప్రజలను, బనగానపల్లె నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. త్వరలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్ పార్టీని ఎదుర్కోవడానికి తెలుగుదేశం పార్టీ,జనసేన, బిజెపితోపాటు మరికొన్ని పార్టీలు కలిసి గుంపులు గుంపులుగా వస్తున్నాయని వాటన్నింటిని ఎదుర్కోవడానికి నాకు ప్రజాశక్తి ఉందని చెప్పారు. ప్రజాశక్తి ముందు ఎన్ని పార్టీలు,ఎంత మంది గుంపులుగా వచ్చినా కూడా తట్టుకోలేరని చెప్పారు. 2014 ఎన్నికల్లో టిడిపి, బిజెపి, జనసేనలు కలిసి ఎన్నో మోసపూరిత హామీలు ప్రజలకు చెప్పడం జరిగిందన్నారు.వాటిలో ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చిన పాపానపోలేదని చెప్పారు. 2014లో ప్రజలను మోసగించిన దగాకోరు చంద్రబాబు మళ్లీ మోసం చేయడానికి మీ వద్దకు వస్తున్నాడని వారి చెప్పే మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దని చెప్పారు. బనగానపల్లె నియోజకవర్గానికి కాటసాని రామిరెడ్డిని వచ్చే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపిస్తేనే తాను ముఖ్యమంత్రి అవుతానని చెప్పారు. బనగానపల్లె నియోజకవర్గ ప్రజలు ఎలాంటి పొరపాటు చేయకుండా వైఎస్సార్సీని గెలిపించాలని కోరారు.రాష్ట్ర వా ్యప్తంగా అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇస్తుంటే బనగానపల్లె పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు బిసి జనార్దన్‌రెడ్డి 3200 మంది అర్హులైన లబ్దిదారులకు ఇంటి స్థలాలు ఇవ్వకుండా అడ్డుపడ్డ సంగతి నిజం కాదా అని చెప్పారు.దేవుడి దయవల్ల ప్రజల ఆశీస్సులతో కోర్టు తీర్పు రెండు మూడు రోజుల్లో వెలువడుతుందని ఖచ్చితంగా ఇంటి స్థలాలు ఇచ్చి తీరుతామని చెప్పారు.అలాగే అవుకు రిజర్వాయర్ నుండి పసుపల గ్రామానికి జలజీవన్ మిషన్ పథకం ద్వారా మంచినీటి పథకాన్ని అందించాలని అందుకు రూ.100కోట్ల నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అడగడం జరిగిందని ఖచ్చితంగా నిధులు మంజూరుచేసి ఆ గ్రామాలకు తాగునీరు అందించడం జరుగుతుందని చెప్పారు. వైఎస్సార్ ఈబీసీ నేస్తం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 45-60 సంవత్సరాలలోపు ఉన్న రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమతో పాటు ఇతర ఒబిసి సామాజిక వర్గాలకు >>2

# పిఠాపురం నుంచే అసెంబ్లీకి పవన్



### ● ఎంపిగా పోటీచేసే ఆలోచనలేదు ● బిజెపితో పొత్తువల్ల జనసేన త్యాగాలు చేసింది.. ● గత ఎన్నికల్లో గాజువాక, భీమవరంలో ఓటమి ముందే తెలుసు ● జనసేన ఆవిర్భావ దినోత్సవంలో పవన్

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్త:** అసెంబ్లీకి పిఠాపురం నుంచి పోటీ చేస్తానని జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.పార్లమెంటుకు పోటీ చేయాలనే ఒత్తిడి తనపై ఉందన్నారు.ఎంఎల్ఎగానే పోటీ చేయాలన్నదే తన అభిమతం అన్నారు.ఎంపీగా పోటీ చేసే ఆలోచన ఇప్పటికైతే లేదన్నారు, ఎంపీకి పోటీ చేయడం తప్పని సరైతే త్వరలోనే ప్రకటిస్తాను. గురువారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పవన్ మాట్లాడుతూ మధ్య తరగతి వ్యక్తికి కోపం వచ్చి రాజకీయం చేస్తే ఎలా ఉంటుందని అనే భావనే తనతో జనసేన పార్టీని పెట్టించిందన్నారు.అధికారాన్ని దుర్వినియోగం చేసే వ్యక్తుల వల్ల తనలోని ఆలోచనలు మరింత బలపడ్డాయన్నారు. పొత్తుల వ్యవహారంలో మధ్యవర్తిత్వం వహిస్తే ఏమవుతుందో ఇప్పుడు అర్థమైందన్నారు. బిజెపితో పొత్తుల సర్దుబాటు కారణంగా జనసేన కొంత నష్టపోయిందన్నారు. పెద్దమనస్సు చేసుకుంటే చిన్నపోవాల్సి వచ్చిందన్నారు. ప్రభుత్వాన్ని గద్దెదించాలనే ఆలోచన,లక్ష్యం ముందు బలవంతంగానే ఈ త్యాగం చేయాల్సి వచ్చిందన్నారు, తన అన్న నాగబాబుకోసం టిక్కెట్టు త్యాగం చేయాల్సివచ్చిందన్నారు. 2019లో 30సీట్లకే పోటీ చేయాలనుకున్నా,ఒత్తిడి వలన అన్ని స్దానాలకు పోటీ చేసామన్నారు.కొన్ని పార్టీలకోసం అప్పుడు బలమైన సీట్లు వదులుకున్నామన్నారు. గత ఎన్నికల్లో భీమవరంలో ప్రచారం ముగిపిన తరువాత, గాజువాకలో ముందే గెలవనని తాను గ్రహించానన్నారు, అప్పుడు తనను >>2


గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముకు నివేదిక సమర్పిస్తున్న మాజీ రాష్ట్రపతి కోవింద్

# 'జమిలి' జటిలమే!

### రాజ్యాంగంలోని ఐదు ఆర్టికల్స్‌కు సవరణ అవసరం
### ఉమ్మడి ఓటర్ల జాబితా కూడా ఉండాలి
### రాష్ట్రపతికి సమర్పించిన నివేదికలో కోవింద్ కమిటీ

**న్యూఢిల్లీ, మార్చి 14:** 'ఒకే దేశం..ఒకే ఎన్నికలు' పేరిట దేశంలో అన్ని రకాల ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలనే ప్రతిపాదనపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ అధ్యయనం జరిపింది. ఈ నివేదికను గురువారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సమర్పించింది. గురువారం ఉదయం కోవింద్ సహా కమిటీ సభ్యులు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లారు. జమిలి ఎన్నికలపై 18,629 పేజీల నివేదికను ప్రథమ పౌరురాలికి అందచేశారు. దాదాపు 191 రోజుల పాటు ఈ అంశంపై కమిటీ అధ్యయనం జరిపింది. పలురంగాల నిపుణులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. ప్రజల నుంచి కూడా >>2


గురువారం పిఠాపురం టిడిపి కార్యాలయం వద్ద పార్టీ జెండాలను, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను తగలబెడుతున్న దృశ్యం

### పిఠాపురం టిడిపిలో
# అసంతృప్తి సెగలు
### పవన్ ప్రకటనతో పెల్లుబికిన ఆగ్రహం
### టిడిపి జెండాలు, క్యాలెండర్లు దగ్ధం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, పిఠాపురం, మార్చి 14, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మళ్లీ మోసం చేసి పిఠాపురం టిడిపి నాయకుడు, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ శాసన >>2

### విశాఖ స్టీల్‌ను కొనుగోలు చేసే
# ఆలోచన ఉందా?
### రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్త:** విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఏపి హైకోర్టులో గురువారం విచారణ జరిగింది.ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టు ధర్మాసనం పలు కీలక ప్రశ్నలు వేసింది. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ప్రతిపాదన ఏ దశలో ఉంది?, >>2



15-3pg2exHMNWJQE.qxd:p15-3pg2exHMNWJQE.qxd 1/1/02 7:43 AM Page 1





గురువారం బనగానపల్లె ఐబిసి నేస్తం సభకు హాజరైన అశేష జనసందోహం

# ప్రజాశక్తితో ఎదుర్కొంటా

>> చెందిన 4,19,583 మంది అక్కాచెల్లెమ్మలకు రూ.629.37కోట్లు బటన్‌నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయడం తనకు ఆనందంగా ఉందన్నారు.ఏటా రూ.15వేల చొప్పున అదే అక్కాచెల్లెమ్మలకు మూడు సంవత్సరాల్లో మొత్తం రూ.45వేలు ఆర్థిక సహాయం చేస్తూ వారు సొంత వ్యాపారాలు చేసుకుని వారి కాళ్ల మీద వారు నిలబడేటట్లుగా తోడ్పాటును వైఎస్సార్ ప్రభుత్వం అందిస్తుందన్నారు.మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి పేదవాడి భవిష్యత్తు పైకి యుద్ధం చేయడానికి వస్తున్నరన్నారు.చంద్రబాబు పేరు చెబితే అక్కాచెల్లెమ్మలకు చేసిన వంచన గుర్తువస్తుందన్నారు.పొదుపు సంఘాల మహిళలకు చంద్రబాబు చేసినదగా గుర్తు వస్తుందని, చంద్రబాబు పేరు చెబితే ఒక మంచిపని,ఒక మంచి పథకం కూడా గుర్తుకు రాదన్నారు.దత్తపుత్రుడి పేరు చెబితే అక్కాచెల్లెమ్మలకు వివాహ వ్యవస్థను భ్రష్టు పట్టించే మోసగాడు గుర్తుకు వస్తాడన్నారు. ఐదేళ్లకొకసారి కార్లను మార్చినట్లు భార్యలను మార్చే మ్యారేజ్‌స్టార్ గుర్తుకు వస్తాడన్నారు.ఒకరికి విశ్వసనీయత మరొకరికి విలువలులేవని ఇలాంటి వీరు మూడు పార్టీలు కూటమిగా మీ బిడ్డ మీదకు యుద్ధానికి వస్తున్నారని కాదుకాదు మీ బిడ్డ మీదకు పేదవాడి భవిష్యత్తు మీదకు యుద్ధంగా వస్తున్నరన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, రాష్ట్ర నీటిపారుదలశాఖ సలహాదారు గంగుల ప్రభాకర్‌రెడ్డి,శ్రీశైలం ఎమ్మెల్యే శిల్ప చక్రపాణిరెడ్డి,నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి,ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు,ఎస్పీ రఘువీర్‌రెడ్డి,డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి,వైఎస్సార్సీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండం శేషిరెడ్డి,ఎమ్మెల్సీ ఇసాక్ బాషా,రాష్ట్ర ఇరిగేషన్‌శాఖ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కర్ర గిరిజా, రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పి.పి.నాగిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ ప్రభుత్వ సలహాదారులు అబిబుల్లా, వైఎస్సార్సీ నాయకులు చల్లా విఘ్నేశ్వరరెడ్డి,చల్లా భాస్కర్‌రెడ్డి,కర్ర హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్సీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి,వైఎస్సార్సీ నియోజకవర్గ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి,అవుకు మండల వైఎస్సార్సీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఎర్రబోతుల ఉదయ్‌భాస్కర్‌రెడ్డి, బనగానపల్లె మండల అధ్యక్షురాలు మానసవీణ,బనగానపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పిఠాపురం నుంచే అసెంబ్లీకి పవన్

>> పిఠాపురం నుంచి పోటీ చేయమన్నారు.నేనే వినలేదు,ఇప్పుడు చేస్తున్నానన్నారు.తమ పార్టీలో సీట్లు రాని పలువురు ప్రెస్‌మీట్లు పెట్టి తనను తిడుతున్నారన్నారు. తప్పదు భరించాలన్నారు. అయితే పార్టీపై విమర్శలు చేస్తే సహించనన్నారు. నేను పెద్దతరగతి నుంచి వచ్చానన్నారు.ఆ బాధలు నాకు తెలుసునన్నారు. నేను ఎదైనా నిక్కచ్చిగా మాట్లాడాతాను.మరో సారి చెబుతున్నాను. నేను రాజకీయంగాను, సైద్ధాం తికంగా మాత్రమే ఎన్నికల్లో నా ప్రత్యర్థులపై పోరాటంచేస్తున్నాను. వారితో తనకు వ్యక్తిగత విభేదాలు లేవన్నారు. నేను డిగ్రీకూడా చదవలే దన్నారు. చిరంజీవిగారికి అంగరక్షకుడిగా కాలం గడిపేయాలన్నారు. నాకు కష్టాలు లేవు, నేనే కష్టాలు కొని తెచ్చుకున్నానన్నారు. చిరంజీవి పార్టీ పెడితే మీ కుటుంబంపై దాడులు చేస్తామని 2006లో నాకు చెప్పారు.వాళ్లంతా పదవుల్లో ఉన్నారని పేర్కొన్నారు.నేను ఏంచేసినా అన్ని ఆలోచించి చేస్తానన్నారు.ఆశయం కోసం వచ్చిన తాను ఒడిపోతే శూన్యం అన్పించిందన్నారు, నేను అధికారం కోసం కాదు, మార్పు కోసం వచ్చానన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మీద, ఆయన పార్టీ మీద తనకు వ్యక్తిగత ద్వేషం లేదన్నారు. వారి విధానాలు మాత్రమే తనకు నచ్చవన్నారు. నన్ను కొట్టే ప్రతి దెబ్బను వాడుకుని తాను ఎదుగుతానన్నారు. వైకాంగ్రెస్ పార్టీ రోడ్లు వేయకపోతే నా కారు మాత్రమే కాదు అందరి కార్లు పనిచేయవన్నారు.నా అభిమానులు ఎక్కువ మంది వైకాంగ్రెస్‌కు ఓటు వేసారన్న విషయం గుర్తుచేసారు.ఓటమి, ఒర్మితో తమ పార్టీ గత దశాబ్ద కాలం నుంచి భయం,జంకు లేకుండా ముందుకు సాగుతుందని జనసేన పార్టీ వ్యవస్థ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. కచ్చితంగా ఒక రోజు తాము అధికారంలోకి వస్తామన్నారు. కులాల ప్రస్తావన తనకు ఇష్టంలేదన్నారు.కులవృత్తులపై ఆధారపడ్డ వ్యవస్థలు,ఆశ్రిత కులాలకు అండగా ఉండాలన్నారు. మత్స్యకారులకు ఇబ్బందికి ప్రభుత్వం చట్టాలు చేసిందన్నారు.

జగన్‌రెడ్డి ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పి తీరుతామని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై జనసేన గట్టి ఉద్యమం చేస్తుందన్నారు.వివిధ సంక్షేమ పథకాల పేరుతో ప్రభుత్వం ప్రజలను మోసగించిందన్నారు.రైతులకు తమ పార్టీ అండగా నిలబడుతుందన్నారు.ప్రభుత్వ విధానాల కారణంగా కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. పేద రైతులకు,కౌలు రైతులు తమ పార్టీ అండగా ఉందన్నారు.కులాల పేరుతో రాజకీయాలు చేసి జగన్ ప్రభుత్వం ఏమీ సాధించలేదన్నారు. కమ్మ,కాపు,దళితల అనేది తనకు లేదన్నారు.మనిషి రుణాలను తీర్చే దిశలో తమ పార్టీ ప్రయత్నం చేస్తున్నామన్నారు.ఎస్సీ,ఎస్టీ ఉప ప్రణాళిక, బిసి ఉపకులాలకు ఉద్దేశించిన ఆర్థిక ప్రణాళికలు నిధులు దారి మళ్లుతున్నాయన్నారు. ఐక్యత లేనందు వలనే కాపులు, బిసిలు ఐక్యం లేనందునరిజర్వేషన్లు వస్తాయన్నారు. ఒక కులం పెత్తనం ఆంధ్రప్రదేశ్‌లో ఆగిపోవాలన్నారు. అన్ని కులాలకు ప్రాధాన్యత రావాలంటే జనసేన అధికారంలోకి రావాలన్నారు. రాజ్యాంగపరంగా రిజర్వేషనులు కల్పించాలని అందరు అడుగుతున్నారన్నారు.తల్లిద ండ్రులు గంజి అన్నం తింటూ బిడ్డలు చదివించుకుంటున్న పిల్లలకు ప్రభుత్వం సాయం చేయాలన్నారు.అగ్రకుల పేదలకు న్యాయం చేయాలన్నారు,ఈ ఎన్నికల్లో జనసేన మంచి విజయాన్ని సాధిస్తుందన్నారు. కచ్చితంగా బిజెపి.జనసేన, టిడిపి కూటమి అధికారంలోకి వస్తుందన్నారు. పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 'జమిలి' జటిలమే!

>> సలహాలు, సూచనలు స్వీకరించింది. అనంతరం నివేదికను రూపొందించింది. లోక్‌సభ, శాసనసభ, స్థానిక సంస్థల ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించాలంటే రాజ్యాంగంలో కనీసం ఐదు ఆర్టికల్స్‌ను సవరించాలని కమిటీ తమ నివేదికలో సూచించినట్లు తెలుస్తోంది. మూడుస్థాయిల ఎన్నికలకు ఉమ్మడిగా ఓటర్ల జాబితా ఉండాలని అందులో పేర్కొన్నట్లు తెలిసింది. ఏకకాల ఎన్నికల నిర్వహణపై గత కొన్నేళ్లుగా బలంగా ప్రచారం చేస్తున్న మోడీ ప్రభుత్వం 2023 సెప్టెంబరులో దీనిపై కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ చైర్మన్‌గా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను నియమించింది. కేంద్రమంత్రి అమిత్ షా, లోక్‌సభలో విపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి, గులాం నబీ ఆజాద్, 15వ ఆర్థిక సంఘం మాజీ చైర్మన్ ఎన్‌కె సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వే, మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ సంజయ్ కొఠారీలను కమిటీలో సభ్యులుగా చేర్చింది. ప్రత్యేక ఆహ్వానితుడిగా కేంద్రమంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్, కమిటీ సెక్రెటరీగా కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి నితిన్ చంద్రలకు బాధ్యతలు అప్పగించింది. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక' అంశంపై లా కమిషన్ కూడా తమ నివేదికను దాదాపు సిద్ధం చేసినట్లు తెలిపింది. జమిలి ఎన్నికల కోసం రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఒక అధ్యాయాన్ని చేర్చాలని లా కమిషన్ సూచించే అవకాశం ఉందని తెలిసింది. 2029 నాటికి ఏకకాల ఎన్నికల నిర్వహణ వీలయ్యేలా చేసేందుకు అవసరమైన మార్గసూచీని లా కమిషన్ ప్రభుత్వానికి అందచేయవచ్చని తెలుస్తోంది. అసెంబ్లీపార్లమెంటు ఎన్నికలు జరిగిన వందరోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా నిర్వహించాలని సూచించింది. అన్ని ఎన్నికలకు ఒకే ఓటర్ల జాబితా ఉండాలని సూచించింది. అలాగే వోటర్ ఐడి కార్డుల్లో కూడా ఎలాంటిమార్పులు లేకుండా అన్ని ఎన్నికలకు ఒకేఓటరుకార్డు ఉండాలనిసూచించింది. రాష్ట్రశాసనసభ, లోక్‌సభ రాజ్యసభ ఎన్నికలకు భారత ఎన్నికల సంఘం బాధ్యత వహిస్తుందని, స్థానిక సంస్థలు మున్సిపాలిటీలు, జిల్లాపంచాయత్ ఎన్నికలకను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్వహిస్తుందని తెలిపారు.



గురువారం చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన కర్నూలు ఎంపి సంజీవ్‌కుమార్ తదితరులు

# టిడిపిలో చేరిన కర్నూలు ఎంపి సంజీవ్‌కుమార్

## పసుపుకండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన చంద్రబాబు

**అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** కర్నూలు ఎంపి సంజీవ్‌కుమార్ టిడిపిలో చేరారు. టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో గురువారం ఆయన పార్టీలో చేరారు. పసుపు కండువా కప్పి సంజీవ్‌కుమార్‌ను చంద్రబాబు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.. సంజీవ్ కుమార్‌తోపాటు పద్మశాలీయ కార్పొరేషన్ డైరెక్టర్ ప్యాలకుర్తి రమేష్, వెంకాయపల్లె ఆయన చైర్మన్ బేతం కృష్ణుడు, వాల్మీకి సంఘం నాయకులు ముండ్ల శేఖర్, తలారి కృష్ణ, ఎన్జీవో మాజీనాయకులు కుబేర స్వామి, నరసింహులు, శాంతకుమారి తదితరులు టిడిపిలో చేరారు.

## అసంతృప్తి సెగలు

>> సభ్యుడు, పిఠాపురం నియోజకవర్గ ఇంచార్జ్ వర్మకు అన్యాయం చేశారని టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు నిరసన చేపట్టారు. గత 20 సంవత్సరాల నుండి పార్టీకి అండ దండలు అందిస్తూ ముందుకు నడిపిస్తున్న మాజీ శాసన సభ్యుడు ఎస్‌విఎస్ఎన్ వర్మను కాదని పొత్తులో భాగంగా జనసేన అధినాయకుడు పవన్‌కల్యాణ్‌కు పిఠాపురం టికెట్ కేటాయించడంపై టిడిపి నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు అభిమానులు టిడిపి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ పార్టీ జెండాలను, బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను, క్యాలెండర్‌లను నిప్పు పెట్టి తగలబెట్టారు. గురువారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ అధినాయకుడు పవన్‌కళ్యాణ్ పిఠాపురంనుండి పోటీ తనేనని స్వయంగా ప్రకటించడంతో ఒక్కసారిగా టిడిపి శ్రేణుల్లో ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకుని పార్టీ జెండాలను సైతం తగలబెట్టేందుకు సిద్ధపడి అలజడి సృష్టించారు. ఎంతో కష్టపడి పార్టీ కోసం పనిచేసిన నాయకులను కాదని పొత్తులోభాగంగా పవన్‌కు కేటాయించడంపై పిఠాపురం టిడిపివర్గాలలో అసంతృప్తి సెగలు రేపాయి.

## ఆలోచన ఉందా?

>> పరిశ్రమకు చెందిన భూములను విక్రయించారా? విక్రయిస్తే ఎన్ని ఎకరాలు విక్రయించారు? వివరాలు సమర్పించాలని ఉక్కు పరిశ్రమ సిఎండిని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. స్టీల్ ప్లాంట్‌ను కొనుగోలు చేసే యోచన రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా? అని అటర్నీ జనరల్‌ను హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. భూములు విక్రయ దస్త్రాలు కోర్టు ముందుంచాలని పిటిషనర్ కెఎ పాల్‌కు సూచిస్తూ తదుపరి విచారణ ఈ నెల 22కి వాయిదా వేసింది.విశాఖ ప్రైవేటీకరణ ప్రతిపాదనను అడ్డుకోవాలని,ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్లాంట్‌ను కొనుగోలు చేస్తానని ప్రకటించిందని వివరించారు. ఈ కేసులో తదుపరి విచారణను హైకోర్టు ఈ నెల22కి వాయిదా వేసింది.

## నాయుడుపేటలో భూప్రకంపనలు

### భయంతో ఇళ్లలో నుంచి పరుగులుతీసిన ప్రజలు

**నాయుడుపేట టౌన్, మార్చి 14 ప్రభాతవార్త:** నాయుడుపేట-దొరవారిసత్రం మండలంలో గురువారం రాత్రి ఒక్కసారిగా భూమి కంపి ంచింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఏమిజరుగుతుందో అర్థంకాక ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రశాంతంగా ఇంటిలో ఉండగా సుమారు 8-45 నిమిషాల సమయంలో 5సెకన్లు భూప్రకంపనలు వచ్చాయి. ఇంటిలో పైనున్న వస్తువులు కిందపడడంతో ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని వీధుల్లోకి పరుగులు తీశారు. గ్రామాల్లో ఇళ్ళస్లాబులు పెచ్చులూడిపడటంతో ప్రజలు భయాందోళన చెందారు.



జడ్జిలుగా జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనర్సింహ చక్రవర్తి,జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావు చేత ప్రమాణ స్వీకారం చేయిస్తున్న చీఫ్ జస్టిస్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్

# హైకోర్టు కొత్త జడ్జిల ప్రమాణం

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్త:** ఎపి హైకోర్టు అడిషనల్ జడ్జిలుగా ఉన్న జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనర్సింహ చక్రవర్తి,జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావుల కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ శాశ్వత న్యాయమూర్తులుగా నియమించింది.గురువారం హైకోర్టులో వారి చేత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌లు ప్రమాణం చేయించారు.జస్టిస్ బొప్పన వరాహ లక్ష్మీనర్సింహ చక్రవర్తి,జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావులు రాజ్యాంగబద్ధ లిఖిత న్యాయచట్టాలను అనుసరించి విధులను నిర్వహిస్తామని వెల్లడించారు.న్యాయవ్యవస్థకు ఆదర్శనీయంగాఈ కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయమూర్తులు ,అడ్వోకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్, ఏపీ హైకోర్టు బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఘంటా రామారావదు,ఎపీ హైకోర్టు అడ్వకేట్స్ అసోషియేషన్ అధ్యక్షులు జానకి రామిరెడ్డి, రిజిస్ట్రార్లు ,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ,బార్ అసోషియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## రెండో జాబితా

>> వెల్లడించారు.. టిడిపి అభ్యర్థులందరినీ ఆశీర్వదించి గెలిపించాలని రాష్ట్ర ప్రజలను కోరుతున్నానని చంద్రబాబు ట్వీట్ చేశారు. ఇదిలా ఉండగా, రానున్న ఎన్నికల్లో టిడిపి-జనసేన -బిజెపి పొత్తు విదితమే.. అయితే ఈ మూడు పార్టీల కూటమికి సంబంధించి సీట్ల సర్దుబాటు తర్వాత టిడిపి 144 అసెంబ్లీ స్థానాల్లో పోటీచేయబోతోంది. తొలి విడతగా 94 మందితో కూడన జాబితా ప్రకటించిన సంగతి తెలిసిందే.ఇపుడు టిడిపి రెండో జాబితా విడుదల చేసింది.. ఇక మిగిలిన 16 స్థానాల్లో పార్టీ అభ్యర్థులను త్వరలో ప్రకటించనుంది.

**టిడిపి రెండో జాబితా ఇదే:**

| అసెంబ్లీ నియోజకవర్గం | అభ్యర్థి పేరు |
|---|---|
| 1. నరసన్నపేట | బొగ్గు రమణమూర్తి |
| 2. గాజువాక | పల్లా శ్రీనివాసరావు |
| 3. చోడవరం | కెఎస్ఎన్ఎస్ రాజు |
| 4. మాడుగుల | పైలా ప్రసాద్ |
| 5. ప్రత్తిపాడు (కాకినాడ పార్లమెంట్) | వరుపుల సత్యప్రభ |
| 6. రామచంద్రపురం | వాసంశెట్టి సుభాష్ |
| 7. రాజమండ్రి రూరల్ | గోరంట్ల బుచ్చయ్య చౌదరి |
| 8. రంపచోడవరం (ఎస్టీ) | మిర్యాల శిరీష |
| 9. కొవ్వూరు(ఎస్సీ) | ముప్పిడి వెంకటేశ్వరరావు |
| 10. దెందులూరు | చింతమనేని ప్రభాకర్ |
| 11. గోపాలపురం(ఎస్సీ) | మద్దిపాటి వెంకటరాజు |
| 12. పెదకూరపాడు(నరసరావుపేట పార్లమెంట్) | భాష్యం ప్రవీణ్ |
| 13. గుంటూరు పశ్చిమ | పిడుగురాళ్ల మాధవి |
| 14. గుంటూరు తూర్పు | మహమ్మద్ నశీర్ |
| 15. గురజాల | యరపతినేని శ్రీనివాసరావు |
| 16. కందుకూరు | ఇటూరి నాగేశ్వరరావు |
| 17. మార్కాపురం | కందుల నారాయణరెడ్డి |
| 18. గిద్దలూరు | అశోక్‌రెడ్డి |
| 19. ఆత్మకూరు | ఆనం రాంనారాయణరెడ్డి |
| 20. కొవ్వూరు | వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి |
| 21. వెంకటగిరి | కురగొండ్ల లక్ష్మీప్రియ |
| 22. కమలాపురం | పుత్తా చైతన్యరెడ్డి |
| 23. ప్రొద్దుటూరు | వరదరాజులరెడ్డి |
| 24. నందికొట్కూరు (ఎస్సీ) | గీత్తా జయసూర్య |
| 25. ఎమ్మిగనూరు | జయనాగేశ్వరరెడ్డి |
| 26. మంత్రాలయం | రాఘవేంద్రరెడ్డి |
| 27. పుట్టపర్తి | సింధూరారెడ్డి |
| 28. కదిరి | కందికుంట యశోదాదేవి |
| 29. మదనపల్లి | షాజహాన్ బాషా |
| 30. పుంగనూరు | చల్లా రామచంద్రారెడ్డి (బాబు) |
| 31. చంద్రగిరి | పులివర్తి వెంకట మణిప్రసాద్(నాని) |
| 32. శ్రీకాళహస్తి | బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి |
| 33. సత్యవేడు(ఎస్సీ) | కోనేటి ఆదిమూలం |
| 34. పూతలపట్టు(ఎస్సీ) | డాక్టర్ కలికిరి మురళీమోహన్ |

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:14/03/24

DAY - SINGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 131730
2nd Prize Rs.7000/- 88427
3rd Prize Rs.3500/-
01946 04530 23265 28625 61572
63114 65020 68738 70906 96737
4th Prize Rs.200/-
0862 3122 3330 3597 4046 4102 6312
6656 6891 9527
5th Prize Rs.100/-
0159 1785 2695 2792 4312 4971 5882
7401 8102 9883
6th Prize Rs.50/-
0286 1701 2844 4229 5390 7235 9340
0337 1757 2849 4251 5534 7303 9450
0401 1916 2856 4276 5660 7404 9575
0469 1966 3042 4399 5700 7614 9619
0669 1975 3098 4520 5809 7924 9657
0694 2001 3211 4693 5835 8029 9686
0815 2054 3218 4741 5856 8164 9732
0821 2065 3397 4844 5898 8209 9745
0951 2081 3520 4900 6004 8409 9932
1024 2117 3610 5057 6146 8457 9962
1124 2119 3714 5083 6480 8462
1130 2160 3745 5155 6523 8644
1235 2191 3857 5193 6694 8791
1336 2195 3981 5195 6870 9189
1647 2201 4117 5367 6953 9296

DAY - KUIL SERIES Dr No:230
1st Prize Rs.100000/- 938514
2nd Prize Rs.7000/- 36844
3rd Prize Rs.3500/-
13439 21372 30406 30599 39653
64531 69137 91783 94900 99137
4th Prize Rs.200/-
2204 3401 3444 4440 5033 5377 5382
5406 5808 8020
5th Prize Rs.100/-
1185 1692 2197 3783 5758 7029 7119
7194 7556 9030
6th Prize Rs.50/-
0043 1345 3012 5233 6625 7762 9274
0211 1358 3251 5258 6786 7821 9368
0269 1494 3528 5400 6813 8038 9442
0428 1501 3610 5428 6849 8160 9494
0471 1630 3718 5478 6916 8208 9568
0500 1685 4044 5653 6966 8440 9765
0673 1694 4058 5698 7125 8727 9819
0675 1790 4424 5773 7131 8738 9862
0704 1837 4512 5815 7202 8792 9924
0836 2224 4583 5890 7255 8896 9966
0893 2337 4628 5928 7291 8904
1029 2378 4651 5959 7305 8918
1110 2411 4695 6347 7521 9052
1136 2472 4720 6479 7715 9111
1312 2906 4869 6490 7728 9212

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:14/03/24

DAY - ROSA SERIES Dr No:230
1st Prize Rs.100000/- 831425
2nd Prize Rs.7000/- 36256
3rd Prize Rs.3500/-
00499 09249 22054 40303 45257
71887 88356 90961 96484 97247
4th Prize Rs.200/-
0503 1500 1609 1677 2044 5423 6441
6539 7014 8941
5th Prize Rs.100/-
3075 3346 3453 3641 4165 5207 6134
6829 8310 8340
6th Prize Rs.50/-
0168 1993 3492 4732 6088 7419 9415
0389 2015 3643 4897 6205 7628 9432
0459 2018 3684 5041 6468 7694 9495
0537 2086 3704 5086 6488 7848 9512
0720 2331 3744 5146 6596 7992 9687
0756 2513 3791 5188 6690 8066 9725
0974 2618 3887 5231 6700 8140 9727
1037 2681 4239 5462 6722 8170 9860
1344 2684 4390 5484 6944 8196 9863
1446 2817 4413 5549 6956 8216 9972
1467 2939 4450 5617 6989 8274
1479 2952 4529 5723 7172 8308
1685 3120 4639 5770 7340 8672
1837 3173 4661 5788 7348 8722
1863 3338 4719 5821 7375 8820

DAY - DEAR SERIES Dr No:230
1st Prize Rs.100000/- 354247
2nd Prize Rs.7000/- 76451
3rd Prize Rs.3500/-
07017 09032 24339 26541 41961
64066 69254 73356 75439 94398
4th Prize Rs.200/-
0041 0866 1662 2008 2241 3984 5495
6486 7057 7266
5th Prize Rs.100/-
0154 2751 3559 4099 4642 4806 5150
6103 9149 9195
6th Prize Rs.50/-
0018 1529 3464 5499 6646 8262 9395
0022 1685 3579 5747 6690 8311 9408
0075 1718 3617 5785 6832 8343 9485
0284 1725 3730 5868 6837 8372 9594
0411 1759 4030 5891 6958 8421 9660
0651 2101 4216 5983 7173 8442 9747
0852 2134 4238 5984 7283 8462 9830
0888 2179 4474 6146 7470 8546 9912
0914 2456 4527 6148 7542 8608 9939
1072 2598 4641 6356 7556 8626 9995
1179 2787 4771 6369 7628 8747
1290 3169 4775 6433 7645 8792
1341 3173 4897 6517 7867 8897
1492 3232 5020 6556 8004 8907
1524 3397 5391 6600 8121 9219

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:14/03/24

DAY - THANGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 519116
2nd Prize Rs.7000/- 34933
3rd Prize Rs.3500/-
22481 30864 46380 57428 58396
68639 72239 80698 94156 96902
4th Prize Rs.200/-
0818 1135 2986 6478 6588 7961 8246
9503 9565 9790
5th Prize Rs.100/-
1240 1711 2788 3120 6009 6069 6991
8278 8476 9737
6th Prize Rs.50/-
0066 1243 3419 4737 5866 7059 8915
0132 1518 3469 4768 6010 7087 8923
0189 1742 3502 4812 6026 7113 8927
0239 2031 3714 4952 6085 7129 8954
0331 2171 3861 4996 6086 7241 9171
0400 2534 4108 5158 6118 7336 9334
0423 2543 4110 5199 6190 7947 9635
0441 2552 4127 5212 6414 8011 9817
0449 2585 4208 5239 6476 8027 9920
0598 2689 4354 5261 6528 8207 9944
0790 2729 4355 5572 6692 8298
0987 2823 4404 5649 6781 8575
1068 2837 4457 5659 6872 8710
1098 2872 4558 5687 6906 8850
1111 3375 4720 5811 7012 8858

DAY - VAIRAM SERIES Dr No:89
1st Prize Rs.50000/- 449337
2nd Prize Rs.7000/- 61655
3rd Prize Rs.3500/-
00807 14867 14974 18228 25060
53125 53291 60839 70277 72625
4th Prize Rs.200/-
0166 0417 0632 1804 2547 5386 6738
7585 7620 9191
5th Prize Rs.100/-
0990 1151 2008 2023 2964 4600 6454
6929 9120 9865
6th Prize Rs.50/-
0126 1666 3414 4549 5842 6987 8536
0260 1731 3556 4585 5895 7147 8717
0672 1770 3594 4675 5954 7283 8997
0682 1777 3621 4772 6008 7286 9070
0751 1946 3724 4996 6093 7342 9329
0763 2097 3786 5006 6191 7356 9531
0949 2107 3944 5052 6229 7789 9709
1004 2133 4076 5320 6292 7792 9750
1121 2140 4077 5449 6360 7836 9879
1284 2194 4279 5480 6464 7932 9989
1366 2813 4332 5563 6564 7973
1415 2984 4409 5565 6578 7986
1458 3109 4446 5570 6749 8123
1459 3284 4452 5655 6803 8269
1623 3374 4471 5691 6869 8362

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:14/03/24

DAY - NALLANERAM SERIES Dr No:230
1st Prize Rs.50000/- 669176
2nd Prize Rs.7000/- 71473
3rd Prize Rs.3500/-
03944 04046 14463 16013 21623
27965 51938 62106 78518 85551
4th Prize Rs.200/-
0767 1471 2560 2699 8842 8995 9076
9095 9626 9819
5th Prize Rs.100/-
0769 1364 1677 2430 4044 4121 5305
5879 6511 8540
6th Prize Rs.50/-
0124 1605 3992 5296 6260 7431 8671
0208 1628 4019 5308 6287 7522 8727
0209 1732 4249 5334 6309 7569 8789
0389 2083 4292 5378 6434 7842 8946
0440 2169 4323 5416 6509 7953 9079
0601 2293 4620 5443 6594 8065 9098
0634 2571 4791 5536 6636 8093 9185
0642 2652 4821 5567 6653 8108 9194
0654 2675 4826 5619 6656 8215 9221
0755 2679 4839 5637 6760 8260 9396
0800 2715 4993 5718 6939 8291
1086 2811 5048 6091 7167 8390
1114 3273 5077 6186 7220 8392
1279 3290 5230 6210 7256 8506
1289 3501 5293 6235 7280 8654

DAY - MANI SERIES Dr No:89
1st Prize Rs.50000/- 795641
2nd Prize Rs.7000/- 12069
3rd Prize Rs.3500/-
13639 31777 32743 45626 50947
55845 57487 60741 70336 83088
4th Prize Rs.200/-
0485 3594 5313 6710 7134 7780 7974
8822 9721 9976
5th Prize Rs.100/-
1695 1767 3041 3129 3978 4583 4929
5016 5728 8035
6th Prize Rs.50/-
0052 1764 2937 4663 6302 7912 9202
0157 1855 3137 4921 6607 8015 9255
0239 1900 3346 5067 6842 8042 9303
0297 1915 3545 5128 6996 8137 9426
0491 1964 3567 5158 7001 8174 9478
0652 2044 3815 5346 7062 8182 9526
0676 2205 3923 5675 7138 8257 9542
0746 2276 3925 5783 7232 8272 9884
1035 2287 4001 5896 7341 8369 9895
1064 2452 4132 5949 7422 8395 9987
1286 2472 4393 5982 7423 8429
1291 2545 4422 6159 7517 8628
1374 2682 4474 6189 7636 8744
1418 2780 4598 6248 7836 8924
1537 2928 4651 6260 7876 9160

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:14/03/24

DAY - KUMARAN SERIES Dr No:230
1st Prize Rs.50000/- 232607
2nd Prize Rs.7000/- 53741
3rd Prize Rs.3500/-
18675 34929 40856 42626 66190
69826 72925 76418 77762 97926
4th Prize Rs.200/-
0622 0647 3769 3771 3948 4734 5377
7940 9557 9984
5th Prize Rs.100/-
0104 0713 1422 1647 3478 6546 6611
6887 8006 9053
6th Prize Rs.50/-
0067 1368 2659 4219 5461 7057 8635
0081 1468 2757 4301 5563 7103 8718
0088 1509 2822 4421 5940 7173 8819
0135 1680 2879 4498 6048 7179 9100
0142 1720 3063 4578 6151 7210 9230
0193 1726 3127 4586 6423 7268 9375
0420 1773 3170 4785 6479 7315 9499
0501 1868 3394 4811 6620 7441 9506
0505 2154 3467 4855 6738 7478 9855
0797 2195 3545 5025 6760 7506 9912
0822 2474 3607 5029 6795 7573
0845 2477 3677 5102 6879 7596
0968 2482 3760 5178 6940 8226
1273 2587 3822 5233 6943 8492
1363 2620 3934 5261 6946 8558

DAY - VISHNU SERIES Dr No:230
1st Prize Rs.50000/- 437142
2nd Prize Rs.7000/- 63489
3rd Prize Rs.3500/-
17877 23758 26916 27037 27085
48084 60503 73356 81583 98046
4th Prize Rs.200/-
4634 4670 4779 6028 6208 6280 6473
6707 7405 8284
5th Prize Rs.100/-
1185 1547 2517 2605 4127 5134 5298
5672 6031 9118
6th Prize Rs.50/-
0056 2224 3243 4698 6525 7652 8875
0469 2227 3293 4764 6713 7765 9069
0567 2304 3312 4905 6926 7793 9224
0596 2400 3347 5012 6975 7836 9367
0703 2662 3479 5050 6981 8027 9441
0704 2788 3481 5058 6991 8028 9562
0710 2790 3490 5079 7014 8100 9622
0796 2814 3869 5155 7106 8146 9757
1100 2912 3965 5222 7200 8152 9829
1137 2960 3981 5372 7259 8325 9934
1196 2976 4292 5463 7269 8386
1251 3014 4353 5656 7274 8453
1692 3122 4362 5973 7338 8463
1861 3161 4364 6126 7559 8803
2036 3164 4458 6275 7590 8850

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:14/03/24

SWARNALAXMI SERIES Dr No:230
1st Prize Rs.50000/- 952903
2nd Prize Rs.7000/- 63896
3rd Prize Rs.3500/-
17842 28520 39238 39631 52422
63389 85171 85548 85869 96748
4th Prize Rs.200/-
1771 2320 3964 4003 4221 7641 7725
8272 8794 9803
5th Prize Rs.100/-
0399 2008 2587 3763 4407 5586 6997
8366 9000 9251
6th Prize Rs.50/-
0147 1192 2511 4377 5995 7337 8288
0162 1290 2625 4454 6019 7342 8405
0203 1293 2668 4602 6134 7404 9192
0231 1299 2918 4615 6201 7617 9425
0267 1349 3007 4764 6214 7644 9777
0354 1592 3163 4777 6367 7688 9841
0581 1953 3183 4785 6475 7713 9890
0596 2017 3400 4808 6624 7757 9926
0683 2073 3625 4980 6644 7771 9945
0806 2077 3682 5021 6703 7815 9966
0919 2130 3704 5523 6731 7963
1058 2187 3898 5541 6857 7966
1103 2267 3972 5642 7029 8130
1128 2435 4244 5841 7078 8215
1171 2479 4280 5864 7085 8264

DAY - LION SERIES Dr No:89
1st Prize Rs.50000/- 262637
2nd Prize Rs.7000/- 95134
3rd Prize Rs.3500/-
16768 27202 38805 49291 51123
62414 73258 84324 84661 95376
4th Prize Rs.200/-
0414 0475 1122 2239 3009 6792 7353
7930 8750 9765
5th Prize Rs.100/-
0216 0390 1512 1845 1899 4700 7442
8104 9713 9872
6th Prize Rs.50/-
0190 2096 3456 4482 6708 7697 9010
0222 2224 3488 4496 6833 7777 9025
0336 2405 3740 4856 6877 7804 9215
0484 2505 3900 5011 7006 7853 9384
0587 2537 3939 5173 7029 7867 9432
0621 2599 3946 5178 7245 8058 9500
0669 2700 3984 5367 7250 8072 9549
0670 2732 3993 5591 7260 8134 9576
0804 2802 4005 5722 7416 8313 9617
1056 2803 4104 5807 7483 8463 9926
1416 2990 4173 6454 7527 8535
1517 3003 4222 6484 7587 8587
1653 3093 4278 6586 7621 8608
1725 3201 4280 6647 7629 8909
1898 3337 4444 6692 7638 8984

## వారం - వర్జ్యం

**తేది: 15-03-2024,శుక్రవారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, శుక్ల పక్షం**
షష్ఠి రా 10:10 , కృతిక సా 4:08
వ,ఉ 08:06 -09:41,
దు:ఉ 08:48 - 09:36,2) మ 12:49-1:37
శుభసమయం ఉ.6:00-7:00,
రాహుకాలం - సా . 10:30-12:00 వరకు.

## వార్తాఫలం

**మేషం**:సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**వృషభ**:జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకుంటారు.

**మిథునం**:ఎంత శ్రమించినా ఫలితం ఉండదు.శుభకార్యాలు ఘనంగా చేస్తారు.శిరో వేదన కలుగును.

**కర్కాటకం**: దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుతాయి. సంబంధాలు కుదురుతాయి.

**సింహం**: బంధువుల ఒత్తిడి మరింత పెరుగుతుంది. విలువైన వస్తువులు జాగ్రత్త.

**కన్య**: ఎంత శ్రమించినా ఫలితం ఉండదు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**తుల** : పెట్టుబడులకు తగిన లాభాలు అందుతాయి. ప్రయాణాలలో అసౌకర్యం.

**వృశ్చికం**:నూతన కార్యక్రమాలు ప్రారంభించిన విజయవంతంగా పూర్తి చేస్తారు.పరీక్షల్లో విజయం.

**ధనుస్సు**: కొత్త మిత్రులు పరిచయమై నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.ధన లాభం.

**మకరం** :చిత్ర విచిత్రమైన సంఘటనలు చోటుచేసుకుంటాయి. పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**కుంభం**:విలువైన వస్తువులు, ఆభరణాలు, కొనుగోలు చేస్తారు. నూతన పెట్టుబడులు లాభిస్తాయి.

**మీనం** :అనుకోని అతిథులు కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. సంబంధాలు కుదురుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షుడి భార్య పట్ల పోలీసుల దురుసు ప్రవర్తన

### - రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఇటీవల చోటుచేసుకున్న వివిధ సంఘటనలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు 3 వేర్వేరు లేఖలను పంపించారు. మొదటిలేఖకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. చిత్తూరుజిల్లా టిడిపి అధ్యక్షుడు పులివర్తి నాని సతీమణి సుధారెడ్డిపై తిరుపతి ఈస్ట్, రేణిగుంట ఎస్ఐలు దురుసుగా ప్రవర్తించారంటూ లేఖలో పేర్కొన్నారు. సుధారెడ్డికి ఉదయం 3 గంటలకు తుమ్మల గుంట గ్రామంలో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారనే సమాచారం వచ్చిందని, సుధారెడ్డి, ఆమె భర్త పులివర్తి నానిలు అక్కడకు వెళ్లేందుకు బయటకు రాగా అప్పటికే పదుల సంఖ్యలో పోలీసులు ఇంటిని చుట్టుముట్టి ఉన్నారని తెలిపారు. నోటీసులు ఇవ్వకుండా హౌస్ అరెస్టులు చేస్తారా? అని పేర్కొన్నారు. ఎంతోకష్టంతో పేదలు నివాసం ఉంటున్న వారి వద్దకు వెళ్లగా అక్కడ కూల్చివేతలను పర్యవేక్షిస్తున్న తిరుపతి తూర్పు పిఎస్ ఎస్ఐ మహేశ్వరరెడ్డి, రేణిగుంట పిఎస్ ఎస్ఐ మల్లికార్జునలు దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. మహిళ అని చూడకుండా సుధారెడ్డిని పోలీసు వ్యానులోకి బలవంతంగా నెట్టి ఆమె కుడికాలుకు గాయమయ్యేందుకు కారకులయ్యారని అచ్చెన్నాయుడు తన లేఖలో పేర్కొన్నారు. కనీసం నోటీసులు కూడ ఇవ్వకుండా పేదల ఇళ్లను ఎలా కూలుస్తారని ప్రశ్నించారు. మహిళపై దురుసుగా ప్రవర్తించిన ఇద్దరు పోలీసు అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

మరో లేఖలో ఎన్నికల అవకతవకలకు సంబంధించి 49 ఫిర్యాదులపై నేటి వరకు ఎన్నికల సంఘం ఎలాంటి చర్యలు తీసు కోలేదని, వెంటనే తగుచర్యలు తీసుకోగలరని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. మూడవ లేఖకు సంబంధించి,, గ్రూప్1 నోటిఫికేషన్‌పై హైకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేయాలంటూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి అచ్చెన్నాయుడు లేఖ రాశారు.. 2018 గ్రూప్1 నోటిఫికేషన్ ద్వారా ఇప్పటికే ఉద్యోగాల చేస్తున్న వారిని ఎన్నికల విధులనుంచి తప్పించాలని కోరారు.. 2018 గ్రూప్1 నోటిఫికేషన్‌పై హైకోర్టు ఆదేశాలను పాటించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.. నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు పొంది, ఇప్పటికే కొంత మంది ఆర్డీఓలుగా ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్నారని, హైకోర్టు ఆదేశాల ప్రకారం వారు ఆ విధుల్లో కొనసాగించటానికి వీలులేదని తెలిపారు. వారిని ఎన్నికలేతర విధులకు బదిలీ చేయాలని కోరు తున్నామని అచ్చెన్నాయుడు తన లేఖలో పేర్కొన్నారు.

## క్షేత్ర పాలకునికి షోడశాభిషేకాలు

### సాయిబాబా ఆలయాల్లో విశేష పూజలు

**శ్రీకాళహస్తి,జనవరి 14 ప్రభాతవార్త** దివ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో వెలసిన దేవుళ్ళకు భక్తులు మొక్కులు తీర్చుకుంటూ భక్తి పారవశ్యంతో పులకిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురుదక్షిణా మూర్తికి షోడశాభిషేకాలు, పట్టణంలోని రెండు చోట్ల వెలసిన షిరిడి సాయి బాబా ఆలయాల్లో బాబాకు విశేష పూజలు, పారాయణం చేస్తూ భక్తితో మొక్కుకున్నారు. ఈ నేపథ్యంలో కర్నాలవీధిలోనూ, మద్రాసు రోడ్డులో వెలసిన షిరిడి బాబా ఆలయాల్లో భక్తులు కిక్కిరిసి పోయారు. ఇక్కడ అనాధలకు వితరణలు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్య పూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు. కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగు పెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**ఇక్కడ క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు. ఈ నేపథ్యంలో ఇక్కడ గురు సంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్మాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి. ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి



విశేషాలంకరణలో గురుదక్షిణామూర్తి

క్షేత్రపాలకుడుగా విరాలజిలు ్లతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడును ంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారు తాపటం జరిపించారు. అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో దీక్షా గురుకుల్ నిరంజన్ గురుకుల్ గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు.

## తిరుమల సమాచారం

### సిద్ధమవుతున్న తెప్ప - సర్వాంగసుందరంగా భగవంతుని రూపాలు, విద్యుద్దీపాల అలంకరణలు

**తిరుమల,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి వేసవి తాపం నుండి ఉపశమనం కోసం సాయంసంధ్యవేళ ఐదు రోజులు తెప్పలపై విహరించనున్నారు. ఈనెల 20వతేదీ నుండి 24వతేదీ వరకు ఐదురోజులు జరిగే తెప్పోత్సవాలకు అవసరమైన తెప్పను టిటిడి ఇంజనీరింగ్, విద్యుత్ విభాగం సిబ్బంది ముస్తాబు చేస్తున్నారు. ఇప్పటికే తెప్పను సిద్దంచేసిన అధికారులు తెప్పపై స్వామివారిని కొలువు దీర్చకముందుగానే దేవతామూర్తుల ప్రతి రూపాలు, విద్యుద్దీపాలంకరణల సెట్టింగ్ పనులు మొదలుపెట్టారు. గత రెండు రోజులు తెప్ప రూపుదిద్దుకుంటోంది. మరో వారంరోజులు ఉండటంతో నాలుగురోజుల్లో పూర్తిగా తెప్పను సిద్దంచేసి ట్రయల్‌రన్ నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో ఐదురోజులుపాటు రోజుకో ఉత్సవమూర్తి అలంకారంలో స్వామివారు తెప్పలపై అదిరోహించి పవిత్ర పుష్కరిణిలో విహరిస్తారు. ఐదురోజులు జరిగే తెప్పోత్సవాలులో మొదటిరోజు 20వతేదీ బుధవారం సాయంత్రం సీతాలక్ష్మణసమేత శ్రీరామచంద్రమూర్తిగా ఆలయం నుండి వెలుపలకు వచ్చి మాఢవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ ఊరేగుతూ పుష్కరిణిలోని తెప్పపై వేంచేపుచేస్తారు. ఇక్కడ ఆలయ అర్చకులు,జియ్యంగార్లు కర్పూర హారతులిచ్చి భక్తుల గోవిందనామస్మరణల మధ్య తెప్పను ముందుకు కదిలిస్తారు. తొలిరోజు మూడుచుట్లు పుష్కరిణిలో స్వామివారు తెప్పపై "లాహిరిలాహిరిలో"అంటూ విహరించి భక్తులను కటాక్షిస్తారు. రెండవరోజు 21వతేదీ గురువారం సాయంత్రం రుక్మిణీదేవి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు తెప్పపై అధిరోహిస్తారు. రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు పుష్కరిణినీటిపై మూడుప్రదక్షిణలు చేస్తారు. మూడవరోజు నుండి వరుసగా శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులు తెప్పపై విహరిస్తారు. మూడవరోజు నాలుగు ప్రదక్షణలు, నాల్గవరోజు ఐదు చుట్లు, చివరిరోజు 24వతేదీ ఆదివారం సాయంత్రం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారు తెప్పపై వేంచేపుచేసి ఏడుచుట్లు పుష్కరిణిలో విహరిస్తూ భక్తులకు అభయమిస్తారు. ఈ సందర్భంగా తిరుమల ఆలయంలో జరిగే ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టిటిడి రద్దుచేసింది.



## అనపర్తిలో మహిళలకు చీరలు, బహుమతులు పంపిణీచేసిన స్థానిక ఎమ్మెల్యే

### - ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులపై చర్యలు తీసుకోండి
### - రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి టిడిపి సీనియర్ నేత ఎంఎ షరీఫ్ లేఖ



**అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** అనపర్తి వెసిపి ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి తన నియోజకవర్గంలోని మహిళలకు లక్ష చీరలు పంచేందుకు సిద్ధమయ్యారని, లక్ష చీరల విలువ దాదాపు రూ.3 కోట్లు ఉంటుందని టిడిపి సీనియర్‌నేత ఎంఏ షరీఫ్ గురువారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి లేఖ రాశారు. చీరలు పంచే బాధ్యతను వలంటీర్లకు అప్పింగించారని, చీరలను ఇప్పటికే వలంటీర్లకు చేర్చారని ఆయన లేఖలోపేర్కొన్నారు. చీరలు సక్రమంగా పంచా లంటూ వైసిపి నాయకులు వలంటీర్లను బెదిరి స్తున్నారని తెలిపారు. దీనిపై అనపర్తి టిడిపి ఇన్ చార్జి, రామకృష్ణారెడ్డి కూడ ఫిర్యాదు చేయటం జరిగిందని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభపెట్టేలా ఇలాంటి చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి ప్రమాద కరమని షరీఫ్ పేర్కొన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.. అనపర్తిలో ఎన్నికలు ప్రశాం తంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని షరీఫ్ విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా అనపర్తి ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి, వలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి డోర్ టు డోర్ ప్రచా రం నిర్వహిస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్నారని లేఖలో తెలిపారు. ఈనెల 9,10 తేదీల్లో కొత్త దుస్తులు, బహుమతులు పంచారని, ఆదిలక్ష్మి ప్రచారంలో వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, ఆశ వర్కర్లు, యానిమేటర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారని పేర్కొ న్నారు. రాజకీయ నాయకులతో కలిసి ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొనటం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులపై తగు చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

## మరో పదేళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిపై పిల్ కొట్టేసిన హైకోర్టు

**విజయవాడ,మార్చి14, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలకు హైదారాబాద్‌ను మరో పదేళ్ళు ఉమ్మడి రాజధానిగా ఉంచేందుకు చట్టం తీసుకువచ్చే విధంగా కేంద్ర హోంశాఖను ఆదేశించాలంటూ దాఖలైన పిల్‌ను ఏపీ హైకోర్టు కొట్టేసింది. ఈ వ్యవహారంపై చట్టం చేయాలని తాము పార్లమెంట్‌ను ఎలా ఆదేశించగలమని ప్రశ్నించింది, తమకు కొన్ని పరిమితులుంటాయని, ఆదేశాలివ్వడం వ్యాజ్యం వేసినంత సులువు కాదని వ్యాఖ్యానించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాగూర్, జస్టిస్ ఆర్.రఘునందన రావుతో కూడిన ధర్మాసనం బుధవారం ఈ దిశలో ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ విభజన చట్టంలోని నిబంధనలను అనుసరించి రెండు రాష్ట్రాల మధ్య ఇంకా అప్పులు, ఆస్తులు. కంపెనీలు, కార్పోరేషన్ల విభజన ప్రక్రియ పూర్తి కాలేదన్నారు. ఈ నేపథ్యంలో హైదారా బాద్‌ను మరో పదేళ్ళు ఉమ్మడి రాజధానిగా ఉంచాలని కోరుతూ ఇబ్రహింపట్టణానికి చెందిన ప్రజా సంక్షేమ సేవా సంఘం కార్యదర్శి పొదిలి అనిల్‌కుమార్ హైకోర్టులో వేసిన ఫిల్ బుదవారం విచారణకు వచ్చింది.

## ఎన్నికల కోడ్ వస్తే వెంకన్నదర్శన సిఫార్సులేఖలు రద్దు

**తిరుమల,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికలకు మరికొద్దిరోజుల్లో నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో తిరు మల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబం ధించి సిఫార్సు లేఖలు స్వీకరణ అంశంపై టిటిడి పాలకమండలి నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ప్రతిరోజూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అధికార వైసిపి మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలు. ప్రజాప్రతినిధులు తది తరులు తమతమ కావలసిన వారికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనాల సిఫార్సు లేఖలు జారీచేస్తున్నారు. అంతేగాక ఇతరరాష్ట్రాల మంత్రులు, ఎంపిలు, కేంద్రమంత్రులు, ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల సిఫార్సులను పరిగణనలోనికి తీసుకుని అవకాశం మేరకు దర్శ నాలు జారీచేసేవారు.

అయితే ఎన్నికల నోటి ఫికేషన్ వెలువడితే ఆ తరువాత దర్శనాల సిఫార్సు లేఖలు స్వీకరణ రద్దుచేస్తూ పాలక మండలి నిర్ణయం తీసుకుంది. ప్రోటోకాల్ పరిధిలోని వ్యక్తులు స్వయంగా విచ్చేస్తేనే వారికి స్వామివారి దర్శనం కల్పించాలని పాలకమండలి నిర్ణయించింది. పాలకమండలి తీసుకున్న నిర్ణయంతో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తక్షణం సిఫార్సు లేఖల స్వీకరణ రద్దవుతుంది. ఎన్నికల నోటిఫికేషన్ దరిమిలా తిరుమలకు వచ్చే సిఫార్సు లేఖలు, విఐపిభక్తుల సంఖ్య కూడా తగ్గుముఖం పట్టనుంది.

## తెలుగు రాష్ట్రాల రైల్వే వైద్యాధికారుల బదలీలు

**గుంతకల్లు రైల్వే, మార్చి 14 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వేలో పనిచేస్తున్న వైద్యాధికారులను బదిలీలు సంబంధిత ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత గుంతకల్లు రైల్వే డివిజన్‌లో చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న డాక్టర్ ఎం.ప్రభావతి గజలక్ష్మి నుంచి నైరుతి రైల్వే జోన్ పరిధిలోని హుబ్లీ డివిజన్‌కు బదిలీకాగా, ఆమె స్థానంలో నాందేడ్ డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో అదనపు సిఎంఎస్‌గా పని చేస్తున్న డాక్టర్ యస్.వేణుగోపాల్‌రెడ్డిని గుంతకల్లు డివిజనల్ రైల్వే ఆసుపత్రి సిఎంఎస్‌గా నియమించారు. అలాగే రైల్వే జోనల్ కేంద్రంలో ఎసిఎండిగా పని చేస్తున్న ఎవిఎస్‌కె ప్రసాద్‌ను దక్షిణ మధ్య రైల్వే చీఫ్ హెల్త్ డైరెక్టర్‌గా సర్దుబాటు చేశారు.

## రాష్ట్రంలో యుద్ధ ప్రాతిపదికన రైలు మార్గం పనులు - పలు రైళ్ల రద్దు

**గుంతకల్లు రైల్వే, మార్చి 14 ప్రభాతవార్త** రాష్ట్రంలోని, దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనలో గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలో బుగ్గానిపల్లి సిమెంట్ నగర్-బేతంచెర్ల స్టేషన్ల మధ్య యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న 6.61 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గం పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టినందుకు ఈ మార్గంలో నిత్యం తిరిగే పలు రైలు సర్వీసుల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. దీంతో పలు రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే శాఖ తెలిపింది. గుంటూరు-సికింద్రాబాద్- గుంటూరుల మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్‌తోపాటు, గుంటూరు-ద్రోణాచలం- గుంటూరుల మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్ రైళ్లను, కర్నూలు సిటీ- నంద్యాల- కర్నూలు సిటీల మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను 23వరకు రద్దు చేశారు.

## విజయవాడ కేంద్రంగా రాష్ట్ర పోలీసు కంప్లైంట్ అథారిటీ సేవలు ప్రారంభం

**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్త:** రాష్ట్రపోలీసు కంప్లైంట్ అథారిటీ(ఎస్‌పీసీఏ) విజయవాడ కేంద్రంగా తన సేవలను ప్రారంభించింది. హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జె.ఉమాదేవి, చైర్‌పర్సన్‌గా విశ్రాంత ఐపీఎస్ అధికారులు బత్తిని శ్రీనివాసులు, కెవీవీ గోపాలరావు, విశ్రాంత ఐఏఎస్ అధికారి బి.ఉదయలక్ష్మి సభ్యులుగా ఉన్నారు. ఈ సంస్థ విజయవాడలోని కానూరు కనకదుర్గానగర్ 3వ లైన్‌లో కార్తికేయ రెసిడెన్సీలో సంస్థ కార్యాలయం ఏర్పాటు చేసారు ఈ సంస్థ సేవలను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు ఎస్‌పీసీఏ చైర్మన్ జస్టిస్ జె.ఉమాదేశి తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎస్‌పీసీఏ సేవలను అందిస్తుంది. రీజీయన్లవారీగా జిల్లా పోలీసు అథార్టీలు(డీపీసీఏ) రీజియన్ల వారిగా ఇప్పటికే అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. విశాఖపట్టణం రీజియన్ పరిధిలో ఆ జిల్లా కలెక్టర్ కాంప్లెక్స్‌లో డీపీసీఏ చైర్మన్ ఏవీవీ వరప్రసాద్‌కు 9959077664కు ఫిర్యాదు చేయవచ్చు. రాజమహేంద్రవరం రీజియన్ పరిధిలో జిల్లా యూత్ ట్రైనింగ్ సెంటర్లో డీపీసీఏ చైర్మన్ ఆర్‌జే విశ్వనాథంకు 9441270309 ఫోన్‌నెంబరుకు ఫిర్యాదు చేయవచ్చు. గుంటూరు రీజియన్ పరిధిలో కర్నూలు జిల్లా కలెక్టరేట్‌లో డీపీసీఏ చైర్మన్ కెవీ రమణారెడ్డికి ఫిర్యాదు 9490668758కి చేయవచ్చు. డీఎస్పీ స్థాయి అధికారుల వరకు జిల్లా పోలీసు ఫిర్యాదుల అథారిటీ(ఏపీసీఏ). ఆపై స్థాయి అధికారులపై వచ్చే ఫిర్యాదులను రాష్ట్ర పోలీసు కంప్లైంట్ అథారిటీ విచారిస్తుంది.

## తిరుపతిలో పొలిటికల్ రగడ!

### చిత్తూరు ఆరణి శ్రీనివాసులు గోబ్యాక్ అంటూ వెలిసిన హోర్డింగ్స్




**తిరుపతి,మార్చి 14ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయంగా ప్రాధాన్యత కలిగిన తిరుపతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపిక విషయంలో అటు టిడిపి, ఇటు జనసేన పార్టీల మధ్య కుదిరిన పొత్తుతో రాజకీయ రగడ మొదలైంది. తిరుపతి టిడిపికి టిక్కెట్ వస్తుందని భావించిన ఆ పార్టీ శ్రేణులు చివరకు వర్గపోరుతో అధిష్టానం జనసేన పార్టీకి కేటాయించింది. అయితే ఇక్కడ ఆ పార్టీకి సరైన అభ్యర్థి లేకపోయారు. ఈ నేపథ్యంలో మారిన సమీకరణలతో బలిజ సామాజిక వర్గానికి చెందిన చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జనసేన తరపున తిరుపతి టిక్కెట్ ఆశించి పవన్ సమక్షంలో కండువా కప్పుకున్నారు. అయితే తొలినుండి తిరుపతిలో టిడిపి శ్రేణులు బలంగా పనిచేస్తూ ఎన్నికల్లో పోటీకి సిద్ధమైనా, ఆధిపత్యపోరుతో ఇక్కడ బలమైన బలిజ సామాజిక వర్గం అభ్యర్థినే నిలపాలని భావించారు. ఈదశలో తిరుపతిలో జనసేన పార్టీకి అభ్యర్థి లేకపోయారు. చిత్తూరు నుండి శ్రీనివాసులు తీసుకువచ్చి ఇక్కడ పోటీచేయించాలనేది ఆ పార్టీ నిర్ణయం. గురువారం రెండో విడత టిడిపి అభ్యర్థుల ప్రకటనలో కూడా తిరుపతి టిక్కెట్ ప్రకటించలేదు. ఈ దశలో స్థానికేతరుడైన శ్రీనివాసులును తిరుపతిలో పోటీచేయించడం మంచిది కాదని, ఆయనను అసలు ఇక్కడ రాకుండా తిరుపతిలో అనేక కూడళ్ళలో బలిజ వర్గానికి చెందిన టిడిపి, జనసేన నేతలు గోబ్యాక్ అంటూ హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇప్పుడు తిరుపతి టిక్కెట్ స్థానికులకు ఎవరికి దక్కుతుందనేది మళ్ళీ మొదటికొచ్చింది. కాగా 1983 వ సంవత్సరం నుండి ఏకంగా టిడిపి, కాంగ్రెస్‌పార్టీల అభ్యర్థులే పోటీచేస్తూ వచ్చారు. 2012లో ఉప ఎన్నికల్లో వైసిపి తరపున ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పోటీచేసి గెలుపొందారు. ఇప్పటికే అధికార పార్టీనుండి పోటీలో సిట్టింగ్ ఎమ్మెల్యే భూమన కుమారుడు నగరపాలక ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి పోటీ ఖరారైంది. ఈ నేపథ్యంలో తిరుపతిలో స్థానిక(లోకల్)స్థానికేతరులు(నాన్‌లోకల్)అనే విబేధాలు మొదలయ్యాయి. టిడిపి, జనసేన పార్టీల అధినేతలు తిరుపతి వాసుల ఆవేదన అర్థం చేసుకుని మనసు మార్చుకుంటారో లేక వ్యతిరేకవర్గంతో ముందుకు నడుస్తారనేది రెండు రోజుల్లో తేలిపోనుంది. గోబ్యాక్ హోర్డింగ్‌లు ఇరు పార్టీల్లో చిచ్చుపెట్టేస్థాయికి చేరాయి.

## నేడు కడపలో వైఎస్ వివేకా కుమార్తె సునీత ఆత్మీయ సమావేశం

**కడప ప్రభాతవార్త బ్యూరో:** దివంగత నేత మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె నర్రెడ్డి సునీత నేడు కడపలోని జయరాజ్ గార్డెన్‌లో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. తన తండ్రి మరణించి నేటితో 5సంవత్సరాలు పూర్తైన సందర్భాన్ని పురస్కరించుకుని ఈసమావేశం నిర్వహిస్తుండటంతో ఈసమావేశానికి ఓ ప్రత్యేకత సంతరించుకుంది. ఈసమావేశంలో ఆమె తల్లి వైఎస్ సౌభాగ్యమ్మ, భర్త నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డి, మేనమామ నర్రెడ్డి శివప్రకాష్‌రెడ్డి తదితర కుటుంబ సభ్యులు హాజరు కాకున్నారు. అంతేకాకుండా కడప జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వైఎస్ వివేకా అభిమానులు మరియు అనుచరులు అందరికి ఆహ్వానాలు పంపిన నేపత్యంలో ఈసమావేశానికి ఒక ప్రత్యేకత వచ్చినట్లు అయ్యింది. వివేకా మరణించి 5సంవత్సరాలు తరువాత ప్రత్యేక సమావేశం నిర్వహిస్తుండటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. తన సోదరుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఓటు వేయవద్దు అంటూ ఇటీవలె ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో సునీత కోరిన విషయం అందరికి తెలిసిందే,. ఈనేపథ్యంలో నేడు జరిగే సమావేశానికి ప్రత్యేకత లేకపోలేదు. అంతేకాక ఈసమావేశం లోనే రాజకీయ రంగప్రవేశం చేస్తారని చేస్తే ఏపార్టీలోకి వెళ్తారో అని ఎన్నికల్లో పోటీ చేస్తారా లేదా అన్న దానిపై చర్చకు తెరలేవనుంది.



వార్త

విజయమే అంతిమ లక్ష్యమూ కాదు,
అపజయం మరణమూ కాదు.
రెండింటి కంటే ముఖ్యమైంది ధైర్యం.

-డబ్ల్యు.ఎమర్సన్

# బెడిసికొడుతున్న దౌత్యబంధం!

ఏ దేశంతో అయినా ఉన్న దౌత్యబంధం తెగిపోయేందుకు చిన్నపాటి సమస్య పెనుముప్పుగా మారుతోంది. నిన్నమొన్నటివరకూ మిత్రులుగా ఉన్నదేశాలు నేడు బద్ధశత్రువులుగా మారిపోతున్నాయి. పొరుగుననే ఉన్న పాకిస్థాన్ ఎప్పటికీ కూడామనకు శతృవుగానే కొనసాగుతోంది. ఇక దౌత్య, వాణిజ్యరంగాల పరంగా మిత్రులుగా ఉన్నదేశాలు సైతం ఇటీవలికాలంలో దౌత్యబంధానికి విడాకులిచ్చేస్తున్నాయి. ప్రస్తుతం ఉత్తర అమెరికా దేశం కెనడాపరంగా చూస్తే ఇదేకొనసాగుతోంది. ఆ దేశంలో భారత్ నిషేధించిన ఉగ్రవాద నాయకుడు హర్‌దీప్‌సింగ్ నిజ్జర్‌స్థావరంగా పనిచేయడం ఎంతో కాలంగా అతడిని రప్పించేందుకు భారత్ కృషిచేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఏడాది క్రితమే గుర్తుతెలీని వ్యక్తులు అతడిని అతిసమీపం నుంచే కాల్చిచంపారు. ఈ సంఘటన అటుంచితే ఇప్పుడు నిజ్జర్ హత్య భారత్ కెనడా దేశాల బంధాన్ని దెబ్బతీస్తుందనే చెప్పాలి. ఖలిస్తానీ నేతహత్యలో భారత దర్యాప్తుసంస్థలు ఆదేశ భాషలో చెప్పాలంటేభారత ఏజెన్సీల హస్తంఉందని ఆదేశ పార్లమెంటు సాక్షిగాకెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో ప్రకటించేసారు. ఎలాంటి ఆధారాలున్నాయో చూపించాలని కొన్ని మిత్రదేశాలు కోరుతున్నా కెనడాకు మాత్రం అవేమీపట్టలేదు. ఇప్పటికీ అదేవైఖరితో కొనసాగుతోంది. అంతేకాకుండా ఆ దేశంలో రెచ్చిపోతున్న భారత్ నిషేధిత ఖలిస్తానీ వాదులను అరికట్టడంలోకూడా విఫలమవుతోంది. ఒకదశలో ఈ వాదాన్ని ఆదేశపాలకులే పెంచిపోషిస్తున్నారా అనేస్థాయిలో అక్కడ వీరిచేష్టలు కనిపిస్తున్నాయి. నిజ్జర్ హత్యపై కెనడా ప్రధాని చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించిన భారత్ ఆధారాలు చూపించాలని, మరొక దేశ సార్వభౌమత్వాన్ని కించపరిచే హక్కు ఇతర దేశాలకులేదని వాదించింది. అయినా కూడా నిజ్జర్ హత్యలో భారత్‌ఏజెన్సీల పాత్రఉందంటూ కెనడా ప్రధాని అదేపనిగా పేర్కొంటుండటం చూస్తుంటే కావాలనే భారత్‌పై బురదచల్లుతున్నట్లుగా ఉంది. కెనడాకు అత్యంత మిత్రదేశంగా ఉన్న న్యూజిలాండ్ నిలదీసింది. భారత్‌పై చేసిన ఆరోపణలకు మీవద్ద ఆధారాలున్నాయా? అని ప్రశ్నించినా అందుకు బదులు చెప్పని కెనడా పాలకులు ఖలిస్తానీ వాదులను మాత్రం పరోక్షంగా ప్రోత్సహిస్తున్నట్లుగానే కనిపిస్తోంది. రెండురోజుల క్రితమే భారత దౌత్య కార్యాలయం ఎదుట నిషేధిత ఖలిస్తానీవాదులు చేసిన నిరసన ప్రదర్శన ఇందుకు సాక్ష్యంగామారింది. బ్రిటిష్ కొలంబియాలోని ఒక గురుద్వారా వద్ద నిషేధిత ఖలిస్తానీ టైగర్ ఫోర్స్ చీఫ్, మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాదనేతగా ఉన్న నిజ్జర్‌ను గుర్తుతెలీని దుండగులు హత్యచేసారు. దీనిపై కెనడా ప్రధాని చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయికూడా. అంతేకాకుండా భారత దౌత్యవేత్తను కెనడా బహిష్కరించింది. అందుకుప్రతిగా భారత్‌సైతం మనదేశంలోని కెనడా దౌత్యవేత్తలందరినీ రెండురోజుల్లో విడిచివెళ్లిపోవాలని, దౌత్య సిబ్బందితోసహా అందరూ దేశం వీడివెళ్లిపోవాలని ఆదేశించింది. పరిమితికి మించిన సిబ్బంది ఉండటంతోపాటు వారంతా భారత అంతర్గత వ్యవహారాల్లో మితిమీరిన జోక్యంచేసుకుంటున్నారని భారత విదేశాంగశాఖ చురకలు వేసింది. అందుకే బహిష్కరణ వేటు వేయకతప్పలేదని అంతర్జాతీయ సమాజానికి వివరణ కూడా ఇచ్చుకుంది. అంతేకాకుండా ఫైవ్ ఐస్‌పేరిట ఉన్నఅమెరికా, బ్రిటన్, యూకే, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల సమిష్టి నిఘావ్యవస్థలో ఒకదేశం నిజ్జర్ హత్యపై భారత ఏజెంట్ల పాత్ర గురించి కెనడాకు సమాచారం ఇచ్చిందన్న తాజా వార్తలు రెండుదేశాలమధ్య దౌత్యబంధాన్ని మరింత దెబ్బ తీసిందనే చెప్పాలి. అందువల్లనే ఇప్పుడు రెండు దేశాలకు మిత్రదేశంగా ఉన్న న్యూజిలాండ్ జోక్యంచేసుకుంది. ఆధారాలు చూపించాలన్న ప్రశ్నలకు ఎలాంటి జవాబులులేవు. కేవలం గుడ్డకాల్చి నెత్తినవేసిన చందంగా కెనడా వైఖరి కొనసాగుతున్నది. అంతేకాకుండా భారత్‌కు వ్యతిరేకంగా కెనడా గడ్డపై జరుగుతున్న నిరసన ఆందోళనలను కట్టడి చేయలేని స్థితిలోఉంది. ఇందుకు ప్రభుత్వంపై ఖలిస్తానీల పెత్తనం పెరిగిందా అన్నప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. సాక్షాత్తూ భారత రాయబార కార్యాలయం ఎదుటచేస్తున్న నిరసన ప్రదర్శనలనుసైతం నిలువరించలేని స్థితిలోకెనడా ప్రభుత్వం ఉందంటే భారత్‌పై విషం చిమ్ముతుందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. సహజంగానే కెనడాలో ఖలిస్తానీ వాదులు ఎక్కువ మంది ఉన్నట్లు భారత్ నిఘావేగులు ఎప్పటి నుంచో దృష్టిసారించారు. ప్రభుత్వానికి సమగ్ర నివేదికలు కూడాఇచ్చారు. అందుకు తగినట్లే నిజ్జర్ గతంలో చేసిన హెచ్చరికలు కూడా ఉన్నాయి. భారత్‌కు వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతున్నట్లు భారతవేగులు సమాచారం సేకరించారు. వీటన్నింటినీ కలగలిపిభారత్‌కు అప్పగించాలన్న విజ్ఞప్తినికూడా కెనడా పెడచెవినపెట్టింది. అంతేకాకుండా నేరుగా నిజ్జర్ హత్య భారత దర్యాప్తు సంస్థలపనే అంటూ అక్కసువెళ్లగక్కింది. ఇదేమీసాదాసీదా వ్యక్తులు చేసిన ఆరోపణకాదు. సాక్షాత్తూ ఒకదేశ ప్రధాని చేసిన వ్యాఖ్యలు. కాబట్టే ప్రపంచదేశాలు ఇప్పుడు కెనడా ప్రధాని వ్యాఖ్యలను పరిగణనలోనికి తీసుకుని ఆధారాలు కోరుతున్నాయి. ఏదిఎలా ఉన్నా రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక బంధం మరింతగా మెరుగుపడాలంటే సునిశిత సమస్యలపై సంయమనంతో వ్యవహరించాల్సి నఅవసరం ఎంతైనా ఉంది. అలా కాకుండా బయటి నిఘాశక్తులు సమాచారం ఇచ్చాయని పేర్కొంటూ ఒకదేశంపై ముందూ వెనుకా చూడకుండా బురదచల్లే వ్యాఖ్యలు చేయడంఅనేది ఆదేశ తొందరపాటు చర్యలు గానే భావించాల్సి ఉంటుందనడంలో ఎలాంటి సందేహంలేదు. దెబ్బతింటున్నదౌత్యబంధాన్ని చక్కదిద్దుకోకపోతే ఏదేశ ప్రతిష్ఠఅయినా అంతర్జాతీయ వేదికపై మసకబారుతుందని నిస్సందేహంగా అంగీకరించాల్సిన విషయం.

ఇతరులలో మంచిని చూడలేకపోవడం మనలో మంచితనం లేకపోవడాన్నే సూచిస్తుంది.



సోక్రటీస్

ఆత్మవిశ్వాసంతో కృషి చేసే మనిషి అందుకోలేని శిఖరాలు ఉండవు.



ఆస్కార్ వైల్డ్

## ప్రజావాక్కు



### పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**వేసవిలో** ఉష్ణోగ్రతలు అత్యంత తీవ్రంగా ఉండే అవకాశం ఉందంటూ వస్తున్న హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎల్-నినో కారణంగా ఆర్థిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతోపాటు, వడగాల్పుల ఉధృతి నెలల తరబడి కొనసాగేఅవకాశం ఉందన్నసదరు హెచ్చరికల పట్ల ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాలి. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలతోపాటు, దక్షిణ భారతదేశంలోని అనేకరాష్ట్రాల ఉష్ణోగ్రతల్లో గణనీయమైన పెరుగుదల కనబడుతూ కొన్ని ప్రాంతాలలో గరిష్ట 40 సెల్సియస్ డిగ్రీలకు చేరుకున్నట్లు, వడగాల్పులు కూడా వీస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అన్ని రంగాల్లోనూ అవసరమైన ముందస్తు ప్రణాళికలు ప్రభుత్వాలు ముందస్తుగా సిద్ధంచేసుకోవాలి. తాగునీటి నుండి పశుగ్రాసం సరఫరావరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. ఉపాధి హామీపథకంలో భాగంగా పనిచేసే కూలీలపై ప్రత్యేక దృష్టిసారించాలి. రోడ్డు పక్కన బతుకులీడ్చే వారిని ఆదుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### ముప్పును అరికట్టండి

**గ్రామాలు,** పట్టణాలు, నగరాలు ఎక్కడ చూసినా రోడ్లకు ఇరవైపులా ప్లాస్టిక్‌వ్యర్థాలు పెద్దఎత్తున దర్శనమిస్తున్నాయి. పర్యావరణానికి ఇవి చేస్తున్న హాని అంతా ఇంతా కాదు. రోజురోజుకు వాతావరణంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటానికిఎక్కడికక్కడ పెచ్చరిల్లుతున్న ప్లాస్టిక్‌వ్యర్థాలే కారణం. ప్లాస్టిక్ వ్యర్థాల మీద ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు సమరాన్ని ప్రకటించాలి. ప్లాస్టిక్ కవర్లు, పెట్టెలు, ప్యాకింగ్ వంటి వాటిని నియంత్రించడానికి గట్టి చర్యలు చేపట్టాలి. పనికిరాని ప్లాస్టిక్ వస్తువుల పునర్వినియోగంపైప్రజల్లో అవగాహనపెంచడానికి అవగాహనకార్యక్రమాలు నిర్వహించాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### బిటి రోడ్లు వేయాలి

**జోగుళాంబ** గద్వాల జిల్లా విఠలపురం నుంచి సాతర్ల దాకా ఉన్న నాలుగు కిలోమీటర్ల రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలి. ఈ మార్గం గుండా చాలా మంది రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇది మట్టి రోడ్డు కావడంతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు. అలాగే ప్రజలు ఇబ్బందులు పడకుండా గ్రామీణ రోడ్లను బిటి రోడ్డులుగా మార్చాలి.

-అరుణ్, జోగుళాంబ, గద్వాల జిల్లా

### ఎగుమతులు పెంచాలి

**భారత** దేశపు విదేశాంగవిధానంలో మరో కులికితురాయ్ చేరింది. ఎకనామిక్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్‌తో ట్రేడ్ అండ్ పార్టనర్ షిప్‌అగ్రిమెంట్ కుదరడంద్వారా అసోసియేషన్‌లోని స్విట్జర్లాండ్, ఐస్‌ల్యాండ్, నార్వే లిచిన్ స్టిన్ లాంటి దేశాల మధ్య స్వేచ్ఛాయుత వాణిజ్యం కుదరడం మన దేశపు ఎగుమతులు పెంచుకునే వెసులుబాటు ఉంటుంది అంతమాత్రమే కాదు భారత దేశం ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తులు, చేనేత పరిశ్రమ ఎగుమతులు చేసేలా ప్రోత్సహించాలి. అంత మాత్రమే కాదు ఎట్టి పరిస్థితిలోను పంటల ఎగుమతులపై నిర్బంధం విధించరాదు. దేశంలో అతిపెద్ద రెండవ పరిశ్రమ అయిన చేనేత పరిశ్రమ మళ్లీ గాడిలో పడుతుంది. మహారాష్ట్ర, తెలంగాణ వంటి రాష్ట్రాలు కాటన్‌హబ్‌లుగా మారే అవకాశం ఉంది.

-భారత అవినాష్, జనగామ

### పౌరసత్వ సవరణ చట్టం

**భారత** విభజన మతపరంగానే ముస్లిమ్ కారణంగా అమానవీయంగా అశాస్త్రీయంగా జరిగింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్‌లు ఉండిపోయాయి. ముస్లిం మేధావులు నివారించినా విభజనజరిగిపోయింది. నాటి నుండిపై మూడు దేశాలు ముస్లిం పాలకులు ఆ దేశాలలో నివసించే హిందువులను మానవత్వంలో ఆదరించకపోవడంతో శరణార్థులుగా భారత్ చేరుకున్న వారికి పౌరసత్వం ఇవ్వడం తప్పవుతుందా. ఇకనైనా అందరూ మానవత్వం, వివేకం ప్రదర్శించి ప్రవర్తించాలి. వారు మారకపోతే భారత్ లౌకికరాజ్యం అనే బ్రాండ్‌ను వదలాల్సి వస్తుంది.

-డా॥ రావెళ్ల వెంకటరామారావు, ఖమ్మం

### పెరుగుతున్న అవినీతి

**తెలంగాణలో** నేటి ప్రభుత్వం ఏర్పడిన తదుపరి ఆకర్షించిన వార్తలలో హెచ్‌యండిఏ అధికారి ఇంట వేల కోట్ల ఆస్తులు, ఓ అధికారిణి ఇంటబంగారు దుకాణం అన్నవి ప్రధానమైనవి. అంతలేసి ఆస్తులు జమఅవుతున్నవేళ ప్రజలకు న్యాయం చేయడానికి ఏర్పడిన ప్రజాప్రభుత్వాల పాత్ర గురించిన ఆలోచన సహజంగానే వస్తుంది. నాలుగు ట్రంకు పెట్టెలు తీసుకువచ్చి తమిళనాడు దివంగత నేత్రి నగలు పట్టుకెళ్లమని కోర్టు ఆదేశించిన వార్త కూడా పత్రికల్లో చూశాం. తెలంగాణలో కబ్జా చేసిన భూములలో భవనాలు కూల్చివేత దశకు వచ్చిన వేళ, తమను గెలిపించిన జనంతో ప్రమేయం లేకుండా ప్రభుత్వ పక్షానికి జై కొట్టగలనేతలతో ఎంతవరకో అంత వరకే ఉండాలి.

-వి.ఆర్.ఆర్.రాజు, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# పెరుగుతున్న నిరుద్యోగాన్ని నియంత్రించడమెలా?

**స్వతంత్ర భారతం అనేక రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించినా భారత్‌లో తయారీ వంటి ఆకర్షణీయ నినాదాలిస్తున్నా తదనుగుణంగా ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో ముఖ్యంగా తయారీ రంగంలో మేటిగా నిలవలేక ఇంకా అనేక వస్తువులను చైనా తదితర దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఫలితంగా కోట్లాది మందికి ఉద్యోగ, ఉపాధి కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ప్రస్తుతం 5వస్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను వచ్చే24ఏళ్లలో అభివృద్ధి చెందిన ఆర్థికవ్యవస్థగా ప్రపంచంలో 3వ స్థానానికి చేర్చడమే లక్ష్యంగా సంకల్పం చెప్పు కొని ఆ దిశగా కొన్ని చర్యలు చేపట్టారు. అయితే ఇవి లక్ష్య సాధనకు ఏమేరకు ఉపకరిస్తాయనేదే ప్రశ్న.**



ఎన్.సీతారామయ్య

ప్రపంచంలో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నా ఉరుముతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఫలం కాలేకపోతున్నాయి. 2047 నాటికి దేశానికి స్వాతంత్ర్యం సాధించి వందేళ్లు పూర్తవుతుంది. స్వతంత్ర భారతం అనేక రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించినా భారత్‌లో తయారీ వంటి ఆకర్షణీయ నినాదాలిస్తున్నా తదనుగుణంగా ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలలో ముఖ్యంగా తయారీ రంగంలో మేటిగా నిలవలేక ఇంకా అనేక వస్తువులను చైనా తదితర దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఫలితంగా కోట్లాది మందికి ఉద్యోగ, ఉపాధి కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ప్రస్తుతం 5వస్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను వచ్చే24ఏళ్లలో అభివృద్ధి చెందిన ఆర్థికవ్యవస్థగా ప్రపంచంలో 3వ స్థానానికి చేర్చడమే లక్ష్యంగా సంకల్పం చెప్పు కొని ఆ దిశగా కొన్ని చర్యలు చేపట్టారు. అయితే ఇవి లక్ష్య సాధనకు ఏమేరకు ఉపకరిస్తాయనేదే ప్రశ్న. నిరుద్యోగసమస్య తీవ్ర దృష్ట్యాపాలస్తీనా వివాదంలో ఇస్లామిక్ దేశాలతో పోరాడుతున్న ఇజ్రాయెల్ దేశంలో వివిధ రంగాలలో ముఖ్యంగా నిర్మాణ రంగంలోకి పని చేయడానికి భారత యువత ఎగబడటం చూస్తే నిరుద్యోగ పరిస్థితి తీవ్రత అర్థమవుతుంది. ఇజ్రాయెల్ నిర్మాణ రంగంలో పని చేయడానికి 10వేల మందికిపైగా ప్లంబర్లు, ఎలక్ట్రిషియన్లు, కార్పెంటర్లు, పెయింటర్ల వంటి వివిధ వృత్తులవారు అవసరం కాగా, ఆ పనుల్లో చేరడానికి తొలుత 25 కోట్ల జనాభా గల అతిపెద్ద రాష్ట్రం యుపి, హర్యానా యువకులు ఎగబడ్డారు. కాగా ఇజ్రాయెల్‌తో స్నేహ సుహృద్భావ సంబంధాలు నెరపుతున్న ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం చొరవ తీసుకుని బిజెపి ఏలుబడిలోని యుపి, హర్యానాలో కార్మికుల రిక్రూట్‌మెంట్‌లో ఇజ్రాయెల్‌కు తమ సహకారాన్ని అందించింది. పాలస్తీనా సంఘర్షణలో ఇస్లామిక్ దేశాలు, ఇజ్రాయెల్ పరస్పరం బాంబు క్షిపణి దాడులకు దిగడంతో అక్కడ బీతావాహ పరిస్థితులు నెలకొన్నా అక్కడ పనిచేయడానికి మన నిరుద్యోగ యువత పోటీపడుతున్నది. ఒక్కో ఉద్యోగికి నెలకు రూ.1.40 లక్షల జీతం, రూ. 4వేల వరకు బోనస్ ఇస్తామని ప్రకటించడంతో ఎంపిక జరుగుతున్న చోట్ల తొక్కిసలాట జరుగుతున్నది. ఆకలితో మరణించడం కంటే పనిచేస్తూ ప్రాణాలు పోగొట్టుకోవడానికి యువత సిద్ధపడటం నిరుద్యోగ తీవ్రతకు నిదర్శనం. వివిధ దేశాలలో నైపుణ్యం, పాక్షిక నైపుణ్యం గల కార్మికులకు మెరుగైన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉండటంతో బతుకు కోసం ఆ దేశాలకు తరలి వెళ్లడానికి యువత పోటీపడుతున్నారు. ఇప్పటికీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ తదితర రాష్ట్రాలకు చెందిన వేలాది మంది కార్మికులు గల్ఫ్, తదితర దేశాలలో పనిచేస్తూ తమ కుటుంబాలకు వేలకోట్ల రూపాయలు పంపుతున్నారు. దేశంలో తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలులేకే యువత విదేశాల బాటపడుతున్నారు. దేశంలో తగిన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక కన్సల్టెన్సీలకు వేలకొద్దీ డబ్బు చెల్లించి మన యువత విదేశాలకు తరలి వెళుతున్నారు. ధనదాహంతో కొన్ని కన్సల్టెన్సీలు అవకాశాలులేని దేశాలకు కూడా యువతను పంపడం, అక్కడికి చేరాక వారు అష్టకష్టాలు పడటం తెలిసిందే. కెనడా, అమెరికా వంటి దేశాలకు వెళ్లిన





వారికి సైతం తగిన ఉద్యోగాలు లభించక అర్థాకలితో అలమటిస్తూ అప్పుల పాలై మళ్లీ స్వస్థలాలకు తిరిగి వస్తున్న వారు గణనీయంగా ఉన్నారు. 2022 అక్టోబరు 2023 సెప్టెంబర్ మధ్య అమెరికాలో అక్రమంగా ప్రవేశించిన 96,917మందిని గుర్తించి పట్టుకున్నట్లు అమెరికన్ కస్టమ్స్, సరిహద్దు భద్రతాదళం గణాంకాలు ఘోషిస్తున్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు ప్రభుత్వాలు చెబుతున్నా ఇది ఉద్యోగ, ఉపాధి కల్పించలేని అభివృద్ధిగా మిగిలిపోతున్నది. 2024-25లో మనదేశం 7.3 శాతం అభివృద్ధి సాధించగలదని ఇటీవల తాత్కాలిక బడ్జెట్ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. కోట్లాది యువతకు, శ్రామికులకు ఉద్యోగ, జీవనోపాధి అవకాశాలు కల్పించలేనిదిగా నిలవనుంది. నిరుపేదలు ఏ పని దొరికితే, ఆ పనికి వెళుతూ జీవితాలు వెళ్లదీస్తున్నారు. చదువుకున్న నిరుద్యోగ యువత మాత్రం తమ అర్హతలకు అనుగుణమైన ఉద్యోగాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. పనిచేసే వయసుగల యువతకు తగిన ఉపాధి అవకాశాలు లభించకపోతే అదివారిలో నైరాశ్యానికి, అశాంతికి దారితీసే ప్రమాదముంది. భారత ప్రభుత్వం రెండేళ్ల క్రితం సైన్యంలో చేరదలచిన యువతకు అగ్నిపథ్‌పథకాన్ని ప్రకటించగావేలాది మంది యువత ముందుకొచ్చారు. మామూలు సైన్యంలో ఇచ్చే జీతభత్యాలు, పింఛను వీరికిరావు. అగ్నిపథ్‌లో శిక్షణ పొందినవారు ఐదేళ్ల తర్వాత పరిశ్రమల వారికి రక్షకులుగా పనిచేయాల్సి ఉంటుంది. రైల్వే ఉద్యోగాల కోసం యువత ఎగబడడంతో అది హింసాకాండకు దారితీసింది. ఆరేళ్ల క్రితం 35వేల ఉద్యోగాలకోసం ప్రకటన రాగా కోటి మంది దరఖాస్తు చేశారు. నియామకాల్లో అవినీతి జరిగి ఆందోళనలకు దారితీసింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం 368 బంట్రోతు ఉద్యోగాలకు ప్రకటన చేయగా పిహెచ్‌డిలు, పోస్టు గ్రాడ్యుయేట్లు సహా 23లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇతర రాష్ట్రాల్లో కూడా ఇదే పరిస్థితి. దేశంలో మొత్తం నిరుద్యోగిత రేటు 6.6 శాతం. నగరాలు, పట్టణాలలో 15-19 ఏళ్ల ఉద్యోగార్థుల రేటు అంతకు మూడు రెట్లు ఎక్కువగా ఉన్నట్లు 2023 జులై సెప్టెంబర్ గణాంకాలు ఘోషిస్తున్నాయి. నిరుద్యోగ సైన్యం నానాటికీ పెరిగిపోతుండడం అనేకసమస్యలకు దారితీస్తున్నది. ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించినా కొన్ని అసంఘటిత రంగంలో పట్టణాలు, నగరాల్లో అసంఘటిత రంగంలో రోజువారీ కూలీ పనులే ఎక్కువ, మహిళలు అధికం. 2019-20లో 22 శాతంగా ఉన్న ఈ పనులు 2022-23లో 24 శాతానికి పెరిగినట్లు పరిశీలనలో తేలింది. భారత ప్రభుత్వంలో మంజూరైన పోస్టులు 40లక్షలు కాగా, ప్రస్తుతం 30 లక్షల ఉద్యోగులే పనిచేస్తున్నారు. సివిల్ సర్వీసులలో 1,365 ఐఎఎస్, 703 ఐపిఎస్, 1042 ఇండియన్ ఫారెస్ట్ పోస్టులు, ఐఆర్‌ఎస్ పోస్టులు 301 ఖాళీగా ఉన్నాయి. హోంశాఖలో 1,14,245, సిఆర్‌పిఎఫ్, బిఎస్‌ఎఫ్, ఢిల్లీ పోలీసు శాఖలలో గ్రూప్ ఎ పోస్టులు 3,075, గ్రూప్ బి పోస్టులు 15,861 పోస్టులు, గ్రూప్ సిలో 95,309 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రైల్వేలో 2.63 లక్షల పోస్టులు ఖాళీగా ఉండగా, ఇటీవల పలు దఫాలుగా 1.39 లక్షల పోస్టులు భర్తీ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 8 లక్షల ఉద్యోగులు ఉన్నారు. వారిలో 5.6 లక్షల రెగ్యులర్, 1.3 లక్షల మంది గ్రామ, వార్డు సచివాలయాలలో పనిచేస్తున్నారు. రెండు లక్షల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, వివిధ ప్రభుత్వ కార్పొరేషన్లు, ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేస్తున్నారు. బీహార్, రాజస్థాన్, జార్ఖండ్, ఢిల్లీ రాష్ట్రాలలో నిరుద్యోగులు అధికం. కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలు ఖాళీలు భర్తీ చేస్తే నిరుద్యోగులకు కొంతైనా ఊరట కలుగుతుంది. నైపుణ్యశిక్షణ ఇచ్చి ప్రైవేట్ రంగంలో ఉద్యోగ కల్పనను ప్రోత్సహిస్తే మరికొన్ని వేల మందికి ఉపాధి లభిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా సత్వర చర్యలు చేపట్టాలి. ●

# మూడు పార్టీల పొత్తుతో చరిత్ర పునరావృతం!

తిప్పినేని రామదాసప్ప నాయుడు

ఆంధ్రప్రదేశ్ 2014 చరిత్ర పునరావృతమవుతున్నది. ఆ ఎన్నికలలో బిజెపి, జనసేన, టిడిపి, కలిసి ఒక కూటమిగా ఏర్పడి పోటీ చేశాయి. ఆ కూటమి వై.యస్.ఆర్.సి.పిని ఓడించి అప్పుడు అధికారంలోకి వచ్చింది. ఆ ఎన్నికలలో జనసేన పార్టీ తరపున ఎవరినీ పోటీకి దింపలేదు. ఆపార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ టిడిపి, బిజెపి అభ్యర్థులు గెలవడానికి పూర్తిగా మద్దతు ఇచ్చి మనస్ఫూర్తిగా ప్రచారం చేశారు. కాలక్రమేణా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకపోవడమేగాక విడిపోయిన రాష్ట్రానికి అభివృద్ధి కోసం నిధులు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని టిడిపి, యన్.డి.ఏ కూటమి నుంచి వైదొలగింది. అదే సమయంలో రాజధాని భూముల విషయంలో ఇతరాత్ర కొన్ని అంశాలలో టిడిపికి, జనసేనకు అభిప్రాయ బేధాలు వచ్చాయి. నాలుగుసంవత్సరాలు కలిసి పనిచేసిన మూడుపార్టీలు 2018లో విడిపోయాయి. ప్రత్యేకహోదా విషయంలో కేంద్రం మొండిచెయ్యి చూపినందుకు అటు బిజెపి మీద, రాష్ట్రంలో తెలుగు తమ్ముళ్ల అనుసరిస్తున్న అవినీతి కార్యక్రమాలకు విసుగు చెందిన పవన్‌కళ్యాణ్ రెండు పార్టీలను ఉతికేశాడు. సిపిఐ, సిపిఐ(యం) పార్టీలను ఇతర కొన్ని సంస్థలను కూడకట్టుకొని జనసేన పార్టీ 2019 ఎన్నికలలో పోటీ చేసింది. ఓట్లను చీల్చింది, సీట్లను రాబట్టుకోలేకపోయింది. ఒక ఎమ్మెల్యే సీటును మాత్రమే దక్కించుకోగలిగింది. అనేక అంశాలు కలిసి రావడం



తో 2019 ఎన్నికలలో వై.యస్.ఆర్.సి.పి ఘనవిజయం సాధించింది. అయితే రాష్ట్రప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లుగా తయారైంది. వైయస్‌ఆర్‌సిపి పాలకులు ఆర్థికంగా పాతుకుపోవడంతో ప్రభుత్వ వ్యతిరేకఓట్లు చీలిపోకూడదు అని మొదట పవన్‌కళ్యాణ్ భావించారు. విజ్ఞతతో వ్యవహరించి సాధ్యాసాధ్యాలను గుర్తించి బలమైన క్యాడర్ పార్టీ అయిన టిడిపితో పొత్తు కోసం ముందుకు వచ్చారు. వైయస్‌ఆర్‌సిపి ప్రభుత్వం వచ్చిన యేడాది కాలానికే జనసేన బిజెపితోపొత్తు పెట్టుకొని ముందుకుసాగింది. బలవంతుడైనటువంటి వై.యస్. జగన్మోహన్ రెడ్డిని దించడానికి టిడిపి జనసేన, బిజెపిలు పొత్తు పెట్టుకోవాలంటూ అనేకసార్లు పవన్ కళ్యాణ్ జాతీయస్థాయి బిజెపి పెద్దలకు చెబుతూ వచ్చారు. కేంద్రప్రభుత్వ పెద్దలు కూడా తమ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ద్వారా నివేదికలు తెప్పించుకొని జగన్‌కు పడిపోయిన గ్రాఫ్‌ను గుర్తించారు. మళ్లీ కేంద్రంలో నరేంద్రమోడీ ప్రధాని అయ్యే సూచనలు కన్పిస్తుండడంతో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కూడా దూరదృష్టితో భవిష్యత్ అవసరాల కోసం బిజెపితో పొత్తుకు సైఅన్నారు. మొత్తంమీద ఈ మూడు పార్టీల కలయిక ద్వారా మళ్లీ ఈ 2024లో నాటి2014 చరిత్ర పునరావృతం కాబోతున్న మాటవాస్తవం. ఎపి ప్రజలచూపు మార్పు వైపు అనేవిధంగా పరిస్థితులు మారినందున నేటి అరాచక పాలన, అవినీతి పాలన, విధ్వంసాల పాలనకు ప్రజలు స్వస్తి చెబుతూ ప్రజాపాలన కోసం 'సిద్ధం' అయ్యారు. ●

# వినియోగదారుల హక్కుల సాధనలో ఆధునిక పరిజ్ఞానం

మోటె చిరంజీవి

మనం కొనే చాలా వస్తువులకు రసీదులు ఉండవు. ఒకవేళ ఉన్నా మనం వాటిని అలా చూసి ఇలా పడేస్తాం. అయితే ఈ చిన్న కాగితం ముక్క చాలా పవర్‌ఫుల్ అన్న విషయం చాలా మందికి తెలియదు. ఓ వినియోగదారులుగా మీ హక్కులను రక్షించే శక్తి ఈ రసీదులకు ఉంటుంది. వస్తువులను కొని ఇంటికెళ్లి చూసుకునే సరికి అది నకిలీది అని తెలినా ఏమీచేయలేని పరిస్థితి. మనలో చాలా మంది సాధారణంగా డబ్బు ఇచ్చిపొందే సేవ లేదా వస్తువులో ఎలాంటి లోపంలేకుండా పొందే హక్కు వినియోగదారులకు ఉంటుంది. ఈ మధ్య ఆన్లైన్‌లో షాపింగ్ ఎక్కువైపోయింది. బుక్ చేసినటువంటి ఆర్డర్ ఇంటికి వచ్చినప్పుడు మనం అందుబాటులో ఉండొచ్చు. ఉండకపోవచ్చు. దాన్ని మన పక్కింటి వారికి ఇవ్వమని చెప్తాము. అలా కూడా కొంత ఇబ్బంది జరుగుతుంది. వినియోగదారులకు వారికి ఉన్న హక్కులపై అవగాహన చాలా తక్కువ. మార్కెట్ విస్తరణ పెరిగింది. దాదాపు అన్ని నిత్యావసర వస్తువులను, సేవను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో మోసాలు జరిగిన సందర్భాల్లో వినియోగదారులు న్యాయపోరాటం చేసి తమ హక్కులను కాపాడుకోవాలి. ఇది జరగాలంటే అసలు వాళ్ల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి. అమ్మకందారుల నుంచి ఏదైనా వస్తువు కొన్నప్పుడు అది నాసిరకం అని తేలితే వారిపై న్యాయపోరాటం చేయడమే వినియోగదారులకు ఉన్నహక్కు. ఈ పోరాటంలోఅమ్మకందారుడు లేదా ఉత్పత్తిదారుడి నుంచి నష్ట పరిహారం పొందే హక్కు ఉంటుంది. దాని కంటే ముందు కొనే వస్తువుల్లో లేదా సేవల్లో నాణ్యత, స్వచ్ఛత, ధర వంటివి ఎలా ఉండాలనే సమాచారాన్ని వినియోగదారులు ముందుగా తెలుసుకోవాలి. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 15న నిర్వహించబడుతుంది. వినియోగదారులకు వస్తువుల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణాలకు సంబంధించిన సమాచారాన్ని అందించడం కోసం ఈ దినోత్సవం జరపబడుతుంది. 1962మార్చి 15 అమెరికా దిగువ సభలో వినియోగదారు హక్కుల బిల్లును ప్రతిపాదించగా అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్‌ఎఫ్ కెనడి అమెరికా ప్రజలకు మొదటిసారిగా నాలుగు వినియోగదారుల హక్కులు ప్రకటించారు. 1982లో అంతర్జాతీయ వినియోగదారుల సంఘం ప్రాంతీయ సంచాలకుడైన అన్వర్ ఫజల్ మార్చి 15తేదీని ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా జరుపుకోవాలని తీర్మానించగా, ప్రపంచవ్యాప్తంగా 1983 మార్చి 15నుండి ఈ దినోత్సవం నిర్వహించబడుతుంది. 1989 మార్చి 15న భారత ప్రభుత్వం వినియోగదారుల దినోత్సవాన్ని ప్రకటించింది. వినియోగదారులు వారి అవసరాలకోసం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వారి మేధస్సు అనేది ప్రతి సంవత్సరం మార్చి 15న జరుపుకునే ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంలో వ్యక్తపరుస్తారు. 2024 థీమ్ కృత్రిమ మేధస్సు ఎక్కువగా ఉత్పత్తులు, సేవలను రూపొందిస్తున్నందున, వినియోగదారు హక్కులను గౌరవించే నైతికత కోసం ఈ థీమ్‌ను ఉపయోగిస్తారు. వినియోగదారుల రక్షణ కోసం కృత్రిమ మేధస్సును ఏ విధంగా ఉపయోగించాలి అనే అంశాన్ని ఈ సంవత్సరంలో తీసు



కొని, వినియోగదారుల కోసం న్యాయమైన, బాధ్యతాయుతమైన మేధస్సుతో పనిచేయాలనే థీమ్‌ను 2024 వినియోగదారుల దినోత్సవం సందర్భంగా తీసుకోవడం జరిగింది. వినియోగదారుల హక్కులు, వినియోగదారుల రక్షణ, సాధికారతపై ప్రపంచ అవగాహన పెంచుతుంది. 100కి పైగా దేశాలలో 200 మంది వినియోగదారులు న్యాయవాద సభ్యులతో, ఈ ప్రపంచ సహకార దినోత్సవాన్ని సమన్వయం చేసుకోవడంలో కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ పని చేస్తుంది. గత సంవత్సరం, క్లీన్ ఎనర్జీకి పరివర్తనలో వినియోగదారులను రక్షించడానికి, ఎనర్జీలీడర్‌లను ఒకచోట చేర్చారు. 2022లో, ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది వినియోగదారులకు సరసమైన డిజిటల్ ఫైనాన్స్‌కోసం పిలుపు నిచ్చింది. ఈ సంవత్సరం, కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ ప్రపంచ వినియోగదారుల హక్కులదినోత్సవం 2024కి థీమ్‌గా 'వినియోగదారుల కోసం సరసమైన, బాధ్యతాయుతమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని ఎంపిక చేసింది. ఉత్పాదక ఏఐలో పురోగతి డిజిటల్ ప్రపంచాన్ని తుఫానుగా తీసుకుంది. పని చేసే విధానం, కమ్యూనికేట్ చేయడం, సమాచారాన్ని సేకరించడం, మరెన్నో విషయాలలో ప్రజల జీవితాలపై అపారమైన ప్రభావం చూపేలా సాంకేతికత సెట్ చేయబడింది. ఇది వినియోగదారుల భద్రత, డిజిటల్ ఫెయిర్‌నెస్‌పై కూడా తీవ్రమైన ప్రభావాలను కలిగి ఉంటుంది. తప్పుడు సమాచారం, గోప్యతా ఉల్లంఘనలు, వివక్షతతో కూడిన పద్ధతులు ఆందోళనలు, అలాగే ఏఐ ఆధారిత ప్లాట్‌ఫారమ్‌లు తప్పుడు సమాచారాన్ని ఎలా వ్యాప్తిచేయగలవు, వాటిని నివారించడానికి ఏం చేయాలి అనే విషయాన్ని తెలుసుకోవచ్చు. న్యాయమైన, బాధ్యతాయుతమైన కృత్రిమ మేధస్సుకోసం, ఇతర సమస్యలను పరిష్కరించడానికి ఇది ఎంతగానో తోడ్పడుతుంది. ప్రతి సంవత్సరం మార్చి 15న జరుపుకునే ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంఅంతిమ లక్ష్యం వినియోగదారులకు సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవడానికి, అవసరమైన మొత్తం సమాచారాన్ని కలిగి ఉండేలా చూడడం. ఈ రోజు చరిత్ర ఆసక్తికరమైనది. కన్స్యూమర్స్ ఇంటర్నేషనల్ ఏటా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఏర్పాటు చేసి నిర్వహిస్తుంది. కన్సూమర్స్ ఇంటర్నేషనల్ అనేది 1960లో స్థాపించబడిన వినియోగదారుల సంస్థల ప్రపంచ సమాఖ్య, ఈ సంస్థ వినియోగదారుల కోసం స్వతంత్ర, ప్రభావవంతమైన వాయిస్‌గా స్థాపించబడింది. వినియోగదారుల అనుభవాలను అర్థం చేసుకోవడానికి సోషల్ మీడియా ప్రచారం ద్వారా జనరేటివ్ ఏఐ చాట్‌బాట్‌లపై ప్రజలకు అవగాహన కల్పించాలి. వినియోగదారుల విశ్వాసానికి పునాదిని నిర్మించాలి. హానికరమైన పద్ధతులను తగ్గించడానికి, విధానపరమైన నిర్ణయాలు ఎక్కడ అవసరమో గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించాలి. వస్తువు ఉపయోగించడానికి తగ్గట్టుగా లేకపోయినా, ఆస్తి, ప్రాణనష్టం కలిగించే విధంగా ఉన్నా ఆ వస్తువు అమ్మినవారిపై ఫిర్యాదు చేసి తమహక్కు కాపాడుకోవడమే వినియోగదారుల హక్కుల్లో ఉండే మొదటి అంశం. వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాన్ని 1986లో భారత పార్లమెంట్‌లో ప్రవేశపెట్టగా అది 1987డిసెంబర్‌లో దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చింది. వినియోగదారులు ఆన్‌లైన్‌లోనూ ఫిర్యాదుచేసే అవకాశాన్ని కల్పించారు. ఫిర్యాదును 48గంటల్లో స్వీకరించి వాటిని నెలరోజుల్లో పరిష్కరించే విధంగా సూచనలు చేశారు. వీలైతే ఫాస్ట్‌ట్రాక్ ప్రాతిపదికన ఫిర్యాదులనుపరిష్కరించే కీలకసంస్కరణలు సూచించారు. వస్తువు ఉత్పత్తి చేసే కంపెనీలు, వాటిపై జవాబుదారీతనం ఉండే విధంగా చట్టంలో అనేకఅంశాలనుజోడించారు. వినియోగదారులకు ఉండే హక్కులు, వాటిని పరిష్కరించుకునే మార్గాలను స్పష్టంగా పేర్కొన్నారు. వస్తువు కొన్నచోటే కేసు వేయాల్సిన అవసరం లేకుండా ఎక్కడైనా వేసే అవకాశం కల్పించారు. ఇలా అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వినియోగదారుల హక్కులను సాధించే దిశగా డిజిటల్ వ్యవస్థ, సోషల్ మీడియా, కొత్త కొత్త సాఫ్ట్‌వేర్ ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. వీటి ద్వారానే వినియోగదారుల కేసులను త్వరగాపరిష్కరించడం జరుగుతుంది. ●

15-3pg5f.qxd:15-3pg5f.qxd 1/1/02 7:18 AM Page 1



# పార్లమెంటులో రైతుల వాణిగా
# ఇండియా కూటమి సర్కార్!



## నాసిక్‌లో రైతులతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**నాసిక్, మార్చి 14:** ఇండియా కూటమి అధికారంలోకి వస్తే రైతువాణిగా నిలుస్తుందని రైతాంగపరిరక్షణకు విధివిధానాలను రూపొంది స్తుందని ఎఐసిసి మాజీ అద్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. నాసిక్‌లోని చంద్‌వాడ్‌లో రైతుర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎన్సీపీ శరద్‌పవార్; అధినేత శరద్‌ఫవార్; శివసేన యుబిటి ఎంపి సంజయ్ రౌత్‌లతో కలిసి భారత్ జోడోన్యాయ్‌యాత్రలో భాగంగా ఆయన ర్యాలీలో మాట్లాడారు. ఇండియా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతుల వాణిగానే నిలుస్తుందని, వారి ఆకాంక్షల సాధనకు కృషిచేస్తుందని, రైతులకు రుణమాఫీ అమలుచేస్తామని, పంటలబీమా పథకం పునర్‌వ్యవస్థీకరిస్తామని రైతులకు గిట్టుబాటుధరలు అందించేందుకుగాను ఎగుమతి దిగుమతి విధానాలను కూడా రూపకల్పనచేస్తామ న్నారు. జిఎస్టీనుంచి వ్యవసాయాన్ని మినహా యిస్తామని, ఒకే పన్ను వ్యవస్థపై పనిచేస్తామని అన్నారు. వాయనాడు ఎంపి కూడా అయిన రాహుల్ మాట్లాడుతూ కనీసమద్దతు ధరలకు చట్టబద్ధత కల్పిస్తామని, స్వామినాథన్ కమిటీ నివేదికలు అమలుచేస్తామన్నారు. దేశంలోని 70శాతం జనాభాకు ఉన్న సంపదతో సరిసమా నంగా కేవలం 20నుంచి 25 మంది సంపన్నుల మధ్యనే ఉన్నదన్నారు. పారిశ్రామికవేత్తలకు నరేంద్రమోడీ ప్రభుత్వం 16 లక్షలకోట్లు రుణాలను రద్దుచేసిందన్నారు. ఈ రద్దుచేసిన రుణాలమొత్తం మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి 24 ఏళ్లపాటు ఖర్చుచేయ వచ్చని, 35 వేల కోట్లు ఇందుకు సంబంధించి ప్రతి ఏటా ఖర్చుచేస్తున్నామని అంతకంటే ఎక్కువ మొత్తాన్ని పారిశ్రామికవేత్తలకు రదు ్దచేసిందంటే ఎంఎన్‌రేగాకు ఈమొత్తం 24 ఏళ్ల పాటు వెచ్చించవచ్చని అన్నారు. గత యుపిఎ ప్రభుత్వం 70వేల కోట్ల రైతు రుణాలను రద్దుచేసిందని గుర్తుచేసారు. సంపన్నుల రుణాలను రద్దుచేస్తుంటే రైతుల రుణాలు కూడా రద్దుచేసి లబ్ధిచేకూర్చాలని కోరారు. అగ్నివీర్‌ల నియామకం లోపభూయిష్టంగా ఉందని, పింఛన్, మార్టిరడమ్ హోదా అంటే అమర వీరుల హోదాను తొలగించడం అన్యాయమని, కేవలం ఆరునెలలపాటే వారికి శిక్షణ ఇవ్వడం లోపభూయిష్టంగా ఉందన్నారు. జవాన్‌లను కిసాన్‌లను పరిరక్షించకపోతే ఏదేశం అయినా ప్రగతిసాధించలేదని అందుకే జైజవాన్; జైకిసాన్ నినాదంతో ముందుకువెళ్లాలని అన్నారు.



## వ్యతిరేకతవల్లనే అభ్యర్థులను మార్చిన బిజెపి!

**న్యూఢిల్లీ, మార్చి 14:** దేశరాజధానిలో పోటీచేసే అభ్యర్థుల జాబితాలను రెండుసార్లు మార్చి మరీ జాగ్రత్తలు తీసుకున్నదంటే బిజెపిపట్ల వ్యతిరేకత ఎక్కువ ఉన్నట్లుగా హైకమాండ్ గుర్తించింది. అందుకోసమే అభ్యర్థులను ఆచితూచి ఎంపిక చేస్తోంది. ఏడుస్థానాల్లో ప్రతి స్థానంపైనా ప్రత్యేక శ్రద్ధను చూపించింది. 2014లో ఢిల్లీలో మొత్తం ఏడుస్థానాలను బిజెపి గెలిచింది. 2019లో కూడా అదే జెండాను ఎగురవేసింది. గెలుపు తప్పదని భావిస్తున్నా ఈసారి ఏడు స్థానాల్లో ఆరు సిట్టింగ్ అభ్యర్థులను మార్చేసింది.

ఇక గాయకుడుగా రాజకీయాల్లోకి వచ్చిన మనోజ్ తివారి ఒక్కడినే కొనసాగించింది. టికెట్లు నిరాకరించినవారిలో హర్ష వర్ధన్, మీనాక్షిలేఖి, రమేష్ బిదూరి, పర్వేష్ సాహిబ్‌సింగ్ వర్మలున్నారు. వీరంతా రెండు పర్యాయాలు ఎంపిలుగా గెలిచినవారే. మరొకరు క్రికెట్‌నుంచి రాజకీయాల్లోకి వచ్చిన గౌతమ్‌గంభీర్, గాయకుడు హంస్‌రాజ్ హాన్స్ ఇద్దరినీ కూడా డ్రాప్ చేసారు. అభ్యర్థుల ఎంపిక కేవలం గెలుపు అవకాశాల ఆధారంగా మాత్రమే జరిగిందని చెపుతు న్నారు. వీరిలో బిదూరి, వర్మలు వివాదాస్పద వ్యాఖ్యలుచేయడంతో పార్టీకి ఇబ్బందులు ఎదుర య్యాయి. ఇక గంభీర్ అయితే ఎన్నికల రాజకీ యాలనుంచి తననుమినహాయించాలని స్వయంగా కోరాడు. గంభీర్ వెనువెంటనే కేంద్రమాజీ మంత్రి హర్షవర్ధన్ కూడా అదేబాటలో నడిచారు. ఈసారి సుష్మస్వరాజ్ కుమార్తె బాన్సురి స్వరాజ్, యోగేంద్ర చందోలియా, హర్ష్‌మల్హోత్రా, ఢిల్లీ అసెంబ్లీ ప్రతిపక్ష నేత రామ్‌వీర్ సింగ్‌బిదూరి, వాణిజ్యసంఘాల నాయకుడు ప్రవీణ్ ఖండేల్వాల్, కమల్‌జీత్ షెరావత్‌లున్నారు. వీరిలో బాన్సురి స్వరాజ్ మినహా ఇతరులంతా సంస్థాగతంగా పార్టీ రాజకీయాల్లో పెరిగినవారే.

ఇక భోజ్‌పురి చిత్రసీమలో వెలుగు వెలిగిన గాయకుడు నటుడు తివారి సమాజ్‌వాదిపార్టీనుంచి ప్రారంభించి బిజెపిలోచేరారు. ఈశాన్యఢిల్లీనుంచి రెండుపర్యా యాలు ఎన్నికయ్యారు. ఢిల్లీ బిజెపికి అధ్యక్షుడుగా కూడా కొనసాగారు. పూర్వాంచల్ ప్రాంతంనుంచి వచ్చిన వలస నాయకుడుగా చెపుతారు. ఉత్తర యుపి, పశ్చిమ బీహార్ ప్రాంతాన్ని పూర్వాంచల్‌గా పిలుస్తారు. ఇక బిజెపి సంగతి అలా ఉంచితే సీట్ల వాటాపంపకాల్లో ఇండియా కూటమి కాంగ్రెస్, ఆప్‌ల మధ్య ఖరార యింది. కాంగ్రెస్ మూడుస్థా నాలు, ఆప్ నాలుగు స్థానాల్లో పోటీచేస్తుంది. గత ఎన్నికల్లో ఆప్‌కు 18శాతం, కాంగ్రెస్‌కు 22శాతం ఓట్లు వచ్చాయి. బిజెపికి 57శాతం ఓట్లు వచ్చాయి. 2014లో ఆప్‌కు 33శాతం ఓటుషేర్‌వస్తే కాంగ్రెస్‌కు కేవలం 15శాతం మాత్రమే వచ్చింది.



## బీహార్‌లో బిజెపి ఆధిక్యత

### అత్యధికంగా 17 ఎంపి స్థానాల్లో పోటీ

**పాట్నా, మార్చి 14:** బీహార్‌లో బిజెపి డామినేషన్ కనిపిస్తున్నది. మొత్తం 40 ఎంపి స్థానాలకుగాను అత్యధికంగా 17 ఎంపి స్థానాల్లో బిజెపి పోటీ చేయనున్నది. తిరిగి ఎన్డీయే కూటమిలో చేరిన సిఎం నితీష్ కుమార్‌కు చెందిన జెడి గతంలో 17 స్థానాల్లో పోటీ చేయగా ఈసారి 16 స్థానాల్లో పోటీకి పరిమితమైంది. లోక్‌జనశక్తి పార్టీకి చెందిన చిరాగ్ పాశ్వాన్‌కు అయిదు సీట్లు, ఉపేంద్ర కుష్వాహా, జితన్‌రామ్ మాంఝీకి చెందిన పార్టీ లకు ఒక్కో సీటు కేటాయించారు. కాగా ఎల్జేపి నేత చిరాగ్ పాశ్వాన్, బిజెపి మధ్య సుదీర్ఘ ప్రతిష్టం భనకు దారితీసింది. బిజెపి తొలుత ఎల్జేపికి ఆరు సీట్లు కేటాయిస్తామని చెప్పింది. అయితే ప్రతిపక్ష కూటమి ఇండియా ఎల్జేపికి ఎనిమిది సీట్లు ఆఫర్ చేసింది. 2019లో బీహార్‌లో ఆపార్టీ గెలిచిన ఆరు స్థానాలతో పాటు పొరుగున ఉన్న ఉత్తరప్రదేశ్ మరో రెండు స్థానాలు కేటాయిస్తామని హామీ ఇచ్చింది. మరోవైపు బిజెపికి బద్ధుడైన చిరాగ్ పాశ్వాన్ చివరకు అయిదు స్థానాలతో సరిపెట్టుకు న్నాడు. బాబాయ్ పశుపతి పరాస్‌కు తన కోటా నుంచి సీటు ఇవ్వబోనని ఆయనతో సమావేశం తర్వాత వెల్లడించారు.

## బీహార్‌లో 11 లోక్‌సభ స్థానాలకు మజ్లిస్ పోటీ!



### పార్టీ రాష్ట్ర చీఫ్ అఖ్తరుల్ ఇమాన్

**కిషన్‌గంజ్(బీహార్), మార్చి 14:** లోక్‌సభ ఎన్నికల్లో మజ్లిస్‌పార్టీ బీహార్‌లోని 11 లోక్‌సభ స్థానాల్లో పోటీచేస్తుందని ఆపార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ప్రకటించారు. దర్భంగా, భాగల్పూర్, కారా కత్, బుక్సర్; గయ, ముజఫరాపూర్, ఉజియార్ పూర్‌లతోపాటు సీమాంచల్‌లోని నాలుగుస్థానాలు పూర్ణియా, కటిహార్, అరారియా, కిషన్‌గంజ్ స్థానాల్లో పోటీచేస్తామని వెల్లడించారు. బీహార్‌లోని మొత్తం 40 స్థానాల్లో తమ పార్టీ 11 లోక్‌సభ స్థానాల్లో పోటీచేస్తుందని ఆపార్టీ రాష్ట్రచీఫ్ అక్తరుల్ ఇమాన్ చెప్పారు. తమపార్టీ పోటీచేసేస్థానాల్లో ముస్లిం ఓటుబ్యాంకు పుష్కలంగా ఉందన్నారు. మీడియాతో మాట్లాడుతూ మొత్తం 11 స్థానాలకు తమ అభ్యర్థులను పోటీకి దించుతున్నట్లు ఇమాన్ చెప్పారు. కిషన్‌గంజ్‌నుంచి పార్టీ తన అభ్యర్థి త్వాన్ని ఖరారుచేసిందని, ఇతర స్థానాల అభ్యర్థు లను కూడా సత్వరమే ప్రకటిస్తామని చెప్పారు. తమ పార్టీ కేవలం ముస్లింలకు మాత్రమే ప్రాతి నిధ్యం వహిస్తుందన్న వాదనను ఆయన కొట్టివే సారు. మా ఎన్నికల రాజకీయాలు కేవలం ముస్లిం లకే పరిమితం కాలేదని, ముస్లిం ఓటుబ్యాంకు ఉన్న బీహార్ ప్రాంతంపైనే కాదని అన్నారు. వెనుకబాటుతనం, పేదరికం, నిరక్షరాస్యత వంటి వాటిపై తమ పార్టీ పోరాడుతోందని ఇవి ఎక్కడ ఉన్నా తమ పార్టీ వారి శ్రేయస్సుకు కృషిచేస్తుం దన్నారు. 2020 అసెంబ్లీఎన్నికల్లో మజ్లిస్ పార్టీ ఐదు అసెంబ్లీ స్థానాలు గెలిచింది. ఆ తర్వాత నలు గురు ఎమ్మెల్యేలు ఆర్జేడీతో కలిసి వెళ్లిపోయారు. పార్టీకి సీమాంచల్‌లో మంచి పట్టు ఉందని మొత్తం 24 అసెంబ్లీ, నాలుగు పార్లమెంటరీ స్థానాలు న్నాయని ఇమాన్ గుర్తుచేసారు. పూర్ణియా, కిషన్ గంజ్, అరారియా స్థానాలు గెలిచింది. అరారియా జిల్లాలో జోకిహాట్‌స్థానం గెలిచింది. ఇటీవలే పార్టీ జాతీయ అధ్యక్షుడు ఎంపి అసదుద్దీన్ ఒవైసీ సీమాంచల్ పర్యటనలో కొన్ని ర్యాలీల్లో ప్రసంగిం చారని, అప్పుడే కిషన్‌గంజ్‌కు తన అభ్యర్థిత్వం ప్రకటించారని ఇమాన్ తెలిపారు.

## 18 ఒటిటిలపై కేంద్రం నిషేధం




**న్యూఢిల్లీ, మార్చి 14:** అశ్లీల కంటెంట్‌ను ప్రసారం చేస్తున్న ఆన్‌లైన్ వేదికలపై కేంద్రం కొరడా ఝుళిపించింది. పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ వాటి ప్రసారాల్లో మార్పు రాకపోవడంతో 18 ఒటిటి ప్లాట్‌ఫామ్‌లు, 19 వెబ్‌సైట్‌లు, 10 యాప్‌లు, 57 సోషల్ మీడియా ఖాతాలను తొలగించినట్లు తెలిపింది. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ గురువారం ఒకప్రకటన విడుదల చేసింది. తొలగించిన యాప్‌లలో ఏడు గూగుల్ ప్లేస్టోర్‌లోవి కాగా, మూడు ఆపిల్ యాప్‌స్టోర్‌లోనివిగా గుర్తించారు. సోషల్ మీడియా ఖాతాల్లో ఫేస్‌బుక్‌లో 12, ఇన్‌స్టాగ్రామ్‌లో 17, ఎక్స్‌లో 16, యూట్యూబ్‌లో 12 ఉన్నట్లు తెలిపింది.

రెండు రోజుల క్రితం కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ దేశీయంగా ఉన్న 18 ఒటిటి వేదికలు అసభ్యకర కంటెంట్‌ను ప్రసారం చేస్తున్నాయని, వాటిపై చర్యలు ఉంటాయని ప్రకటించారు. తొలగించిన ఒటిటిలకు కోటికిపైగా డౌన్‌లోడ్స్ ఉన్నట్లు తెలిపారు. ఇవి సోషల్ మీడియా ద్వారా అశ్లీల కంటెంట్‌కు సంబంధించిన ట్రైలర్, దృశ్యాలు, వెబ్‌లింక్‌లను ప్రచారం చేస్తున్నాయని వెల్లడించారు. ప్రతి ఒటిటి ప్లాట్‌ఫామ్‌కు 32 లక్షల వీక్షణలు ఉన్నట్లు తెలిపారు. భారత్‌లో ఒటిటి పరిశ్రమ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. ఇందులో భాగంగా వెబ్‌సిరీస్‌లకు ఒటిటి అవార్డులను ప్రవేశ పెట్టామన్నారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వాటిపై తప్పక చర్యలుంటాయని ప్రకటనలో పేర్కొన్నారు.

## పళనిస్వామిపై స్టాలిన్ పరువునష్టం దావా




### డ్రగ్స్ కేసులో ఆరోపణలు

**చెన్నై,మార్చి 14:** మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామిపై సిఎం స్టాలిన్ పరువు నష్టం దావా వేశారు.ఇటీవల భారీ మాదక ద్రవ్యాల రాకెట్ బయటపడిన సంగతి తెలిసిందే.దీనిలో సినీ నిర్మాత డీఎంకే బహిష్కృత నేత జాఫర్ సాధిక్ పేరు వెలుగులోకి రావడం తమిళనాడు రాజకీ యాల్లో చర్చనీయాంశంగా మారింది.ఈ నేప థ్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై అన్నా డిఎంకె, బిజెపి నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.ఈ కేసులో తనకు సంబంధాలున్నాయంటూ విపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. అన్నాడిఎంకే ప్రధాన కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి పళని స్వామి, బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు అన్నామలైపై పరువు నష్టం దావా వేశారు.రాజకీయ శత్రుత్వంతో ముఖ్యమంత్రి ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఆరోపణలు చేశారంటూ ఆ దావాలో పేర్కొన్నారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీ పోలీసులు,ఎన్‌సిబి సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ ద్వారా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నెట్‌వర్క్‌ను అధికారులు ఛేదించిన సంగతి తెలిసిందే ఈ నెట్‌వర్క్ భారత్ సహా మలేసియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలకు విస్తరించినట్లు విచారణ తేలింది.ఈ వ్యవహారంలో తమిళ సినీ పరిశ్రమకు చెందిన నిర్మాత జాఫర్ సాధిక్ కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. సాధిక్..డీఎంకే పార్టీ ఎన్‌ఆర్‌ఐ విభాగానికి చెందిన ఆఫీస్ బేరర్ ఇటీవల బయటపడిన భారీ డ్రగ్ రాకెట్‌లో కీలకపాత్ర పోషించినట్లు అధికారులు గుర్తించారు. అతడు క్రమశిక్షణను ఉల్లంఘించి చెడ్డ పేరు తీసుకొచ్చినట్లు డిఎంకే పేర్కొంది. జాఫర్‌ను ప్రాథమిక సభ్యత్వంతోపాటు ఎన్‌ఆర్‌ఐ విభాగం పదవి నుంచి తొలగించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి దురైమురుగన్ ప్రకటించారు.



## స్వయంగా యుద్ధ ట్యాంకు నడిపిన కిమ్

**సియోల్, మార్చి 14:** ఉత్తరకొరియా ఈ మధ్య కాలంలో నిరంతర యుద్ధ సన్నద్ధత, ఆయుధాల ప్రయోగ పరీక్షలతో వార్తల్లో నిలుస్తోంది. అగ్రరాజ్యం అమెరికా, పొరుగుదేశం దక్షిణ కొరియాకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు చేస్తోంది. స్వయంగా ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఎప్పటికప్పుడు సైనిక సన్నద్ధతను పర్యవేక్షిస్తున్నారు. తాజాగా ఆయన సొంతంగా ఓ యుద్ధ ట్యాంకును నడిపినట్లు ఆ దేశ అధికారిక మీడియా వెల్లడించింది. వాటికి సంబంధించిన ఫొటోలను విడుదల చేసింది.

సైనిక స్ఫూర్తి నింపేందుకు స్వయంగా కిమ్ రంగంలోకి దిగినట్లు కూడా పేర్కొంది. ఇటీవల అభివృద్ధి చేసిన ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన ట్యాంకుల పనితీరును సైనికులతో ఆయన పర్యవేక్షించినట్లు తెలిపింది. అమెరికా, దక్షిణ కొరియా వార్షిక సైనిక విన్యాసాలు గురువారంతో ముగిసాయి. వీటిని ఉత్తర కొరియా తమపై ఆక్రమణకు సన్నాహకంగా అనుమాని స్తోంది. ఈ నేపథ్యంలో ప్రతిస్పందనగా ట్యాంకు లతో తమ పాటవాన్ని ప్రదర్శిస్తోంది. భారీ యుద్ధ ట్యాంకులతో చేసిన విన్యాసాల్లో ఉత్తర కొరియా సైన్యం అత్యంత కఠిన పరిస్థితుల్లో శత్రువులను ఎదుర్కోవడానికి సిద్ధమైనట్లు కూడా వెల్లడించింది. డమ్మీ లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని అత్యంత కచ్చితత్వంతో ధ్వంసం చేసినట్లు చెప్పింది.

## ఆర్మీ మేజర్, 16 మంది జవాన్లపై దాడి

### ధాబా యజమాని, మరో ముగ్గురు అరెస్ట్

**చండీగఢ్, మార్చి 14:** ఆర్మీ మేజర్, 16 మంది జవాన్లపై సుమారు 35 మంది దాడి చేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు దాబా యజమానితో సహా నలుగురిని అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మిగతా నిందితుల కోసం వెతుకు తున్నారు. పంజాబ్‌లోని రోపార్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. లడఖ్ స్కౌట్స్‌కు చెందిన మేజర్ సచిన్‌సింగ్ కుంతల్, 16 మంది సైనికులు లాహౌల్‌లో జరిగిన స్నో మారథాన్‌లో పాల్గొని విజయం సాధించారు. అనంతరం తిరిగి వస్తున్న వారు సోమవారం రాత్రి మనాలి, రోపర్ రహదారి లోని భరత్‌ఫుడ్ సమీపంలో రోడ్డుపక్కన ఉన్న ఆల్‌ఫైన్ దాబా వద్ద ఫుడ్ కోసం ఆగారు. కాగా, తిన్న తరువాత యుపిఐ ద్వారా బిల్లు చెల్లిస్తామని ఆర్మీ మేజర్, జవాన్లు తెలిపారు. అయితే క్యాష్ కావాలని దాబా యజమాని డిమాండ్ చేశారు. ఆర్మీ మేజర్ ఆన్‌లైన్‌లో బిల్లు చెల్లించడంతో దాబా యజమాని వాగ్వాదానికి దిగాడు. ఈ నేపథ్యంలో దాబాకు చెందిన సుమారు 35 మంది వ్యక్తులు, ఆర్మీమేజర్, జవాన్లపై దాడి చేశారు.

ముఖంపై పంచ్‌లు ఇవ్వడంతోపాటుకర్రలు, ఇనుప రాడ్లతో వారిని కొట్టారు. అనంతరం అక్కడి నుంచి పారిపోయారు. మరోవైపు ఈ దాడిలో ఆర్మీమేజర్ తీవ్రంగా గాయపడిన సొమ్మసిల్లి పడిపోయారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆర్మీమేజర్, సైనికులను ఆసుపత్రికి తరలించారు. దాబా యజమాని, మేనేజర్‌తో సహా నలుగురిని అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మిగతా నిందితుల కోసం పోలీసులు వెతుకుతున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పదేళ్ల క్రితం మలేసియా విమానం అదృశ్యం



### పైలట్ ఆత్మహత్య స్కెచ్!

**కౌలాలంపూర్, మార్చి 14:** మలేసియా ఎయిర్‌లైన్స్ విమానం ఎంహెచ్ 370 అదృశ్యమై పదేళ్ల అవుతోంది. ఇప్పటికీ ఈ విమానం మిస్సింగ్ ఓ మిస్టరీగా మిగిలింది. దీనికి సంబంధించి పలు కథనాలు వార్తల రూపంలో తెరపైకి వస్తూనే ఉన్నాయి. మార్చి 8, 2014 మలేసియాలోని కౌలాలంపూర్ నుంచి చైనాలోని బీజింగ్‌కు వెళ్తున్న మలేషియా ఎయిర్‌లైన్స్ విమానం ఎంహెచ్ 370 అదృశ్యమైంది. ఈ విమానాన్ని గుర్తించడానికి అనేక అంతర్జాతీయ ప్రయత్నాలు చేసినప్పటికీ, విమానం విడిభాగాలుగానీ, దాని అదృశ్యానికి సంబంధించిన కచ్చితమైన వివరాలు గానీ గుర్తించలేకపోయారు. ప్రమాద సమయంలో ఈ విమానంలో 239 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ విమానం కౌలాలం పూర్‌లో టేకాఫ్ అయ్యాక 39 నిమిషాల తర్వాత ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌తో సిగ్నల్ కోల్పోయి అదృశ్యం అయింది. ఈ విమానం అదృశ్యంపై పరిశోధన చేసిన బృందంలోని సభ్యుడైన బ్రిటన్ ఏవియేషన్ నిపుణుడు, పైలట్ సైమన్ హార్డీ తాజాగా కీలక విషయాలు వెల్లడించారు. దీనిపై పరిశోధన చేసిన హార్.. ఈ విమాన అదృశ్యం సదరు పైలట్ జహరీ అహ్మద్ షా ఆత్మహత్య చేసుకోవా లనే పథకంలో భాగంగానే జరిగినట్లు వెల్లడించారు.

ఎంహెచ్ 370 విమానం పైలట్ జహరీ అహ్మద్ షా.. తోటి ప్రయాణికులను తన ఆత్మహత్య పథకంలో భాగంగా విమానం అదృశ్యం చేసినట్లు సైమన్ హార్డీ తెలిపారు. ప్రమాద సమయంలో దక్షిణ హిందూ సముద్రంలో గీల్విన్క్ ఫ్రాక్చర్ జోన్‌లో విమానం అదృశ్యం అయ్యేలా పైలట్ భావించినట్లు తన పరిశోధనలో తేలిందని పేర్కొన్నారు. విమానం అదృశ్యం విషయంలో ఎఫ్‌బిఐ పరిశోధనలో కూడా దాదాపు దగ్గరగా ఉన్న ఇటువంటి ఒక ముగింపు వచ్చినట్లు నివేదికలు ఉన్నాయని తెలిపారు. విమాన అదృశ్యానికి సంబంధించిన దర్యాప్తు 2017లో ముగిసింది. అయితే గతంలో హార్డీకి తన పరిశోధనను రుజువు చేసుకోవడానికి సమయం లేదని తెలిపారు. గతంలో ఎంహెచ్ 370 విమానం సముద్రంలో భూకంపాలు సంభవించే ప్రాంతంలో అదృశ్యంఅయినట్లు నమ్మినట్లు తెలిపారు.

## ఆసుపత్రిలో చేరిన మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్

**ముంబై, మార్చి 13:**జ్వరం ఛాతీలో ఇన్ఫెక్షన్‌తో మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు.మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ ఆసుపత్రిలో చేరారు. పుణేలోని భారతీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్లు, వైద్యుల బృందం ఆమె ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. భారత రాష్ట్రపతిగా పనిచేసిన తొలి మహిళగా ప్రతిభ చరిత్ర సృష్టించారు.2007 నుంచి 2012 వరకు పదవిలో ఉన్నారు.

## లోక్‌సభ ఎన్నికల బరిలో మైసూర్ మహారాజు



### సిట్టింగ్ ఎంపికి బిజెపి షాక్

**బెంగళూరు, మార్చి 14:** త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు 72 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాను బిజెపి విడుదల చేసింది. తొలి జాబితాలో దేశవ్యాప్తంగా 195 స్థానాలకు అభ్యర్థుల పేర్లను ఖరారు చేయగా, నేటి జాబితాలో పలువురు ప్రముఖులకు స్థానం కల్పించింది. ఇక ఈ జాబితాలో తెలంగాణ రాష్ట్రం నుంచి ఆరు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటిం చింది. రెండు లిస్ట్‌లు కలిపి ఇప్పటి వరకు మొత్తం 267 స్థానాలకు అభ్యర్థులను కాషాయ పార్టీ ప్రకటించింది. ఇక తాజా లిస్ట్‌లో కర్ణాటకలోని మైసూర్ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపి ప్రతాప్‌సింహాకు బిజెపి షాక్ ఇచ్చింది. మైసూర్ రాజ వంశీయుడు యదువీర్ కృష్ణదత్త చామరాజను బరిలోకి దింపింది. గతేడాది పార్ల మెంట్‌లో జరిగిన భద్రతా వైఫల్యం వివాదంలో మైసూర్ ఎంపి ప్రతాప్‌సింహా కేంద్రబిందువుగా ఉండటమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. డిసెంబర్‌లో శీతాకాల సమావేశాలు జరుగుతుండగా లోక్‌సభ సందర్శకుల గ్యాలరీ నుంచి ఇద్దరు ఆగంతకులు సభలోకి దూకిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో టియర్‌గ్యాస్‌ను ప్రయోగించారు. అయితే సత్వరమే స్పందించిన ఎంపిలు వాళ్లను నిలువరించి భద్రతా సిబ్బందికి అప్పగించారు. ఈ కేసులో నిందితులిద్దరూ మైసూర్ ఎంపి ప్రతాప్‌సింహాద్వారానే విజిటర్స్ పాస్‌లు పొందినట్లు అధికారులు గుర్తించారు. పార్లమెంట్ భద్రతా ఉల్లంఘన ఘటనపై ప్రభుత్వం, ప్రతిపక్ష పార్టీల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. దీనిపై సభలో ప్రధాని నరేంద్రమోడీ ప్రకటన చేయాలని, ప్రతాప్‌సింహాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ వివాదం నేపథ్యంలోనే బిజెపి ప్రతాప్‌సింహాకు టికెట్ నిరాకరించినట్లు సమాచారం. ఇక లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ తనకు టికెట్ ఇవ్వకుంటే తన మద్దతుదారులు, అభిమానులు ఎలాంటి నిరసనలు చేపట్టరాదని మైసూర్ ఎంపి కోరారు. తన రాజకీయ ప్రయాణానికి ప్రధాని మోడీయే కారణమని, ఆయనకు రుణపడిఉంటానన్నారు. మోడీ కోసం అందరం కలిసి పనిచేద్దామని పిలుపు నిచ్చారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. అంతేగాక బిజెపి రెండో అభ్యర్థుల జాబితాను ప్రకటించిన వెంటనే మైసూర్ రాజ వంశాన్ని సింహా అభినందిం చారు. మహారాజా యదువీర్‌కు అభినందనలు తెలిపారు.

## బీహార్‌లో ఐదుసీట్లలో ఎల్జేపీ పోటీ

### తండ్రిస్థానం హాజీపూర్‌నుంచే చిరాగ్‌పాశ్వాన్



**న్యూఢిల్లీ, మార్చి 14:** బీహార్ లోక్‌సభ స్థానాల్లో బిజెపి ఎట్టకేలకు చిరాగ్‌పాశ్వాన్‌కే మొగ్గుచూపిం చింది. తన సమీపబంధువు పశుపతి పరాస్‌పై తన తండ్రి ప్రాతినిధ్యం వహిస్తున్న హాజీపూర్‌స్థానం నుంచే చిరాగ్‌పాశ్వాన్‌ను పోటీకి దించుతోంది. ఎన్డీయేపై అలిగి వెళ్లిన చిరాగ్ మళ్లీ కూటమిలోకి రావడంపై స్వాగతించిన బిజెపి చిరాగ్ ప్రాధాన్య తలను గుర్తించింది. బీహార్‌లో చిరాగ్‌పాశ్వాన్ లోక్‌జనశక్తిపార్టీకి ఐదు సీట్లు కావాలని తన తండ్రి రామ్‌విలాస్ పాశ్వాన్ ఏడుసార్లు ప్రాతినిధ్యం వహించిన హాజీపూర్ స్థానంకూడా తమకే కావాలనికోరారు. గత ఎన్నికల్లో చిరాగ్ బంధువు పశుపతిపరాస్ ఈస్థానంనుంచి గెలిచారు. ఇక ఉపేంద్ర కుష్వాహా, జితన్‌రామ్ మాంఝిలు ఒక్కొక్కస్థానం నుంచి పోటీచేస్తారు. చిరాగ్ పాశ్వాన్‌పై ధ్వజమెత్తిన పశుపతి పరాస్ బిజెపి మిత్రపక్షంగా మారినసంగతి తెలిసిందే.

ప్రతిపక్షంలోని ఆర్జేడీ తమకు ఎనిమిదిస్థానాలు ఇస్తామని చెప్పినా బిజెపితో చేసుకున్న ఒప్పందం, తన తండ్రి కాలంనుంచి ఉన్న అనుబంధం కారణంగా ఐదుసీట్లకే పరిమితం అయినట్లు చిరాగ్ చెప్పారు. బీహార్‌లో ఓట్లు చీలిక మొత్తం నితీష్ కుమార్ జెడియు, లాలూప్రసాద్ ఆర్జేడీ, బిజెపిల మధ్యనే ఉంటుందని అంచనా. పాశ్వాన్ ఓట్లు ఆరుశాతం వరకూ ఉండవచ్చని చిరాగ్ తండ్రి రామ్‌విలాస్‌పాశ్వాన్ ఈ కులం ఓట్లలో మంచి పలుకుబడి ఉన్ననేతగా ఎదిగారు. తన తండ్రి ఓటు బ్యాంకుకు చిరాగ్ అసలైన వారసుడిగా బిజెపి గుర్తిస్తోంది. అయితే నితీష్‌కుమార్‌తో ఉన్న విభేదాలు అలాగే కొనసాగుతున్నాయి. జనవరిలో ఎన్డీయేలో చేరినతర్వాత ఇప్పటివరకూ చిరాగ్ నితీష్‌ను కలవలేదు.ఇవన్నీ పక్కనపెడితే బిజెపి కూడా చిరాగ్‌పాశ్వాన్‌వైపే మొగ్గుచూపించింది.

15-3pg6exHMNWJQE.qxd:15-3pg6exHMNWJQE.qxd 1/1/02 7:07 AM Page 1



# పవన్ విజయం తథ్యం - పిఠాపురంలో జనసేన సంబరాలు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, పిఠాపురం, మార్చి 14, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో జనసేన తరుపున అధినేత పవన్ కళ్యాణ్ విజయం తథ్యమని పిఠాపురం జనసేన నాయకులు తెలిపారు. పిఠాపురం నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారని పవన్ కళ్యాణే ప్రకటించడంతో పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు వీర మహిళలకు ఆనందానికి అవధులు లేకున్నాయి. గురువారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగానే అధినాయకుడు పవన్‌కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నట్లుగా ఆయన స్వయంగా ప్రకటించారు. దీంతో ఒక్కసారిగా పిఠాపురంలో రాజకీయం ఊపందుకుంది. పార్టీకి చెందిన అధినేత పిఠాపురం నియోజకవర్గం నుండి పోటీ చేయడానికి ఆ పార్టీకి చెందిన నాయకులు సాధారంగా స్వాగతిస్తున్నట్లు చెప్పారు. అధినాయకుడు పవన్ పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నారని వార్త రావడంతో నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. సంబరాల్లో భాగంగా పార్టీ కార్యాలయం వద్ద బాణాసంచా కాల్చి, భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుధాకర్‌ను గెలిపించండి

## - మడకశిరను అభివృద్ధి చేసి చూపిస్తాం..
## - సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి

**మడకశిర టౌన్, మార్చి 14 ప్రభాతవార్త** మడకశిర పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన సభకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ బాలాజీ నగర్ నుంచి ర్యాలీగా వెళ్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకుల సమక్షంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులు అర్పించారు. గురువారం ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో 1989 నుంచి 35 సంవత్సరాలుగా గెలిచిన ఐదు సంవత్సరాలలో ఏమి అభివృద్ధి పనులు చేయాలనే విధి విధానాలు ముందే స్పష్టమైన క్లారిటీతో ముందుకు వెళ్తామన్నారు. మడకశిరలో రిజర్వు కావడం వల్ల నాకు అవకాశం లేదు. నాకు జన్మనిచ్చినటువంటి ఊరు మడకశిర ఇక్కడ ప్రధానమైనటువటి అంశాలు సాధించాలి. వచ్చే ఐదు సంవత్సరాలలో 50సంవత్సరాలకు కావాల్సిన ఆస్థిపాస్తులను సంపాదించాలనేది ప్రధాన లక్ష్యం అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో బళ్లారి టు బెంగుళూరు రైల్వే లైన్ ప్రారంభిచాం ఇప్పటికీ పూర్తి కాలేదన్నారు. మడకశిరలో ఎమ్మెల్యేగా సుధాకర్‌ను గెలిపిస్తే ఆరు మాసాల్లో రైల్వే లైన్ పూర్తి చేస్తామన్నారు. శ్రీరామిరెడ్డి తాగునీళ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇ ప్పటికీ చేర్చాలనిఉద్దేశ్యంతో ఏర్పాటు చేశామన్నారు. నిర్వీర్యం అయిపోయింది. రెండు సంవత్సరాల్లో మరమ్మత్తులు చేసి నియోజకవర్గంలోని ఇంటింటికి నీటిని అందించే బాధ్యత తీసుకుం టమన్నారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా కృష్ణ జలాలను మడకశిర నియోజక వర్గానికి తీసుకోవాలని ఉద్దేశ్యంతో కాలవల తవ్వించా మన్నారు. టిడిపి వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వాలు వచ్చిన 10 చెరువులకు కూడా నీళ్ల అందించ లేదన్నారు. వచ్చే ఐదేళ్లలో 320 చెరువులకు నీళ్ల నింపి చూపిస్తామన్నారు. గతంలో నేనురెవెన్యూ మంత్రిగా ఉన్నప్పుడు 16 ఎకరాలు పరిశ్రమల కోసం తీసుకొచ్చాకానీ ఎన్ని ప్రభుత్వాలు మారినా అందులో పరిశ్రమల స్థాపించలేదన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించలేదన్నారు. వచ్చే ఐదేళ్లలో పరిశ్రమలు స్థాపించి నియోజకవర్గంలో నిరుద్యో గులందరికీ ఉపాధి కల్పించేలా చూస్తామన్నారు. ప్రజల వద్దకు స్పష్టమైన మేనిఫెస్టోతో మడకశిర నియోజకవర్గ అభివృద్ధికై క ఆంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పాటుపడుతోందని భరోసా హామీ ఇస్తున్నానన్నారు. ఎమ్మెల్యేగా సుధాకర్‌ని గెలిపించుకుంటే ఢిల్లీలో నాకున్న పరిచయాలతో ఈ నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్లు నరసింహమూర్తి, ప్రభాకర్‌రెడ్డి, మండల పట్టణ కన్వీనర్లు బాబు, మంజునాథ్, నాగరాజు, డాక్టర్ రవిశంకర్, ఆవుల నాగరాజు, చౌడప్ప, శంకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళ నాయకురాలు నాగమ్మ, జ్యోతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి రెండవ జాబితాలో ఇద్దరు మహిళలకు అవకాశం

## - పుట్టపర్తి నుంచి పల్లె సింధూర రెడ్డి - కదిరి నుంచి యశోదమ్మ - మరో మూడు స్థానాలు పెండింగ్



పల్లె సింధూర రెడ్డి



యశోదమ్మ

**అనంతపురం, మార్చి 14 ప్రభాతవార్త బ్యూరో** తెలుగుదేశం పార్టీ రాబోయే ఎన్నికల్లో బరిలో దిగి అభ్యర్థులకు సంబంధించి గురువారం ప్రకటించిన రెండు జాబితాలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి ఇద్దరు మహిళలకు అవకాశం దక్కింది. అందులో పుట్టపర్తి శాసనసభ స్థానానికి పల్లె సింధూరరెడ్డి, కదిరి శాసనసభ స్థానానికి యశోదమ్మ పేర్లను ప్రకటించింది. పుట్టపర్తి స్థానానికి మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తీవ్రంగా ప్రయత్నించగా యువతకు చోటు ఇవ్వాలనే కారణంతో ఆయన కోడలు పల్లె సింధూరరెడ్డికి అవకాశం ఇచ్చారు. గత ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ తరపున విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన అనుభవం ఉంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఎన్నో కళాశాలలు ఉన్న శ్రీ బాలాజీ విద్యా సంస్థలకు పల్లె సింధూరరెడ్డిసెక్రెటరీ, ట్రెజరర్‌గా ఉండగా ఆమె భర్త పల్లె కృష్ణ కిషోర్‌రెడ్డి చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. పల్లె సింధూరరెడ్డి తండ్రి శంకర్‌రెడ్డి కేరళ రాష్ట్రానికి డిజిపిగా పని చేసి పదవి విరమణ పొందారు. రాజకీయాలంటే ఎంతో ఆసక్తి ఉన్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డికే టికెట్ ఇవ్వాలని ఆయన కుమారుడు, కోడలు కోరుకున్నప్పటికీ టిడిపి అధిష్టానం యువతకు, మహిళలకు అవకాశం ఇవ్వాలని పల్లె సింధూరారెడ్డి పేరును ఖరారు చేసినట్టు తెలుస్తోంది. పల్లె సింధూర రెడ్డి మొదటిసారి ఎన్నికల బరిలో దిగుతోంది. పుట్టపర్తి శాసనసభ స్థానానికి వైసీపీ అభ్యర్థిగా బరిలో దిగనున్న సిట్టింగ్ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి మధ్య పోరు జరగనుంది. ఇదిలా ఉండగా కదిరి శాసనసభ స్థానానికి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ రాబోయే ఎన్నికల్లో బరిలో దిగాలని తీవ్రంగా ప్రయత్నించారు. ఎన్నికల్లో గెలిచి తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రి కావాలని ఎన్నో ఆశలతో పార్టీ కోసం పని చేశారు. కదిరి శాసనసభ స్థానం నుంచి టిడిపి తరపున నాలుగు సార్లు పోటీ చేయగా ఒకసారి గెలుపొందారు. మహిళలకు అవకాశం ఇవ్వాలని ఆలోచనతో టిడిపి అధిష్టాన వర్గం మాజీఎ మ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సతీమణి యశోదమ్మకు టికెట్ ఇచ్చింది. గత 15 ఏళ్లుగా ఎన్నికల్లో ఎన్నికల సమయంలో టిడిపి తరపున యశోదమ్మకూడా ప్రచారం చేసిన అనుభవంఉంది.

# షేర్‌మహ్మద్‌పేటలో ఉద్రిక్తత టిడిపి ఫ్లెక్సీల చించివేత

## - 8 మందిపై బైండోవర్ కేసులు నమోదు

**జగ్గయ్యపేట, మార్చి 14, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహ్మద్‌పేటలో బుధవారం రాత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు హల్‌చల్‌చేసి టిడిపి కార్యకర్త ఇంటిపై దాడిచేశారని, పార్టీ ఫ్లెక్సీలు చింపివేసి రణరంగం సృష్టించారని ఆరోపిస్తూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం జగ్గయ్యపేట పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తంచేశారు. రానున్న ఎన్నికల్లో ఓటమి భయంతో గ్రామంలోని టిడిపి మైనార్టీ అభిమాని జాన్‌బాషా ఇంటిపై దాడికి తెగబడ్డారని ఆరోపించారు. నివారిస్తున్న మహిళపై కూడా దాడిచేసి రాళ్ళు విసిరి బీభత్సం సృష్టించారని, నియోజకవర్గ ప్రజాప్రతినిధి సమక్షంలోనే ఈదాడి జరుగగా పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని ధ్వజమెత్తారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఈ దాడులను ఖండించారు. కాగా జరిగిన సంఘటనలపై వైఎస్ఆర్‌సిపి, టిడిపిల నుండి మొత్తం 8 మందిని ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ తహసీల్దార్ ఎదుట నిలిపి బైండోవర్ చేసినట్లు సిఐ ఎం జానకీరామ్ తెలిపారు.

# నేటి నుంచి రెగ్యులర్ సర్వీసుగా సీమ వందే భారత్ రైలు - వేళల్లో మార్పులు

**గుంతకల్లు రైల్వే, మార్చి 14 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా కర్ణాటక లోని గుల్బర్గా-బెంగుళూరు-గుల్బర్గాల మధ్య ప్రారంభమైన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు రెగ్యులర్ సర్వీసులను నేటి (ఈ నెల 15 శుక్రవారం) నుంచి రెగ్యులర్ సర్వీసులుగా నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు త ఎలిపాయి. ఈ నెల 16న గుల్బర్గా నుంచి బెంగుళూరు వెళ్లే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు (శుక్రవారం మినహా) మిగిలిన ఆరు రోజుల్లో ప్రతిరోజు ఉదయం 05-15 గంటలకు గుల్బర్గా ను ంచి బయల్దేరి, రాయదుర్గం 06:53/54, మంత్రాలయం రోడ్ 07:08/10, గుంతకల్లు 08:25/30, అనంతపురం 09/28/30, యలహంక 12:45/47, బెంగుళూరుకు మద్యాహ్నం 2:00 గంటలకు చేరుకుంటుంది. ఈ నెల 15న తిరుగు ప్రయాణంలో బెంగుళూరు నుంచి గుల్బర్గా వెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు (గురువారం మినహా) ఆరు రోజుల్లో ప్రతి రోజు మధ్యాహ్నం 02:40 గంటలకు బెంగుళూరు నుంచి బయల్దేరి, యలహంక 03:03/05, అనంతపురం సాయంత్రం 05:58/06:00, గుంతకల్లు 07:00/05, మంత్రాలయం రోడ్ 08:18/20, రాయ చూరు 08:45/47, గుల్బర్గాకు రాత్రి 11:30 గంటలకు చేరుకుంటుంది.

# గీతాంజలి మృతిపై వైఎస్సార్సీ శవరాజకీయాలు

## - గుర్తుతెలియని శవంగా రెండు రోజులు ఎందుకు ఉంచారు?
## - రాష్ట్ర తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత ధ్వజం



**అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** వైసిపి సోషల్‌మీడియా కార్యకర్త గీతాంజలిని వైసిపినే హత్యచేసిందని, జగన్‌మోహన్‌రెడ్డి తన రాజకీయ లబ్ది కోసం ఎంతకైనా దిగజారుతారని, ఆడపిల్ల చావును కూడా శవరాజకీయాలకు వాడుకుంటున్నారని రాష్ట్ర మహిళా టిడిపి అధ్యక్షురాలు వంగలపూడి అని అన్నారు.. గీతాంజలి మృతిపై చేస్తున్న శవరాజకీయమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. అనుమానాస్పదంగా చనిపోయిందని ఒకసారి, హత్య అని ఒకసారి, ఆత్మహత్య అని ఒకసారి ఇలా రకరకాలుగా వైసిపి నేతలు మాట్లాడుతున్నారని అన్నారు.. యూట్యూబ్‌లో చిన్నచిన్న వీడియోలు చేసుకునే గీతాంజలి బాగా మాట్లాడుతుందని గుర్తించిన వైసిపి నేతలు ఆమెతో కొన్ని వీడియోలు చేయించి డబ్బు ఇచ్చేవారని అన్నారు.. ప్రతిరోజు తెనాలి నుంచి విజయవాడకు జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌లో వస్తుండేదని, రోజువారీ ఖరుచల కింద గీతాంజలికి వైసిపి అకౌంట్ నుంచి డబ్బులు వెళ్లేవన్నారు. 7వ తేదీన గీతాంజలి చనిపోయిందని, ఆమెతోపాటు తెనాలి రైల్వేస్టేషన్‌లోనే ఉన్న ఆ ఇద్దరి పేర్లు, ఎందుకు బయటపెట్టటం లేదని అన్నారు. సిసి ఫుటేజ్ ఎక్కడ? అని అన్నారు. చనిపోయాక కూడా ఆమెను గుర్తుతెలియని శవంగా రెండు రోజులు ఆసుపత్రిలో ఎందుకు అట్టిపెట్టారని అన్నారు. టిడిపి సోషల్‌మీడియా ప్రచారం వల్లే గీతాంజలి చనిపోయిందని ఆమె భర్తతో వైసిపివాళ్లు కంప్లైంట్ ఇప్పించారని అన్నారు.. 7న గీతాంజలి చనిపోతే, 11న ఆమె భర్తతో టిడిపి ట్రోల్స్ వల్లే చనిపోయిందని ఫిర్యాదు ఇప్పించారని అన్నారు.. నారా లోకేష్ అకౌంట్ నుంచి ట్వీట్ పెట్టినట్టు ఒక ఫేక్ ట్వీట్ పెట్టి, ఆడపిల్ల చావునుకూడా మీ రాజకీయాలకు వాడుకునే ప్రయత్నం చేశారని అన్నారు. వైసిపిని బంగాళాఖాతంలో కలపాలని, మీకోసం పనిచేసిన ఆడపిల్ల చనిపోతే, గుర్తించని శవంగా రోజుల తరబడి ఉంచివేస్తారా? అని అనిత నిలదీశారు.. కుటుంబ సభ్యులకు అప్పగించరా? అని ప్రశ్నించారు.. అసలు ఆడబిడ్డలచేత తప్పుడు వీడియోలు చేయించటం ఏంటని? ప్రశ్నించారు.. గీతాంజలికి 8 ఏళ్ల కుమారుడు ఉంటే ఐదేళ్లుగా అమ్మఒడి ఎలా వస్తుంది?మీ అరాచకాలపై ప్రశ్నిస్తే దుష్ప్రచారం చేస్తున్నారంటూ నిలదీశారు.. గీతాంజలి చావు విషయంలో రాజకీయ లబ్దికి పాకులాడటం దుర్మార్గం అని అన్నారు.. శవాలతో రాజకీయాలు చేయటం జగన్‌రెడ్డికి బాగా అలవాటని, బాబాయ్ హత్య, కోడికత్తి అంశాల్లోనూ ఇదే విధంగా చేశారని అన్నారు. వైసిపి సోషల్‌మీడియాలో మహిళలపై నీచపు ట్రోల్స్ చేస్తున్నారని, ఇపుడు గీతాంజలిని బలి తీసుకుని ప్రచారానికి వాడుకుంటున్నారని వనిత దుయ్యబట్టారు.. ఆడబిడ్డ చావునూ వదలని జగన్‌రెడ్డిని ఏమనాలో అర్థం కావటం లేదన్నారు. జగన్‌రెడ్డికి అతి త్వరలో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

# ఆగిఉన్న బస్సును ఢీకొన్న కారు, ఇద్దరు మృతి

**చిల్లకూరు, మార్చి 14, ప్రభాతవార్త** తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం బూదనంటోల్ ప్లాజా సమీపంలో జాతీయ రహదారిపై గురువారం ఉదయం ఆగిఉన్న ఆర్టీసి బస్సును ఓ కారు వేగంగా ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు కథనం మేరకు గిద్దలూరు నుండి చెన్నై వైపుగా వెళ్తున్న ఆర్టీసి బస్సు టైర్‌పంచర్ కావడంతో డ్రైవర్ బస్సును ఆపి వెనుక వైపు జాకీ కోసం వెళ్లి మరమ్మతులు చేస్తున్న క్రమంలో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు చెందినకొందరు చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికి త్స పొందేందుకు వెళ్తుండగా కారు అదపు తప్పి ఆగిఉన్న ఆర్టీసి బస్సుని ఢీకొంది. ఆ సమయంలో ఆర్టీసి డ్రైవర్ దూదేకుల మలాన్‌షావల్లి (52) అక్క డికక్కడే మృతి చెందాడు. అదే విధంగా కారులో ఉన్న మారుశెట్టి సుదర్శన్ రావు (68)మృతి చెందాడు. పద్మావతి,అనురాధ, మేరు, రామచంద్రరావులకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను అంబులెన్స్ ద్వారా గూడూరు ఏరియా ఆసు పత్రికి తరలించారు. చిల్లకూరు ఎస్ఐ ఎం.అంజిరెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కరణాలను సేకరిస్తున్నారు. కేసు నమోదు చేశారు.

# జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం దేశానికే ఆదర్శం

## -150 ఎకరాల్లో రూ.1,011 కోట్లతో నిర్మించనున్న న్యాయ విశ్వవిద్యాలయం



పైలాన్‌ను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

**కర్నూలు విద్య,మార్చి 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా కేంద్రమైన కర్నూలులో జగన్నాథగట్టుపై ఏర్పాటు చేయనున్న జాతీయ న్యాయ విశ్వవిద్యాలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి పైలాన్‌ను అవిష్కరించారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ మాంధాత సీతారాం మూర్తి, లోకాయుక్తా చీఫ్ జస్టిస్ పి లక్ష్మణ్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ నా య్య కార్యదర్శి డి సత్యప్రభాకర్, జిల్లా కలెక్టరు డా.జి సృజనలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ 150 ఎకరాల్లో రూ.1.011 కోట్లతో జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించడం దేశానికే గర్వకారణమని పేర్కొన్నారు. జాతీయ నా య్య విశ్వవిద్యాలయం ఏర్పాట్ల గురించి వివరించారు. కలెక్టరు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంత అభివృద్ధిలో ఈ విశ్వవిదా ్యలయం ఒక అభివృద్ధికి సూచికగా ఉండబోతుందని తెలిపారు. పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ అధ్వర్యంలో న్యాయ విశ్వవిద్యాలయం పనులు నిర్విరామంగా పూర్తి అవుతా యన్నారు. ప్రజారోగ్య పురపాలక సాంకేతికశాఖ అధ్వర్యంలో అమృత్ 2.0 పథకం నగరపాలక సంస్థ యందు రూ.131.84 కోట్లతో నిర్మించనున్న 35.6 మిలియన్ల లీటర్లను రోజుకు మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణాలను, మరికొన్ని చోట్ల మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణాలను ముఖ్యమంత్రి పైలాన్‌ను అవిష్కరించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు నుండి జగన్నాథ గట్టుపై న్యాయ విశ్వ విద్యాలయానికి వచ్చిన సందర్భంగా ముఖ్య మంత్రికి జిల్లా కలెక్టరు డా.సృజన, రాష్ట్ర మానవహక్కుల కమిషన్ సభ్యులు జె శ్రీనివాసరావు, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, కర్నూలు, కోడుమూరు, ఎమ్మిగనూరు, పత్తి ొండ, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, హాఫి జ్‌ఖాన్, డా.సుధాకర్, ఎ ర్రకోట చెన్నకేశవరెడ్డి, కంగాటి శ్రీదేవి, జాయింట్ కలెక్టరు నారపు రెడ్డి మౌర్యా, కుడా చైర్మన్ కోట్ల కార్పొరేటర్ లీగల్‌సెల్ అధ్యక్షుడు స్వాగతం పలికారు.



బిఐఎస్ పోటీలో పాల్గొన్న విద్యార్థులు, వారికి బహుమతులందిస్తున్న దృశ్యం

# బిఐఎస్ పనితీరుపై వినియోగదారులకు అవగాహన

**విజయవాడ, మార్చి 14, ప్రభాత'వార్త' :** బిఐఎస్ పనితీరుపై వినియోగదారులకు అవగాహన కల్పించడానికి గురువారం విజయవాడ లోని పటమట గవర్నమెంట్ పబ్లిక్‌స్కూల్లో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ ్య అతిథులుగా హాజరైన సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ దరూరు అఖిల్ మాట్లాడుతూ సురక్షితమైన నమ్మదగిన నాణ్యమైన వస్తువులను అందించడం, ఎగుమతులు మరియు దిగుమతుల ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం, హాల్‌మార్కింగ్, స్టాండర్డైజేషన్, సర్టిఫికేషన్ మరియు టెస్టింగ్ ద్వారా రకాలు మొదలైన వాటి విస్తరణపై నియంత్రణ వంటి కార్యక్రమాలను తాము నిర్వహిస్తున్నామన్నారు. యువతలో ప్రమాణాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. ఈ సందర్భంగా విద్యార్ధులకు నిర్వహించిన బిఐఎస్ పోస్టర్ల తయారీ చిత్రాల పోటీలో పాల్గొన్న వారికి అల్ట్రాటెక్ సిమెంట్స్, ఏబిజి గ్రూప్స్ ద్వారా వివిధ క్రీడా వస్తువులను బహుకరించారు. కార్యక్రమంలో కెబిజి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ప్రేమసాగర, వైస్ ప్రిన్సిపల్ సీతారెడ్డి, స్టాండర్స్ క్లబ్ మెంటార్స్ రవికుమార్, ఎన్‌జిఓ నేత పి చిట్టిబాబు, ఏబిజి గ్రూప్ అల్ట్రాటెక్ జగ్గయ్యపేట బాలాజీ సిమెంట్స్ క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ జయదీప్‌వాలా, రామ అశ్వంత్‌రెడ్డి, బిఐఎస్ అధికారులు భవన్ నారాయణ, ప్రీతో రాయి, కృష్ణవీర్, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయానికి వెండి గంగాళం వితరణ



వెండి గంగాళం ఇఓ, చైర్మన్‌లకు అందిస్తున్న దాతలు

**ఇంద్రకీలాద్రి, మార్చి 14, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మను గురువారం విజయవాడకు చెందిన కృష్ణవంశీ, అఖిల్‌లు 12.510 కెజిల బరువైన వెండి గంగాళం, మరియు మూతను కానుకలుగా ఇఓ కెస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందించారు. శ్రీ అమ్మవారి నైవేద్యం నిమిత్తం వినియోగించడానికి వీలుగా ఈ గంగాళాన్ని వారు సమర్పించుకున్నారు. వారికి ఆలయ అధికారులు దుర్గమ్మ దర్శనం, ప్రసాదం, శేషవస్త్రం, దుర్గమ్మ మెమొంటోలు అందించారు. అనంతరం వేదాశీర్వచనం పలికారు.

**- వాటర్ కూలర్ వితరణ:** భక్తులకు రానున్న వేసవి కాలంలో దాహార్తి తీర్చేందుకు గాను వాటర్ కూలర్‌ను వితరణ చేస్తున్నట్లు ఆలయ ట్రస్టుబోర్టు మెంబర్ కట్టా సత్తయ్య తెలిపారు. గురువారం ఈ మేరకు వాటర్ కూలర్‌ను ఆయన అధికారులకు అందించారు.

- నేడు శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణోత్సవం: దుర్గమ్మ ఆలయంలో వెలసిన శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్లకు శుక్రవారం షష్టి సందర్భంగా కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఓ కెఎస్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై చైర్మన్ కర్నాటి రాంబాబు గురువారం సమీక్షించారు. కార్యక్రమంలో ఆలయ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఎపీపీఎస్సీ గ్రూప్-1లో అక్రమాలపై సిబిఐ విచారణ జరపాలి

## - ప్రభుత్వ పెద్దల హాస్తంతోనే పరీక్షలు, నియామకాల్లో అక్రమాలు
## - టిడిపి అధినేత చంద్రబాబు డిమాండ్



**అమరావతి, మార్చి 14, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 5 ఏళ్ల వైసిపి పాలనలో వ్యవస్థల విధ్వంసానికి ఎపిపిఎసీన కూడా బలైందని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అన్నారు.. రాజ్యాంగ బద్ధ సంస్థ అయిన సర్వీస్ కమిషన్‌ను కూడ రాజకీయ లబ్ధికి, అక్రమాలకు వేదిక చేసి సిఎం జగన్‌రెడ్డి లక్షల మంది నిరుద్యోగుల నోట్ల మట్టి కొట్టారని మండిపడ్డారు.. ఎపిపిఎస్సీ గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు నిర్వహణలో మునుపెన్నడూ లేని వివాదాల ఎందుకు తలెత్తుతాయని , వాటికి కారణాలు ఏంటో బహి ర్గతం చేయాలని డిమాండ్ చేశారు. డిజిటల్ మూల్యాంకనం, మాన్యువల్ మూల్యాంకన అంటూ మోసపూరిత చర్యలతో రాజకీయ మూల్యాంకనంకు పాల్పడ్డారని మండిపడ్డారు.. తమ వారిని పోస్టింగుల్లో కూర్చోబెట్టుకునేందుకు గ్రూప్1 పోస్టులను అమ్ముకుని అర్హులైన వారికి అన్యాయం చేశారని అన్నారు. ఎపిపిఎస్సీ చరిత్రలోఎన్నడూ లేని స్థాయిలో అక్రమాలకు పాల్పడి సర్వీస్ కమిషన్ ప్రతిష్టను, విశ్వసనీయతను దెబ్బతీశారని అన్నారు.. ఎపిపిఎస్సీని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చి, అక్రమాలకు పాల్పడటమే కాకుండా హైకోర్టును సైతం మూల్యాంకనం విషయంలో తప్పుదోవ పట్టించే ప్రయత్నం విస్మయం కల్గించిందని అన్నారు. ఈ అక్రమాల వెనుక ఉన్న సర్వీస్ కమిషన్ పెద్దలపాత్ర నిగ్గుతేలాలంటే సిబిఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు.. ఎపిపిఎస్సీ చైర్మన్‌గా ఉన్న గౌతమ్ సవాంగ్, సంస్థకు కార్యదర్శిగా పనిచేసిన మరో ఐపిఎస్ అధికారి సీతారామాంజనేయులును తక్షణమే సస్పెండ్ చేసి కేసు నమోదు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.. ముమ్మాటికీ ప్రభుత్వ పెద్దల అక్రమాల వల్లనే పరీక్షల రద్దు జరిగిందని అన్నారు.. సిబిఐ విచారణ జరిపితే ఉన్నతాధికారుల పాత్రతో పాటు ప్రభుత్వ పెద్దల అక్రమాలు కూడ బట్టబయలు అవుతాయని అన్నారు.. ప్రభుత్వానికి ధైర్యం ఉంటే దీనిపై వెంటనే సిబిఐ విచారణ జరిపించాలన్నారు. అటు జాబ్ క్యాలెండర్ రాక, ఇటు ప్రైవేటు సెక్టార్‌లో ఉద్యోగాలు లేక తీవ్ర నిరాశలో ఉన్నయువత, తాజా అక్రమాలతో పూర్తిగా విస్పృహాలోకి వెళ్లే ప్రమాదం ఉందని అన్నార.. లక్షల మంది విద్యార్థులు ఏళ్లతరబడి పడిన కష్టాన్ని, వారి ఆశలను జగన్ ప్రభుత్వం నాశనం చేసిందని అన్నారు.

# జెడీ లక్ష్మీనారాయణ పార్టీకి టార్చిలైట్ గుర్తు



**విజయవాడ,మార్చి14,ప్రభాతవార్త:** సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వీవీ లక్ష్మీనారాయణ పార్టీకి ఎన్నికల సాధారణ గుర్తుగా టార్చిలైట్‌ను ఎన్నికల సంఘం కేటాయించింది. ఆయన సారథ్యంలోని జైభారత్ నేషనల్ పార్టీకి పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల కామన్ సింబల్‌గా టార్చిలైట్‌ను కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. కామన్ సింబల్ కేటాయించడం పట్ల ఈసీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామరి లక్ష్మీనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. గత ఎన్నికల్లో జనసేన పార్టీ నుంచి విశాఖ ఎంపీ అభ్యర్థిగా ఆయన పోటీ చేసారు. ఈ పార్టీ నుంచి బయటకు వచ్చిన తరువాత ఆయన సొంత పార్టీని పెట్టారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు సాధన, నిరుద్యోగ సమస్య పరిష్కారం తదితరంశాలు ప్రాధాన్యంగా జైభారత్ నేషనల్ పార్టీ పనిచేస్తోందని లక్ష్మీనారాయణ తెలిపారు. తమ పార్టీ రాష్ట్రంలోని అన్ని స్ధానాలకు పోటీ చేస్తోందని తెలిపారు. ప్రజల్లో అధికార, విపక్ష కూటములపై తీవ్ర వ్యతిరేక భావన ఉందన్నారు. యువతరాన్ని తమ పార్టీ ప్రోత్సహిస్తోందని తెలిపారు.

# ఆదారి ఆనంద్‌కుమార్‌కు నీరాజనాలు



8లో

# గొడగొట్టు సాంబశివరావుకు పిహెచ్‌డి



8లో

## పరిశ్రమలు, హోటళ్ళు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, సినిమా థియేటర్లు

# ఎత్తైన భవనాలలో ఫైర్ సేఫ్టీ తప్పనిసరి

### జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ



విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోగల అన్ని వాణిజ్య సముదాయాలు, పరిశ్రమలు హోటళ్ళు ఆసుపత్రులు సినిమా థియేటర్లు విద్యాసంస్థలు కళ్యాణమండపాలు, కన్వెన్షన్ సెంటర్స్, బహుళ అంతస్తులు ఆపార్టుమెంట్లు తదితర ఎత్తయిన భవనాలు లో ఫైర్ సేఫ్టీ అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ శర్మ గురువారం ప్రతికా ప్రకటన ద్వారా తెలిపారు ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖ నగరంలో బహుళ అంతస్తుల భవనాలు హోటళ్ళు అసుపత్రులు వాణిజ్య సముదాయాలు వర్తక భవనాలు విద్యాసంస్థలు కళ్యాణ మండపాలు కన్వెన్షన్మిగతా 8లో

# టీడీపీ అభ్యర్థుల రెండో జాబితా విడుదల



## గాజువాక, చోడవరం, మాడుగుల ఖరారు

విశాఖసిటీ, మార్చి 14 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రెండో జాబితా రాష్ట్రావ్యప్తంగా 34 మందితో కూడిన జాబితాను ఆపార్టీ విడుదల చేసింది. ఉమ్మడి విశాఖజిల్లాలో గాజువాక, చోడవరం,మాడుగుల మూడు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించారు. గాజువాకకు పల్లా శ్రీనివాసరావు, చోడవరంకు కేఎస్ఎన్ఎస్ రాజు, చోడవరంకు పైలా ప్రసాద్‌ను ప్రకటించారు. గెలుపు గుర్రాలను బరిలో దింపేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు జాగ్రత్తగా అడుగులు వేస్తూన్నారు. పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీకి అండగా ఉన్నావారిని, పార్టీ తరుపున టికెట్ ఇస్తే వారు గెలుస్తారు అనే నమ్మకం ఉన్నావారిని బరిలో దింపాలని అధిస్థానం యోచిస్తూంది. గతంలో మొదటి జాబితా ప్రకటించిన తరువాత ఇప్పుడు రెండు వ జాబితాను ప్రకటించింది.

# అభివృద్ధి నా ఎజెండా.. ప్రజాసేవ నా ఆకాంక్ష : అవంతి



8లో



# సుందరపుకు సీటు ఖరారు

కన్నబాబు ముందు ఎవరైనా బలాదూర్... -నిజం ఒప్పుకున్న ప్రగడ -దేశం నుంచి ఓటు బదలాయింపు ఇక కష్టమే -సంబరాలు చేసుకుంటున్న కన్నబాబు వర్గీయులు

అనకాపల్లి, మార్చి 14, ప్రభాతవార్త

ఎలమంచిలి రాజకీయాల మంచి కాక మీద ఉన్నాయి తాము ఆశించిన సీటును జనసేన తన్నుకుపోతుందని గ్రహించిన దేశం నాయకులు గత కొద్ది రోజులుగా నిరశనలు చేపడుతున్నారు. ప్రగడకు టిక్కెట్ ఇవ్వాలంటూ కార్యకర్తలు రొడ్డెక్కారు పార్టీ నిర్వహించిన సమావేశంలో ఆవేశం పట్టలేని కార్యకర్తలు కుర్చీలు కూడా విరగ్గొట్టారు కుర్చీలే కాదు ఏం ఇరగొట్టుకున్నా మాకు అవసరం అంటూ ఈ నిరసనలను బేఖాతర్ చేస్తూ జనసేన అభ్యర్థిగా సుందరపు విజయ్‌కుమార్ ప్రకటించడంతో దేశం పార్టీ కేడర్ రగిలిపోతుంది వాస్తవానికి ఈ నియోజకవర్గంలో దేశం నుంచి ప్రగడ నాగేశ్వరరావు జనసేన నుంచి సుందరపు బరిలోకి దిగినా వీరు కన్నబాబు ముందు నిలిచి గెలవలేరని అందరికీ మిగతా 8లో

# సార్వత్రిక ఎన్నికల నేపద్యంలో ఏయూ పరిధిలో ఏర్పాట్లు

### ఈవీఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్‌లు : కలెక్టర్ మల్లికార్జున పరిశీలన



8లో

# 26వ వార్డులో జీవీఎంసీ పార్క్ ప్రారంభోత్సవం చేసిన కెకె రాజు



8లో

# జిల్లాలో 8,302 మందికి వైఎస్సార్ ఈబీసీ నేస్తం

### రూ.12.45కోట్ల విలువగల చెక్కును అందచేసిన జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్



8లో

# మీకు అండగా ఉంటాను.. ఆశీర్వదించండి..

### 19వ వార్డులో 60వ రోజుకు చేరుకున్న పాదయాత్ర : ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి



8లో

# 44వ వార్డులో ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేసిన కెకె రాజు



8లో

# వివాదాస్పదంగా సిటీ క్లబ్ ప్రారంభోత్సవం

### ఓట్లు కోసం పేకాట క్లబ్‌కు ఎమ్మెల్యే గణేష్ వెన్నుదన్ను -లబోదిబోమంటూ రోడ్డున పడ్డ చిరువ్యాపారులు -ఫిర్యాదులొచ్చినా అక్రమ నిర్మాణాలపై పట్టించుకోని అధికారులు



12లో

## సొంతింటి కల సాకారం చేయడమే

# వైసీపీ ప్రభుత్వ లక్ష్యం..

### 14, 42,43,45,46వ వార్డులలో ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ : ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కెకె రాజు



8లో



# కాసుల కోసం కక్కుర్తి

### ఏసీబీ వలలో ఆరిలోవ ఎస్ఐ -10వేలు లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కిన ఎస్ఐ హరికృష్ణ

ఆరిలోవ, మార్చి 14, ప్రభాతవార్త

అవినీతికి వ్యతిరేకించల్సిన ఓ ఖాకీ.. కాసుల కోసం కక్కుర్తి పడి చివరికి ఏసీబీ వలకు చిక్కిన సంఘటన గురువారం ఆరిలోవ పోలీసు స్టేషన్‌లో చోటుచేసుకుంది. అసలే విశాఖ సిటీలోనే అతి చిన్న పోలీసుమిగతా 8లో

# మహిళా సాధికారతే టీడీపీ, జనసేన లక్ష్యం

### టీడీపీ విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



8లో

# టీడీపీకి గండి బాబ్జీ రాజీనామా



8లో

ఝంగుతిన్న బండారు, గంటా

# మీ ఆడబిడ్డను గెలిపించండి : అనిత

### అట్టహాసంగా ఎన్నికల ప్రచారం ప్రారంభించిన పేట ఉమ్మడి అభ్యర్థి అనిత



12లో

# విశాఖలో స్పా కేంద్రాలపై విస్తృత దాడులు

12లో



8లో

## గాజువాక అసెంబ్లీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

తెదేపా, జనసేన, బిజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించిన తెదేపా అధిష్టానం.. -సంబరాలు జరుపుకుంటున్న తెదేపా శ్రేణులు -అధిస్ఠానం నమ్మకాన్ని నిలబెడతా.. : గాజువాక తెదేపా అభ్యర్థి పల్లా

## ఆడారి ఆనంద్‌కుమార్‌కు నీరాజనాలు

విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఉదయం 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణ సురేష్, వార్డు అధ్యక్షులు రేవల్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్‌కు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 59వ వార్డులోని నెహ్రూ నగర్, వాయుపుత్ర కాలనీ ప్రాంతాల్లో వైఎస్ఆర్సీపీ ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారానికి ఆయన హామీ ఇచ్చారు. పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి నియోజకవర్గంలో పరిస్థితిని మీరు గమనించి నాకు ఓటు వేయ్యాలా లేదా అన్నది మీరే నిర్ణయించుకోవాలని ఆయన తెలియజేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మనం గెలిపించుకోవాలని ఆయన ప్రజలకు తెలియజేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలు నుంచి వచ్చిన విన్నపాలను ఆలకించి తక్షణమే వలాటి పరిష్కారానికి తన సొంత నిధులతో సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం పరిధిలోని కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, ఇన్చార్జులు, కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, పార్టీ సీనియర్ నాయకులు, ఆర్పీలు, వైఎస్ ఆర్పిసి కార్యకర్తలు, వైఎస్ఆర్‌సీపీ కుటుంబ సభుయలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆడారి ఆనంద్‌కుమార్ ప్రేమతో నీరాజనాలు పట్టారు.

## సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏయూ పరిధిలో ఏర్పాట్లు

విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో ఏర్పాటు చేయనున్న ఈవీఎండి స్ట్రిబ్యూషన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూమ్‌లు కౌంటింగ్ సెంటర్లను జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున గురువారం పరిశీలించారు. స్థానిక ఎ ఆర్ వోలకు ఈఈఆర్వోలకు, ఇతర అధికారులకు పలు మార్గదర్శ కాలు సూచనలు జారీ చేశారు. పోలీస్ కమిషనర్ డా. ఎ రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్ ఇతర అధికారులు జిల్లా కలెక్టర్‌తో పాటు ఉన్నారు.

## 26వ వార్డులో జీవీఎంసీ పార్క్ ప్రారంభోత్సవం చేసిన కె కె రాజు

విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 26వ వార్డు చాకలి పేట సంకువానిపాలెంలో 16లక్షల 30వేలు రూపాయల వ్యయంతో నిర్మించిన జీవీఎంసీ పార్క్ 26వ వార్డు ఇంచార్జి పీలా వెంకటలక్ష్మీ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త ఎమ్మెల్యే అభ్యర్థి కె కె యరాజు పాల్గొని రిబ్బన్‌కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డేటి కిరణ్, రేవతి రావు, శేషు, రవిబాబు, పాండవ శ్రీను, పి రాము, అమ్మాజీ నవాబ్ వై. చిన్నా రమాదేవి, సుశీల, గౌశ్య గుణ, కార్యకర్తలు సచివాలయం సిబ్బంది, వాలంటీరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 44వ వార్డులో ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేసిన కె కె రాజుదద

విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 44వ వార్డుకు సంబంధించిన 1236మంది లబ్ధిదారులకు 44వ వార్డు జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. అక్కయ్యపాలెం దాడి రామూర్తి కళ్యాణమండపంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా కె కె రాజు ప్రతీ పేదవాడి సొంత ఇంటి కల నెరవేరాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కల నేడు సహకారం అయిందని కొనియాడారు. ఈకార్యక్రమంలో 43వ వార్డు కార్పొరేటర్ ఉషశ్రీ, హబీబ్, బాణాల తరుణ్, ఏపిడి పద్మావతి, వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మీకు అండగా ఉంటాను ఆశీర్వదించండి...

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త, పార్లమెంటు సభ్యులు ఎం వి వి సత్యనారాయణ 60వ రోజుకు పాదయాత్ర నిర్వహించారు. సమగ్ర జగనన్న ప్రభుత్వంతోనే అభివృద్ధిని ఏకకాలంలో అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా చేద్దామని పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పిలుపు నిచ్చారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఈమేరకు గురువారం లాసన్స్ బే కోలనీలో వార్డు వైసీపీ ఇచార్జి సూరాడ లక్ష్మీదాస్‌తో పాదయాత్ర నిర్వహించారు. ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో 58రోజుల నుంచి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామని విశాఖ తూర్పు నియోజకవర్గంలోగత మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన వెలగపూడి రామకృష్ణబాబు నియోజకవర్గంలో అభివృద్ధి ఏమీ చేయలేదని అన్నారు. అదేవిధంగా విశాఖ పార్లమెంటరీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బలపరిచిన ఆమెను అత్యధిక మెజార్టీతో గెలిపించి విశాఖ అభివృద్ధికి దోహదపడాలన్నారు. ఈకార్యక్రమంలో వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుబంధ సంఘాల నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## జిల్లాలో 8,302మందికి వైఎస్సార్ ఈబీసీ నేస్తం

విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త

వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకం కింద జిల్లాలోని 8,302 మంది అగ్రవర్ణాలకు చెందిన పేద మహిళల ఖాతాల్లో రూ. 12.45కోట్లను జమచేసినట్లు జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్ తెలిపారు. వైఎస్సార్ ఈబీసీ నేస్తం మూడవ విడత నిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గురువారం నంద్యాల జిల్లా బనగానపల్లె నుండి బటన్ నొక్కి లక్షకుపైగా రూ. 15,000 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా రూ.629.37 కోట్లను విడుదల చేశారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన జిల్లా స్థాయిలో కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్ ప్రసాద్ ఇతర అధికారులు వర్చువల్ విధానంలో భాగస్వామ్యమయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం విశాఖ జిల్లాలో అర్హులైన 8,302 మందికి రూ.12,45,30,000 విలువగల మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్సార్ ఈబీసీ నేస్తం పథకం ద్వారా జిల్లాలోని 45నుంచి 60 ఏళ్లలోపు ఉన్న రెడ్డి, కమ్మ ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసీ వర్గాలకు చెందిన పేద మహిళలకు ఏటా రూ.15వేల చొప్పున 3ఏళ్లలో మొత్తం రూ.3,406.65 లక్షల ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. ఈ ఆర్థిక సాయంతో పేద మహిళలు వ్యాపారాలు చేసుకుని వారి కాళ్ళ మీద వారు నిలబడాలని ఆకాంక్షించారు.

## సొంతింటి సాకారం చేయడమే...

విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 14, 42, 43వ వార్డు లకు సంబంధించిన లబ్ధిదారులకు 14, 42, 43, 45, 46వ వార్డుల డిప్యూటీ మేయర్ కట్టుమూరిసతీష్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్ కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు అల్ల లీలావతి శ్రీనివాస్ పి ఉషశ్రీ ల ఆధ్వర్యంలో ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు ప్రతి పేదవాడికి సొంతింటి సాకారం చేయడమే ఈప్రభుత్వ లక్ష్యమని అన్నారు గడిచిన నాలుగు నరేళ్లలో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రతి పేదవాడికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆర్థిక భరోసా కల్పించారని అన్నారు. అందులో భాగంగా విద్య, వైద్యం, ఉపాధి మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలనిఈసందర్భంగా కె కె రాజు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ సేనాపతి అప్పారావు, షైదరమణ, ఎపిడి పద్మావతి ఆయా వార్డుల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాసుల కోసం కక్కుర్తి ..

7వ పేజీ తరువాయి..

స్టేషన్ ఆరిలోవ పోలీసు స్టేషన్, నిత్యం రద్దీగా ఉండే ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో ఒక్కసారిగా ఏసీబీ అధికారులు రావడంతో పోలీసు స్టేషన్‌లో సిబ్బంది ఉలిక్కిపడ్డారు. ఏమి జరుగుతుందో తెలియక కాసేపటి వరకు కంగారుపడ్డారు. చివరికి విషయం తెలుసుకొని అవాక్కయ్యారు. వివరాల్లోకి వెళ్తే ఓ వ్యక్తి తన కారును వేరే విజయనగరం జిల్లాకు చెందిన వ్యక్తికి ఇచ్చారు. అయితే కొనుగోలు చేసిన వ్యక్తి ఫైనాన్స్ సరిగా చెల్లించకపోవడంతో బాధితుడు ఆరిలోవ పోలీసులను ఆశ్రయించారు. ఆరిలోవ పోలీసు స్టేషన్ శాంతి భద్రతల ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న సి.హెచ్. హరికృష్ణ టేబుల్ కి సెటిల్మెంట్ వచ్చింది. అంతే కారు ఫైనాన్స్ వ్యవహారంలో మధ్యవర్తిగా ఉండి సెటిల్మెంట్ చేసే బాధితుడికి 10 వేలు లంచం డిమాండ్ చేసి బాధితుడ్ని నుండి సెల్‌ఫోన్ లాక్కున్నారు. నీకు సెల్ ఫోన్ కావాలంటే 10వేలు ఇవ్వాలని చెప్పడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో ఏసీబీ అడిషనల్ ఎస్పీ శ్రావణి ఆధ్వర్యంలో డీఎస్పీ రమ్య, సీఐలు ప్రేమ్‌కుమార్, కిషోర్‌కుమార్‌తో పాటు సిబ్బంది కలిసి పోలీసు స్టేషన్ ఆవరణలో ఉన్న టాయిలెట్ రూమ్‌లో బాధితుడు వద్ద నుండి హరికృష్ణ 10వేలు రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు అడ్డంగా బుక్కైయాడు. ఏసీబీ అధికారులు హరికృష్ణ ఎస్ఐను అదుపులో తీసుకొని విచారిస్తున్నారు.

## గొడగొట్టు సాంబశివరావుకు పిహెచ్‌డి

జగదాంబ, మార్చి 14, ప్రభాతవార్త

కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్‌లో రోల్ ఆఫ్ కంటెర్నెరైజేషన్ ఇన్ కార్గో మూవ్‌మెంట్ ఇన్ విశాఖపట్నం పోర్టు అంశంపై థీసిస్ చేసినందుకుగాను గొడగొట్టు సాంబశివరావుకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్‌డి)ని బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్స్ పర్యవేక్షణలో ఆంధ్రా యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ పివివిజి ప్రసాదరెడ్డి ఆదేశాల జారీచేసారు.

## గాజువాక అసెంబ్లీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, మార్చి14, ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికలలో గాజువాక నియోజకవర్గం నుంచి తెదేపా, జనసేన, బిజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థిగా పల్లా శ్రీనివాసరావు బరిలో దిగనున్నారు. తెదేపా అధిష్ఠానం గురువారం విడుదల చేసిన రెండో జాబితాలో విశాఖ పార్లమెంటు తెదేపా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేరును ప్రకటించడంతో పార్టీ కార్యాలయంలో శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. తొలి జాబితాలోనే పల్లా పేరు ప్రకటించవలసి ఉన్నా, పొత్తులో భాగంగా కొంత ఉత్కంఠం నెలకొంది. గాజువాక టికెట్టు కోసం నియోజకవర్గంలోని అటు బిజేపీ, ఇటు జనసేన శ్రేణులు తీవ్రంగా ప్రయత్నాలు మొదలు పెట్టాయి. తమకే సీటు కేటాయించాలని ఒత్తిడి పెంచడంతో పొత్తు పార్టీలలో సందిగ్ధత నెలకొంది. అయితే తేదేపా విడుదల చేసిన రెండో జాబితాలో పల్లా పేరు ఉండడంతో నేటివరకు ఉన్న ఉత్కంఠకు తెరపడింది. బలమైన యాదవ సామాకి వర్గాని చెందిన పల్లా శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం తనయుడు. 2014 ఎన్నికలలో తేదేపా తరపున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందిన పల్లాకు స్థానిక సమస్యలపై మంచి పట్టుంది. నిగర్వి, సౌమ్యుడు, విద్యావంతుడు, మంచి సేవకుడున్న పేరుంది. వైకాపా వైపు తిప్పుకోవడానికి 5ఏళ్లుగా వైకాపా ప్రభుత్వం ఎన్ని అటంకాలు పెట్టిన...చివరకు గాజువాకలో నిర్మాణం చేపట్టిన బహుళ అంతస్తును కూల్చిన, ఆయన మనోధైర్యాన్ని కోల్పోకుండా తేదేపా వెన్నంటే ఉంటూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, శ్రేణులకు మనోధైర్యాన్ని నింపి పార్టీ అభివృద్ధికి పాటు పడిన పల్లా, ఒక దశలో వైకాపా కండువా కప్పుకుంటారనే ప్రచారం ఊపందుకుంది. మేయర్, మంత్రి పదవిని ఎరగా చూపి వైకాపా ప్రభుత్వం పల్లాను తనవైపు తిప్పుకోబోతుందని ప్రచా రం ఉండేది. అయితే నమ్ముకున్న సిద్దాంతం, అంకితభావం కల్గిన పల్లా పార్టీ వీడకుండా విక్రమా ర్కుడులా వైకాపా ప్రభుత్వంపై విరుచుకుపడడంతో పాటు ఉక్కు ప్రవేటీకీరణకు వ్యతిరేకంగా నిరాహార దీక్షచేసి ఉక్కు కార్మికుల, నిర్వాసితుల, గాజువాక ప్రజల మనసును దోచుకొని అధిస్ఠానంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. నిత్యం ప్రజలతో ఉండే ఆయనను అభ్యర్థిగా ప్రకటించడంతో ఆయన అభిమా నులు, పార్టీ శ్రేణులు, సంబరాలలలో మునిగితేలారు. విశాఖ జిల్లాలోనే కాకుండా ఉత్తరాంధ్రలోనే యాదవ సామాజికవర్గాన్ని ప్రభావితం చేయగల నాయకుడు పల్లా శ్రీనివాసరావు బరిలో నిల్చుంటే గెలుపు నల్లేరుమీద నడకేననే వాదన లేకపోలేదు. తనపై నమ్మకంతో అధిష్ఠానం అసెంబ్లీ టికెట్టు కేటా యించినందుకు ధన్యవాదాలని, నమ్మకాన్ని నిలబెడతానని, గాజువాక ప్రజల అశిస్సులతో మరోసారి అసెంబ్లీలో అడుగుపెడతానని పల్లా ఘంటాపథంగా చెబుతున్నారు. కాగా పల్లా కు ధీటైన అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అనే వాదన బలంగా వినబడుతుంది. చందును సమన్వయకర్తగా ప్రకటించిన బి ఫాం ఎమ్మెల్యే నాగిరెడ్డికే కేటాయిస్తారని అపార్టీలోని ఇంతవరకు ప్రచారం ఉండేది. చివరకు వైకాపా అధిష్ఠానం మొండి చేయి చూపడంతో 14ఏళ్ళు వైకాపా జెండాను మోసి, 2019 ఎన్నికలలో 16,753ఓట్లు మెజార్టీతో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌ని మట్టికరిపించి రియల్ హిరోగా రాష్ట్రంలోనే సంచలనం సృష్టించిన ఎమ్మెల్యే నాగిరెడ్డి కుటుంబం రాజకీయ జీవితంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. దీంతో నాగిరెడ్డి కుటుంబం నేడు వైకాపాకు అండగా ఉంటుందో...?మరో పార్టీవైపు చూస్తుందో..? లేక స్థబ్దతగా మిగిలిపోతుందో...? వైకాపా శ్రేణుల్లో, గాజువాక ఓటర్ల మదిలో తొలుస్తున్న మిలియన్‌డాలర్ల ప్రశ్న.

## టీడీపీకి గండి బాబ్జీ రాజీనామా

విశాఖసిటీ, మార్చి 14 ప్రభాతవార్త

టీడీపీ దక్షిణనియోజకవర్గం ఇన్‌ఛార్జ్ గండి బాబ్జీ ఆ పార్టీ కి రాజీనామా చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో తన పేరు లేకపోవడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నాట్లు తెలుస్తూంది. బాబ్జీ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే టికెటు అశించారు కానీ ఆ నియోజవర్గం జనసేన టీడీపీ- బీజేపీ- పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించడంతో ఆయన మాడుగుల ఎమ్మెల్యే టికెట్టుపై ఆశలు పెట్టుకున్నారు. అయితే అక్కడ కూడా ఆయనకు అవకాశం కలగకపోవడంతో మనస్తాపంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నాట్లు తెలుస్తూంది. భవిష్యత్తు కార్యచరణ తొరలోనే తెలుపుతామని కూడా ఆయన ప్రకటించారు.

### మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు....

గతంలో ఉత్తర నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందిన గంటా శ్రీనివాసరావు రానున్న ఎన్నికలల్లో భీమిలీ నుండి పోటీచేయడానికి ఆయన ఆశక్తి కనపరిచారు. కానీ టీడీపీ అధిష్ఠానం మాత్రం చీపురుపల్లి నుండి పోటీ చేయ్యాలని సూచించగా అంత సుముఖత కనపరచలేదు. అయితే టీడీపీ రెండో జాబితా విడుదలచేసింది ఆయన పేరు లేకపోవడంతో కొంత మేరకు నిరుత్స పడ్డారు. గురువారం ఆయన విశాఖ రుషికొండలో సన్నిహితులతో కీలక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశం లో నిర్ణయించిన నిర్ణయాలు అధిష్ఠానానికి పంపినట్లు తెలిసింది.

### బండారు సత్యనారాయణ....

బండారు సత్యనారాయణ మొదటి జాబితాలోనే తన పేరు వస్తూందని కొంత మేర ధిమాగా ఉన్నా తన కు అవకాశం కలగకపోవడంతో సంసిద్ధంలో పడ్డారు. అయితే రెండో లిస్టులో పేరుకోసం బండారు స్వయంగానే అధిస్థానం వద్దకు వెళ్ళి కలిశారు. అయినప్పటికీ రెండో లిస్టులో పేరు రాకపోవడంతో కొంతమనస్తాపంతో ఉన్నాట్లు తెలుస్తుంది.

## పరిశ్రమలు, హోటళ్ళు ఆసుపత్రులు, విద్యాసంస్థలు, సినిమా ధియేటర్లు..

7వ పేజీ తరువాయి..

సెంటర్లు, సినిమా ధియేటర్లు పరిశ్రమలు ఎత్తయిన అపార్టుమెంట్లు అధికమవుతున్న కారణంగా ప్రజల ఆరోగ్యం రక్షణ భద్రత దృష్ట్యా తప్పని సరిగా కలిగి ఉండాలన్నారు. అగ్నిమాపక పరికరాలును నిర్వహించడానికి సంబందిత సంస్థలలో సిబ్బందికి తగిన శిక్షణను కల్పించి ఉండాలన్నారు. అలాగే రాష్ట్ర అగ్నిమాపక శాఖ లేదా జివిఎంసీ అగ్నిమాపక నిరోధక విభాగం నుంచి ఎన్ఓసి కలిగి ఉండాలని ప్రతి 3నెలలకోసారి మాక్ డ్రిల్స్ తప్పకుండా విధిగా నిర్వహించాలని కమిషనర్ తెలిపారు ఈవిషయమై 2024మార్చి 14నుంచి నవంబర్ వరకు జివిఎంసీ పరిధిలోగల అన్ని స్టార్ హోటళ్ళు బహుళ అంతస్తుల భవనాలు ఆసుపత్రులు వాణిజ్య సంస్థలు వర్తక భవనాలు విద్యా సంస్థలు కళ్యాణ మండ పాలు కన్వెన్షన్ సెంటర్లు సినిమా ధియేటర్లు, పరిశ్రమలు ఎత్తయిన అపార్టుమెంట్లులో ఫైర్ సేఫ్టీలు తనిఖీలు నిర్వహిస్తామన్నారు. సంబంధిత సంస్థలలో ఫైర్‌సేఫ్టీ నిర్వహణ లేనియోడల నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగునని కమిషనర్ తెలిపారు. ఫైర్‌సేఫ్టీ నిర్వహణను ఏర్పాటు చేసుకోదలచినవారు సంబందిత వివరాల కొరకు జీవీఎంసీ రీజనల్ ఫైర్ ఆఫీసర్ వై. హనుమంతురావును 9989961135ఫోను ద్వారా సంప్రదించవచ్చని కమిషనర్ తెలిపారు. కావున సంబంధిత సంస్థలు నగరంలో అగ్నిప్రమాదాలు సంభవించకుండా ఫైర్ సేఫ్టీ నిర్వహణపై నిర్లక్ష్యం వహించకుండా ప్రజలు రక్షణ, బాధ్యత నగర అభివృద్ధి దృష్ట్యా తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ నిర్వహణను ఏర్పాటు చేసుకోవాలని కమిషనర్ తెలిపారు.

## సుందరపుకు సీటు ...

7వ పేజీ తరువాయి..

తెలిసిందే మూడు పార్టీల పొత్తుతో పాటు ప్రభుత్వం వ్యతిరేకత కొంతమంది కనుక కన్నబాబుకు గట్టిపోటీ ఇవ్వవచ్చు కానీ పరిస్థితలును చక్కదిద్దడం దాదాపుగా అసాధ్యమనే చెపాపలి ఈ వాస్తవాన్ని దేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ బహిరంగంగా గురువారం జరిగిన సమావేశంలో ఒప్పుకోవడం విశేషం కన్నబాబు ముందు ఎవరైనా ఓడిపోతారు. జనసేన కు అంతలేదని పార్టీ నాయకులు చంద్రబాబు కు ఫోన్‌లో స్వయంగా పరిస్థితి వివరించానని వారు తన ఆవేదన ను పరిగణలోకి తీసుకులేదని సమా వేశంలో వాపోయారు. తెలుగు దేశం నుంచి ప్రగడ బరిలోకి దిగి అతనికి జనసేన పార్టీ మనస్ఫూర్తిగా మద్దతు పలికితే కొంతవరకూ కన్నబాబు కు పోటీ ఇవ్వగలిగి ఉండేవారు ఎందుకంటే నియోజకవర్గంలో దేశం పార్టీ లో మొన్నటి వరకు గ్రూపుల గోల ఎక్కువగా ఉండేది, తెలుగుదేశం పార్టీకి కంచుకోట అయిన ఈ నియోజకవర్గంలో తిరిగి పార్టీని గెలిపించుకోవాలనే కసితో గ్రూపులన్నీ ఏకత్రాటి పైకి వచ్చాయి. ఈ నేపథ్యంలో అంతంత మాత్రం బలం కలిగిన జనసేనకు టిక్కెట్ ఇచ్చి అధికార పార్టీ అభ్యర్థి కన్నబాబును ఓడించాలనుకువడం అంత సునాయాసం అయితే కాదు తెలుగుదేశం పార్టీలో ప్రజల్లో కూడా ప్రగడ పట్ల సానుభూతి ఉంది. ఈ విషయాన్ని తెలుగుదేశం, జనసేన అధినేతలు గ్రహిం చకపోవడం విచారకరమని దేశం కేడర్ వాపోతుంది. మరోవైపు ప్రగడ కాకుండా సందురపు బరిలోకి దిగడంతో కన్నబాబు వర్గీయలు ఆనందంతో పండుగ చేసుకుంటున్నారు. కన్నబాబు గెలుపు నేల్లేరుపై నడకేనంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు వపన్ కళ్యాణ్ ఈ నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించకపోతే ఇక్కడ గెలుపు కష్టమని ఇరు పార్టీల కేడర్ అభిప్రాయపడుతున్నట్లు సమాచారం.

## సంక్షేమ పథకాలు పంఫిణిలో వాలంటీర్లు సేవలు అభినందనీయం

మాకవరపాలెం మార్చి 14 ప్రభాతవార్త



ప్రభుత్వం అందించే గౌరవవేతనంతో సర్కారు సిబ్బంది కంటే ఉన్నతమైన ప్రజలకు ఉన్నతమైన సేవలు అందిస్తున్న గ్రామవాల ంటీర్లు నిజమైన ప్రజా సైనికులని స్థానిక ఎంపిటిసి రుత్తల సర్వేశ్వరరావు(సర్వం) అన్నారు. ఈమేరకు బుదవారం మండల కేంద్రం మాకవరపాలెం గ్రామసచివాలయంలో గ్రామవా లంటీర్లు చేస్తున్న సేవలకు గుర్తించపుగా వారిని సత్కరించారు. మండల వైఎస్సార్‌పార్టీ అధ్యక్షులు రుత్తల శ్రీనివాసు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామవాలంటీర్లను శాలువతో సత్కరించారు. ఈసందర్భంగా సర్వం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేపథకాలు ప్రజలకు నేరుగా అందజేయడంలో వాలంటీర్లు ప్రధాన భూమికి పోషిండం జరుతుందన్నారు. ప్రధానంగా ఫింఛను అబ్ధిదారులైన కురువృద్ధులు అనారోగ్యంతో భాదపడేవారిని గుర్తించి వాలంటీర్లు నేరుగా వారి ఇంటికి వెళ్లి ప్రతీనెల మొదటి తారీకునాడే ఫింఛను అందజేస్తున్న వీరి సేవలు అభినందనీయన్నారు. వాలంటీర్లు మరింత సేవా భావంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అశిస్తున్నట్లు సర్వం తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బాలదొర వైసిపి నాయకులు పైలసూర్యనారాయణ (బాబులు)కోలాఈశ్వరరావు రుత్తలజగన్నాధం సచివాలయ సిబ్బంది వెంకటేష్ షర్మిల నవీన్ అరోగ్యకార్యకర్త సత్య తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ మొదటి సంవత్సరంపరీక్షలు:

### నేటితో ముగియనున్న ఇంటర్మీడియెట్ పరీక్షలు:

పాడేరు, మార్చి14, ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం పరీక్షలు ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు మాల్ ప్రాక్టీస్‌లు జరగకుండా ప్రశాంతంగా అల్లూరి జిల్లాలో గురువారంతో ముగిసాయి. అల్లూరి జిల్లాలో ఇంటర్ ఫస్టఇయర్ 5151 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాయవలసిఉండగా 4839 మంది పరీక్షలకు హాజరుకాగా312 మంది పరీక్షలకు విద్యార్థులు గైర్హాజర్ అయ్యారు. అలాగే ఒకేషనల్ 1166 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసిఉండగా 1049 మంది పరీక్షలకు హాజరుకాగా, 117 మంది విద్యార్థులు గైర్హాజర్ అయ్యారు. మొత్తం జిల్లాలో 6317 మంది పరీక్షలు రాయవలసిఉండగా 5888 మంది పరీక్షలకు హాజరుకాగా 429 మంది పరీక్షలకు గైర్హాజర్ అయ్యారని ఇంటర్ విద్యాశాఖ అధికారులు తెలియజేసారు. అల్లూరి జిల్లా ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి. ఇంటర్మీడియెట్ ద్వీతీయ పరీక్షలు ఈనెల 15వ తేదీ శుక్రవారం నుంచి ముగియనున్నాయి. మొత్తానికి అల్లూరిసీతారామరాజు జిల్లాలో ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్టే. ఇంటర్ విద్యావాఖ అధికారులు జిల్లాలో ఎక్కడా ఎటువంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించారు.

## ఆరోగ్యశ్రీ ఆసరా అమలుపై వైద్యాధికారులకు వైద్య సిబ్బందికి శిక్షణ

కూనవరం, మార్చి 14, ప్రభాతవార్త



చింతూరు డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పి.పుల్లయ్య, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ డేవిడ్ ఆదేశాల మేరకు గురువారం కూనవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఆరోగ్యశ్రీ ఆసరా అమలుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ ఆసుపత్రిలో కాన్పుల కోసం వచ్చే వారికి ఆరోగ్య శ్రీ పథకం అమలు జరిగే విధంగా ఆన్‌లైన్ చేసే విధానంపై ఆయా పీహెచ్‌సీ వైద్యాధికారులకు స్టాఫ్ నర్సులకు ఈ అవగాహన కల్పించడం జరిగింది. కాన్పులకు పీహెచ్‌సీలకు వచ్చే వారి వివరాలు ఆన్‌లైన్‌లో అప్టేడ్ చేయడం ద్వారా లబ్ధిదారులకు ఆరోగ్య ఆసరా ద్వారా రూ. 5వేల ప్రయోజనంతో పాటు ఆసుపత్రికి కూడా మరో ఎనిమిది వేలు పడే అవకాశం ఈ పథకం ద్వారా అమలు కానుంది. కనుక ఆరోగ్య పథకం అన్ని పిహెచ్‌సీలలో అమలు చేసేందుకు ఈ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లిపాక, గౌరిదేవీపేట, కూటూరు, రేఖపల్లి, జీడిగుప్ప వైద్యాధికారులు డాక్టర్‌లు ప్రత్యూష, దేవినాగ్, ప్రగ్న, సూర్య, సూపర్‌వైజర్లు డి.శ్రీనివాస్, సీతమ్మ, పున్నమ్మ, ఆరోగ్య శ్రీ సిబ్బంది డి.సర్వేశ్వరరావు, పి.సుహాసిని, స్టాఫ్ నర్సులు అప్పాయమ్మ, దుర్గ, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతిదెందిన విఆర్ఓ సూరిబాబు

మాకవరపాలెం మార్చి 14 ప్రభాతవార్త



గ్రామరెవిన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల అరోనారోగ్యంతో అసుపత్రి చికిత్స పోందుతూ 15రోజులగా మృత్యుతో పోరాడుతూ ఈరోజు మృతిచెందాడు. ఈమేరకు బుదవారం మాకవరపాలెం మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందని లాలం సూరిబాబు అకాలమరణంతో శెట్టిపాలెం గ్రామంతో పాటు కోటవురట్ల మాకవరపాలెం మండలాల్లో ఒక్కసారిగా విషాధచాయలు అలుముకున్నాయి. శెటిపాలెం సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు సూరిబాబు మృతిపట్ల తీవ్రధిగ్భాంతి గురయ్యారు. యువకుడు చురుకైన వాడు ప్రతీ విషయంపై పూర్తిఅవగాహన కలిగిన మేధావిని కోల్పోయామని విచారం వ్యక్తపరిచారు. తనకు వ్యక్తిగతంగా అత్మమిత్రుగా అత్యంత సన్నిహితుడుతూ చిన్నప్పటి నుంచి తనతోనే ఉండే వ్యక్తి అకాలంగా మృతిచెందడం జీర్ణించుకోలేని విషయమన్నారు. తీవ్రఅనారోగ్యంతో మృతి చెందిన సూరిబాబుకు వివాహం జరిపించేందుకు కుటుంబ సభ్యులు సన్నాహాలు చేస్తున్న తరుణంలో ఇటువంటి సంఘటన జరగడం విచారకరం. చిన్న వయస్సులోనే కుటుంబ ఫోషణ భారంతో పనిచేయడం ప్రారంభించారు. తొలిత సాక్షర-భారతి వాలంటీర్లు పనిచేసి అనంతరం మాకవరపాలెం నర్సీపట్నం మండలాల్లో ఈనాడు దినపత్రిక విలేకరుగా సూరిబాబు తన సేవలు అందించి పలువురి మన్ననలు పొందారు. సచివాలయ వ్యవస్థలో గ్రామరెవిన్యూ అధికారిగా ప్రభుత్వం సాధించిన అతనిని పలువురు అభినందించారు. ప్రస్తుతం కోటవుటర్ల మండలం రాజుపేట విఆర్ఓగా సూరిబాబు విధులు నిర్వహిస్తున్నారు. గత 15రోజుల క్రితం తీవ్రఅనారోగ్యానికి గురికావడంతో విశాఖలోని ఒక ప్రవేటు అసుపత్రిలో బుదవారం చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శెట్టిపాలెంలో సూరిబాబు మృతదేహం వద్ద పలువు శ్రద్దాంజలి కట్టించారు. గ్రామంలో ఎంతో ఉత్సాహంగా అందిరితో కలియ తిరిగే సూరిబాబు అంతిమయాత్రో పాల్గోన్న ప్రతీ ఒక్కరూ కన్నీరు మున్నీరు అయ్యారు.

## మహిళాసాధికారత దిశే టీడీపీ, జనసేన లక్ష్యం

విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

టీడీపీ జిల్లా కార్యాలయంలో కలలకు రెక్కలు పోస్టర్‌ను విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, తెలుగు మహిళలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను సాధికారత దిశగా నడిపించాలనే ఆలోచనతో కలలకు రెక్కలు పథకాన్ని టీడీపీ జనసేన పార్టీలు తీసుకువచ్చాయన్నారు. నారా భువనేశ్వరి కలలకు రెక్కలు పథకం పోస్టర్, వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. ఉన్నత చదువులు కోసం మహిళలు తీసుకొనే రుణాలకు కలలకు రెక్కలు పథకం ద్వారా ష్యూరిటీతో పాటు వడ్డీని చెల్లిస్తారని ఆర్థిక పరిస్థితులు బాగోలేకపోవడం వలన అనేక మంది మహిళ ఉన్నత చదువులకు దూరమవుతున్నారన్నారు. టీడీపీ జనసేన ప్రభుత్వం వచ్చిన తరువాత మహిళల ఉన్నత చదువుకి తీసుకున్న రుణాలకు ప్రభుత్వమే ష్యూరిటీగా ఉంటుందని మహిళలు ఉన్నత చదువు కోసం తీసుకున్న ఋణానికి ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తుంది. కలలకు రెక్కలు అద్భుతమైన పథకం...ఈ పథకం చాలామందికి ఉపయోగపడుతుందన్నారు. మంచి పథకం తీసుకువచ్చినందుకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు ధన్యవాదాలు తెలిపారు. పథకం ఫలితాలను గ్రహించి రానున్న ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు టీడీపీ, జనసేన పార్టీలకు పట్టం కట్టాలని నాణ్యత లేకుండా ఫ్లోటింగ్ బ్రిడ్జి ను నిర్మించారని అలలు తాకిడి ఎక్కువగా ఉన్న చోట ఫ్లోటింగ్ బ్రిడ్జి ఏర్పాటు చేసి ప్రజా ధనాన్ని వృధా చేశారన్నారు. మేము కలలకు రెక్కలు అని మంచి పథకాలు తెస్తుంటే వైసీపీ ప్రభుత్వం ఫ్లోటింగ్ బ్రిడ్జి పెట్టి ముక్కలు చేస్తుందని అన్నారు. నిన్న సిద్ధం సభలో సీఎం జగన్ చెప్పిన అబద్ధాలను ఖండిస్తున్నామని 99శాతం హామీలు అమలు చేశామని జగన్ అబద్ధాలు చెప్పారని సిద్ధం సభలో ఏర్పాట్లు లోపం వలన ఒకరు చనిపోయారన్నారు. సిద్ధం సభకు ఉత్తరాంధ్ర నుంచి ప్రజలను తరలించారని జనాలను తరలించడానికి ఒక్క బస్సుకు రెండున్నర లక్షల ఖర్చు పెట్టారని సిద్ధం సభకు ఆర్టీసీ బస్సులు తరలించడం వలన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. సిద్ధం సభ 50 నియోజకవర్గాలు నుంచి బెదిరించి జనాలను తరలించారని సభకు వెళ్లిన వారికి మద్యం సరఫరా చేశారని సంపూర్ణ మద్యపాన నిషేధం అన్నారని కాని ఇచ్చిన హామీ ఏమైందన్నారు. మద్య నిషేధం కాకుండా నాసిరకం మద్యాన్ని సరఫరా చేసి ప్రజల ప్రజలతో చెలగాటం ఆడుతున్నారని మద్యంపై 50 వేల కోట్లు దండుకున్న దుర్మార్గుడు జగన్మో హన్ రెడ్డి అని ఎందుకు సంపూర్ణ మద్యపాన నిషేధం చేయలేదో సీఎం జగన్ సమాధానం చెప్పాల న్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అన్నారన్నారని అది ఏమైందని వాలంటీర్ ఉద్యోగాలు ఇచ్చి యువత భవిష్యత్‌ను జగన్ నాశనం చేశారని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను సీఎం జగన్ మోసం చేశారన్నారు. ఇసుకలో పెద్దఎత్తున దోపిడీ చేశారు. ఇసుక లేక భవన నిర్మాణ కార్మికులు రోడ్డు పడ్డారని సీఎం జగన్ 2 లక్షల కోట్లు దోచుకొని జేబిలో నింపుకున్నారన్నారు. సీఎం జగన్‌ను రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితి లేదని జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని సీఎం జగన్ సభలలో వాస్తవాలు మాట్లాడడం అలవాటు చేసుకోవాలని ఎద్దేవా చేశారు.

## అభివృద్ధి నా ఎజెండా.. ప్రజాసేవ నా ఆకాంక్ష అవంతి

విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం జీవిఎంసి 2వ వార్డు, పద్మనాభం మండలం జీవియంసి 2వ వార్డు పరిదిలో గల సంగివలసలో- పద్మనాభం మండలంలో గల అనంతవరం, రెడ్డిపల్లి-తుని వలస-పొట్నూరు - గందవరం- బాందేవపురం- పొట్నూరు 6కోట్ల 30 లక్షలు సాధారణ నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు- నిర్మాణాలు చేపట్టిన అభివృద్ధి పనులకు మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంకి విచ్చేసిన అవంతి శ్రీనివాస రావుకి వైసిపి శ్రేణులు కార్యకర్తలు ప్రజలు అడుగడుగునా సాదర స్వాగతం పలికారు. ఈ 5ఏళ్ళులో వైసిపి ప్రభుత్వం జగనన్న పాలనపై మీ అభిప్రాయం తెలుపని అడగగా వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్దితి లేకుండా వాలంటీర్లు ద్వారా నేరుగా మాకు పథకాలు అమలు అవుతున్నాయి ఇది పేదల ప్రభుత్వం మళ్ళీ వైసిపి ప్రభుత్వం రావాలి రాష్ట్రంలో జగనన్న భీమిలిలో మీరు మాకు కావాలి అంటూ సంతోషంతో హర్షం వ్యక్తం చేస్తూ ముక్తకంఠంతో పలికారు. కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ కత్తి మీద సాము లాంటి ఇదే భీమిలిలో ప్రజలు నన్ను రెండు మార్లు అషామాషీగా గెలిపించలేదని నిరంతరం ప్రజలు మధ్య ఉండి వారికి అవసరమయ్యే సేవలు అందించాలన్నదే లక్ష్యంతో భీమిలి ప్రజలు పట్ల అంకిత భావంతో పని చేయడం వల్లనే ప్రజలు నాకు ఎప్పుడూ మద్దతు పలకడం చేసారని, ఎలక్షన్ ముందు మాటలు చెప్పి తరువాత కనపడకుండా ఉండటం నాకు రాదని చేతలతో ప్రజలకు మంచి సేవలు అందించడం నాకు తెలిసిన పాలన అని, చాలా మంది భీమిలిలో అభివృద్ధి ఎక్కడ అని సోషల్ మీడియాలో ఏవేవో ప్రచారాలు చేస్తూ ఉంటారు. వారందరకి నేను చెప్పేది ఒకటే అభివృద్ధి అనేది వాట్సప్ గ్రూపుల్లో సోషల్ మీడియాలోనే మీ లేనిపోని ఆరోపణలు లోనో కనపడదు ఒకసారి గ్రామాల్లో వార్డుల్లో వెళ్ళి చూస్తే కనపడుతుంది. ఇదే భీమిలి నియోజకవర్గంలో గత ఎన్నో ఏళ్ళ నుంచి ఉన్న దీర్ఘకాలిక సమస్యలను చాలా వరుకూ పరిష్కారం చేయడం జరిగింది అని, ఈ 5ఏళ్ళలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోడ్పాటుతో 2,500 కోట్లు సంక్షేమం అభివృద్ధి క్రింద ఖర్చు చేయడం జరిగిందని, గత ప్రభుత్వాలు పాలనలో ఒక నియోజకవర్గంకి కేవలం 4 కోట్లు మాత్రమే నిధులు మంజారు చేసే పరిస్థితి ఉండేదని, వైసిపి ప్రభుత్వం జగనన్న పాలనలో వేల కోట్ల రూ మంజారు చేసి అభివృద్ధి పథంలో నడపడం రాజకీయ చరితలో ఇదే ప్రపథమం అని, జీవిఎంసి మధురవాడ జోన్‌లో పార్కులు నిర్మాణం అలాగే పార్కులు అభివృద్ధి చేయడం జరిగిందని, గడప గడపలో గుర్తించిన సమస్యలు పరిష్కారం చేయ డం జరిగిందని, మాయ మాటలతో కోటలు కట్టడం మాకు రాదు చేతలతో చేసి చూపించడమే మాకు తెలిసిన పాలన అని, ఎలక్షన్‌కి ముందు ఏదైతే మాటిచ్చానో అదే మాట ప్రకారం అంచె అంచెలుగా భీమిలి అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని గతంలో రెండు సార్లు ఇదే భీమిలిలో నన్ను గెలిపించారని రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నన్ను మూడోసారి ముచ్చటగా గెలిపించాలని కోరుతూ మాట్లాడారు. ప్రభుత్వ అధికారులు, జీవిఎంసి 2వ వార్డు, పద్మనాభం మండలం వైసిపి శ్రేణులు, ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు, సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఈసీ నిబంధనలు మేరకు స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు

**ఏయూ ఇంజనీరింగ్ కళాశాల భవనాల పరిశీలన -జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, జీవీఎంసీ కమిషనర్, జేసీ డీఆర్వో**

విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు స్ట్రాంగ్ రూమ్ కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలని వివిధ విభాగాల అధికారులను జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున ఆదేశించారు.ఎలాంటి భద్రతాపరమైన లోపాలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ప్రతి కేంద్రాన్ని క్షుణంగా పరిశీలించుకొని సంబంధిత ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులుకు సూచించారు. పోలీస్ కమిషనర్ డా ఎ రవిశంకర్ జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్, డీఆర్వో కె మోహన్ కుమార్ ఇతర అధికారులతో కలిసి ఆంధ్రాయూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలోని పలు భవనాలను గురువారం ఆయన పరిశీలించారు పోలీసు, రెవెన్యూ, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల అధికారులతో పలు అంశాలపై చర్చించారు. నోటిఫికేషన్ వచ్చిన అనంతరం ఏయే అవసరాలకు ఎన్ని భవనాలు కావాలో పూర్తి వివరాలతో నివేదిక ఇస్తామని దానికనుగుణంగా భవనాలను కేటాయించాల్సి ఉంటుందని ఏయూ అధికారులకు కలెక్టర్ కేంద్రాల నిమిత్తం అనుకూలమైన భవనాలను గుర్తించిన ఆయన అక్కడ చేపట్టాల్సిన చర్యలు గురించి రెవెన్యూ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. వాహనాల రాకపోకలు, ఈవీఎంల డిస్ట్రిబ్యూషన్ తదితర సమయాల్లో ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయనతో పాటు జాయింట్ పోలీస్ కమిషనర్ కె ఫకీరప్ప, డిసీపీ మణికంఠ,ఆర్డీవోలు,అఖిల,శేషశైలజ, మూర్తి, లక్ష్మారెడ్డి,ఏఈఆర్వోలు ఇతర అధికారులు ఉన్నారు.

# 16న గాయత్రీ కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

గాయిత్రి విద్యాపరిషత్ డిగ్రీ పీజీ కళాశాల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు మార్చి 16వ తేదీన నిర్వహించనున్నట్లు గాయిత్రి విద్యపరిషత్ ఉపాధ్యక్షులు డి వి ఎస్ కామేశ్వరరావు యాజమాన్య సభ్యులు ఆచార్య ప్రగడ రాజగణపతి తెలిపారు. ఈ మేరకు గురువారం ఎంవీపీలోని గాయిత్రీ కళాశాలలో ఏర్పాట్లు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ కళాశాల రుషికొండ క్యాంపస్ లో 11, 12 గ్రాడ్యుయేషన్ డే వేడుకలు జరపనున్నామనా న్నరు. జీవీపీ అధ్యక్షులు ఆచార్య వివిఎస్ రావు సభాధ్యక్షత వహించే ఈకార య్రక్రమానికి ముఖ్య అతిధిగా ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి హాజరవుతున్నట్లు చెప్పారు. ఈ వేడుకల్లో 2021లో ఉత్తీర్ణులైన 263 మంది పీజీ విద్యార్థులు 875 యుజి విద్యార్థులకు అదేవిధంగా 2022లో ఉత్తీర్ణులైన 305 మంది పీజీ విద్యార్థులకు మొత్తం 2344మందికి ఏయూ అందించే డిగ్రీలను అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా టాపర్స్ గా నిలిచన మొత్తం 18మందికి బంగారు పతకాలు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్ రజిని కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ మురళి సోమేశ్వరరావు వీఆర్వో శేషు, పద్మ, డాక్టర్ జి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కెనరా బ్యాంక్, అనకాపల్లి శాఖ జీవీఎంసీ హైస్కూల్‌కు డిజిటల్ లాబ్ మంజూరు

అనకాపల్లి, మార్చి 14, ప్రభాతవార్త



రీజనల్ జాయింట్ మేనేజర్, విశాఖ ఐ.వి.కృష్ణ ప్రభు ప్రారంభోత్సవం చేశారు. ఈకార్యక్రమంలో కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్స్ సతీష్ అనకాపల్లి శాఖ సీనియర్ మేనేజర్ బాలకృష్ణ, పాఠశాల విద్యా కమిటీ ఎక్స్ అఫీసియో మెంబర్ జాజుల రమేష్ పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మాజీ, పాఠశాల ఉపాధ్యా సిబ్బంది పాఠశాల విద్యార్థుల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈడిజిటల్ లేడ్ మంజూర్ విషయంలో పాఠశాల పూర్వ విద్యార్థి అయిన గుల్లపల్లి నరసింహామూర్తి కీలక పాత్ర వహించారు. ప్రస్తుతం ఆయన కెనరా బ్యాంక్ డీజీఎంగా భువనేశ్వర్‌లో పనిచేయుచున్నారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అనుమతి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# చిలకలూరిపేట బహిరంగ సభను విజయవంతం చేయండి...




**టీడీపీ నాయకులు బుద్ధ నాగజగదీష్**

విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

చిలకలూరుపేట బహిరంగ సభకు ఉత్తరాంధ్ర 34నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు నాయకులు మహిళలు రైతులు కార్మికులు తెలుగుదేశం పార్టీ, జనసేన బిజెపీ పార్టీల నాయకత్వం తరలి రావాలని గురువారం పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అనకాపల్లి జిల్లాతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు రవాణా శాఖ కమిటీ సభ్యులు బుద్ధ నాగజగదీష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర హితం కోసం అభివృద్ధి కోసం జగన్‌రెడ్డి అరాచక పాలన నుంచి అంతమొందించడానికి పోత్తు కుదిరిన అనంతరం ప్రథమ బహిరంగ సభ కావడంతో మూడు పార్టీల నాయకత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయిన ఈ సమావేశానికి ప్రధానిమంత్రి మోడీ , తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జనసేన అధినేత రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తెలుగుదేశ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బిజెపీ రాష్ట్ర అధ య్క్షులు పురందేశ్వరి బహిరంగ సభకు ఉత్తరాంధ్రలో అన్ని నియోజకవర్గాల టీడీపీ ఇన్చార్జులు జనసేన బాధ్యులు భారతీయ జనతా పార్టీ బాధ్యులు బాధ్యతలు తీసుకొని వారికి కావలసిన రవాణా సదుపాయానికి కావలసిన అందుకు సూచనలను అందిస్తామని జగదీష్ తెలిపారు. 2014లో కూడా మూడు పార్టీలు కలిసి గుంటూరు జిల్లా నుంచిఎన్నికల ప్రచారం ప్రారంభించి విజయదుందుభి మోగించామని ఇప్పుడు కూడా అదే సెంటిమెంటుతో ఇప్పుడు కూడా మూడు గుంటూరు గడ్డపై నుంచి ఎన్నికల శంఖారావం పూరించనున్నాయని, కనుక మూడు పార్టీల శ్రేణులను కోరారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బత్తుల తాతయ్యబాబు, టిఎన్టిఎస్టి యుసి పార్లమెంట్ కార్యదర్శి సాలపు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో బయోమెడ్ భారత్-24 ప్రారంభం

విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ (జిమ్సర్) సంయుక్తంగా నిర్వహిస్తున్న బయోమెడ్ భారత్-2024 ను ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ సిఇఒ. డాక్టర్ జితేంద్ర శర్మ గురువారం ప్రారంభించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తి గల యువతకు మెడ్‌టెక్ జోన్ ద్వారా మూడు నెలల ఇంటర్న్‌షిప్‌తో పాటు స్వయంగా కంపెనీ ఏర్పాటు చేసుకునేందుకు ఆర్థిక సహకారం అందిస్తామన్నారు. వైద్య ఉపకరణాలను రూపొందించాలనుకునే యువత ముందుగా తమ నూతన డిజైన్‌తో పాటు దాని తయారీకి సంబంధించిన ముడి సరుకు లభ్యత, మార్కెటింగ్ అవకాశాలపై అధ్యయనం చేయాలని సూచించారు. వీలైతే ఒక మార్కెటింగ్ నిపుణుడిని సహితం తమ బృందంలో నియమించుకోవాలన్నారు. నూతన ఆవిష్కర్తలను ప్రోత్సహించడానికి మార్గదర్శకం చేయడానికి ఎపిమెడ్‌టెక్ జోన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం మాట్లాడుతూ వైద్యరంగం అవసరాలను గుర్తించి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశీయంగా అభివృద్ధి చేయడానికి యువతను ప్రోత్సహించే ఉద్దేశంతో జాతీయ స్థాయిలో ఈ బయోమెడ్ హ్యాకథాన్ ను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. దేశంలోని గుర్తింపు పొందిన విద్యాసంస్థలలోవిద్యనభ్యసిస్తూ పూర్తి కాలపు అండర్ గ్రాడ్యుయేట్ పోస్ట్ కోర్సులు అభ్యసిస్తున్న వారు,పరిశోధక విద్యార్థులు (పిహెచ్‌డి విద్యార్థులు) ఈ హ్యాకథాన్ పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. గీతం డీమ్ విశ్వవిద్యాలయం ఏపి మెడ్‌టెక్ జోన్‌తో పాటు ఫైజర్ ఔషధ పరిశ్రమ అణుశక్తి కేంద్రం బార్క్ పరిశోధన కేంద్రంతో కలిసి సంయుక్త అధ్యయనాలు కోర్సులను నిర్వహిస్తోందని తెలిపారు. భారత ప్రభుత్వ ఆత్మ నిర్భర్ భారత్ నినాదానికి తగిన విధంగా దేశంలోని విద్యాలయాలు పరిశోధన సంస్థలు యువతను ప్రోత్సహించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్‌డెన్స్ మెడికల్ టెక్నాలజీస్ డాక్టర్ శ్యామ్‌పీర, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ సిహెచ్ విజయశేఖర్,ప్రొఫెసర్ రవికిశోర్ పాల్గొన్నారు. బయోమెడ్ భారత్-2024లో భాగంగా దేశంలోని యువతకు నిర్వహించే బయోమెడ్ హ్యాకథాన్ పోటీలలో 15వ తేదీన జరిగే ఫైనల్ లో విజేతలనుఎంపిక చేసి ప్రథమ బహుమతిగా రూ.లక్ష రూపాయలు నగదును తరువాతి స్థానాలలో నిలిచిన వారికి రూ. 50వేలు చొప్పున నగదు బహుమతి అందించనున్నారు.

# శాంసంగ్ నుంచి నూతన గెలాక్సీ ఉత్పత్తులు

జగదాంబ, మార్చి 14, ప్రభాతవార్త

భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, ఈ రోజు అద్భుతమైన ఆవిష్కరణలతో గెలాక్సీ ఎ55 5జి మరియు గెలాక్సీ ఎ 35 5జిలను విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది. నూతన ఎ సిరీస్ మొబైల్ పరికరాలు గొరిల్లా గ్లాస్ విక్టస్ ప్లస్ రక్షణ, ఎఐ ద్వారా మెరుగుపరచబడిన కెమెరా ఫీచర్లు, అనేక ఇతర కొత్త ఫీచర్లతోపాటు ట్యాంపర్-రెసిస్టెంట్ సెక్యూరిటీ సొల్యూషన్, శాంసంగ్ నాక్స్ వాల్ట్‌తో సహా బహుళ ప్రతిష్టాత్మక ఫీచర్లతో సహా మరెన్నో నూతన ఫీచర్లను కలిగి ఉంటాయి. ఫ్లాగ్‌షిప్ తరహా డిజైన్ మరియు మన్నిక శాంసంగ్ గెలాక్సీ ఎ55 5జి మరియు గెలాక్సీ ఎ 35 5జి అనేక నూతన డిజైన్ ఆవిష్కరణలను కలిగి ఉన్నాయి. గెలాక్సీ ఎ 55 5జి మొదటిసారి మెటల్ ఫ్రేమ్‌తో రూపొందించబడింది. గెలాక్సీ ఎ 35 5జి మొదటిసారి ప్రగిమియం గ్లాస్‌ని తిరిగి పొందుతుంది.ఈ ప్రీమియం,దృఢమైన ఫోన్లు మూడు అధునాతన రంగులలో అందుబాటులో ఉన్నాయి.

# ఎల్వీ ప్రసాద్‌లో గ్లకోమా రోగులతో అవగాహన సదస్సు

ఆరిలోవ, మార్చి 14, ప్రభాతవార్త



ప్రపంచ గ్లకోమా వారోత్సవాలు పురస్కరించు కొని గురువారం ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రిలో ఈ నెల 10 నుండి 16వ తేది వరకు గ్లకోమా వారోత్సవాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్యులు డాక్టర్ దివ్య దంగేటి మాట్లాడుతూ చాలా మంది ప్రిస్క్రిప్షన్ లేకుండా లేదా సూచించిన కాలం కంటి ఎక్కువ కాలం పాటు స్టెరాయిడ్స్ ఉపయోగిస్తున్నారన్నారు. గ్లకోమా వ్యాధిని ముందస్తుగా గుర్తించి చికిత్స అందిం చగలిగితే అంధత్వం నివారించ వచ్చునని తెలిపారు. స్టెరాయిడ్స్ దుర్వినియోగం చేసినప్పుడు అనేక ప్రతికూల ప్రభావాలు చూపి, కంటి పైన ప్రభావం చూపి కంటి శుక్లాలకు దారితీస్తాయని, దీనికి శస్త్ర చికిత్స చేయవచ్చునని తెలిపారు. స్టెరాయిడ్స్ ఉపయోగించి వారు తప్పని సరిగా క్రమం తప్పకుండా సమగ్ర కంటి పరీక్షలు చేయించుకోవాలని, నేత్ర వైద్యులుగ్లకోమాకు అవసరమైన చికిత్స చేసి, స్టెరాయిడ్స్‌నకు ప్రత్యామ్నయ మందులను సూచిస్తారని రోగులకు అవగాహక కల్పించారు.

# మార్చి 18 నుండి 30 వరకు టెన్త్ పరీక్షలు

**విద్యార్థులకు ఉచిత రవాణా సాకర్యం కాపీయింగ్ నియంత్రణకు 5 ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు పరీక్ష కేంద్రాల వద్ద ప్రాథమిక వైద్య కేంద్రాలు ఏర్పాటు మీడియా సమావేశంలో డిఈఓ ఎల్.చంద్రకళ**

ఆరిలోవ, మార్చి 14, ప్రభాతవార్త



ఈ ఏడాది టెన్త్ పబ్లిక్ పరీక్షలు మార్చి 18 నుంచి 30వ తేది వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యశాఖాధికారిణి ఎల్. చంద్రకళ తెలిపారు. ఈ మేరకు గురువారం జిల్లా విద్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో 138 కేంద్రాల్లో 31,379 మందివిద్యార్థులు పరీక్షల్లో హాజరుకానున్నట్లు తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులు 28,368 మంది కాగా ప్రైవేట్‌గా హాజరయ్యే విద్యార్థులు 3012 మందికి హాల్ టికెట్లు కేటాయించినట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాలకు వరకు జరుగుతాయని, వీరికి ఉచితంగా రవాణా సౌకర్యం కూడా కల్పిస్తున్నామన్నారు. అత్యవసర సమయాల్లో పరీక్షల హాజరుకావడానికి 30 నిమిషాలు గ్రేస్ పీరియడ్‌ను ఇస్తున్నట్లు తెలిపారు. వేసవి కారణంగా విద్యార్థులకు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ పరీక్ష కేంద్రాల వద్ద ప్రాథమిక వైద్య కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరీక్ష హాజరయ్యే వారిలో 14972 మంది బాలురు, 13395 మందిబాలికలు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఇంగ్లీష్ మీడియం పరీక్ష రాసే వాళ్ళు 24644 మంది, ఒరియా మీడియం తొమ్మిది మంది, ఉర్దూ మీడియం పది మంది ఉన్నారన్నారు. కాపీయింగ్ నియంత్రణకు 5 ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు పర్యావేక్షిస్తాయన్నారు. జిల్లాలో 138 కేంద్రాల్లో 31,379 మంది విద్యార్థులు.

# డిఎస్పీ అప్పలరాజును అభినందించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి కో-ఆర్డినేటర్ తిలక్

జగదాంబ, మార్చి 14, ప్రభాతవార్త



అనకాపల్లి నూతన డిఎస్పీగా ఇటీవల భాధ్యతలు చేపట్టిన ఎస్.అప్పలరాజును ఎన్‌హెచ్‌ఆర్‌సి కో-ఆర్డినేటర్ తిలక్ గురువారం ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ప్రస్తుత డిఎస్పీ ఎస్.అప్పలరాజు గతంలో గాజువాక, త్రీటౌన్‌లతోపాటు శ్రీకాకుళం సిఐడిలో డిఎస్పీగా సేవలందించారు. విధి నిర్వహణలో ముక్కుసూటిగా వ్యవహరించడంతో పాటు,విధి నిర్వహణలో నిబద్ధత అంకితభావంతో పనిచేసి ఉన్నతాధికారులు ప్రశంసలతోపాటు ప్రజల ఆదరాభిమానాలు అందుకున్నారు. ఈ సందర్భంగా నేషనల్ కన్స్యూమర్‌రైట్స్ కౌన్సిల్ దక్షి భారత విభాగం కో ఆర్డినేటర్,పాత్రికేయుడు ఎంవిఎస్‌జి తిలక్ డిఎస్పీ అప్పలరాజుకు పుష్పగుచ్చాలు అందచేసి శాలువతో ఘనంగా సత్కరించారు.ఆయన ఏ స్టేషన్‌లో విధులు నిర్వహించినా తనకంటు ప్రత్యే యక ముద్ర వేసుకున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ధరణి లాజిస్టిక్ అధినేత సతీష్ పాల్గొన్నారు.

# విశాఖ దక్షిణం ఎమ్మెల్యేగా వంశీకృష్ణ శ్రీనివాస్‌ను గెలిపించుకుంటాం..

విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి అయినటువంటి వంశీకృష్ణ శ్రీనివాస్ ని విశాఖ దక్షిణం జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని విశాఖ యాత శెట్టి బలిజ అభివృద్ధి సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు రాజు గౌడ్ యాత తెలియజేశారు. సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం దగ్గర యాతా శెట్టి బలిజ కులాల సంఘీభావం తెలిపారు. విశాఖ దక్షిణ నియోజకవర్గంలో యాత శెట్టి బలిజీలు సుమారుగా 50వేల పైచిలుకు ఓటర్లు ఉన్నారని యాత శెట్టి బలిజిలు ఏకీకృతం అయి వంశీకృష్ణ శ్రీనివాస్‌కి పూర్తిగా మద్దతు తెలుపుతూ ఆయనను అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. యాత శెట్టి బలిజల అభివృద్ధి సంక్షేమం వంశీకృష్ణ శ్రీనివాస్ తోనే సాధ్యమని ఇప్పటివరకు ఈ కులాలని ఈ నియోజకవర్గంలో ఎవరు పెద్దగా పట్టించుకోలేదని వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో యాత శెట్టి బలిజ కులస్తులు అందరూ విశాఖ దక్షిణ నియోజకవర్గంలో అభివృద్ధి చెందుతారని తెలియజేయడం జరిగింది.

# మేధోహక్కులపై గీతంలో వర్క్‌షాప్

విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం టెక్నాలజీ ఎనేబిలింగ సెంటర్ (జి-టెక్) ఆధ్వర్యంలో విశాఖలోని వివిధ కళాశాలల బోధనా సిబ్బం దికి పరిశోధకు లకు మేధోహక్కు లపై గురువారం వర్క్‌షాప్‌ను నిర్వహిం చారు.నల్సార్ విశ్వవిద్యా లయం ఐపిఆర్ నిపుణుడు కె రవీంద్రనాథ్, భారతీయ మేధోహక్కులపై నిపుణురా లిగా పేరొందిన ఉమా పరమేశ్వరన్ హాజరై పరిశోధనా ఫలితాలను పేటెంట్ చేసే విధానం మేధో హక్కులను పొందడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు ఈకార్యక్రమంలో జి-టెక్ డిప్యూటీ డైరెక్టర్ సోంభట్ శాస్త్రి, మెకానికల్ విభాగం అధిపతి ప్రొఫెసర్ వి శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ వర్క్‌షాప్‌లో వివిధ అంశాలపై అవగాహన కలిగించనున్నారు.

# వేసవి ప్రచారాన్ని ప్రారంభించిన టాటా గ్లూకోప్లస్

విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

ప్రపంచ ఛాంపియన్స్ టీమ్ అర్జెంటీనా ఎనర్జయిజింగ్ భాగస్వామి టాటా గ్లూకో ప్లస్ భారతదేశంలోని ఫుట్‌బాల్ ప్రేమికులకు అర్జెంటీనాను ఎలాంటి ఖర్చు లేకుండా సందర్శించే అవకాశం కల్పిస్తూ తన కొత్త సీజన్ ప్రచారాన్ని ప్రారంభించింది ఈ ఏడాది ద్వితీయార్థం లో లియోనెల్ మెస్సీ, ఏంజెల్ డి మారియా, జూలియన్ అల్వారెజ్ ఎంజో ఫెర్నాండెజ్ వంటి స్టార్ ప్లేయిర్‌లను కలిగి ఉన్న వరల్డ్ ఛాంపియన్స్ టీమ్ అర్జెంటీనా ప్రత్యక్షంగా ఆడనున్న మ్యాచ్ ను అర్జెంటీనా వీక్షించే అద్భుతమైన అవకాశం విజేతలకు కలుగుతుంది ఈ ప్రత్యేక అవకాశం కేవలం ఒక సిప్ దూరంలో ఉంది ఏదైనా టాటా గ్లూకోప్లస్ ఉత్పత్తిని కొనుగోలు చేసి ప్యాక్‌పై ఉన్నక్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఈ అవకాశం పొందవచ్చు. తమకు శక్తి బూస్ట్ అవసరమని గ్రహించి తమను తాము పునరుద్ధర్దాంచు కోవడానికి టాటా గ్లూకోప్లస్‌ని చేరుకుంటారు ఈ బ్రాండ్ ఫిల్మ్ అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్ తో తమ భాగస్వామ్యాన్ని అందంగా ప్రదర్శిస్తుంది. ఫుట్ బాల్ ప్రేమికులకు అర్జెంటీనాకు వెళ్లడానికి,వారి ఇష్టమైన ఆటగాళ్లతో ఆటను చూసే అవకాశాన్ని అందిస్తుంది.తాజా బ్రాండ్ చలన చిత్రాలు సవాళ్లను వినోదభరితంగా మార్చే బ్రాండ్ ఉద్దేశాన్ని సజీవంగా తీసుకువస్తాయి యువఫుట్‌బాల్ జట్లు ఆటను చూడటం లేదా మైదానంలో ఆడటం జరుగుతుంది.

# ఏసర్ ఎయిర్ కండీషనర్‌లను పరిచయం హోమ్ కూలింగ్‌లో కొత్త ప్రమాణాలు

విశాఖపట్నం, మార్చి 14, ప్రభాతవార్త

భారతదేశంలోని ఏసర్ గృహోపకరణాలు కోసం అధికారిక అనుమతులు ఇండ్కల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆసక్తిగా వేచి చూస్తున్న ఏసర్ ఎయిర్ కండీషనర్‌లను విడుదల చేయడం పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ ఎయిర్ కండీషనర్లను 1.0 టన్ను, 3 మరియు 5స్టార్ 1.5టన్ను 3 మరియు 5స్టార్ 2.0 టన్ను, 3 స్టార్ కెపాసిటీలలో అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆర్కిటిక్ ర్యాప్ కూలింగ్‌తో సహా ఐ సెన్స్ అత్యాధునిక సాంకేతికతలను ఈ ఉత్పత్తు శ్రేణుల్లో ఉన్నాయి. పరిశ్రమలో మొదటి ఫీచర్‌గా ఏసర్ ఎయిర్ కండిషనర్లు 7-ఇన్1 కన్వర్టిబుల్ టెక్నాలజీని కలిగి ఉన్నాయి ఇది వినియోగదారులు తమ అవసరాలకు అనుగుణంగా శీతలీకరణను మారు్చకునేందుకు స్వీకరించేందుకు అనుమతిస్తుంది కంపెనీ దృష్టి కోణాన్ని దూబే మరింత విశదీకరిస్తూ ఇండ్కల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ లో మేము అసాధారణమైనప్పుడు వేగవంతంగా వ్యక్తిగతీకరించిన సహాయాన్ని పొందేలా చేసే సమగ్ర సేవా నెట్‌వర్క్ అవసరాన్ని అర్థం చేసుకుని దాన్ని ఏర్పాటు చేసేందుకు కట్టుబడి ఉన్నాము. 2024శ్రేణిలోని అన్ని మోడళ్లు భారతదేశంలోనే తయారు చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న విభిన్న వాతావరణ పరిస్థితులను తట్టుకునేలా రూపొందించబడిన ఈ ఎయిర్ కండీషనర్లు అత్యుత్తమ పనితీరు మన్నికకు హామీ ఇస్తాయి.దీనికి అదనంగా ఏసీలు ఆర్కిటిక్ ర్యాప్ కూలింగ్ సదుపాయాన్ని కలిగి ఉండగా 55డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతల వరకు శక్తివంతమైన శీతలీకరణను అందిస్తుంది.

# కిడ్నీల సంరక్షణపై అవగాహనకు వాక్‌థాన్



జగదాంబ, మార్చి 14, ప్రభాతవార్త

ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఆసియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ, యూరాలజీ ఆధ్వర్యంలో రామకృష్ణా బీచ్ నుంచి వైఎంసిఎ వరకు వాక్‌థాన్‌ను గురువారం ఉదయం నిర్వహిం చారు. మూత్రపిండాల సంరక్షణ, కిడ్నీసమస్యలు, వాటి పరిణామాలు వంటి విషయాలపై అవగాహన కల్పించేందుకు వీలుగా ఈ వాక్‌థాన్ జరిగింది. ఈ కార్యక్రమంలో నెఫ్రాలజీ, యూరాలజీ వైద్యులు, నర్సులు, వైద్యసిబ్బంది, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరికి మూత్రపిండాల ఆరోగ్యం అనే థీమ్‌తో ఈ ఏడాది నిర్వహించిన వరల్డ్ కిడ్నీడే సందర్భంగా ద్వారకానగర్‌లోని ఎఐఎన్యూ సంస్థలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థమేనేజింగ్ డైరెక్టర్ డా.జి.రవీంద్రవర్మ మాట్లాడుతూ కిడ్నీ వ్యాధుల పట్ల అవగాహనకల్పించేందుకు గానుప్రతి ఏటా మార్చి 2వ గురువారం కిడ్నీ డ ను నిర్వహిస్తున్నట్టు డా.వర్మ తెలిపారు. దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధులు ప్రతీఏటా పెరుగుతున్న నేపథ్యంలో ఈ వ్యాధులను నివారించాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు.దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధులబారిన పడిన వారు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడంతోపాటు మందుల వాడకంలో కూడా సరైన విధానాలను అవలంబించాలన్నారు. మందులను అతిగా వాడడం వలన కూడా ఆరోగ్యానికి కీడు చేస్తుందన్నారు. మరణాలకు కారణమైన ఐదవ వ్యాధిగా మూత్రపిండాల వ్యాధి నమోదు అయ్యిందన్నారు చనిపోతున్న పదిమందిలో ఒకరు కిడ్నీ వ్యాధితో మరణిస్తున్నారన్నారు. నిశ్శబ్దంగా శరీరంలో కిడ్నీ వ్యాధులు ముందురుతున్ననేపథ్యంలో ఒక్కోసారి నయంకాని ప్రమాదకర స్థితి కూడా తలెత్తుతోందన్నారు. దీనికి కారణం 70 శాతం శరీరంలో ముదిరిన తర్వాత గాని కిడ్నీ వ్యాధి బయటికి తెలియకుండా ఉంటుందన్నారు.అందుకోసం వైద్య పరీక్షలు చేయించుకోవడం మేలని డా.వర్మసూచించారు. సరైన అవగాహన,మంచి ఆహారపు అలవాట్లతో జీవన విధానాన్ని కొనసాగించడం ద్వారా కిడ్నీ వ్యాధులకు దూరం కావచ్చన్నారు. ద్వారకానగర్ మొదటిలైన్లోని ఆసియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ, యూరాలజీ సూపర్‌స్పెషాల్టీ ఆసుపత్రిద్వారా ఉన్నత ప్రమాణాలతో వైద్యసేవలంది స్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఐఎన్‌ఎయు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.అమిత్ సాప్లే, మెడికల్ సూపరింటెండెంట్ డా.పి.శ్రీధర్, డా.ఉదయ్‌గజారే (నెఫ్రాలజిస్ట్), డా.శ్యాంపేరి పాల్గొన్నారు.

# 'మధురగానాల'తో అలరించిన సినీ సంగీత విభావరి

జగదాంబ, మార్చి 14,ప్రభాతవార్త



మధురమైన గానామృతంతో విశాఖ నగరానికి చెందిన గాయనీ, గాయకులు అనేక సినీ గీతాలను ఆలపించి ప్రేక్షకులను మెప్పించారు. గురువారం శ్రీదేవిమహానటి సాంస్కృతిక సంస్థట్రాక్ సింగర్స్ ప్రోత్సహించే రీతిలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న 'మధురగాన లహరి' సంస్థను ఏర్పాటు చేసుకున్నట్టు మీడియా స్టేట్‌చైర్మన్ సన్‌మూర్తి పలువురు ప్రముఖులతో కలిసి గురువారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆవిష్కరించారు.సంస్థ వ్యవస్థాపకులు జె.ఎమ్మార్ నెహ్రూ నిర్వహణలో గాయనీమణులు మాధురి, రమణి కందర్పరాధ, శైలజ, రమణి, శ్రీదేవి,రాధారాణి, సీతామూర్తి, రంజిత మంజుల, గాయకులు సత్యనారాయణ,సత్యానందం,మెలోడి సత్యనారాయణ, రాజేంద్రప్రసాద్,సత్యం, బొట్టా నాగేశ్వరరావు పాల్గొని పలుచిత్రాల్లోని మధుర గీతాలను ఆలపించారు. చింతాప్రభాకరరావు, ఫోటోగ్రాఫర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎపిలో తమ వృద్ధిని కొనసాగిస్తున్న టివిఎస్ ఐక్యూబ్

జగదాంబ, మార్చి 14, ప్రభాతవార్త

ద్విచక్ర, మూడు చక్రాల విభాగంలో ప్రపంచ వ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న సుప్రసిద్ధ గ్లోబల్ ఆటోమేకర్ టివిఎస్ మోటార్‌కంపెనీ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా తమ టివిఎస్ ఐక్యూబ్ సిరీస్‌లో పదివేలు యూనిట్లకు పైగా అమ్మకాల మైలురాయిని సాధించిందని ప్రకటించింది. భ్రారతదేశం అంతటా 2.5లక్షలకు పైగా టివిఎస్ ఐక్యూబ్ యూనిట్లు విక్రయించబడడంతో,ఎలక్ట్రిక్ మొబిలిటి ఎలాంటి తప్పు లేకుండాముందుకు సాగుతుంది.ఈ విద్యుత్ విప్లవాన్ని మరింత ముందుకు తీసుకు వెళుతూ టివిఎస్ మోటార్ కంపెనీ ఫేమ్ టు సబ్సిడీతోపాటు, కస్టమర్లు ఇప్పుడు టివిఎస్ ఐ క్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్ల కొనుగోలుపై రూ.10,199 వరకు ప్రయోజన పథకాన్ని కూడా పొందవచ్చునని ప్రకటిం చింది.దీంతో ఆంధ్రప్రదేశ్‌లోని కీలక నగరాల్లో ఐ క్యూబ్ శ్రేణి స్కూటర్ల ప్రారంభ ధర రూ.135,105గా ఉంటుంది.

# ఎంజీ ఇవి పోర్ట్ఫోలియో మరింత బలోపేతం

ఆరిలోవ, మార్చి 14, ప్రభాతవార్త

ఎంజి మోటర్ ఇండియా తన ఇవి పోర్ట్ ఫోలియాను మరింత బలోపేతం చేస్తూ , ఎంజీ -ఇ విలను మరింతగా అందుబాటులోకి తెస్తున్నట్టు ప్రకటించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. ఈ కార్ల తయారీ కంపెనీ తన ప్రధాన ఉత్పత్తి అయిన ఇవిల్లో కొత్త రూపాంతరం అయిన ఎక్సైట్ ప్రొ ఎంజిజెర్‌ఎస్ ను, డ్యూయల్ పిన్ పనోరమిక్ స్కై రూఫ్ తో ఆకర్షణీయమైన ధరకు అందుబాటులోకి తెస్తోందని ఇంకా, ఎంజి మోటార్ ఇండియా ఫాస్ట్ చార్జింగ్ అవకాశంతో ఎక్సైట్, ఎక్స్క్యూసివ్ అనే రెండు కొత్త రూపాంతరాల్లో ఎంజి కామెట్‌ను అందుబాటులోకి తెస్తోందన్నారు. భవిష్యత్తు అవసరాలకు తగిన విధంగా రూపొందించిన ఎంజిటెడ్స్ ఇవి-ఆకర్షణీయమైన ఆన్ రోడ్ రూపాన్ని , డ్రైవింగ్ సౌలభ్యాన్ని విశాలమైన ,విలాసవంతమైన ఇంటీరియర్‌ను అందిస్తుందన్నారు. భారతదేశపు మొదటి ఎలెక్ట్రిక్ ఎస్యువి, పవర్-పార్డ్ మొబిలిటీ అనుభవాన్ని ఇస్తుందన్నారు. 75 కంటే ఎక్కువ ఫీచర్లతో, 50.3 కెడబ్ల్యు హెచ్ ప్రిస్మాటిక్ సెల్ ఐపీ69కి రేటెడ్ విభాగంలో, ఎఎస్ఐఎల్‌డి అండ్ యుఎల్ 2580 బాటరీతో, ఒక్క ఛార్జింగ్ తో 461కిలో మీటర్లసర్టిఫైడ్ రేంజ్ తో, తక్కువ ఖర్చుతో గొప్ప ప్రయాణ సౌకర్యాన్ని అందిస్తుందన్నారు. డ్రైవింగ్ అనుభవం, ప్రయాణీకుల భద్రతలను మరింత మెరుగుపరిచే విషయంలో ఎడిఎఎస్ లెవెల్ 2 తో వస్తుందన్నారు. ఎంజీ మోటార్ ఇండియా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, గౌరవ్ గుప్తా మాట్లాడుతూ ,నిరంతరం ఆవిష్కరణలతో ఆకర్షణీయ ధరలకు అద్భుతమైన ఉత్పత్తులను వినియోగదారులకు అందించడానికి ఎంజి కట్టుబడి వుందన్నారు.

# టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్‌ని గృహ నిర్బంధం చేసిన పోలీసులు



జగదాంబ, మార్చి 14, ప్రభాతవార్త

గ్రూప్1 మెయిన్స్ ఎగ్జామ్‌పై వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా హైకోర్టు తీర్పు వచ్చిన నేపథ్యంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్‌ని ఎంవిపి పోలీసులు గృహ నిర్బంధం చేసారు. ప్రణవ్ నివాసం వద్ద పోలీస్ మోహరింపు,ప్రణవ్ గోపాల్ నిరసన కార్యక్రమం లో పాల్గొకూడదని ఆంక్షలు కూడిన నోటీసు ఇచ్చిన ఎంవిపి పోలీస్‌స్టేషన్ పోలీసులు, గ్రూప్1 మెయిన్స్ ఎగ్జామ్‌పై వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా హైకోర్టు తీర్పు. నిరుద్యో గులు,గ్రూప్1కు హాజరైన అభ్యర్థులతో ర్యాలీకి పిలుపునిచ్చిన టిఎన్ఎస్ఎఫ్,ఎంవిపిలోని గ్రూప్1 ప్రైవేట్ శిక్షణ సంస్థ వద్ద పోలీస్ పహారా.విద్యార్థులు, అభ్యర్థులు,ర్యాలీలో పాల్గొనరాదని చెప్తున్న పోలీసులు.

# రంపచోడవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శీరీష ఎంపిక పట్ల హర్షం

కూనవరం, మార్చి 14, ప్రభాతవార్త



రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మిరియాల శీరీష ఎంపిక పట్ల కూనవరం మండల తెలుగుదేశం పార్టీ హర్షం వ్యక్తం చేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ, జనసేన నాయకులు సమిష్టిగా పనిచేయనున్నట్లు కూడా వారు తెలిపారు. శీరీష పేరును ప్రకటించిన వెంటనే మూడు పార్టీల నాయకులు సమావేశానికి రావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలోనే మూడు పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించడం భవిష్యత్ ప్రణాళికను రూపొందించడం జరుగుతుందని అన్నారు. సమిష్టి కృషితో పనిచేసి అభ్యర్థి విజయానికి శక్తి వంఛన లేకుండా పని చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు సోడి రామయ్య, మండల టిడిపి అధ్యక్షులు బరపాటి ప్రకాష్, మండల నాయకులు షరీఫ్, నోముల సత్యనారాయణ, ఇంటి భాస్కరరావు, చదలవాడ శివ, గడ్డిపాటి ప్రసాద్, జనసేన నాయకులు స్థానిక సర్పంచ్ హేమంత్, వైఎస్ ఎంపిపి సాంబశివరావు, బిజెపి నాయకులు నోముల సత్యనారాయణ, పంచి భూపేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు అసెంబ్లీ టిక్కెట్ తెలుగుదేశానికి కేటాయించాలి:

**పాడేరు మాజీ ఎంపిపి ముత్యాలమ్మ, మాజీ సర్పంచ్ పిన్నయ్యదొర**

పాడేరు,మార్చి14,ప్రభాతవార్త

పాడేరు అసెంబ్లీ టిక్కెట్ తెలుగుదేశం పార్టీకి కేటాయించాలని టిడిపి,జనసేన,బిజెపి పార్టీలు పొత్తులు అధిష్టానం తీసుకున్నా పాడేరులో అత్యధికంగా కేడర్ ఉన్న టిడిపి పార్టీకే టిక్కెట్ ఇవ్వాలని పాడేరు మాజీ ఎంపిపి వర్తన ముత్యాలమ్మ,పాడేరు మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర డిమాండ్‌చేసారు.గురవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పాడేరు టిడిపి టిక్కెట్ యువకుడైన సీనియర్ నాయకుడు నియోజకవర్గంలో పట్టు ఉన్న విశాఖ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు పార్టీకి అందించిన సేవలను గుర్తించి పాడేరు టిక్కెట్ సుబ్బారావుకు ఇవ్వాలని మాజీ ఎంపిపి వర్తన ముత్యాలమ్మ,వర్తన పిన్నయ్యదొర అన్నారు.గత 20 సంవత్సరాలుగా పాడేరులో ఎమ్మెల్యే లేరని దీంతో ఈ సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు టిడిపి టిక్కెట్ యువతకు ప్రాధాన్యత కల్పించి టిక్కెట్ కొట్టగుల్లి సుబ్బారావుకు ఇస్తే పాడేరు టిడిపి జెండా ఎగురవేస్తామని వారు స్పష్టం చేసారు.ఈ ఎన్నికల్లో ఎలైగైనా టిడిపి ఎమ్మెల్యేను గెలిపించుకోవడానికి అన్ని మండలాల్లో టిడిపి శ్రేణులు సిద్ధంగా ఉన్న సమయంలో పొత్తులు అంటూ గెలిచే పాడేరు స్థానాన్ని బిజెపికి కేటాయించడం దారుణమన్నారు.టిడిపి అధిష్టానం పునరాలోచన చేసి వెంటనే పాడేరు టిక్కెట్ టిడిపికి కేటాయించేలా నిర్ణయం తీసుకోవాలని మాజీ ఎంపిపి ముత్యాలమ్మ,మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్యదొర డిమాండ్ చేసారు.

## శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ హుండీ లెక్కింపు



అనకాపల్లి, మార్చి 14, ప్రభాతవార్త

అనకాపల్లి సుంకరమట్ట జంక్షన్.. శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో గురువారం హుండీ లెక్కింపు జరిగింది. మాఘమాసం, రథసప్తమితో కలిపి సుమారు మూడు నెలలకు 16 డిసెంబర్ నుండి 14 మార్చి వరకు 1,50,202 (అక్షరాలా ఒక లక్ష యాభై వేల రెండు వందల రెండు రూపాయలు వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాయుడు, ఈవో కీర్తి ఆదినారాయణ, ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీధర్, ధర్మకర్తలు పెంటకోట అప్పలనాయుడు, తాడి కోటేశ్వరావు, విజ్జపు వాసు, నేతల చంద్రకళ, విద్యాసాగర్, పిల్లా రాజు, మళ్ల గణేష్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న మంత్రి అమర్



అనకాపల్లి, మార్చి 14, ప్రభాతవార్త

శ్రీ నూకాంబిక అమ్మవారిని రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాధ్ గురువారం దర్శించుకున్నారు. గాజువాక సమన్వయకర్తగా నియమితులైన సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఈఓ, సహాయ కమీషనర్ బండారు ప్రసాద్, ఆలయ ధర్మకర్తలు బుద్ధ నర్సింగ రాజు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, ఆడారి ఉమా శ్రీనివాసరావు, కొండూరు రవీంద్రనాధ్, గొల్లవిల్లి నర్సింగరావు, పాము అనురాధ సన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, మల్లవరపు ఈశ్వర్రావు, అర్చకులు యనమండ్ర శ్రీనివాసులు మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికి, పూజలు నిర్వహించి ఆలయ మర్యాదలతో ఆశీర్వాదం, అమ్మవారి ప్రసాదం అందించారు. అనంతరం మంత్రి అమర్‌నాధ్ అభ్యర్ధన మేరకు మ్యాచింగ్ గ్రాంట్‌తో కలిపి విడుదలైన కోటి అరవై లక్షల రూపాయిలతో భక్తుల అవసరార్ధం నిర్మించబోయే క్యూ-కాంప్లెక్స్ మండపంకి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాలధారణ ఆశ్రమం వారు ఏర్పాటు చేసిన నమూనా దేవాలయంని సందర్శించారు. అమ్మవారి నూతన దేవాలయం నిర్మాణాన్ని పరిశీలించి సత్వరమే పనులు పూర్తి చేసి భక్తులకు త్వరగా మూలవిరాట్ దర్శనం అందించాలని పాలకమండలిని, ఈఓని కోరారు. ఏప్రిల్ 7,8,9 తేదీలలో నిర్వహించే అమ్మవారి జాతర, కొత్త అమావాస్య, ఉగాది ఉత్సవాలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భారీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఏపీఐడబ్ల్యుఏ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్, పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, 80వ వార్డ్ ఇంచార్జి కొణతాల భాస్కర్, 83వ వార్డ్ ఇంచార్జి జాజుల రమేష్, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, గౌరీ పీఏసీఎస్ అధ్యక్షులు విల్లూరి శివసూరి, శ్రీ సత్యనారాయణస్వామి దేవస్థానం చైర్మన్ కె.ఎం. నాయుడు, వైసీపీ నాయకులు దొండరాంబాబు, మలసాల కిషోర్, పెద్దిశెట్టి గోవింద్, దాడి నారాయణరావు, వేగి త్రినాధ్, ఉగ్గిన అప్పారావు, డా.బొడ్డేడ లక్ష్మీనర్సింహారావు, మునూరు శ్రీను, రాయవరపు జోగిరాజు, కాంద్రేగుల రాము, కొణతాల రాంకీ, కొణతాల కృష్ణంరాజు, కర్రి రుద్రినాయుడు, కొణతాల శ్యాం,వాసుపల్లి తాతియ్యలు, వియ్యపు భూలోక నాయుడు, కారుకుండి కన్నబాబు, రాపేటి అప్పలనాయుడు, ఎల్లపు గాంధీ, పిళ్ళా నరసింహరాజు, కొణతాల రాజేష్, దొడ్డిలక్ష్మి, కనుబుడ్డి శంకరరావు, దండా జ్ఞానదీప్, కోన ఉమా, డొంక సత్తిబాబు, మేడిశెట్టి గణేష్, పేరూరి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 3664 మందికి రూ.5కోట్ల 49 లక్షల 60 వేలు ఈబీసీ నేస్తం

### జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, మార్చి14, ప్రభాతవార్త

జిల్లాలో వై.ఎస్.ఆర్. ఇ.బి.సి. నేస్తం కింద 3వ విడతలో జిల్లాలో 3664 మంది ఓబిసి మహిళా లబ్దిదారుల ఖాతాల్లోకి రూ.5కోట్ల 49లక్షల 60వేలు ప్రభుత్వం విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి తెలిపారు. 3వ విడత ఇ.బి.సి.నేస్తం కింద రాష్ట్రంలో రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమలతో పాటు ఇతర ఓసి సామాజిక వర్గాలకు చెందిన అర్హులైన 4,19,583 మంది పేద అక్కచెల్లెమ్మలకు రూ.629.37 కోట్ల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లోకి జమచేసే బృహత్తర కార్యక్రమాన్ని గురువారం నంద్యాల జిల్లా బనగానపల్లి నుంచి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని అనకాపల్లి కలెక్టరు కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా జిల్లా కలెక్టరుతో పాటు అధికారులు, లబ్దిదారులు తిలకించారు. అనంతరం జిల్లాలోని లబ్దిదారులకు నమూనా మెగా చెక్కును జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మూడు విడతల్లో రూ.15 వేల వంతున వెరశి రూ.45 వేలు ఆర్థిక సహాయం అందించడంలో భాగంగా వై.ఎస్.ఆర్. ఇ.బి.సి. నేస్తం పథకం ఓబిసి సామాజిక వర్గానికి చెందిన 45 ఏళ్ల నుంచి 60ఏళ్లు వరకు గల పేద మహిళలకు రూ.15వేలు చొప్పున మూడవ విడత నిధులు నేడు విడుదల చేయడం జరిగిందని చెప్పారు. పెందుర్తి నియోజకవర్గంలో 270 మంది లబ్దిదార్లకు రూ.40.50 లక్షలు, పాయకరావుపేట నియోజకవర్గంలో 930మంది లబ్దిదార్లకు రూ.139.50లక్షలు, నర్సీపట్నం నియోజకవర్గంలో 436మంది లబ్దిదార్లకు రూ.65.40లక్షలు, అనకాపల్లి నియోజకవర్గంలో 700 మంది లబ్దిదార్లకు రూ.105 లక్షలు, చోడవరం నియోజకవర్గంలో 504 మంది లబ్దిదార్లకు రూ.75.60 లక్షలు, ఎలమంచిలి నియోజకవర్గంలో 412 మంది లబ్దిదార్లకు రూ.61.80 లక్షలు, మాడుగుల నియోజకవర్గంలో 412 మంది లబ్దిదార్లకు రూ.61.80 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. డీఆర్డీఏ పీడీ శచీదేవి, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేకాధికారి మంజులవాణి, బి.సి.కార్పొరేషన్ ఎ.ఈ.ఓ.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న లేఔట్‌ను సందర్శించిన మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త కమిషనర్ కేవీ కొండలరావు



యలమంచిలి, మార్చి 14, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో మర్రిబంద గ్రామ సమీపంలో జగనన్న లేఔట్‌లో ఉన్న సమస్యలను తెలుసుకునేందుకు మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త కమిషనర్ కేవీ కొండలరావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ గుప్తా కమిషనర్ కొండలరావుకు జగనన్న లేఔట్‌లో సెంటు జాగాలో నిర్మించుకున్న గృహ సముదాయాలు వద్ద అక్కడ నివసించేవారు తమ సమస్యలను విన్నవించుకున్నారు. ప్రధానంగా స్ట్రీట్ లైట్లు లేకపోవడంతో రాత్రి సమయాల్లో దొంగల భయం, పాముల భయంతో బిక్కు బిక్కుమంటూ నివసిస్తున్నామని వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో స్ట్రీట్ లైట్లు సమస్యపైనే ప్రధానంగా చర్చ జరిగిందని ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వీరితోపాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### కార్యకర్తలకు బిజెపి అరకు అసెంబ్లీ కన్వీనర్ ధర్మరాజు పిలుపు



అరకులోయ, మార్చి 14, ప్రభాతవార్త

అరకులోయ నియోజకవర్గం పరిధిలో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని భారతీయ జనతా పార్టీ అరకు అసెంబ్లీ కన్వీనర్ ధర్మరాజు పిలుపునిచ్చారు. గురువారం అరకు ఉపోదయ రిసార్ట్ సమావేశ మందిరంలో అసెంబ్లీ పరిధిలోని మూడు మండలాల కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ధర్మరాజు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో పొత్తులో భాగంగా బిజెపికి అసెంబ్లీ లేదా పార్లమెంట్ స్థానం ఏది కేటాయించిన సరే కార్యకర్తలు సైనికులుగా పనిచేసి బిజెపి అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని అన్నారు. కూటమిలో ఉన్న టిడిపి, జనసేన కార్యకర్తలతో సమన్వయంతో కలిసి పనిచేయాలని అన్నారు. అలాగే బూత్ స్థాయి కార్యకర్తలతో కలిసి కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో అమలు చేస్తున్న జల్ జీవన్ మిషన్ మంచినీటి, పీఎం ఆవాస్, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన రోడ్లు, ఉచిత హోమీ పథకం, పీఎం కిసాన్ తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ కార్యకర్తలు పనిచేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకు అనంతగిరి డుంబ్రిగూడ మండలాల అధ్యక్షులు రామచంద్ర,తమన్న, రమేష్, బలరాం, దేవదాసు, నాయుడు మురళి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్ల్ మార్క్స్‌కు ఘన నివాళి



నక్కపల్లి, మార్చి 14, ప్రభాతవార్త

ప్రపంచ మేధావి కష్ట జీవులకు అండగా కమ్యూనిస్టు ప్రణాళిక రచించి, సమ సమాజం స్థాపనకు మార్గాన్ని చూపించి, పెట్టుబడి దారులకు సింహ స్వప్నమైన కార్ల్ మార్క్స్ 141వ వర్ధంతి సందర్భంగా నక్కపల్లిలో సిఐటియు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ పోరాడితే పోయేది ఏమి లేదు బానిస సంకెళ్లు తప్ప అని కార్మిక వర్గ పోరాటాలను ఉద్ఘాటించిన గొప్ప యోధుడు మార్క్స్ అని ఆయన శ్రామిక వర్గానికి దిక్సూచి అని తెలిపారు. మార్క్స్ ఆశించిన సమసమాజ స్థాపనకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమేశ్వరరావు, మహేష్, సోమేష్, సూరకాంత, రమణ పాల్గొన్నారు.

## మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ సమావేశానికి వీసం..



నక్కపల్లి, మార్చి 14, ప్రభాతవార్త

అమరావతిలో జరిగిన రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ ప్రత్యేక సమావేశానికి రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ బుధవారం హాజరయ్యారు. అనంతరం సంబంధిత అధికారులతో గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన పలు విషయాలు చర్చించారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష ఎంపిక పట్ల హర్షం : కిలారి దోంతు





ఎటపాక, మార్చి 14, ప్రభాతవార్త

రంపచోడవరం నియోజకవర్గం తెలుగు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా విద్యవంతురాలు అయిన మిరియాల శిరీషదేవిను టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం పట్ల వైస్ ఎంపీపీ దోంతు మంగేశ్వర రావు జిల్లా నాయకులు కిలారి వేంకటేశ్వర రావు అలాగే వైస్ ఎంపీపీ రావి మాధవ రావు ఇంటి భాస్కర్‌రావు నలాజల శ్రీకాంత్ రెడ్డి రామకృష్ణ వీర్లా శ్రీకాంత్‌తో పాటు పలువురు టీడిపి సీనియర్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు నిరంకుశ పాలనకు ప్రజలు స్వస్తి పలకే సమయం వచ్చిందని అన్నారు. నియోజక వర్గం ప్రజలు మంచి సూపరిపాలన మంచి నాయకత్వం కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. నియోజకవర్గ ప్రజలు తమ నాయకత్వం విషయం గమనించాలన్నారు. విద్యావంతురాలైన శిరీష దేవిని అన్ని విధాలుగా హైకమాండ్ ఆలోచించి అన్ని వర్గాల ఆమోదంతో ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం పోడు భూముల పట్టాలు పంపిణీ వంటివి జరగాలి అంటే మిరియల శిరిష లాంటి విద్యవంతురాలు అవసరం అన్నారు.

## సీతంలో ప్రాంగణ నియామకాలు



మాధవధార, మార్చి 14, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో అల్వి సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సాఫ్ట్‌వేర్ సంస్థ ప్రాంగణ నియామకాలు నిర్వహించింది. ఈ సంస్థ ప్రతినిధులు సి.ఎస్.ఇ, ఈ.సీ.ఈ బ్రాంచ్‌కి చెందిన 120 మంది విద్యార్థులకు మొదట స్క్రీనింగ్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ నిర్వహించారు. ఇందులో 30 మంది విద్యార్థులని ఎంపిక చేసుకున్నట్టు వారు తెలిపారు. ఈ ఎంపికలు అల్వి సంస్థ మానవ వనరుల శాఖాధిపతులు ఆశాకిరణ్, ఎస్వి.వి.హనీషా, భరత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ అల్వి సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి సంవత్సరం అల్వి సంస్థ ప్రాంగణ నియామకాలు నిర్వహించాలని వారిని విజ్ఞప్తి చేశారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బంగారు బాట వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ప్లేసెమెంట్ ఆఫీసర్స్ అవినాష్, బి.కె.రావ్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ కె.సత్యనారాయణ పర్యవేక్షణలో జరిగింది.

## సీతంలో ఘనంగా జరిగిన (జూ) దినోత్సవం



మాధవధార, మార్చి 14, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జూ దినోత్సవమును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సెమినార్‌లో రిసోర్స్ పర్సన్‌గా వచ్చిన జే.ఎన్.టి.యు జి.వి గణిత శాస్త్ర సహాయ ఆచార్యులు డా.ఏ.వి.పాపారావు జూ విలువను, శాస్త్ర సాంకేతిక పరముగా, మానవ జీవన విధానమునకు అనుసంధానం చేసి ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని ఇది భారతీయ మూలాల నుండి వచ్చిన విద్యా విధానమని అన్నారు. గణితం యొక్క అంశాలను విద్యార్థులు లోతుగా అధ్యయనం చేసి నేర్చుకోవాలని, తద్వారా వారు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని నొక్కి వక్కాణించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, మొదటి సంవత్సరం విభాగాధిపతి డా.కె.శ్రీలత, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 4,19,583 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 629.37కోట్ల ఆర్థిక సాయం

### జిల్లాలో 576 మందికి రూ.86.40 లక్షలు లబ్ధి -ఆత్మ గౌరవం పెంపుదలకు ఇబిసి నేస్తం : జిల్లా కలెక్టర్ విజయ సునీత




పాడేరు, మార్చి14, ప్రభాతవార్త

మేనిఫెస్టోలో చెప్పిన 98.44శాతం హామీలు నెరవేర్చడంతో పాటు మేనిఫెస్టోలో చెప్పకపోయినా ప్రతి పేద అక్కచెల్లెమ్మకు మంచి జరగాలని, వారి కుటుంబాలు బాగుండాలని, వారికి తోడుగా ఉండాలని జగనన్న ప్రభుత్వం అందిస్తున్న కానుక ఇబిసి నేస్తం అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ విధానంలో గురువారం నంద్యాల జిల్లా బనగానపల్లెలో బటన్ నొక్కి బ్యాంకు ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని ప్రారభించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ ఇబిసి నేస్తం పథకం ద్వారా 2021-22 నుండి ఆర్థికంగా వెనుకబడిన కులములకు చెందిన ఈ.బి.సి. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీ కమ్యూనిటీలు మినహా ఇతర ఇబిసిలకు చెందిన 45 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళల జీవన ప్రమాణాలను మెరుగే ఈ పథకం ఉద్దేశ్యం అన్నారు. మొదటి విడతలో 21 మంది లబ్దిదారులకు రూ.3.15లక్షలు, రెండవ విడతలో 618 మంది లబ్దిదారులకు రూ.92.70లక్షలు, ప్రస్తుతం మూడవ విడతలో రూ.576 లబ్దిదారులకు రూ.86.40లక్షలు లబ్ది చేకూర్చడం జరిగిందన్నారు. ఇందులో ఆర్య వైశ్య కార్పోరేషన్ నుండి 108 మంది లబ్ధిదారులకు రూ.16.20 లక్షలు, బ్రాహ్మిన్ కార్పోరేషన్ నుండి 35 మంది లబ్ధిదారులకు రూ.5.25 లక్షలు, ఇబిసి కార్పోరేషన్ నుండి 13 మంది లబ్ధిదారులకు రూ.1.95 లక్షలు, కమ్మ కార్పోరేషన్ నుండి 317 మంది లబ్ధిదారులకు రూ.47.55 లక్షలు, క్షత్రియ కార్పోరేషన్ నుండి 35 మంది లబ్ధిదారులకు రూ.5.25 లక్షలు, రెడ్డి కార్పోరేషన్ నుండి 68 మంది లబ్ధిదారులకు రూ.10.20 లక్షలు మొత్తం కలిపి 576 మంది లబ్ధిదారులకు రూ.86.40 లక్షలు మంజూరు చేసి లబ్ధిదారుల ఖాతాలకు డిబిటి ద్వారా జమ చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత లబ్ధిదారులకు నమూనా చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ ప్రాజెక్ట్ అధికారి వి.మురళి, బి.సి కార్పొరేషన్ ఎ.ఇ.ఓ. కే.శంకర్‌రావు స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రూ.27 కోట్లతో నిర్మితమైన వంతెన ప్రారంభోత్సవం


### మంత్రి బొత్స సత్యనారాయణతో పాల్గొన్న ఎమ్మెల్యే, అరకు పార్లమెంటు సమన్వయకర్త కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు,మార్చి 14,ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలంలో నాగావల్లి నదిపై కిమ్మి-రుషింగి గ్రామాల మధ్య రూ.27 కోట్లతో నిర్మించిన హై లెవెల్ వంతెనను గురువారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ శాసనసభ్యులు విశ్వాసరాయి కళావతి శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ పాడేరు శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంటు సమన్వయకర్త కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, రాజాం ఇన్‌చార్జ్ రాజేష్ తదితరులు ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో గ్రామ సచివాలయం, ఆర్బికె సెంటర్‌ను ఈ నేతలంతా కలిసి ప్రారంభించారు. ముందుగా వంతెన ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఈ ప్రజాప్రతినిధులకు ఆయా గ్రామస్తులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముందు శాసన మండల సభ్యులు విక్రాంత్ తండ్రి రాజశేఖర్‌తో కలసి ఇటీవల మృతి చెందిన ఒక వ్యక్తి కుటుంబానికి రూ.5లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి విడుదలైన సాయాన్ని భాగ్యలక్ష్మి అందించారు.

## ఆఫ్ లైన్ విధానంలో నిత్యావసర సరుకులు తీసుకోండి : సంయుక్త కలెక్టర్ భావన



పాడేరు, మార్చి14,ప్రభాతవార్త

ఆన్ లైన్ విధానంలో నిత్యావసర సరుకులు పొందలేని జిల్లాలో 256 రేషన్ షాపుల పరిధిలో గల ప్రజలు నేటి నుండి ఆఫ్‌లైన్ విధానంలో నిత్యావసర సరుకులు పొందవచ్చని సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట్ ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 1వ తేదీ నుండి అల్లూరి సీతారామరాజు జిల్లాలోని 256 రేషన్ షాపులను ఆఫ్‌లైన్ విధానం నుండి ఆన్లైన్ విధానమునకు మార్చబడిన విషయం విధితమే. ఆఫ్‌లైన్ విధానములో సిగ్నల్ కొరత, గ్రామాలలో నెట్వర్క్ సమస్యతో ఈ పాస్ యంత్రం సక్రమంగా పనిచేయక నిత్యావసర సరకుల పంపిణీలో జాప్యము జరుగుతున్నందున పలు ఫిర్యాదులు అందిన నేపధ్యంలో జిల్లా కలెక్టర్ విజయ సునీత, జేసి భావన వశిష్ట్ ఉన్నతాధికారులతో చర్చించి ఆన్లైన్ విధానం నుండి ఆఫ్ లైన్ విధానంలోకి మార్పించడానికి చేసిన కృషి ఫలించింది. వారిద్దరి చొరవ కారణంగా ప్రభుత్వం తిరిగి ఆన్‌లైన్ షాపులను ఆఫ్‌లైన్‌లోకి మార్చడం జరిగిందని జేసి వివరించారు. మార్చి 13వ తేదీ సాయంత్రం నుండి ఆఫ్‌లైన్ విధానంలోకి తిరిగి మార్చినందున ఇప్పటి వరకు సరకులు పొందని కార్డు దారులు సంబంధిత ఎం.డి.యూ ఆపరేటర్ నుండి యధావిధిగా వారికి కేటాయించబడిన నిత్యావసర సరుకులు ఆఫ్‌లైన్ విధానములో పొందవచ్చునని జిల్లా జాయింట్ సూచించారు. ఈ సందర్భంగా నిత్యావసర సరుకుల పంపిణీని వేగవంతం చేసి ఈ నెల 17వ తేదీ లోగా తమ పరిధిలో ఉన్న కార్డు దారులందరూ సత్వరమే సరుకులు పొందే విధముగా తగు చర్యలు తీసుకోవాలని మండల తహాశీల్దార్లను జేసి ఆదేశించారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కొయ్య ప్రసాద్ రెడ్డి



నక్కపల్లి, మార్చి 14, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామిని మాజీ ఏపీ టెక్నాలజీ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొయ్య ప్రసాద్ రెడ్డి గురువారం సాయంత్రం దర్శించుకున్నారు. గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మ నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 2024 ఎన్నికల్లో ఆదరించాలని, ఆమె ఆరోగ్యం బాగుండాలని ప్రార్థించడం జరిగిందని, ఇదే కాకుండా స్టీల్‌ప్లాంట్ కాపాడే విషయంలో మొట్టమొదటి సారిగా విశాఖపట్నం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే కార్యక్రమాన్ని జయప్రదంగా జరిగేటట్లు దేవుని దర్శించుకోవడం జరిగిందని చెప్పారు.

## శ్రమ ఆయుధం అయితే విజయం బానిస అవుతుంది



గాజువాక, మార్చి 14,ప్రభాతవార్త

శ్రమ ఆయుధం అయితే విజయం మన బానిస అవుతుందని విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండా రాజీవ్ గాంధీ అన్నారు. మల్కాపురం ప్రకాష్ నగర్‌లోని శాఖా గ్రంథాలయంలో సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్-2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరం ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ అవమానాలను సహించి, చిరునవ్వుతో ప్రజాసేవకు అంకితమైన వాడే నిజమైన నాయకుడని అన్నారు. అసాధ్యులను సుసాధ్యం చేయడంలోనే నాయకత్వ ప్రతిభ ఆధారపడి ఉందని ఆయన అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డా.ఎస్.హరినాథ్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి సేవా కార్యక్రమాలను చేయడం వల్ల వ్యక్తిత్వం వికసిస్తుందని, పటిష్టమైన నాయకత్వం ఏర్పడుతుందని అన్నారు. సమావేశానికి యూనిట్-2 ప్రోగ్రాం అధికారి అధ్యక్షత వహించారు. జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి గ్రంథాలయాధికారి అజయ్‌కుమార్ ప్రముఖ రచయిత కె.సత్తిరాజు, గాజువాక, పెందుర్తి, సబ్బవరం శాఖా గ్రంథాలయ అధికారులు చంద్రకళ, సూర్యకళ, శిరీష ప్రసంగించారు. వివిధ పోటీలలో గెలుపొందిన వాలంటీర్లకు అతిథులు బహుమతులను అందజేసి అభినందించారు. అంతకుముందు క్రాంతి నగర్‌లో జాతీయ సేవా పథకం యూనిట్-1 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక సేవా శిబిరముగింపు సమావేశంలో త్రినాధపురం దుర్గా నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో యూనిట్-3 ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సేవా శిబిర ముగింపు సమావేశంలో డా.ఎస్.హరినాథ్ ప్రసంగించి, వాలంటీర్లను అభినందించారు. వారికి బహుమతులను అందజేశారు. క్రాంతి నగర్‌లో విశిష్ట అతిథిగా పాల్గొన్న సెయింట్ ఆన్స్ కళాశాల ప్రిన్సిపల్ డా.సిస్టర్ ప్రేమకుమారి మాట్లాడుతూ సేవా శిబిరంలో పాల్గొని సమాజాన్ని అర్థం చేసుకున్నందుకు వాలంటీర్లకు శుభాకాంక్షలు తెలిపారు. మొత్తం కార్యక్రమాలను యూనిట్-1 ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, యూనిట్-2 ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి, యూనిట్-3 ప్రోగ్రాం అధికారి వి.అంజలీదేవి సమన్వయ పరిచారు. మూడు శిబిరాల్లో కలిపి 150 మంది వాలంటీర్లు వారం రోజులు పాటు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

## లబ్ధిదారులకు టిడ్కో గృహాలు అందజేత



గాజువాక, మార్చి 14, ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గ పరిధి, 65వ వార్డులో నిర్మించిన టిడ్కో గృహాలను టిడ్కో చైర్మన్ ప్రసన్న కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు సొంత గూడును సాకారం చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుంది అన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా అమలు చేసిన జగన్‌కు లబ్ధిదారుల అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో సువిశాలమైన వాతావరణంలో గృహాలు లభ్యం కావడం అదృష్టంగా భావించాలన్నారు. ఇక్కడ కావాల్సిన అన్ని మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొడ్డు నరసింహ పాత్రుడు, తిప్పల వంశీరెడ్డి, భూపతిరాజు సుజాత, కాపారపు స్వామి నాయుడు, మద్దాల అప్పారావు, నాగిశెట్టి శ్రీనివాస్, లోకనాథం, ఇరోతి గణేష్, జుత్తు లక్ష్మీ, మంత్రి మంజుల, గండి అప్పలరాజు, అర్జున్, బొత్స వాసు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ కార్యదర్శి ఆకస్మిక తనిఖీ



నక్కపల్లి, మార్చి 14, ప్రభాతవార్త

నక్కపల్లి మండలంలోని ఉపమాక అగ్రహారం గ్రామీణ గ్రంథాలయాన్ని గురువారం విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్సీహెచ్ వెంకటరావు సందర్శించారు. గ్రంథాలయానికి సంబంధించి 2022-23 సంవత్సరం నాకు సంబంధించిన వార్షిక తనిఖీ చేసి రికార్డులు, రిజిస్టర్లు గురువారం పరిశీలించారు. రికార్డుల నిర్వహణపట్ల గ్రంథాలయం అధికారి కె.జనార్దనరావుని అభినందించారు. రికార్డులు నిర్వహణ, పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తపరిచారు.గ్రంథాలయ సెస్సును చెల్లించేలా పంచాయితీ కార్యదర్శి వారిని సంప్రదించాలని చెప్పారు. ఉపమాక గ్రంథాలయం స్వంత భవనంకు సంబంధించి మరమ్మతు పనులు పూర్తి చేయవలసిందిగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.జె.వి.ప్రసాద్ ఆదేశించారు. భవనం జరుగుతున్న మరమ్మత్తు పనులు పరిశీలించటానికి వచ్చిన డిప్యూటీ ఇంజనీర్ ప్రసాద్‌తో కార్యదర్శి వెంకటరావు మాట్లాడారు. కార్యదర్శి వెంట యలమంచిలి గ్రంథాలయ అధికారి వి.ఆనందరావు పాల్గొన్నారు.

## వైఎస్సార్ చేయూతతో మహిళలకు భరోసా



రంపచోడవరం, మార్చి 14, ప్రభాతవార్త

ఏజెన్సీలోని ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం వివిధ రకాలైన పథకాలు ఏర్పాటు చేసి మంజూరు చేయడం జరిగిందని శాసనమండలి సభ్యులు అనంత ఉదయ భాస్కర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో దేవీ పట్టణ, మారేడుమిల్లి, రంపచోడవరం మండలాలకు సంబంధించిన చేయూత సమావేశానికి శాసనమండలి సభ్యులు అనంత ఉదయభాస్కర్, రంపచోడవరం శాసనసభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు అనంత ఉదయ భాస్కర్ మాట్లాడుతూ 45సం.ల నుండి 60సం.ల లోపు మహిళలకు ఈ నాలుగు సంవత్సరాలలో సంవత్సరానికి 17500 రూపాయలు చొప్పున ఒక్కొక్కరికి లబ్ధిదారుల బ్యాంకు ఎకౌంట్లో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రంపచోడవరం మండలంలోని 1807 మంది మహిళలకు 11 కోట్ల 7 లక్షల 75 వేల రూపాయలు, మారేడుమిల్లి మండలంలోని 712 మంది మహిళలకు నాలుగు కోట్ల 5 లక్షల 93 వేల 750 రూపాయలు, దేవీపట్నం మండలంలోని 1631 మంది మహిళలకు 10 కోట్ల 43 లక్షల 43 వేల 750 రూపాయలు అదేవిధంగా మొత్తం 4150 మంది 45సం.ల నుండి 60సం.ల లోపు మహిళలకు వైఎస్సార్ చేయూత పథకం ద్వారా 25 కోట్ల 57 లక్షల 12 వేల 500 రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా వివిధ రకాలైన పథకాలు అమలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు, మహిళల పేర్లతో ఇంటి పట్టాలు మంజూరు చేసి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 11 మండలాలలో మహిళా సంఘాలకు సంబంధించిన 80 కోట్ల రూపాయల అప్పు ఈ నాలుగు సంవత్సరాలలో తీర్చడం జరిగిందని ఆయన తెలిపారు. వడ్డీ పథకం ద్వారా 30 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. 2000 రూపాయల నుండి 3000 రూపాయల వరకు వివిధ రకాలైన పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. సచివాలయ వ్యవస్థ నుండి వాలంటీర్ల ద్వారా ప్రతి నెల ఒకటో తారీకునే పింఛన్ల లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి నెల తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఇండ్ల దగ్గరకి వాహనాల ద్వారా రేషన్ సరఫరా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వైఎస్ఆర్ విద్యా కానుక, వసతి దీవెన, ఎనిమిదో తరగతి విద్యార్థులకు టాబులు, నాడు నేడు ప్రోగ్రాం ద్వారా పాఠశాలల అభివృద్ధి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కొండపోడు వ్యవసాయం తీసుకుంటున్న గిరిజనులకు 19 వేల మందికి సుమారు 45 వేల ఎకరాలు అడవి హక్కుల చట్టం ద్వారా పట్టాలు మంజూరు చేసి రైతు భరోసా పథకం అమలు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రెండు వేల వ్యాధులకు 10 లక్షల రూపాయల నుండి 20 లక్షల రూపాయల వరకు కార్పొరేట్ వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏజెన్సీలోని వివిధ రకాలైన పథకాల అమలకు 1500 కోట్ల రూపాయలు లబ్ధిదారుల ఎకౌంట్లో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రంపచోడవరం శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ ఏజెన్సీలోని గడప గడప ప్రోగ్రాం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకుని సమస్యలు పరిష్కరించడం జరిగిందని ఆమె తెలిపారు. మండల కేంద్రాల్లో వివిధ రకాలైన సేవలు కొరకు చాలా ఇబ్బంది పడేవారని ప్రతి పంచాయితీ పరిధిలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. విద్యార్థులకు అమ్మఒడి పథకం అర్హులైన వారందరికీ అమలు చేయడం జరిగిందే ఆమె తెలిపారు. వాహన మిత్ర పథకం, మహిళలకు రుణమాఫీ పథకం ద్వారా ఉన్న అప్పులు 80 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం తీర్చడం జరిగిందని ఆమె తెలిపారు, రంపచోడవరం డివిజన్ కేంద్రంలో అన్ని రకాల వైద్య సేవలు అందించే విధంగా 50 కోట్ల రూపాయల వ్యయంతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి త్వరలో పూర్తి అవుతుందని ఆమె తెలిపారు. ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. పార్టీలకతీతంగా అందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఏజెన్సీలోని మహిళా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా మహిళల కోసం బ్యాంకుల ద్వారా రుణాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధి చెందే విధంగా నా వంతు కృషి చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. కర్రి పాపారాయుడు, ఎంపీపీలో బంధం శ్రీదేవి, కుంజం మురళి, సార్ల లలిత, జడ్పిటిసి సభ్యురాలు పండ వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు కె.బాలకృష్ణ, పండకుమారి, సర్పంచులు ఎం.బొజ్జయ్య, వి.ప్రసాద్. కుంజం వెంకటలక్ష్మి, కోసు రమేష్, ఎంపీటీసీలు ఉలవల లక్ష్మి సాయిబాబా, షేక్ ఖాజావలి, జె.రామన్న దొర, పండా రామకృష్ణ, కారుకోడు పోచమ్మ, పి.కాంతం, డోకులూరి రత్నంరాజు, బి.శేఖర్, సారపు అప్పారావు, ఏపిడి వెలుగు ఏ.శ్రీనివాస రావు డిపిఎంలు అపర్ణ, పరమేశ్వరరావు, ఏపీఎంలు అప్పారావు, సూరమ్మ, శ్యాంకుమార్ ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు. చేయూత పథకానికి సంబంధించిన చెక్కును లబ్ధిదారులకు అతిథులు అందజేశారు.

## ఘనంగా జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



వి.ఆర్.పురం, మార్చి 14, ప్రభాతవార్త

జనసేన పార్టీ 11వ అవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం వి.ఆర్.పురం మండలంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. తొలుత జీడిగుప్ప గ్రామంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ మండల ఉపాధ్యక్షులు కనుగుల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కత్తిరించి జండా ఆవిష్కరణ చేశారు. శ్రీరామగిరిలో జనసేన మండల యూత్ లీడర్ పరంకుశం మణికంత, జనసైనికుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన జండా దిమ్మ ఆవిష్కరణ చేశారు. ర్యాలీగా రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు.

## కశింకోటలో వడ్డాది పాపయ్య, గుడివాడ గురునాధరావు విగ్రహాలు ఆవిష్కరణ

కశింకోట మార్చి 14 ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోట తహాశీల్దారు కార్యాలయం ఎదురుగా గురువారం ప్రముఖ చిత్రకారుడు దివంగత వడ్డాది పాపయ్య విగ్రహం,మాజీ మంత్రి గుడివాడ గురునాధరావు విగ్రహాలు మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ,అనకాపల్లి ఎంపీ బివి.సత్యవతి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ విగ్రహాలను వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు తన సొంత నిధులతో ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా బుల్లిబాబును అభినందించారు.అనంతరం అనకాపల్లి మండలం తుమ్మపాల సుగర్‌ప్యాక్టరీ వీఆర్‌ఎస్ పొందిన కార్మకుల చెక్కులు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి వైసీపీ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్,ఎంపీపీ కలగా లక్ష్మితున్నయ్యనాయుడు,అనకాపల్లి ఎంపీపీ గొర్లె సూరిబాబు,మందపాటి జానకీరామరాజు,దంతులూరి దిలీప్‌కుమార్,మలసాల కిషోర్,నమ్మి మీనా గణేష్,కశింకోట సర్పంచ్ మంత్రి జయరజని పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రయోజనాలకోసం కూటమితో పొత్తు ఏర్పాటు

### అనకాపల్లి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ

కశింకోట,మార్చి 14, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలుగుదేశం,బిజెపి,జనసేన పార్టీలు పొత్తులు ఏర్పడ్డాయని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యరి కొణతాల రామకృష్ణ అన్నారు. కశింకోటలోని శ్రీనూకాంబిక కళ్యాణ మండపంలో బుధవారం రాత్రి తెలుగదేశం,బిజెపి,జనసేన పార్టీల ఉమ్మడి ఆత్మీయ కలయిక ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమానికి కొణతాల రామకృష్ణ, పీలా గోవిందసత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాలనలో రాష్ట్రం అధోగతి పట్టిందని అన్నారు.రాష్ట్రం దివాళా తీసందని ఆరోపించారు.ఆర్థికంగా రాష్ట్రం ఎంతో నష్టపోయిందన్నారు.రాష్ట్ర వనరులు దోపిడికి గురయ్యాయని విమర్శించారు.సారా వ్యాపారం చేసే ముఖమంత్రి ఎవరైనా ఉన్నారంటే ఇక్క జగన్మోన్‌రెడ్డే అని ఎద్దేవ చేసారు.రానున్న ఎన్నికలలో ఓటు చీలకుఉడదనే టీడీపీ,జనసేన,బిజెపి కూటిమి ఏర్పడిందని తెలిపారు.రాష్ట్రంలో నరకాసుర పాలన అంతం చేసే సమయం వచ్చిందని అన్నారు.జగన్మోన్‌రెడ్డి పాపాల పుట్టని,నూరు తప్పులు నిండాయని,అందుకు ప్రధానిమంత్రి నరేంద్రమోడి పెద్దన్న పాత్ర పోషిస్తున్నాడని తెలిపారు.బిజెపితో పొత్తుకు పవన్‌కళ్యాణ్ ఎంతో చొరవ చూపారన్నారు.జగన్మోన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మంగళగిరిలో రాజదాని ఉంటే మాకు అభ్యంతరం లేదని చెప్పిన జగన్‌రెడ్డి అసలు రాజదానే లేకుండా చేసాడని అన్నారు.వైసీపీలో కాపులకు అన్యాయం చేసాడని ఆరోపించారు.వైసీపీలో ఉన్న కాపు మంత్రులు జగన్మోన్‌రెడ్డి కాపు రిజర్వేషన్ గురించి ఎవరూ మాట్లాడలేకపోయారని చెప్పారు.చంద్రబాబునాయుడు పరిపాలనలో దక్షతగల నాయుకుడని కితాబిచ్చారు.గ్రామ,గ్రామాన మూడు పార్టీలతో స్టీరింగ్ కమిటీలు వేస్తామని తెలిపారు.అనంతరం జనసేన నాయుకుడు బుదిరెడ్డి చిన్నా పుట్టిన రోజు వేడుకలు కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు చెప్పారు.ఈ కార్యక్రమంలో నాయుకులు మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు,జిల్లా బిజెపి అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు,బుదిరెడ్డి చిన్నా, గొంతిన శ్రీనివాసరావు,కాయల మురళి,ఉగ్గిన రమణమూర్తి,వేగి గోపికృష్ణ,కాండ్రేగుల సతీష్,ఉగ్గిన రమణమూర్తి,పెంటకోట రాము,పావాడ కామరాజు, పొన్నగంటి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### కశింకోట సమావేశానికి దాడి,పరుచూరి డుమ్మా..

బుధవారం రాత్రి కశింకోటలో జరిగిన టీడీపీ.జనసేన,బిజెపి ఉమ్మడి ఆత్మీయ కలయిక సమావేశానికి మాజీమంత్రి దాడి వీరభధ్రరావు,జనసేన సీనియర్ నాయుకులు పరుచూరి భాస్కరరావు ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు.ఈ విషయమై అక్కడికి వచ్చినవారంతా గుసగులడుకున్నారు.

## కూనవరం సీహెచ్‌సీలో ప్రతీరోజు చర్మవ్యాధుల ఓపీ సేవలు

కూనవరం, మార్చి 14, ప్రభాతవార్త



కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ప్రతీరోజు చర్మవ్యాధుల (డెర్మటాలజీ) వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని చర్మవ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ టీవీ శేషారెడ్డి తెలిపారు. గురువారం నాడు ఆయన మాట్లాడుతూ కూనవరం, వరరామచంద్రాపురం, ఎటపాక, చింతూరు మండలాల పరిధిలోని ప్రజలు చర్మ వ్యాధులకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్నా కూనవరం సీహెచ్‌సీకి వచ్చి వైద్య సేవలు పొందాలని తెలిపారు. ప్రతీరోజు ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని విలీన మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శిరీష ఎంపిక పట్ల హార్షం వ్యక్తం చేసిన మండల టిడిపి

చింతూరు డిశంబర్ 14ప్రభాతవార్త



టిడిపి,బిజెపి,జనసేన ఉమ్మడి రంపచోడవరం యంయల్ఎ అభ్యర్థిగా మిరియాల శిరీషదేవిని ప్రకటించటం పట్ల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి,ఆ పార్టీ నాయకులు హార్షం వ్యక్తం చేశారు.అందరు సమిష్టిగా పనిచేసి పార్టీ అధినేత ఆదేశాల మేరకు శిరీషదేవి గెలిపించుకుంటామని వారు ప్రకటించారు.ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరరావు,క్లస్టర్ ఇన్‌చార్జ్ ఓబులినేని నర్సింహారావు,ఆకోజు నూకచారి,తుర్రం చిన్న ముత్తయ్య,జల్లి మల్లయ్య,అనిగి చంద్రయ్య,గద్దం సురేష్,వాస శ్రీరామ్‌మూర్తి,కుంజా బాలకృష్ణ,పీసం దూలయ్య,మిడియం కొండయ్య,సోయం రవి,పసుపులేటి సాల్మన్‌రాజు,మూత్యాల శ్రీరామ్,కట్ట శంకర్,శ్యామల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చింతూరు డిశంబర్ 14ప్రభాతవార్త



చింతూరు మండల కేంద్రంలో గురువారం జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లీగల్‌సెల్ ఉపాధ్యక్షులు కాకి స్వామి చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం మండల అధ్యక్షులు మడివి రాజు, పయ్యాల నాగేశ్వరరావు, తీగల రవి, చిలకం కన్నారావు,దేవిపట్నం మండల అధ్యక్షులు చారపు వెంకటరాయుడె, చోడవరం ఉపాధ్యక్షులు రాగాల సురేష్,సీనియర్ నాయకులు చుప్పల కన్నాబాబు తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు ఏరియా ఆసుపత్రిలో ఘనంగా కిడ్నీ డే

చింతూరు డిశంబర్ 14ప్రభాతవార్త



చింతూరు ఏరియా ఆసుపత్రిలో గురువారం ప్రపంచ కిడ్నిడే సందర్భంగా అపోలో డయాలసిస్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.మంచినీరు రెండు మూడు లీటర్లు తాగాలని,మద్యంకు దూరంగా ఉండాలని,మందులు ఎక్కువగా వాడరాదని తదితర అంశాలను వివరించారు.ఈ కార్యక్రమములో ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి డా॥కోటిరెడ్డి,అపోలో దయాసిస్ సెంటర్ మేనేజర్ ఉమామహేష్,అభిరామ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జిరాయితీ భూమిలో అక్రమంగా వేస్తున్న రోడ్లను అడ్డగించిన రైతులు

సింహాచలం మార్చి 14 ప్రభాతవార్త



98వార్డు సింహాచలం, లండగరువు సమీపంలో జిరాయితి భూముల్లో రోడ్డు వేయడాన్ని స్థానిక రైతులు వ్యతిరేకించారు. ఈ మేరకు గురువారం రోడ్డు పనులను అడ్డుకున్నారు. మా భూములపై రోడ్డు వేసే అధికారం నీకు ఎవరు ఇచ్చారని ఇటు దేవస్థానం ,అటు జీవిఎంసి అధికారులను నిలదీశారు. రోడ్లు వేసి ఆలోచన ఉండేటప్పుడు కనీసం రైతులను సంప్రదించకుండా దౌర్జన్యంగా ఏమిటని రైతులు తిరుగుబాటు చేశారు. దీంతో చేసేదేమి లేక అధికారలు తిరిగి ముఖం పట్టారు. ఈ సందర్భంగా రైతులకు స్థానిక నేతలు మద్దతు పలికారు. ఈ సందర్భంగా స్థానిక రాజకీయ నాయకుడు పాశర్ల.ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ఒక ప్రైవేట్ లేఔట్ కోసం వీఎంఆర్డీఏ రైతులు జిరాయితి భూముల్లో రోడ్డు వేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. స్థానిక వైసిపి నేతలు, టిడిపి నేతలు,కుమ్మకై రైతులు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.రోడ్డు వేయడానికి స్వాగతిస్తున్నాం కాని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే అధికారలు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

## లోక కళ్యాణం కోసమే సుదర్శన నారసింహ మహాయజ్ఞం

### భక్తులుకు సకల సదుపాయాలు : ఈవో శ్రీనివాస్ మూర్తి

సింహాచలం మార్చి14 ప్రభాతవార్త



శ్రీవరాహాలక్ష్మినృసింహాస్వామివారి దేవస్థానంలో అనెల 26 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరగనున్న వేదహవనం పూర్వక పంచాహ్నినిక పంచకుండాత్మక శ్రీ సుదర్శన నారసింహ మహాయజ్ఞం ఏర్పాట్లు కు సంబందించి ఆలయ ఈవో ఎస్.శ్రీనివాస్ మూర్తి ఆధ్వర్యంలో దర్మకర్తలమండలి సభ్యులు గంట్ల.శ్రీనుబాబు,దినేష్‌బాబు, ప్రత్యేక ఆహ్వానితులు నరసింహమూర్తి, ఆధ్వర్యంలో ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల. శ్రీనుబాబు, దినేష్‌రాజ్ ప్రత్యేక ఆహ్వానితులు నరసింహమూర్తి,దేవస్థానం విభాగాధిపతులతో సమావేశమై యజ్ఞ విధి విధానాలను చర్చించారు. యజ్ఞంలో భక్తులను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేయడానికి ప్రతి ఒక్కరు భాద్యత తీసుకోవాలని ఈవో సూచించారు. యజ్ఞంలో పాల్గొనే ఉభయ దాతలు వారితో పాటు వచ్చే కుటుంబ సభ్యులుకు కల్పించే సదుపాయాలు పై చర్చించారు. హోమకుండాలు ఏర్పాటు,భక్తులు ఆశీనులను చేసే ప్రదేశాలను వైదికలు వివరించి చెప్పారు. పాంచాహ్నిక దీక్షతో జరిగే యజ్ఞంలో ప్రతిరోజు సాయంత్రం స్వామివారి వాహన సేవలు నిర్వహించనున్నట్లు స్థానాచార్యులు ప్రధానార్చకులు ప్రకటించారు. రోజుకో వాహనంలో స్వామి సింహగిరి వీధుల్లో విహరించనున్నట్లు తెలియజేశారు. తిరువీధుల్లో స్వామివారికి ముందు కోలాటాలు,భజనలు ఏర్పాటు చేయనున్నట్లు ఈవో చెప్పారు. యజ్ఞంలో పాల్గొనే భక్తులతో పాటు విరాళాలు అందించే దాతలకు పెద్ద పీట వేయాలని సమావేశంలో నిర్ణయించారు. దాతలు విరాళాలకు జవాబుదారీతనం ఉంచడంతో పాటు భాద్యతను మరింత పెంచేందుకు ప్రత్యేకంగా కమీటిని ఏర్పాటు చేశామని ఈఓ చెప్పారు.

## 17న శ్రీమోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు తేదీలు ఖరారు సమావేశం

పాడేరు,మార్చి14,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి గిరిజన జాతర ఉత్సవ మహోత్సవాలకు సంబందించిన తేదీలను ఖరారు చేయునిమిత్తం అమ్మవారి ఆలయంలో ఈనెల 17వ తేదీ(ఆదివారం) మధ్యహ్నం ఆలయ కమిటీ చైర్‌పర్సన్,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వమించనున్నామని ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అమ్మవారి ఉత్సవాలు తేదీలను ఖరారు చేయడానికి నిర్వహించనున్న సమావేశానికి ఉద్యోగులు,ఉపాధ్యాయులు,వ్యాపారులు,గ్రామ పెద్దలు,పట్టణ పుర ప్రజలు,వివిద సంఘాల ప్రతినిధులు,మహిళలు,స్థానికులు హాజరుకావాలని కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు విజ్ఞాప్తి చేసారు.

## పాడేరు పట్టణం అంతా సిసి కెమేరాలతో పటిష్ట భద్రత

### పాడేరు సిటీలో 22 చోట్ల 40 సిసి కెమేరాలతో నిఘా : సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో కమాండ్ కంట్రోల్ సిసి కెమెరాలను ప్రారంభించిన అరకు ఎంపి గొడ్డేటి మాధవి

పాడేరు,మార్చి14,ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో పటిష్ట భద్రతను కల్పించడంతో భాగంగా పాడేరు పట్టణంలో 22 ముఖ్యకూడల్లో అత్యాధునిక 40 సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని అరకుపార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి వెల్లడించారు. గురువారం పాడేరు పోలీస్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో పాడేరు పట్టణ పోలీస్ కమాండ్ కంట్రోల్ సిసి కెమెరాలను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా,ఎఎస్పీ ధీరజ్‌తో కలిసి ఎంపి మాధవి ప్రారంబించారు.ఈసందర్భంగా అరకు ఎంపి గొడ్డేటి మాధవి మాట్లాడుతూ పాడేరు పట్టణంలో భద్రత దృష్ట్యా పట్టణంలో సిసి కెమెరాలను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పాడేరు జిల్లా కేంద్రం కావడంతో సిసి కెమెరాలు ఏర్పాటు చాలా అవసరం అన్నారు.పట్టణంలో 22 జంక్షన్‌లలో 40 సిసి కెమెరాలనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.దీంతో పాడేరు సిటీ అంతా ఈ కెమెరాలు కవర్ చేస్తాయన్నారు. పాడేరు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ పర్యవేక్షణలో ఈ కెమెరాలపై నిఘా ఉంటుందన్నారు.ఈ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన భద్రతా ప్రమాణాలు బాగుంటా యన్నారు.



ఎల్లవేళలా సిసి కెమెరాల్లో అన్ని రికార్డు అవుతాయన్నారు.పట్టణంలో దొంగతనాలు జరిగినా, యాక్సిడెంట్లు జరిగినా ఇంకా ఎలాంటి సంఘటనలు జరిగినా అలాగే ఎటువంటి విపత్తులు జరిగినా సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించడం వలన ఎంతగానో సిసి కెమెరాలు ఉపయోగపడను న్నాయని ఎంపి మాధవి తెలిపారు.పాడేరు పట్టణ ప్రజలంతా గమనించి పట్టణం అంతా సిసి కెమెరాలు ఏర్పాటుతో భధ్రతగా ఉంటుందని ఎంపి మాధవి తెలిపారు.అలాగే పోలీస్ శాఖ వారు అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో ఉన్న వివిద ప్రాంతాల్లో కూడా భధ్రతా దృష్ట్యా సిసి కెమెరాలను త్వరిత గతిన ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీని ఎంపి మాధవి కోరారు.ఈ కార్యక్రమంలో పాడేరు పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి.నవీన్‌కుమార్,పాడేరు సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు,వైసిపి సీనియర్‌నాయకులు సీదరి మంగ్లన్నదొర,విశ్వ,సర్పంచులు సీదరి రాంబాబు,బసవన్నదొర,లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సూకూరుపట్టు గ్రామంలో శ్రీ సూర్యనారాయణస్వామి ఆలయం పున:నిర్మాణ పనులకు ఎంపి మాధవి భూమి పూజ

పాడేరు,మార్చి14,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు మండలం సూకూరుపుట్టు గ్రామంలో శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయ పున:నిర్మాణానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ రూ/- 50 లక్షల రూపాయలు మంజూరు చేసిందని అరకుపార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయం పున:నిర్మాణం పనుల శంఖుస్థాపన కార్యక్రమానికి ఎంపి మాధవి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రత్యేక భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ పున:నిర్మాణపనులకు ఎంపి ప్రారంభించారు.ఈ కార్యక్రమం శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయ కమిటీ చైర్మన్ కూడా రామకృష్ణ పరమహంస ఆధ్వర్యంలో జరగగా పలు గ్రామాల నుంచి పూజారులు,మహిళలు,గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసుల పిలుపుతో గిరిజనుడు తుపాకి అప్పగింత

కొయ్యూరు, మార్చి14, ప్రభాతవార్త



అక్రమంగా, అనుమతిలేకుండా కలిగిఉన్న తుపాకీలను వెంటనే అప్పగించాలన్న పోలీసుల పిలుపుతో మండలంలోని బచ్చింత గ్రామానికి చెందిన పాంగిబుచ్చిబాబు అనే గిరిజనుడు తనవద్దగల నాటుతుపాకిని గురువారం స్వచ్ఛంధంగా కొయ్యూరు సిఐ వెంకటరమణ, ఎస్ఐ రామకృష్ణలకు అప్పగించడం జరిగింది, ఈ సంధర్భంగా సిఐ వెంకటరమణ, ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ– మండలంలో ఇంకా ఎవరైనా అక్రమంగా, అనుమతిలేకుండా నాటుతుపాకీలు కలిగిఉంటే వెంటనే పోలీసుస్టేషన్‌కు వచ్చి అప్పగించాలని కోరారు. లేదంటే నిబంధనలకు విరుద్ధంగా తుపాకీలు కలిగిఉన్నవారు పట్టుబడితే కఠినచర్యలు తీసుకోకతప్పదని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో పలువురు పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన 11వ ఆవిర్భావ దినోత్సవం

### వృద్ధులకు చీరలు పంపిణీ చేసిన జనసైనికులు

కొయ్యూరు, మార్చి14, ప్రభాతవార్త



పార్టీ ఆవిర్భవించి 10వసంతాలు పూర్తిచేసుకుని, 11వ వసంతంలోనికి అడుగిడుతున్న సంధర్భంగా గురువారం మండలకేంద్రంలో జనసైనికులు ఆవిర్భావదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ అద్భుతవిజయాలు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తంచేసారు. ఎన్నికల్లో పార్టీ బలపర్చిన అభ్యర్ధులు విజయం సాధించేందుకు ప్రతీజనసైనికుడు తనవంతు కృషిచేయాలని సూచించారు. రాష్ట్రఅభివృద్ధి కొరకు, ప్రజాశ్రేయస్సు కొరకు జనసైనికులు నిత్యం కృషిచేయాలని హితబోధ చేసుకున్నారు. నిత్యం ప్రజపక్షాన ఉంటూ ప్రజాసమస్యలపై పోరుసాగించాలని ప్రతినబూనారు. ఈ సంధర్భంగా వృద్ధులకు చీరలు పంపిణీచేసారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు గూడెంలక్ష్మణ్, బూత్‌కమిటి చైర్మన్ సాగినబుజ్జిబాబు, పార్టీక్రియాశీల సభ్యులు గూడెపుశేషుబాబు, పీటాసుధీర్‌బాబు, పుర్రారాజేష్, నాగేంద్ర, జుర్రాసూర్యప్రకాష్, సిహెచ్.సిద్దూ, బెనుకులలోవరాజు, దుచ్చరిరమేస్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## బోడిదొర' పెదఖర్మకు ఆర్ధిక సాయమందించాలి

### ఉన్నతాధికారులకు అల్లూరి యువజన సంఘం అధ్యక్షుడు 'పడాల' లేఖ

కొయ్యూరు, మార్చి14, ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు ప్రధాన అనుచరులైన గాంగంటందొర, మల్లుదొర మనవడైన బోడిదొర పెద్దఖర్మ కార్యక్రమానికి రూ.50వేలు ఆర్థికసాయమందించాలని కోరుతూ అల్లూరిసీతారామరాజు జాతీయయువజనసంఘ గౌరవాధ్యక్షుడు పడాలవీరభద్రరావు జిల్లాకలెక్టర్, ఐటిడిఏపిఒ, ఎంపి, ఎమ్మెల్యేలకు లేఖ రాసారు. గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బోడిదొర ఈనెల8న మృతిచెందిన విషయాన్ని ఆయన లేఖలో గుర్తుచేసారు. బోడిదొర అంత్యక్రియలను ప్రభుత్వలాంఛనాలతో నిర్వహిస్తారని ఆశించినట్లు పడాలవీరభద్రరావు తెలుపుతూ, అంత్యక్రియలకు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి, యువజనసంఘ ఉపాధ్యక్షుడు కొట్టగుల్లిసుబ్బారావు వంటి ప్రముఖులు హాజరవడంపై కొంత సంతృప్తిచెందినట్లు ఆయన తెలిపారు. అయితే ఈనెల28న మండలంలోని లంకవీధిలో బోడిదొర అంత్యక్రియలను పెద్దఎత్తున నిర్వహించడానికి అల్లూరియువజనసంఘం తలపెట్టిన నేపధ్యంలో ప్రభుత్వం ద్వారా రూ.50వేలు ఆర్థికసాయమందించాలని పడాల వీరభద్రరావు ఈ లేఖలో కోరారు. కాగా బోడిదొర పెద్దఖర్మకు అందరూ ఆహ్వానితులేనని ఆయన తెలిపారు.

## ఇంకా ఆశలు సజీవంగానే ఉన్నాయి.. ఆందోళనవద్దు!

### పాడేరు నియోజకవర్గ టిడిపి శ్రేణులకు అనిశెట్టి చిరంజీవి పిలుపు

కొయ్యూరు, మార్చి14, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికలకు సంభంధించి పాడేరు నియోజకవర్గాన్ని పొత్తుల్లోభాగంగా బిజెపికి కేటాయించేసారని ప్రచారం సాగడంపై నియోజకవర్గ టిడిపిశ్రేణులు ఆందోళనచెద్దవద్దని, టిడిపికి కేటాయిస్తారన్న ఆశలు ఇంకా సజీవంగానే ఉన్నాయని టిఎన్‌టియుసినేత అనిశెట్టిచిరంజీవి పిలుపునిచ్చారు. బూత్‌స్థాయి వరకు టిడిపిక్యాడర్ బలంగా ఉన్న పాడేరు నియోజకవర్గాన్ని పొత్తుల్లోభాగంగా వేరేపార్టీలకు కేటాయించడం కొంత ఆందోళనకర విషయమే అయినప్పటికీ, బిజెపికి కేటాయించడంపై ఇంకా చర్చలు సాగుతున్నాయని, అదృష్టవశాత్తూ టిడిపికి కేటాయించే అవకాశాలు లేకపోలేదని ఆయనన్నారు. పాడేరు నియోజకవర్గాన్ని టిడిపికి కేటాయిస్తే ఖచ్చితంగా విజయం సాధిస్తామని ఆయన ధీమావ్యక్తంచేసారు. బలమైప క్యాడర్ పుష్కలంగాగల పాడేరును అధిష్టానం పునరాలోచించి టిడిపికే కేటాయించేలా దృష్టిసారించాలని ఆయన కోరారు. జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్‌కు బిజెపినుండి ఆహ్వానం వచ్చినమాట వాస్తవమేనని, అయితే పార్టీక్యాడర్ అభిప్రాయాలకు, మనోభావాలకు భిన్నంగా ఎంవివిప్రసాద్ ఎటువంటి నిర్ణయంతీసుకోబోరని అనిశెట్టిచిరంజీవి వివరించారు. దీనిపై పార్టీశ్రేణులు అపోహలకు గురికావద్దని కోరారు.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా రూ.8కోట్ల 30 లక్షలు రుణాలు

### బంగార రుణాలు, లాకర్లుకు ఏర్పాట్లు : మేనేజర్ వి,.కె.వి.డి.ప్రసాద్

రాజవొమ్మంగి, మార్చి 14, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో జెడ్డంగి గ్రామ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ఈఏడాది అన్ని విభాగాలు కలిపి రూ.8 కోట్ల 50 లక్షలు రుణాలుగా ఇవ్వడం జరిగిందని బ్రాంచ్ మేనేజర్ వి.కె.వి.డి.ప్రసాద్ గురువారం అన్నారు. వచ్చే ఏప్రిల్ నెల నుండి బ్రాంచ్‌ను ఇదే గ్రామంలో నూతన భవనంలోకి మార్చడం జరుగుతుందన్నారు. అప్పటినుండి బంగారంపై రుణాలు, లాకర్ల సౌకర్యం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గతేడాది ఏప్రిల్ నుండి ఇప్పటివరకూ 130 మహిళా సంఘాలకు రూ.6 కోట్ల 17 లక్షలు రుణాలను ఇచ్చినట్లు వెల్లడించారు. ముద్ర, ఇతర వ్యాపార రుణాల్లో భాగంగా 80 మందికి రూ.60 లక్షలు, ఇతర రుణాలుల్లో 15 మందికి రూ.30లక్షలు, పర్సనల్ రుణంలో రూ.8 లక్షలు ఇచ్చామన్నారు. 28 గ్రామాల పరిధిలో వారికి బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలను అందిస్తున్నామని, తొమ్మిదివేల పొదుపు ఖాతాలు ఉన్నాయన్నారు. ప్రధానమంత్రి సురక్ష భీమాలో ప్రీమియంకు కేవలం రూ.20లు చెల్లిస్తే అనుకోకుండా ప్రమాద మరణం సంభవిస్తే రూ.2లక్షలుభీమా పరిహారాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. మరో భీమాకు రూ.438లు చెల్లిస్తే ఏవిధమైన మరణానికి అయినా రూ.2 లక్షలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో మేనేజర్ వి.కె.వి.డి ప్రసాద్, ఆఫీసరు సునీల్, క్యాషియర్ నాగేశ్వరరావు, క్లర్క్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు. బ్రాంచ్‌లో క్లర్స్‌గా పనిచేసిన కె.అప్పన్నబాబు గొల్లప్రోలు బ్రాంచ్‌కు బదిలీపై వెళ్లడం జరిగిందని మేనేజర్ అన్నారు.

## వంచంగి ఫ్యామిలీ డాక్టరులో 45 మందికి వైద్యసేవలు

రాజవొమ్మంగి, మార్చి 14, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం వంచంగి సచివాలయం వద్ద గురువారం జరిగిన ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమంలో 45 మందికి డా.నాగార్జున వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. గర్భవతులు, బాలింతలు కలిపి 10 మంది, నలుగురు చిన్నపిల్లలు, 11 మందిఇతరులకు వైద్యసేవలను పొందారు. ఈకార్యక్రమంలో డా..జి.నాగార్జున, యంపిహెచ్ఇఒ లక్ష్మణరావు, యం.యల్.హెచ్.పి సరస్వతి, హెచ్‌వి చిన్నయ్యమ్మ, ఎఎన్‌ఎమ్‌లు యస్.నూకాలమ్మ, ఎస్.లక్ష్మి, 104 పైలెట్ శివకనకరాజు ఆశవర్కర్లు సిహెచ్.కుమారి, యం.కుమారి, గన్నిక, సోమాలమ్మ, వెంకటలక్ష్మి, రత్నకుమారి, లక్ష్మి పాల్గొన్నారు.

## వన్యప్రాణులు రక్షణపై దృష్టి సారించాలి

### బీట్ ఆఫీసరుకి సన్మానం : సబ్ డిఎఫ్ఓ

రాజవొమ్మంగి, మార్చి 14, ప్రభాతవార్త



వేసవి సమీపించిన తరుణంలో అటవీప్రాంతంలో వన్యప్రాణులు రక్షణపై దృష్టి సారించాలని సబ్‌డిఎఫ్ఒ రామారావు అటవీ సిబ్బందికి సూచించారు.గురువారం రాజవొమ్మంగి అటవీశాఖ కార్యాలయంలో రేంజర్ సయ్యద్ సహాన్‌షా అద్యక్షతన సమావేశం జరిగింది. ఈసందర్భంగా సబ్‌డిఎఫ్ఒమాటాడుతూ అక్రమ కలపరవాణాతో బాటు పట్టా భూముల్లో చెట్టు నరకడాలను కూడా చూడాలన్నారు. వేసవిలో అగ్ని ప్రమాదాల నుండి అడవులను కాపాడటానికి కృషి చేయాలన్నారు. అనంతరం ఇదే రేంజ్ పరిధిలో లబ్బర్తి బీట్‌లో అసిస్టెంట్ బీట్ ఆఫీసరుగా పనిచేస్తున్న పి.లక్ష్మి బీట్ ఆఫీసరుగా వాతంగి బీట్ కొండలింగంపర్తి బీట్‌ఆఫీసరుగా ప్రమోషన్ రావడంపై అటవీ సిబ్బంది సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సబ్‌డిఎఫ్ఒ, రేంజర్‌లు లక్ష్మికి శాలువాలను కప్పి సత్కరించారు. సహచర ఉద్యోగులు, రైటర్ మధు కూడా లక్ష్మిని సత్కరించారు. ఈకార్యక్రమంలో రేంజర్ సయ్యద్ సహాన్‌షా, సెక్షన్ ఆఫీసర్లుటి.రాము, యం.సుబ్బయ్యమ్మ, కె.బాలాజీ, పి.రాము, పి.అర్జున్, కె.విజయశిల్ప, రైటర్ మధు, బీట్‌ఆఫీసర్లు, అసిస్టెంటు బీట్ ఆఫీసర్లు, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

## అసెంబ్లీలో ఎన్నికల్లో కీలకంగా మారిన రాజవొమ్మంగి

రాజవొమ్మంగి, మార్చి 14, ప్రభాతవార్త





రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాజవొమ్మంగి మండలం రాజకీయంలో కీలకంగా మారింది. టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా రాజవొమ్మంగి మండలం కింద్ర పంచాయతీ అనంతగిరి గ్రామానికి చెందిన మఠం శిరీషాదేవిని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటివరకూ టిడిపి టిక్కెటు కోసం ఎదురుచూసిన ఆశవహులకు ఇక చాన్సులేదని తేటతెల్లమయ్యింది. మఠం శిరీషాదేవి భర్త మఠం విజయ్‌బాస్కర్ నియోజకవర్గ టిడిపి యువజన అద్యక్షులుగా పనిచేస్తున్నారు. ఇదే మండలానికి చెంది లోదొడ్డి పంచాయతీ సర్పంచ్, గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు లోతా రామారావు సిపియం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీల ఉమ్మడి అభ్యర్దిగా పోటీకి సిద్ధమవుతున్నట్లు సమాచార బోగట్టా. రెండోసారి కూడా లోదొడ్డి పంచాయతీ సర్పంచ్‌గా రామారావు పనిచేస్తున్నారు. సిపియం మండల కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యుడుగా రామారావు కొనసాగుతున్నారు. గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులుగా పనిచేస్తున్న రామారావు ఆదివాసీ అధికార్ రాష్ట్రీయమంచ్ జాతీయ కమిటీ సభ్యులుగా ఉన్నారు. రామారావుకు అభ్యర్దిగా పార్టీలు నిర్ణయించినట్లు తెలిసినా అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది. ఈనెల 12 తేదీన రంపచోడవరంలో జరిగిన సమావేశంలో రామారావు పేరును పార్టీల నేతలు ప్రతిపాదించినట్లు చర్చించుకుంటున్నారు.

## నేడు అప్పలరాజుపేటలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం

రాజవొమ్మంగి, మార్చి 14, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి పిహెచ్‌సి పరిధిలో గల అప్పలరాజుపేట గ్రామంలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరుగుతుందనిడా.సుష్మ తెలిపారు. అనారోగ్య సమస్యలతో ఉన్నవారు వైద్యపరీక్షలను చేయించుకుని వైద్యసేవలను పొందాలని సుష్మ తెలియజేస్తున్నారు.

# ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం



మునగపాక, మార్చి 14, (ప్రభాతవార్త)

మునగపాక జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉత్తరాంధ్ర జనసేన పార్టీ ముఖ్య ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్ హాజరయ్యారు. అనంతరం ఆయన చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించి ఎన్నో ఒడిదడుగులతో పార్టీ కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. యలమంచిలి నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి సుందరపు విజయ్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.వి.సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు మొల్లేటి ఆనంద్, కోర్ కమిటీ సభ్యులు మూర్తి, మునగపాక గ్రామ అధ్యక్షులు సూరిశెట్టి అప్పలనాయుడు, కోరుకొండ కాశీ, గంగాధర్ జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

# రాసేవాడే మేతగాడైతే.....!

## దువ్వాడ పోలీస్ స్టేషన్లో ఖాకీ వసూల్ -అసాంఘిక శక్తులతో మిలాఖత్..? -ప్రతీ కేసుకు చేయి తడపాల్సిందే..! -ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఎక్కడ..? -పోలీస్ కమిషనర్ రవిశంకర్ దృష్టి సారించాల్సిందే



గాజువాక, మార్చి 14, (ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో దువ్వాడ పోలీస్ స్టేషన్లో ఓ ఖాకీ చేసే వసూళ్లు శృతిమించిపోతున్నాయి. పోలీస్ స్టేషన్లకు వచ్చిన ప్రతీ కేసులో సదరు ఖాకీకి చేతి తడపాల్సిందే. లేదంటే ఏదో కిరికిరి పెడతాడు. అధికారులను పక్కదోవ పట్టిస్తూ ఏకంగా స్టేషన్లోనే కౌంటర్ తెరిచేశాడు. అసాంఘిక శక్తులతో మిలాఖత్ అయ్యి దందాలు జేబులు నింపుకొంటున్నాడు. రాసేవాడే మేతగాడిగా మారడంతో ఆ పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులు గత్యంతరం లేక కాసులు చెల్లిస్తూ లబోదిబోమంటున్నారు. విశాఖ నగరంలో శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, నేరాలను నియంత్రిస్తూ పోలీస్ కమిషనర్ సీపీ రవిశంకర్ అయ్యన్నార్ ఎంతో చక్కగా పోలీసింగ్ చేస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉంది కానీ అవినీతి సిబ్బంది, అధికారులపై మాత్రం దృష్టి సారించకపోవడంతో దువ్వాడ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న వసూల్ రాజా ఆగడాలు శృతిమించిపోతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. రెండు మూడు పోలీస్ స్టేషన్లు తప్పా దాదాపు అన్నీ పోలీస్ స్టేషనులలో ఈ తరహా అవినీతి ఖాకీ లాంటి వాళ్ళు వసూల్ రాజాలుగా రెచ్చిపోతున్నప్పటికీ దువ్వాడ పోలీస్ స్టేషన్లో మాత్రం రాతగాడి పరిస్థితి విభిన్నంగా ఉంటుంది బాధితులు ఆరోపిస్తున్నారు. సదరు ఖాకీ భూ కబ్జాదారులకు, రౌడీ మూకలకు, బార్ నిర్వాహకులకు, స్క్రాప్ వ్యాపారులకు, కొమ్ము కాస్తు జేబులు నింపుకోవడమే పనిగా ముందుకెళ్తున్నాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ వ్యాపారస్తులకు వత్తాసు పలుకుతూ నెలవారీ మామూళ్లు తీసుకొంటున్నట్లుగా సదరు అవినీతి ఖాకీపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఇదే తీరు ప్రదర్శించడంతో ఆయనతో జతకట్టిన ఎస్సైతో నగరంలోని సీసీఎస్ కార్యాలయానికి ఎటాచ్ చేశారు. అయితే కొన్ని రోజులు తరవాత ఎస్సై మరో స్టేషన్కు బదిలీ అయినా, సదరు వసూల్ రాజా మాత్రం మళ్లీ దువ్వాడ పోలీస్ స్టేషన్ స్థోలో తిష్ట వేశాడు. ఎందుకు ఇంతలా రెచ్చిపోతున్నాడని ఎవరైనా సదరు రాతగాడైనా వసూల్ రాజాను అడిగితే తనకు ఉన్నతాధికారులు మద్దతు పుష్కలంగా ఉందని బిల్డప్ ఇస్తున్నట్టు చెప్పుకొంటున్నాడు. ఎవరైనా బాధితులు పోలీస్ స్టేషనుకు రావడం పాపం వాళ్లకు లేని పోని భయం సృష్టించి దండుకోవడమే పనిగా సదరు వసూల్ రాజా వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇంత జరుగుతున్నా స్పెషల్ బ్రాంచ్ అధికారులు సదరు అవినీతి ఖాకీ వ్యవహారం ఉన్నతాధికారులకు తెలియజేయకపోవడం వెనుక పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ దువ్వాడ పోలీస్ స్టేషన్ అవినీతి ఖాకీ వ్యవహారంపై దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకొంటున్నారు.

# పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

## జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర

నర్సీపట్నం, మార్చి 14, (ప్రభాతవార్త)



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. జనసేన పార్టీ 11వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని 9వ వార్డు కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అనంతరం జనసైనికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ కోసం పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తగ్గట్టు జనసైనికులు వ్యవహరించాలన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి రాష్ట్ర ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశారన్నారు.. కౌలు రైతులకు తమ కష్టార్జితాన్ని పంచి ఇచ్చిన గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో జనసేన, టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేయడం కోసం అందరూ శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, ఎస్సీ సెల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన

పీఎం పాలెం, మార్చి 14, (ప్రభాతవార్త)



డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారు ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో జిల్లాలో గల వివిధ ప్రాథమిక, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రములలో పని చేస్తున్న 8 మంది స్టాఫ్ నర్సులకు 21 రోజుల స్కిల్ బర్త్ అటెండెన్స్ ట్రైనింగ్ కార్యక్రమం ఈ నెల 11 నుండి నిర్వహిస్తున్నారు. ఇందులో మొదటి నాలుగు రోజులు థియరీ క్లాసులు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రోగ్రాం అధికారులు అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో భాగంగా బి.నాగేశ్వరరావు, జిల్లా విద్య, ప్రచారణ అధికారి (డెమో) వారు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ నెల 15 నుండి సామాజిక ఆరోగ్య కేంద్రం అగనంపూడిలో ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ప్రోగ్రాం అధికారులు, బి.నాగేశ్వరరావు, డెమో, కె.ధర్మేంద్ర, హెచ్ఈఈఓ ఐ.ఎ.పద్మావతి, డిపిహెచ్ఎన్ మణికుమారి, డిసిఏం పాల్గొన్నారు.

# లింగంపేట శ్రీ నూకాలమ్మ అమ్మ దేవాలయం వద్ద బహిరంగ వేలం

గొలుగొండ, మార్చి 14, (ప్రభాతవార్త)

కొత్త అమావాస్య సందర్భంగా లింగంపేట నూకాలమ్మ అమ్మకు సమర్పించే తలనీలాలు, కొబ్బరిచిప్పలు పోగుచేసుకునే హక్కుపై శుక్రవారం ఆలయ ప్రాంగణంలో వేలంపాట నిర్వహిస్తున్నట్టు ఆలయ ఈవో తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వేలం పాట ఏప్రిల్ 8 నుండి 17 వరకు తీర్థ మహోత్సవంకు హక్కు కలిగి ఉంటారని అన్నారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు ఆలయం వద్ద అధికారులు గ్రామ పెద్దల సమక్షంలో పాట నిర్వహించడం జరుగుతుందన్నారు. పాటలో పాల్గొనేవారు దేవాదాయ శాఖ సూచనలు పాటించి సాల్వెన్సీతో పాటు, ఆధార్‌కార్డు, 25000 ధరావత్ చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు. హెచ్చు పాట దారుడు పాటలో మూడో వంతు తక్షణమే చెల్లించాలని, మూడు ఎంటీ చెక్కులు అందజేయాల్సి ఉంటుందన్నారు. ఈ పాట నిర్వహణ, రద్దు అధికారం పూర్తిగా ఆలయ అధికారులకే ఉంటుందని ఈవో అన్నారు. పూర్తి వివరాలకు కొత్తకోట లో ఉన్న దేవాలయ అధికారి వారి కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు.

# ప్రతీ ఓటరూ తమ ఓటు హక్కును నిర్భయంగా స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకోవాలి

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగంపై ఓటర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలి : జిల్లా కలెక్టర్ విజయ సునీత

ముంచంగిపుట్టు, మార్చి 14, (ప్రభాతవార్త)



ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత పిలుపునిచ్చారు. గురువారం ముంచంగిపుట్టు మండలం పెదగూడ గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ ఆ గ్రామ ప్రజలకు ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. ఇవిఎంల పని తీరుపై అవగాహన కల్పించిన కలెక్టర్, బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్లు ఏ విధంగా పని చేస్తాయి. మన ఓటు వేసిన వారికే నమోదు అయ్యిందా లేదా వంటి విషయాలు ఏ విధంగా గుర్తించవచ్చునో ప్రాక్టికల్ గా చూపించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటింగ్ రోజును ఒక పండుగలా జరుపుకోవాలని, ప్రతి ఓటరూ ఓటు వినియోగించుకోవాలని, ఓటు వేసిన అనుభూతిని స్వయంగా అనుభవించాలని సూచించారు. సంబంధిత బిఎల్ఓలను సంప్రదించి ఓటు ఉన్నదీ లేనిదీ ముందుగానే తెలుసుకొని ఓటు లేకపోతే వెంటనే ఫారం 6 ద్వారా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఓటరుకు ఎపిక్ కార్డు లేనంత మాత్రాన ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం సూచించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏ ఒక్కటి ఉన్నా ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని వివరించారు. అదేవిధంగా ఎన్నికల సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలు సౌకర్యాలు కల్పించాలని, ఓటు వేసేందుకు వచ్చే ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదేవిధంగా సమస్యాత్మక ప్రాంతాల్లో ఓటర్లను తరలించేందుకు వాహన సదుపాయం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల సిబ్బంది వ్యవహరించాలని ఆమె సూచించారు. ఓటు వేసేందుకు వచ్చే దివ్యాంగులు, వయోవృద్ధులు ఓటు వేసే సమయంలో ఇబ్బందులు పడకుండా సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బందికి ఆదేశించారు. ఈ అవగాహనా కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, ప్రత్యేక ఉప కలెక్టర్ వివిఎస్ శర్మ, తహశీల్దార్ వి.రాజ్‌జాన్, ఎంపీడీవో కె.కిరణ్‌కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంగళ, రవికుమార్, సెక్టోరల్ అధికారి దేవ మంగ, బిఎల్ఓలు, రెవెన్యూ సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మీ ఆడ బిడ్డను.. గెలిపించండి..

నక్కపల్లి, ప్రభాతవార్త

మీ ఆడబిడ్డను ఆదరించండి బిజెపి, జనసేన, టిడిపి ఉమ్మడి కలయికతో అసెంబ్లీకి పంపడంటూ పాయకరావుపేట నియోజకవర్గలో చేపట్టే ఎన్నికల ప్రచారంలో భాగంగా ముందుగా తెలుగుదేశం, జనసేన, బీజేపి వందలాది మంది కార్యకర్తలు నడుమ గురువారం ఉమ్మడి అభ్యర్థి వంగలపూడి అనిత ఎన్నికల ప్రచారాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా ఉపమాక వెంకటేశ్వరస్వామి ఆలయానికి చేరుకున్న అనితకు మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి శెట్టి వెంకటేష్ నాయకత్వంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు, మండల ఉపాధ్యక్షులు అమలకంటి అబద్ధం, జానకి శ్రీను, పెద్దిరెడ్డి చిట్టిబాబుల ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ నాయకులు జనసేన బిజెపి కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం అనిత స్వామి వారి దేవాలయంలో ప్రదక్షణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఉపమాక గ్రామంలో ఓటరులను కలిసి తెలుగుదేశం పార్టీకి ఓటు వెయ్యాలని నియోజక వర్గానికి ఏం చేయబోతున్నాము అనేది 32 అభివృద్ధి పథకాలకు సంబంధించిన కరపత్రికను అందజేసి వారిని ఓటు వేయమని విన్నవించుకున్నారు. నువ్వు మా ఆడపడుచు అంటూ తప్పనిసరిగా నువ్వు అసెంబ్లీకి వెళ్తావు అంటూ నీకు అండగా ఉంటామని చెప్పడంతో అనిత సంతోషించారు. అనంతరం జరిగిన సభలో టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ప్రస్తుత ఉమ్మడి కలయిక పేట అభ్యర్థి వంగలపూడి అనిత మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతో గ్రామాలను వాటి రూపాలను మార్చే విధంగా ఎన్నికల్లో టీడీపీ ముందడగు వేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. చంద్రబాబు నాయకత్వంలో భాగస్వాములై ఈ ప్రాంత అభివృద్ధికి, గ్రామాల అభివృద్ధికి తోడ్పాటునివ్వాలని ఆమె కోరారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిలను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి జగన్ ఈ రాష్ట్రానికి అవసరమా అంటూ భవిష్యత్తులో ఆయనకు అవకాశం ఇస్తే ఇప్పటికే నాశనం అయిపోయింది పూర్తిగా నాశనం అయిపోతుందని అన్నారు. చెల్లికి, తల్లికి న్యాయం చేయాలేని వ్యక్తి మోహన్ రెడ్డి అని రాష్ట్రానికి ఏమి చేస్తాడని విమర్శించారు. 2014 నుండి 2019 వరకు ఈ నియోజకవర్గానికి సుమారు 1500 కోట్లతో అభివృద్ధి చేశానని ధైర్యంగా చెప్పగలుగుతున్నానని అనిత అన్నారు. ఉపమాక వెంకటేశ్వర స్వామి దేవస్థానం టిటిడిలో విలీనం, 180కోట్ల రూపాయలతో త్రాగునీరు ప్రాజెక్టు, రోడ్లు, బ్రిడ్జిలు పలు అభివృద్ధి పనులు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదని అన్నారు. రెండోమారు పేటలో పోటికి మీ అందరూ మద్దతుతో పోటి చేస్తున్నాని, 30000 వేలు మేజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కొంగుపెట్టి అర్జిస్తున్న మీ ఆడబిడ్డని గెలిపించాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో మరింత అభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యమవుతుందన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మండల నాయకులు కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి కొండబాబు, గింజల లక్ష్మణరావు, సిహెచ్ఆర్ఎస్ఎన్ రాజు (పెంకుల రాజు) కొప్పిశెట్టి బుజ్జి, గొర్ల రాజబాబు, వరహాలు, పద్దు, రమాకుమారి, విలియం కేరి, దేవర సత్యనారాయణ, వైబోయిన వెంకటరమణ, నానేపల్లి రాఘవులు, కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి రాజు) నల్లల వెంకటరాజు, కోన నరసింహమూర్తి, అప్పలరాజు, కందుల వెంకటేశ్వరరావు, పల్లా రాంబాబు, కుంచె మధు కొండ్రకాసులు మీగడ సత్తిబాబు, పిక్కి శ్రీనివాసరావు, గోసల శ్రీకాంత్, పిక్కి కోదండరావు, గోసల చినతాతారావు, సింహద్రి, మేరుగు నాగేశ్వరరావు, కురుందాసు సింహాచలం, వెదుళ్ళ పాపారావు, అల్లాడ తాతారావు, రాము, కర్రి వెంకట సత్యనారాయణ, అద్దూరి లోవరాజు, మీసాల బాబులు, గుణగాల రామకృష్ణ, పిక్కి గంగరాజు, కోదండరావ్, శివాజీ రాము, జనసేన నాయకులు గోవిందరావు, పాము గణేష్, కురందాసు అప్పలరాజు, బీజెపి నాయకులు కోసూరి శ్రీను, నానాజీ పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

మునగపాక, మార్చి 14, ప్రభాతవార్త

మునగపాక జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉత్తరాంధ్ర జనసేన పార్టీ ముఖ్య ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్ హాజరయ్యారు. అనంతరం ఆయన చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించి ఎన్నో ఒడిదడుగులతో పార్టీ కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. యలమంచిలి నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి సుందరపు విజయ్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.వి.సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు మొల్లేటి ఆనంద్,కోర్ కమిటీ సభ్యులు మూర్తి, మునగపాక గ్రామ అధ్యక్షులు సూరిశెట్టి అప్పలనాయుడు, కోరుకొండ కాశీ, గంగాధర్ జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



# చోడవరం దేశం అభ్యర్థిగా కెఎస్ఎన్ రాజు

## ఆనందోత్సవాల్లో కార్యకర్తలు

చోడవరం, మార్చి 14, ప్రభాతవార్త



ముందు నుంచి అనుకుంటున్నట్టుగానే చోడవరం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు పేరును పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఈ మేరకు గురువారం విడుదల చేసిన రెండో జాబితాలో రాజు పేరు కరారు చేయడంతో చోడవరంలో పార్టీ కార్యకర్తలు అభిమానులు బానిసంచ కాల్చి ఆనందోత్సవాలు జరుపుకున్నారు. గతంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన రాజు 2019 ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ చేతిలో ఓటమి చవి చూశారు. వార్డు సభ్యునిగా పంచాయితీ సర్పంచిగా సహకార సంఘ అధ్యక్షునిగా ఎంపీపీగా సుదీర్ఘ రాజకీయ అనుభవం సంపాదించుకున్న రాజు 2009-2014 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. అయితే ఈసారి ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనాశక్తి ప్రదర్శించినప్పటికీ పార్టీ కార్యకర్తలు అభిమానులు ముఖ్యంగా పార్టీ అధిష్టానం ఆదేశించడంతో ఎట్టకేలకు మరలా యుద్దరంగంలోకి ప్రవేశిస్తున్నారు. ఈ సీటు కోసం నియోజవర్గం ఇంచార్జ్ బత్తుల తాతయ్యబాబు, గోవాడ షుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు కూడా ఆశించినప్పటికీ అధిష్టానం ఎవరికి సీటు ఇచ్చిన సమన్వయంతో కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. దీంతో మాజీ ఎమ్మెల్యేకు సీటు ఖరారు అయింది.

# మున్సిపల్ అడ్మినిస్టేటివ్ సమావేశానికి వీసం...



నక్కపల్లి, మార్చి 14, ప్రభాతవార్త

అమరావతిలో జరిగిన రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ల ప్రత్యేక సమావేశానికి రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ బుధవారం హాజరయ్యారు. అనంతరం సంబంధిత అధికారులతో గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన పలు విషయాలు చర్చించారు.

# మరిన్ని సంక్షేమ ఫలాలు అందాలంటే జగనన్నే ముఖ్యమంత్రి కావాలి



ఎస్.రాయవరం, మార్చి 14, ప్రభాతవార్త

రాష్ట్రంలో మరిన్ని సంక్షేమ ఫలాలు అందాలంటే జగనన్నను గెలిపించాలని పాయకరావుపేట ఎమ్మెల్యే, రాజ్యసభ సభ్యుడు గొల్లబాబూరావు అన్నారు. గురువారం సాయంత్రం కొరుప్రోలులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన జగనన్న ఇళ్ళ పట్టాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవాడి ఇంటి కలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికే చెందుతుందన్నారు. ఏ రాష్ట్రంలోని ప్రవేశ పెట్టని అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజల కోసం వారి అభ్యున్నతి కోసం చేపట్టారన్నారు. ప్రజల జీవన ప్రమాణం మెరుగు పరచేదిశగా, అవినీతిరహిత విధానంతో దళారి వ్యవస్థను నిర్మూలించి అక్క చెల్లెమ్మల, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై బటన్ నొక్కి వారి ఖాతాలకు జమ చేసిన ముఖ్యమంత్రి ఏ రాష్ట్రంలోని లేదని కితాబునిచ్చారు. ఆయన ఆశీర్వాదంతోనే దేశ రాజధాని ఢిల్లీలో మన ప్రాంత సమస్యలపై రాజ్యసభలో మాట్లాడే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. పేదలకు ఇళ్ళపట్టాల పంపిణీ చేపట్టారు. ప్రభుత్వం అందించిన చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గృహ నిర్మాణం చేసుకున్న వారందరికీ అభినందనలు తెలిపారు. తహాశీల్దారు జయలక్ష్మి, వీఆర్వో శ్రీధర్ వైకాపా నాయకులు చేకూరి రామచంద్రరాజు, శ్రీపతిరాజు, పోలిశెట్టి పెదఈశ్వరరావు, కోరా జగదీష్ కొర్ని రాజారమేష్, మాజీ జెడ్పీటిసి నీలేంద్రరావు పాల్గొన్నారు.

# కామేశ్వరరావుకు ఘన నివాళులు

నక్కపల్లి, మార్చి 14, ప్రభాతవార్త



యువ నాయకుడు సమరత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ పిక్కి కామేశ్వరరావు చిత్రపటానికి పలువురు ప్రజా ప్రతినిధులు యువకులు గ్రామ ప్రజలు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసినదే! ఈ మేరకు గురువారం గ్రామంలో సంతాప సభ నిర్వహించారు ఈ సభలో గ్రామ అభివృద్ధి కోసం కామేశ్వరరావు చేసిన కృషిని కొనియాడారు. కామేశ్వరరావు లేని లోటు గ్రామానికి తీర్చలేని దని, భవిష్యత్తులో గ్రామ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేసి తన ఆశయాలు నెరవేర్చే వారిగా ముందడుగు వేయాలని పలువురు ప్రజాప్రతినిధులు అన్నారు. నివాళులర్పించిన వారిలో వీసం రామకృష్ణ, కొప్పిశెట్టి వెంకటేష్, కులందాసు నూకరాజు జడ్పిటిసి గోసలకాసులమ్మ పిక్కి శ్రీను, కోదండ రావు, గంగరాజు, రాంబాబు, శివాజీ ,ఎం. రాంబాబు, సత్తయ్య, అప్పలరాజుతోపాటు ఈవో పీవీపీ రాజశేఖర్‌లు ఉన్నారు.

# విశాఖలో స్పా కేంద్రాలపై విస్తృత దాడులు

## నాలుగు మసాజ్ సెంటర్లపై కేసులు నమోదు -విటులలో పోలీస్ శాఖకు చందిన ఓ ఎస్సై -స్వధర్ హెూంకు 17 మంది ఈశాన్య రాష్ట్రాలకు యువతులు

(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)



విశాఖ నగరంలో స్పా కేంద్రాలపై పోలీసులు విస్తృత దాడులు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి నగర పోలీసులు, ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సుమారు 200 మంది సిబ్బందితో నగర వ్యాప్తంగా 64 మసాజ్ కేంద్రాలపై దాడులు జరిపారు. ఈ దాడులలో 4 ఎఫ్.ఐ.ఆర్‌లు నమోదు చేయడంతో పాటుగా, ఈశాన్య రాష్ట్రాలకు చెందిన 17 మంది అమ్మాయిలను స్వధర్ హెూంకు అప్పగించారు. సదరు దాడులలో 7 మంది విటులు, స్పా కేంద్ర నిర్వాహకులతో పాటుగా, విటుడిగా ఉన్న నగర పోలీసు శాఖకు చెందిన ఒక ఎస్.ఐను కూడా అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేశారు. నగర సీపీ రవిశంకర్ ఆదేశాలతో గతంలో పలు మార్లు స్పా కేంద్రాలపై కేంద్రాలపై దాడులు చేసి, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కొందరిని అదుపులోకి తీసుకున్న విషయం విధితమే. నగరంలో గల స్పా కేంద్రాల నిర్వాహకులకు, ప్రజలకు స్పా కేంద్రాల వద్ద అమలు చేయల్సిన విధివిధానాలపై స్పష్టమైన నిబంధనలను తెలియపరిచారు. కావునా మసాజ్ కేంద్రాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరించిన లేదా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని, స్పా కేంద్రాల నిర్వాహకులకు, ప్రజలకు నగర పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# పోలీస్ ఔట్ పోస్ట్‌ను ప్రారంభించిన సీపీ రవిశంకర్



విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖలోని మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ ఔట్ పోస్ట్ ను నేవీ అధికారులతో కలిసి పోలీస్ కమిషనర్ ఏ.రవిశంకర్మ ప్రారంభించారు. డాల్ఫిన్ నోస్ హిల్స్, వై జంక్షన్ వద్ద ఒక పోలీస్ ఔట్ పోస్ట్‌ను నేవీ అధికారులతో కలిసి ప్రారంభించిన అనంతరం సీపీ మాట్లాడుతూ హార్బర్ సబ్ డివిజన్‌లో గల నేవీ ప్రాంతంలో ముఖ్యంగా యారడ, లైట్ హౌస్ వంటి పర్యాటక ప్రాంతాలకు చేరువలో ఈ పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయుటలో ముఖ్య ఉద్దేశఅన్నారు. ఈ ప్రాంతాలలో ఏటువంటి ఆకతాయిల ఆగడాలకు అవకాశం లేకుండా, పర్యాటక ప్రాంతాలలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా, ఆయా ప్రాంతాలలో నిరంతరం పోలీసింగ్ ఉండేలా చేయడం అని తెలిపారు. అత్యవసర సమయాలలో పోలీసింగ్ అందుబాటులో ఉండే ఉద్దేశంతో ఈ ఔట్ పోస్టు నిర్విరామంగా పనిచేసేలా తగు సిబ్బందితో పాటూ డిస్క్లే సాంకేతికత కలిగి ఉన్న ఒక ద్విచక్ర వాహనాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీతో పాటుగా నేవీ అధికారులు హ్యాపీ మోహన్, సచిన్ షిండే, జాయింట్ సీ.పీ కే.ఫక్కీరప్ప కాగినెల్లి, డి.సి.పి-2 ఎం.సత్తిబాబు, హార్బర్ సబ్ డివిజన్ ఏసిపి, మల్కాపురం సీఐ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వివాదాస్పదంగా సిటీ క్లబ్ ప్రారంభోత్సవం

నర్సీపట్నం, మార్చి 14, ప్రభాతవార్త





నర్సీపట్నం సిటీ క్లబ్ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ప్రారంభించారు. ఎటువంటి అనుమతులు లేని పేకాట క్లబ్బు సభ్యులకు కొమ్ము కాసి, రోడ్డుపై బతికే 50 మంది చిరువ్యాపారుల కుటుంబాలను రోడ్డున పడేలాగా నాయకులు చేశారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సిటీక్లబ్ కోసం అక్కడున్న చిరువ్యాపారులను తరిమేసిన అధికారపక్షం నేతలు, వారిని ఆర్డీవో కార్యాలయం ముందున్న స్థలంలో అనధికార ఆదేశాలు జారీ చేయడం, దానికి సన్నద్ధమై ఉపాధి కోల్పోయిన చిరు వ్యాపారులందరూ అక్కడ దుకాణాలు ఏర్పాటు చేసుకున్న తరుణంలో వివాదం మొదలైంది. ఆర్డీవో జయరాం దృష్టికి సమస్యను తీసుకువెళ్లగా, తక్షణమే అక్కడి నుంచి ఖాళీ చేయించాలని ఆదేశించారు. బుధవారం అర్ధరాత్రి వరకు ఆర్టీవో, తహశీల్దార్, నర్సీపట్నం పోలీసులు సహకారతో ఆర్డీవో కార్యాలయం వద్ద దుకాణాలను పెట్టుకున్న చిరు వ్యాపారులను ఖాళీ చేయించారు. ఇంత అలజడికి వివాదానికి కారణంగా మారిన ఎమ్మెల్యే గణేష్ తనకేమీ పట్టనట్లు వ్యవహరించడమే కాకుండా, చిరు వ్యాపారులకు సహాయం చేయవలసింది పోయి, పేకాట క్లబ్ సభ్యులకు వత్తాసు పలుకుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఓట్లు కోసం చిరు వ్యాపారులకు అన్యాయం చేసి పెద్దలకు అండగా ఎమ్మెల్యే గణేష్ నిలబడుతున్నారని చిరు వ్యాపారులు ఆవేదన చెందుతున్నారు. అనుమతులు లేని సిటీక్లబ్ అక్రమ షాపింగ్ కాంప్లెక్కు అండగా ఉండడానికి తాను సిద్ధం అన్నట్టు వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే గణేష్, అందులో పేకాట ఆడుతున్నారన్న సంగతి తనకు తెలియదని బహిరంగంగా అంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నర్సీపట్నం నడిబొడ్డున మెయిన్ రోడ్డులో అనుమతులు లేని సిటీక్లబ్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంలో ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో, ఎమ్మెల్యే గణేష్, రాజకీయ అండదండలతో అక్రమ నిర్మాణాలు స్థలాలు కబ్జాలు వెనుక ఉన్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఓట్లు రాజకీయం మొదలుపెట్టిన ఎమ్మెల్యే గణేష్, ఇక్కడ అక్రమషాపింగ్ కాంప్లెక్స్‌కు అండగా ఉండడం, తానే స్వయంగా ప్రారంభించడాన్ని చూసి పట్టణవాసులు, బాధిత చిరువ్యాపారులు విస్తుపోతున్నారు. స్పందనలో అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, దానిపై ఎటువంటి చర్యలు లేకపోవడానికి ఎమ్మెల్యే గణేష్ ఒత్తిడి చేయడమే కారణమనే ఆరోపణలూ ఉన్నాయి. ఎమ్మెల్యే వారి అనుచరులు చేస్తున్న అన్యాయాలు అక్రమాలపై సిటీ క్లబ్ నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై నాయకులు పలుమార్లు స్పందనలో ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఎమ్మార్వో శ్రీరాములను వివరణ కోరగా ప్రభుత్వం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కాలనీవాసులతో వరుదు కళ్యాణి..



నక్కపల్లి, మార్చి 14, ప్రభాతవార్త

నక్కపల్లి పట్టణంలోని వివిధ కాలనీలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలసి శాసనమండలి సభ్యురాలు, మండల విప్ వరుదు కళ్యాణి పార్టీ విజయానికి పనిచేయ మని కోరారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, నానాజీల నాయకత్వంలో శుక్రవారం ఆమె కార్యకర్తలతో మాట్లాడారు. ఆమెను కలిసిన వారిలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి సభ్యురాలు గోసల కాసులమ్మ, మాజీ సర్పంచ్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు తుమ్మ కల్పన, ఎల్లేటి సత్యనారాయణ, పార్టీ నాయకులు గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండబాబు, దేశెట్టి గంగా నాగేశ్వరరావు, పిక్కి పైడితల్లి తదితరులు ఉన్నారు.

# సమిష్టి కృషితో నియంత పాలనను తరిమేద్ధం : జడ్.పి.టి.సి వాళ్ళ రంగా రెడ్డి

వి.ఆర్.పురం, మార్చి14, ప్రభాతవార్త



తెలుగుదేశం, జనాసేన, బిజెపి మూడు పార్టీల పొత్తుతో, అధికార వైసిపికి వణుకు పుట్టుకుందని, సమిష్టి కృషితో నియంత పాలనను తరిమేద్ధమని, జడ్.పి.టి.సి సభ్యులు వాళ్ళ రంగారెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం జనాసేన పార్టీ 11వ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వి.ఆర్.పురం వారాంతపు సంత మార్కెట్ వద్ద మూడు పార్టీలు ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఉమ్మడి అభ్యర్థుల విజయం కోసం అనుసరించాల్సిన అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు నేతలు, పవన్ కళ్యాణ్ నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం తాపత్రపడే వ్యక్తిని అభిప్రాయపడ్డారు. పవన్ సేవాగుణానికి ఎవరైనా ముగ్దులు అవుతారని వారన్నారు. మరికొన్ని రోజుల్లో జనసేన, తెలుగుదేశం, బిజెపి కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం తధ్యమని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. జనాసేన పార్టీ మండల అద్యక్షులు ములకాల సాయికృష్ణ, ఉపాధ్యక్షురాలు బాగుల ప్రమీల, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ పెదపెట్ల పవన్ కళ్యాణ్,కోట్ల విజయరామరాజు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్,బీజేపీ మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు, నాయకులు పసుపులేటి నవీన్, కార్యదర్శి బురకా కన్నారావు, పెట్ట నాగేంద్రబాబు, బీరక ప్రకాశరావు, కారం నాగేంద్రబాబు, ముత్యాల సిద్దు, ముంజపు సాయి, ముంజపు శ్రీరామ్, ముత్యాల చంద్రశేఖర్, కట్టం ధర్మరాజు, పెందుర్తి సుదర్శనరావు, నాగేశ్వరరావు, ఎం.రవి, మడివి నాగు, కారం వెంకటేష్, మిడియం దుర్గ ప్రసాద్, కోట్ల సాయి కుమార్, గొంది చంద్రయ్య, సవలం రాజేంద్ర,పెట్ట దుర్గా ప్రసాద్, ముత్యాల గణేష్ కుమార్, రేవు శివ, నవీన్, పిట్ల రానా ప్రతాప్, గెడ్డం రాజు, జల్లి చంటి, దుర్గా ప్రసాద్, శ్రీరామగిరి ఉప సర్పంచ్ కొడిచల దుర్గారావు, నాల్లారపు సత్యవతి, పెట్ట వెంకన్న బాబు, ముత్యాల పోసి బాబు, జలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించి టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా గురువారం నుంచి ప్రచారం ప్రారంభించిన రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత కారు పైన టిడిపి, జనసేన బిజెపి, కండువాలు వేసుకొని ఆనందం వ్యక్తం చేస్తూ ఉన్న దృశ్యం.. (నక్కపల్లి, ప్రభాతవార్త)

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## జగనన్న రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ



శృంగవరపుకోట, మార్చి 14 ప్రభాతవార్త

మండలంలోని బొడ్డవర పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ దేవాపురపు మీనా ఆధ్వర్యంలో జగనన్న రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 85 మంది లబ్దిదారులకు గాను 56 మందికి రిజిస్ట్రేషన్ పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దేవాపురపు సన్యాసి, దేముడు, బుద్ధరాజు, మురళిమోహన్‌రాజు, వైస సర్పంచ్ ఆడారి అప్పారావు, గ్రామ విఆర్ఒ సోమరాజు, ఇన్‌చార్జి కార్యదర్శి బంగారునాయుడు, వార్డు మెంబర్ డి.శ్రీరాములు, నాయకులు ఎ.అప్పారావు, ఈశ్వరరావు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు లబ్దిదారులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి చేయూత : ఎమ్మెల్యే

శృంగవరపుకోట, మార్చి 14 ప్రభాతవార్త



మహిళల అభివృద్ధికి సీఎం వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చేయూత కల్పించారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తెలిపారు. నాలుగో విడత వైఎస్సార్ చేయూత సంబరాలు వేడుకలను ఎస్.కోట మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన అయిదేళ్ళ పరిపాలనలో ముఖ్యంగా ముందు మహిళల అభివృద్ధికి ప్రతీ యేటా సీఎం జగన్ వేలాది రూపాయలు ఖర్చు చేశారని తెలిపారు. వైఎస్సార్ ఆసరా, చేయూత, అమ్మఒడి తదితర పథకాలను మహిళల అభివృద్ధి కోసం సీఎం జగన్ ప్రవేశ పెట్టారని తెలిపారు. రాజకీయాల కతీతంగా 45-60 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులైన ప్రతీ ఒక్కరికీ సీఎం జగన్ సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. చేయూతకు అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ నాలుగు విడతలు కింద ఒక్కొక్కరికి 75 వేల రూపాయలు అందుకున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం మహిళలకు చేయూత చెక్కులు అందజేశారు. జీసీసీ చైర్మన్ శోభా స్వాతిరాణి, రాష్ట ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, మండల వైసిపి అద్యక్షుడు మోపాడ కమార్, ఎంపిపి సోమేశ్వరరావు పాల్గొన్నారు.

## అంతర్జాలంలో సామాజిక తనిఖీపై శిక్షణ



రామభద్రపురం, మార్చి 14 ప్రభాతవార్త

మండల విద్యాశాఖాధికారి తిరుమల ప్రసాద్ ఆధ్వర్యంలో స్టేట్ రీసోర్స్ పర్సన్ కొల్లి ఈశ్వరరావు పాఠశాలల సామాజిక తనిఖీ అంశంపై మండలంలో గల ప్రభుత్వ యాజమాన్యంతలో నడుస్తున్న ప్రధానపాధ్యాయులకు ఒకరోజు శిక్షణను అంతర్జాలంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏంఈఓ తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులతో పాటు పాఠశాల అభివృద్ధి చెందాంటే సంబందిత ప్రధానోపాధ్యాయుల బాధ్యతల వహించాలని సమగ్ర పాఠశాల మూల్యాంకన విధానం, సామాజిక తనిఖీ పర్యావరణ, సామాజిక వ్యవస్థల విధానాల అమలు వ్యవస్థ బలోపేతం కావాలంటే ఉపాధ్యాయులకు, విద్యార్థులను, తల్లిదండ్రులను సమన్వం చేసుకోవాలని చెప్పారు. ఈ శిక్షణలో ఏంఈఓ 2 ఆర్.పెంటయ్య అన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతీ గిరిశిఖర గ్రామాలకు బీటీ రహదారులు : ఎమ్మెల్యే

కురుపాం, మార్చి 14 ప్రభాతవార్త



ప్రతి గిరిశిఖర గ్రామాలకు తన నియోజకవర్గంలో బీటీ రహదారులు సౌకర్యం కల్పించినట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. గురువారం కురుపాం మండలంలో 9.70 లక్షల రూపాయల వ్యయంతో పలు గిరిజన గ్రామాలకు బీటీ రహదారులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామానికి గిరిశిఖర గ్రామాలకు నీటి రహదారులను కల్పించినట్లు ఆమె తెలిపారు. ఇన్ని రహదారులు ఒకే పర్యయం ప్రారంభించడం తన అదృష్టమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పద్మావతి జడ్పిటీసీ సుజాత, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు నిషార్, మండల కో ఆప్షన్ సభ్యుడు జిలాని, మండల పార్టీ కన్వీనర్ గౌరీశంకరరావు, మాజీ జడ్పిటీసీ అంధవరపు కోటేశ్వరరావు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని ఎక్కడ

దత్తిరాజేరు, మార్చి 14 ప్రభాతవార్త



మూడు రాజధానిలు అని చెప్పి ప్రజలను మోసం చేసిన సీఎం జగన్ వైసిపి పార్టీని తరమికొట్టాలని నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ దత్తిరాజేరు మూడు రాజధానిలు అని చెప్పి ఎక్కడా రాజధాని లేఉండా ప్రజలను మోసం చేసిన సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఎన్నికల్లో తరిమితరిమి కొట్టాలని నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి అభ్యర్థి కొండపలి శ్రీనివాస్ అన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎస్.బూర్జువలస గ్రామంలో జనసేన మండల అధ్యక్షుడు చప్ప అప్పారావు అధ్యక్షతన జనసేన రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యురాలు పడాల అరుణతో కలిసి పార్టీ జెండాను గురువారం ఎగురవేశారు. ఈ సందర్భంగా అరుణమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలని నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మహిళలకు ఆర్థికంగా ఎదగాలని పేదరికం లేని రాష్ట్రంగా తయారు చేసి అవినీతి లేని పాలనను అందించాలని మా నాయకులు పవన్ కల్యాణ్ ఒక మెట్టు దిగి టీడీపీ బీజేపీతో పొత్తు పెట్టుకుని రాష్ట్రంలో వైసిపి పార్టీని తరిమికొట్టే సమయం అసన్నమైందన్నారు. జనసేన, టీడీపీ అధికారంలోకి రాగానే సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చపప చంద్రశేఖర్, చప్ప అప్పారావు, మునకాల జగన్, మామిడి దుర్గాప్రసాద్, పాట్నూరి రమణ, మిత్తిరెడ్డి ఈశ్వరరావు, గుషిడి జగన్నాథం, బెజవాడ బంగారునాయుడు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పాలనలో అందరికీ వైద్యం : డిప్యూటీ సీఎం

సాలూరు, మార్చి 14 ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రతి పట్టణ, గ్రామాల్లోనూ ప్రజలందరికీ వైద్యం అందడంతో పాటుగా రోగులకు అన్ని సదుపాయాలతో మౌళిక వసతులు అందించడం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో చూస్తున్నామని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర స్పష్టం చేశారు. గురువారం ఉదయం పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏరాష్టఉ చేసిన సుమారు 15 లక్షలతో అర్థోపెడిక్‌కి సంబందించి సిఆర్ఎం అత్యంత ఆధునిక యూనిట్‌ను డిప్యూటీ సీఎం చేతుల మీదుగా ప్రారంభించారు. అలాగే ఏరియా ఆసుపత్రిలో వార్డుల్లో ఉన్న రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అక్కడ అందించే చికితస తీరును అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్యులు పని చేయాలని ఆయన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపిరింటెండెంట్ రత్నకుమారి, డాక్టర్ మీనాక్షి, గోపాలరావు, వైసిపి పట్టణ అద్యక్షుడు అప్పలనాయుడు, జరజాపు ఈశ్వరరావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మేరా పెహ్లా ఓటు దేశ్‌కే లియే ప్రచార కార్యక్రమం

విజయనగరం అర్బన్, మార్చి 14 ప్రభాతవార్త



ఎంవిజిఆర్ కళాశాలల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ మేరా వేల్ల నోట్‌దేశ్‌కే లియో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎఐఔటియుసి మినిస్ట్రీ ఆఫ్ ఎద్యుకేష్, భార ప్రభుత్వం నుంచి మేరా పెహ్లా ఓటు దేశ్‌కే లియే ప్రచార కార్యక్రమం ఎంవిజిఆర్ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ క్యాంపెస్‌లో కాబోయే మొదటి సారి ఓటర్లందరి కోసం గురువారం ప్రత్యేక చర్చను నిర్వహించింది. ప్రొఫెసస్ పి.ఎస్. సీతారామరాజు మాట్లాడుతూ ఆరగ్యోకరమైన ప్రజాస్వామ్యానికి కీలకమైన ఎన్నికల్లో పాల్గొనాలని ఆయన మొదటిసారి ఓటర్లందరినీ ప్రోత్సహించారు. యువత సమర్థవంతమైన పాలకుడు, తెలివిగా ఎంపిక చేసుకోవాలన్నారు. డీన్ ఎక్స్‌టెన్షన్ యాక్టివిటీసీ, ఎక్స్‌టర్నల్ ఇంటర్‌ఫేష్ ఎస్.మోహన్‌కుమార్, డాక్టర్ అనిల్‌ప్రకాష్, కోఆర్డినేటర్ ఎస్.ఎస్.ఎ కమిటీ ఎవిజిఆర్ ఎన్.షణ్ముఖరావు, ఎంవిజిఆర్ఎస్ పి.ఒ ఎస్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు పోరాటానికి సిటు సంఘీభావం, దర్నా



గరివిడి, మార్చి 14 ప్రభాతవార్త

540 రైతు సంఘాలతో ఏర్పడిన రైతు కిసాన్ సంఘర్ష సమితి డిల్లీలో గల రామలీల మైదానంలో నిర్వహించే బహిరంగ సభకు సిఐటియు గరివిడి మండలశాఖ సంఘీభావం తెలుపుతూ గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట దర్నా నిర్వహించింది. రైతుల సమస్యలు పరిష్కరించాలని నిరసన కారులు నినదించారు. కేంద్ర ప్రభుత్వ రైతు సమస్యలను గాలికి విడిచి పెట్టి, రైతు సంఘాల ఆందోళనను అణగ దొక్కేందుకు ప్రయత్నిస్తుందని సిటు గరివిడి మండలశాఖ కార్యదర్శి అంబళ్ళ గౌరినాయుడు, ప్రతినిధులు గంట్యాడ అప్పలరాజు, ఉత్తరావల్లి ఆకాష్, తాళ్ళపూడిసాయి, పిసిని చని అప్పలనాయుడు ఆక్షేపించారు. అనంతరం గరివిడి ఉప తహశీల్దార్‌కి వినతి పత్రం అందించారు.

## జీవిఎస్‌లో అవార్డులు పొందిన కౌముది విద్యార్థులు

శృంగవరపుకోట, మార్చి 14 ప్రభాతవార్త




సర్ సివి రామన్ యంగ్ జీవిఎస్ పత్రిభా పరీక్షలలో ఎస్.కోట మోహంతి సే కౌముది గ్లోబల్ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు అవార్డులు దక్కించుకున్నారని కౌముది పాఠశాల ప్రదానపాధ్యాయులు శాంతి మోహంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 4వతరగతి చెందిన పి.మాన్యశ్రీ, ఐదోతరగతి ఎస్.వేదాషిష్, ఏడో తరగతి ఎస్.మహి మోక్షశ్రీ, ఎనిమిదో తరగతి జి.ధనలక్ష్మిలు ప్రతిభా పరీక్షలలో జిల్లాస్థాయిలోనే ప్రథమ, ద్వితీయ స్థానాలు దక్కించుకున్నారని తెలిపారు. ఈ నలుగురు విద్యార్థులు త్వరలో హైదరాబాద్‌లో అవార్డులు అందుకోకున్నట్లు ఆమె తెలిపారు. ప్రతిభా పరీక్షలలో అవార్డులు దక్కించుకున్న నలుగురు విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు శాంతి మోహంతితో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలి

పార్వతీపురం, మార్చి 14 ప్రభాతవార్త



ఎన్నికల ప్రకటన వెలువడిన తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నిమయావళిని అమలులోనికి వస్తుందని జిల్లా కలెక్టర నిశాంత్‌కుమార్ తెలిపారు. జిల్లాలో గల తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, పోలీసు అధికారులతో జిల్లా కలెక్టర నిశాంత్‌కుమార్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వెంటనే అమల్లోకి రానున్న ఎన్నికల ప్రవర్తనా నియమావళిని జిలా వ్యాప్తంగా పటిష్టంగా అమలు పరిచేందుకు సిద్దంగా ఉండాలన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మండల అభివృద్ధి అధికారులు ఎన్నికల ప్రవర్తనా నియమావళి నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని, ఎక్కడా ఉల్లంఘనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తనిఖీ బృందాల నోడల్ అదికారి, సాంఘిక సంక్షేమశాఖ జిల్లా అధికారి ఎం.డి గజాజుద్దీన్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి, తనిఖీ బృందాలు విదులకు సంబందించి నియామ నిబందనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్‌శోభికక, ఇన్‌చార్జి జిల్లా రవెఎన్యూ అధికారి జి.కేశవనాయుడు, డిప్యూటీ కలెక్టర్ ఆర్.వి సూర్యనారాయణ, తహశీల్దార్, అభివృద్ధి అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా బంగారమ్మ తల్లి పండుగ

లక్కవరపుకోట, మార్చి 14 ప్రభాతవార్త



మండలంలోని ఎల్.కోట మేజర్ పంచాయతీలో గల శ్రీ బంగారమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ పండుగ గురువారం వైభవంగా నిర్వహించారు. నెయ్యిల వీధికి చెందిన వారు నిర్వహించే ఈ పండుగ సందర్భంగా అమ్మవారికి మహిళలు పసుపు కుంకుమలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం అమ్మవారి ఘటాల ఊరేగింపు మేళ తాళాలతో మహిళల కోలాటాలతో వైభవంగా నిర్వహించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు బారీ మందుగుండు సామాగ్రి కాల్చారు. పిల్లా, పెద్ద సంబరాల్లో పాల్గొని సందడి చేశారు. ఎక్కడెక్కడి నుంచో బందువులు తరలి వచ్చారు.

## పోషణ పక్వాడ్‌పై ప్రతిజ్ఞ



బొబ్బిలి, మార్చి14ప్రభాతవార్త

బొబ్బిలి అర్బన్‌అంగన్‌వాడీ హెల్పర్లకు అంగన్‌వాడీ ప్రోజెక్టుకార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేసారు. ఈసమావేశం ముఖ్య అతిగా ప్రోజెక్టు అధికారిని విజయలక్ష్మి, అరుణకుమారి ,అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు ర్యాలీ చేసి పోషణ ఆహారంపై కార్యకర్తలకు ఎలా పిల్లలను సంరక్షణ చేయాలి అన్నవిషయం తెలియజేసారు. వారితో ప్రతిజ్ఞచేయంచారు.

## ఎన్ఎన్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

బొబ్బిలి, మార్చి14నపభాతవార్త



బొబ్బిలి ఇందిరా గాంధీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస ప్రత్యేక శిభిరం ఆధ్వర్యంలో నారాయనప్పవలస గ్రామంలో శిభిరం నిర్వహించారు. నేడు ప్రిన్సిపాల్ బలగ అప్పలనాయుడు ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం ఏర్పాటు చేసారు. ఈశిబిరంకు గ్రామంలో ఉన్నవైద్యసిబ్బంది నారాయణమ్మ, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు తదితరులు పి రామకృష్ణ, వై సత్యనారయణతో పాటు ఆశావర్స్కర్లు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈశిభిరంకు విశేష స్పందన కలగడంపై గ్రామ పెద్దలు విద్యార్థులు తమ గ్రామాలో సమాజ సేవచేయాలని సంతోషం వ్యక్తం చేసారు.

## బైకుర్యాలీతో కనువిప్పుకావాలి



బొబ్బిలి, మార్చి14ప్రభాతవార్త

జిల్లాలో పక్క జిల్లాలోకూడా బిజేపి అగ్రనాయకులు కుల ప్రాతిపదికగా ఎంపిసీట్లు పంపిణీ చేయకపోవడంపై నేడు బైకుర్యాలీ నిర్వహించారు. రాష్ట్రంలో అత్యధికం రెండు జిల్లాలో కొప్పలవెలమ కులం ఉందని దీనిని అధిష్టాణం దృష్టిలో పెట్టుకొని ఎంపిపి టికెట్ కేటాయించవలసి ఉందని, అలగ జరగకపోతే కొప్పలవెలమ ఆగ్రహానికి గురికావలసి వస్తుందనికొప్పలవెలమ సంక్షేమ సంఘం రాష్ట్రనాయకులు బొమ్మినేనితిరుపతినాయుడు ఆధ్వర్యంలో బారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమం జిల్లా నాయకులు. ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన ఆధ్వర్యంలో ఆవిర్బావ దినోత్సవం

బొబ్బిలి,మార్చి14ప్రభాతవార్త



బొబ్బిలి జనసేన ఆవిర్బావ దినోత్సవం బొబ్బిలి నియోజకవర్గం ఇన్‌చార్జి గిరడ అప్పల స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం రాష్ట్రపార్టీ అద్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ11వ ఆవిర్బావ దినోత్సవం పార్టీనాయకులు పెదింటి మనోజ్ కుమార్, (బాబి) సమక్షంలో జనసేన పార్టీజండా ఆవిస్కరించారు. అనంతరంపెద్దఎత్తున బైక్‌ర్యాలీ నిర్వహించారు. బొబ్బిలి టౌన్ ఇన్‌చార్జిలంక రమేష్, వీరమహిళలు ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ, పండ్లు పంణీ, చీరలు పంపణీ చేసారు అన్నిమండాలకు చెందిన వీర మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ అభయాంజనేయ తీర్థం

లక్కవరపుకోట, మార్చి 14 ప్రభాతవార్త

మండలంలోని రంగారాయపురంలో గల శ్రీ అభయాంజనేయ ఆలయ తీర్థం గురువారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ఆలయ దర్మకర్తలు పిల్లా గోవిందరావు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు పిల్లలు నిర్వమించిన కోలాట ఆహుతులను అలరించాయి.

## హైకోర్టు తీర్పు హర్షణీయం

విజయనగరం అర్బన్, మార్చి 14 ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా 2018 గ్రూప్-1 మెయిన్స్‌ను రద్దు చేస్తూ హై కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని టిఎన్ఎస్ఎఫ్ ప్రదాన కార్యదర్శి బెవర భరత్ అన్నారు. గురువారం స్థానిక బాలాజీ జంక్షన్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహం సాక్షిగా నిరుద్యోగ యువత అంతా తమ నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వానికి హైకోర్టు తగిన గుణపాఠం చెప్పిందన్నారు. 2018 గ్రూప్ మెయిన్ పరీక్ష విధానంలో 150 కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా టిఎన్ఎస్ఎఫ్ నిరసన కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ప్రతి సంవత్సరం జాబ్‌క్యాలెండర్‌ను విడుదల చేస్తానన్న జగన్ నిరుద్యోగులను విస్మరించారన్నారు. నిరుద్యోగులను ఈ ప్రభుత్వం నిండా ముంచిందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎప్ నాయకులు శ్రీను, నితిన్, బాలాజీ, రాజు, సల్మాన్, శ్రవన్, సుంకరి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశం



విజయనగరం అర్బన్, మార్చి 14 ప్రభాతవార్త

నగరప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. గురువారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పొందుపరిచిన అంశాలకు ఆమోదం లభించిందన్నారు. ఈ సందర్భంగా ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్ మాట్లాడుతూ అధికారులకు పలు సూచనలు చేశారు. అభివృద్ధి పనులు త్వరితగతిన చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు, సహాయ కమిషనర్ సి.హెచ్ తిరుమలరావు, పిన్నింటి కళావతి వివిద విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం : అదితి గజపతిరాజు

విజయనగరం అర్బన్ మార్చి 14 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం 2018 గ్రూప్-1 మెయిన్స్‌ను రద్దు చేస్తూ హై కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని తెలుగుదేశం పార్టీ, జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి గజపతిరాజు పేర్కొన్నారు. గురువారం కోర్టు తీర్పును స్వాగతిస్తూ స్థానిక ఆర్.అండ్.బి కూడలి వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎపిపిఎస్‌సిలో 150 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపిస్తూ వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ తీర్పును రావడం నిరుద్యోగులు విజయంగా ఆమె అభివర్ణించారు. వైకాపా పాలనలో అన్ని వ్యవస్థలను ఈ సైకో ముఖ్యమంత్రి నాశనం చేశారని ఎంతో బాధ్యత కలిగిన ఎపిపిఎస్‌సి ఉద్యోగాల విషయంలో అక్రమాలకు పాల్పడటం బాధకరమన్నారు. అనేక అడ్డదారులు తొక్కి ఉద్యోగాలను కోట్ల రూపాయలకు అమ్ముకున్న జగన్మోహన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపిస్తారన్నారు. 162 మంది అపాయింట్లు రద్దు చేస్తూ హైకోర్టు తీర్పునిచ్చిందన్నారు. తెలంగాణలో కూడా ఇదే తంతు జరిగిందన్నారు. నేడు రెట్టింపు స్థాయిలో చమరగీతం పాడుతారన్నారు. ఈ కార్యక్రమంలో పిళ్ళావిజయకుమార్, అవనాపు విజయ్, బొద్దల నర్సింగరావు, ఐ.వి.పి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



విజయనగరం అర్బన్, మార్చి 14 ప్రభాతవార్త

పవన్‌కల్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే జనసేననేత గురాన అయ్యలు అన్నారు. గురువారం జనసేన పార్టీ ఆవిర్బావదినోత్సవ వేడుకలను జనసైనికులంతా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలను పంచారు. అనంతరం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహం నందు అన్నదానం, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రజావ్యతిరేక విధానాలను తమ పార్టీ ఎండగడుతుందన్నారు. 2024 ఎన్నికలే తమ పార్టీ అజెండా అన్నారు. వైసిపి ఎన్ని బీరాలు పలికిన రానున్న ఎన్నికల్లో బిజెపి, టీడీపీ, జనసేన విజయం తథ్యమన్నారు. ప్రజలను రక్షించుకోవడం కోసం మూడు పార్టీల కలియక అవసరమైందన్నారు. వైసిపి ఓటు చీలికూడదని మొదటి నుంచి చెబుతూ వస్తున్న నేడు ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు ఆదాడ మోహనరావు, కాటం ఆశ్విని, పితాల లక్ష్మి, దుప్పాడ జ్యోతి, పిడుగు సతీష్, దేముడు, పలువురు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో దేశీ ఆవు ప్రాముఖ్యత చాలా ఎక్కువ

గరుగుబిల్లి, మార్చి 14 ప్రభాతవార్త



జట్టు ట్రస్టు కార్యాలయంలో గురువారం బడి నుంచి పొలంబడికి పాఠ్యాంశాలు రూపకల్పనలో భాగంగా రచయితల వర్క్‌షాప్ డాక్టర్ డి.పారినాయుడు అధ్యక్షతన నిర్వహించారు. నేషన్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌డి) మార్గదర్శకాల ప్రకారం రెండవ తరగతి విద్యార్థులకు అనుగుణంగా ప్రకృతి వ్యవసాయ పాఠ్యంశాల రూపకల్పన జరుగుతోందని అందులో భాగంగా గురువారం ప్రకృతి వ్యవసయంతో దేశీ ఆవు - ప్రాముఖ్యతపై ప్రముఖ రచయిత, దర్శకులు, నటులు రౌతు వాసుదేవరావు రాసిన గేయాలను, కథలను ముందుగా సమీక్ష చేస్తున్నామని ఆవు వివిధ ఉత్పత్తులు, వాటి ఉప ఉత్పత్తులు వ్యవసాయంలో వాటి అవశ్యకత, వినియోగంపై రాసిన గేయాలను, కథలను ఎన్‌సిఇఆర్‌టి మార్గదర్శకాలకు అనుగుణంగా సరళమైన బాషలో, అన్ని ప్రాంతాల వారికి అర్థమయ్యే రీతిలో ఉండేలా అవసరం మేరకు ఇతర రచయితల అభిప్రాయాలను తీసుకుని సవరణలు చేశామన్నారు. ప్రకృతి వ్యవసాయంలో అన్ని రకాల పోషకాలు అందివ్వడం, వివిధ రకాల ఎరువులు, కశాయాలు తయారీలో ఆవు వివిధ ఉత్పత్తుల ప్రాధాన్యత చాలా ఉందని ఇది అన్ని ప్రాంతాల అన్ని వయస్సుల వారికి ఉపయోగపడుతుందన్నారు. పది మంది రచయితల సమోంలో సమీక్షించడం వల్ల కంటెంట్‌లో ఎటువంటి లోపాలు లేకుండా చూడగలతున్నామని డాక్టర్ పారి నాయుడు తెలిపారు. అనంతరం కిలపర్తి దాలినాయుడు కిరణజ్య సంయోగక్రియపై రాసిన గేయాన్ని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర పారినాయుడుతోపాటు రౌతు వాసుదేవరావు, నారంశెట్టి ఉమామహేశ్వరరావు, బెలగాం బీమేశ్వరరావు, తుంబలి శివాజీ, బెహరా ఉమామహేశ్వరరావు, పక్కి రవీంద్రనాద్, లంకా వెంకటస్వామి, ద్వారపురెడ్డి ధనుంజయరావు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా నలుగురు తీవ్ర గాయాలు

కురుపాం, మార్చి 14 ప్రభాతవార్త



వీరఘట్టం మండల కెల్ల నుంచి కురుపాం వస్తున్న ట్రాక్టర్ కస్పా గదబవలస సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది. గురువారం ఇటుకల లోడుతో వస్తున్న ఈ ట్రాక్టర్ బోల్తా పడటంతో అందులో ఉన్న కూలీలు నలుగురికి తీవ్ర గాయాలు ఏర్పడి వీరికి వెంటనే కురుపాం ఆసుపత్రిలో ప్రథమచికిత్స చేశారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం పార్వతీపురం ప్రభుత్వాకి తరలించారు. ఎస్.ఐ షణ్ముఖరావు వెంటనే సంఘటన స్థలానికి వెళ్ళి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కమల్‌హాసన్ నిర్మాణంలో శ్రుతిహాసన్ సంగీతం... 'ఇనిమెల్' మ్యూజిక్ వీడియో

ఉలగనాయగన్ కమల్‌హాసన్ తెలుగు, తమిళ భాషల్లో విడుదల కానున్న మ్యూజిక్ వీడియో ఇనిమెల్‌తో లోకేష్ కనగరాజ్‌ను నటుడిగా పరిచయం చేస్తున్నారు. ఆర్‌కెఎఫ్‌ఐ బ్యానర్‌పై కమల్‌హాసన్, ఆర్.మహేంద్రన్ సంయుక్తంగా ఈ మ్యూజిక్ వీడియోను నిర్మిస్తున్నారు.. మ్యూజిక్ వీడియో ఇనిమెల్‌ను వెరీ టాలెంటెడ్ శ్రుతిహాసన్ స్వరపరచి, కాన్సెప్ట్ చేశారు.. ఈ వీడియోలో





లోకేష్ కనగరాజ్‌తో పాటు ఆమె కన్పించనున్నారు. కమల్‌హాసన్ ఇనిమెల్‌కు లిరిక్ రైటర్‌గా కూడ వ్యవహరించారు.. కమల్‌హాసన్, లోకేష్ కనగరాజ్ గతంలో విక్రమ్ అనే సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ అందించారు.. ద్వారకేష్ ప్రభాకర్ దర్శకత్వం వహించిన ఈ మ్యూజిక్ వీడియో కోసం వారు మళ్లీ చేతులు కలిపారు.. ఇనిమెల్ మ్యూజిక్ వీడియో త్వరలో విడుదల కానుంది.

# ఘనంగా హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ సహస్య నిశ్చితార్థం

హీరో కిరణ్ అబ్బవరం, హీరోయిన్ రహస్య నిశ్చితార్థం ఘనంగా జరిగింది.. హైదరాబాద్ గండిపేట్‌లోని ఓ రిసార్ట్స్‌లో మిత్రులు, కుటుంబ పెద్దల సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.. కిరణ్ అబ్బవరం, రహస్య నిశ్చితార్థం ఫోటోస్‌తో కూడి పోస్టులు సోషల్‌మీడియాలో సందడి చేస్తున్నాయి.. ఈ కొత్త జంటకు సెలబ్రిటీలు, నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు..



మేడ్‌ఫర్ ఈచ్ అదర్ అంటూ విషెస్ చెబుతున్నారు. ఆగస్టులో కిరణ్ అబ్బవరం, రహస్య పెళ్లికి ముహూర్తం పెట్టుకున్నారు. పెళ్లి తేదీని త్వరలో ప్రకటించనున్నారు. కిరణ్ అబ్బవరం, రహస్య కలిసి రాజావారు రాణిగారు.. అనే సినిమాలో నటించారు. ఈసినిమా మంచి సక్సెస్ అందుకుంది.. ఈసినిమా షూటింగ్ టైమ్ నుంచే కిరణ్ అబ్బవరం, రహస్య ప్రేమలో ఉనానరు. ఇపుడు పెద్దల సమక్షంలో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టబోతున్నారు.

# గతచరిత్రను నేటి తరానికి చెప్పాలనే 'రజాకార్' చేశాం: నిర్మాత గూడూరు నారాయణరెడ్డి

బాబీ సింహా, వేదిక, అనుష్యత్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేవ్‌పాండే నటించిన చిత్రం రజాకార్.. సమర్ వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణరెడ్డి నిర్మించారు. ఈచిత్రం ఈనెల 15న విడుదల కానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే రమణారెడ్డి, చిత్ర దర్శకుడు యాటా సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు. చిత్ర నిర్మాత గూడూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ, గతంలో జరిగిన చరిరతను నేటి తరానికి చెకప్పటానికే రజాకార్ సినిమా చేశామన్నారు. మన పోరాట యోధుల గురించి ఎందుకు రాబోయే తరాలకు చెప్పకూడదని అడుగుతున్నానని అన్నారు. మంచి ఉద్దేశ్యంతోనే సినిమాను నిర్మించినట్టు తెలిపారు. కార్యక్రమంలో వేదిక, హీరో బాబీ, ప్రసాద్ దేవినేని, ఇంద్రజ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ అంజిరెడ్డి, ఆర్ నారాయణమూర్తి పాల్గొన్నారు.




# 'అనన్య' ప్రీరిలీజ్ వేడుక

జయరామన్, చందన , తోషి అలహరి, ప్రజు గౌతమ్, అరవింద్, సుమన్ ముఖ్యతారాగణంగా ప్రసాద్ రాజు బొమ్మిడి దర్శకత్వంలో శ్రీ సిద్ధి ధాత్రి మూవీ క్రియేషన్స్ పతాకం ప్రారంభ చిత్రంగా జంధ్యాల ఉమా నాగశివ గంగాధర శర్మ నిర్మించిన విభిన్న కథా చిత్రం అనన్య... హారర్ నేపథ్యంలో కుటుంబ ప్రేమ కథా చిత్రంగా రూపొందిన ఈచిత్రం సెన్సార్‌తో పాటు అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెల 22న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ వేడుకను హైదరాబాద్ ఫిల్మ్‌ఛాంబర్‌లో నిర్వహించారు. ఈ వేడుకలో ఈచిత్రంలో కీలకపాత్ర పోషించిన ప్రముఖ నటుడు సుమన్, సందీప్ మాధవ్, నిర్మాతల మండలి ప్రధాన కారయదర్శి తుమ్మల ప్రసన్న కుమార్, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్య నారాయణ, సాయి వెంకట్, విశ్రాంత న్యాయమూర్తి మాల్యాద్రి శ్రీనివాస్ బోగిరెడ్డి, యువ దర్శకుడు అఫ్జల్‌తోపాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. గంగాధర శర్మ మాట్లాడుతూ, ఈచిత్రం అన్నివర్గాలకు కచ్చితంగా ఆకట్టుకుంటుందని అన్నారు.. ప్రేక్షకుల అభిమానం తప్పక చూరగొంటుందని దర్శకుడు ప్రసాద్‌రాజు అన్నారు..



# నవీన్ చంద్ర 'ఇన్‌స్పెక్టర్ రిషి'

హీరో, విలన్, నెగిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్..ఇలా పాత్ర ఏదైనా నటుడుగా నవీన్‌చంద్ర మెప్పిస్తారు.. సినిమాలోపాటు వెబ్‌సిరీస్‌ల్లోనూ ఆయన పేరు తెచ్చుకుంటున్నారు. తెలుగులో మంచి గుర్తింపు అందుకున్న నవీన్ చంద్ర,.. ఇటీవల జిగర్తాండ డబుల్‌ఎక్స్ ఎల్ సినిమాతో తమిళ ప్రేక్షకులకు దగ్గరయ్యారు. దీంతో నేరుగా ఆయన లీడ్‌రోల్‌లో కోలీవుడ్‌లో సినిమాలు, వెబ్‌సిరీస్‌లు రూపొందుతున్నాయి.. ఈ క్రమంలో వస్తున్న ఆసక్తికర వెబ్‌సిరీస్ ఇన్‌స్పెక్టర్ రిషి,. అమెజాన్ తమిళ్ ఒరిజినల్స్‌గా ఈసిరీస్ ఈనెల 29 నుంచి స్ట్రీమింగ్‌కు రాబోతోంది.. హారర్ క్రైమ్ కథతో ఇన్‌స్పెక్టర్ రిషి వెబ్‌సిరీస్‌ను రూపొందించారు.. డైరెక్టర్ నందిని జెఎస్ , మేక్ బిలీవ్ ప్రొడక్షన్స్ పై సుఖ్‌దేవ్ లాహిరి నిర్మించారు.. ఎలాంటి క్లూ లేకుండా జరుగుతున్న హత్యలను ఇన్వెస్టిగేషన్ చేసే పవర్‌ఫుల్ పోలీసు అధికారిగా నవీన్‌చంద్ర ఈ వెబ్‌సిరీస్‌లో టైటిల్ రోల్ పోషిస్తున్నారు.. కన్నారవి, సునైన, మాలిని జీవరత్నం, శ్రీకాంత్ దయాల్, కుమార్‌వేల్ కీలకపాత్రల్లో నటించారు.



# 'యమధీర' టీజర్ లాంచ్

కన్నడ హీరో కోమల్ కుమార్ హీరోగా, ఇండియన్ క్రికెటర్ శ్రీకాంత్ నెగిటివ్ రోల్‌ప్లే చేస్తూ మన ముందుకు రానున్న చిత్రం యమధీర.. శ్రీమందిరం ప్రొడక్షన్లో వేదాల శ్రీనివాస్ తొలి చిత్రంగా వస్తున్న ఈసినిమా యమధీర... ఈసినిమాలో నాగబాబు, ఆలీ, సత్యప్రకాష్, మధుసూదన్ తదితరులు కీలక పాత్రల్లో నటించారు.. సినిమా టీజర్‌ను ప్రముఖ నటుడు, ప్రొడ్యూసర్ అశోక్ కుమార్ విడుదల చేశారు.. నిర్మాత వేదాల మాట్లాడుతూ, ఇది తన మొదటి చిత్రమని, ప్రేక్షకులు తమని ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నానని అన్నారు.. సిని మాలపై మోజుతో శ్రీమందిరం ప్రొడక్షన్స్‌ను స్టార్ట్‌చేసినట్టు తెలిపారు.. త్వరలో ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుందని తెలిపారు.. అశోక్‌కుమార్ మాట్లా డుతూ, తన స్నేహితుడు వేదాల శ్రీనివాస్ నూతన ప్రొడక్షన్స్‌ను స్టార్ట్‌చేసి తొలి చిత్రం చేయటం ఆనందంగా ఉందన్నారు.. ఈచిత్రం మంచి విజయం అందుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.




# ద్విభాషా చిత్రంగా 'గుడ్ బ్యాడ్ అగ్లీ'

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థల్లో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్ స్టార్ హీరో అజిత్‌కుమార్‌తో కొత్త ప్రాజెక్టును ప్రటించింది.. గుడ్ బ్యాడ్ అగ్లీ అనే టైటిల్‌తో రూపొందే ఈ తెలుగు, తమిళ ద్విభాషా చిత్రానికి అదిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహించారు.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. మ్యూత్రీ మేకర్స్ నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ, అజిత్‌కుమార్‌తో కలిసి పనిచేయటం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. దర్శకుడు స్క్రిప్టు, కథనం అద్భుతంగా ఉన్నాయన్నారు.. అభిమానులు, సినిమా ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా





ఉంటుందన్నారు. నిర్మాత వై.రవిశంకర్ మాట్లాడుతూ, అజిత్‌కుమార్ సార్‌తో జతకట్టటం ఆనందంగా ఉందన్నారు.. దర్శకుని ప్రతిభ అతని గత చిత్రాల్లో కన్పిస్తుందన్నారు. ఈకొత్త చిత్రం నెక్ట్స్‌లెవల్‌లో ఉండబోతుందని తెలిపారు. దర్శకుడు అధిక్ రవిచంద్రన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరి జీవితంలోనూ, కెరీర్‌లోనూ అమూల్యమైన క్షణాలు ఉంటాయని, ఇది నాజీవితంలో అద్భుతమైన క్షణం అని అన్నారు. ఈచిత్రం చిత్రీకరణ జూన్‌లో ప్రారంభం కానుంది.. 2025 సంక్రాంతికి విడుదల కానుంది.

# ఆర్కే సాగర్ 'ది 100' ఫస్ట్‌లుక్

ది 100 చిత్రం మంచి సందేశంతో చాలా అద్భుతంగా ఉందని సినిమా చూసిన తర్వాత పోలీసు అధికారి అంటే సాగర్‌లా ఫిట్‌గా హుందాగా ఉండన్పించిందని, ఈచిత్రం తప్పకుండా విజయం సాధించాలని కోరుకుంటున్నానని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు.. ది100 చిత్రం ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్ లాంచ్ ఈవెంట్‌లో వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఆర్కే సాగర్, రాఘవ్ ఓంకార్ శశిదర్ దర్శకత్వంలో ది 100 అనే కొత్త చిత్రంతో రాబో




తున్నారు.. క్రియా ఫిల్మ్స్ కార్ప్, ధమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రమేష్ కరుటూరి, వెంకీ పూశడపు, జె.తారక్‌రామ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. ఈసినిమా ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌ను మాజీ రాష్ట్ర పతి వెంకయ్యనాయుడు చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు.. ఫస్ట్‌లుక్‌లో ఆర్కేసాగర్ విక్రాంత్ ఐపిఎస్‌గా పరిచయం అయ్యారు.. ఖాకీదుస్తులు ధరించి, చేతిలో తుపాకీతో కన్పించారు.. మిషా నారంగ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ధన్య బాలకృష్ణ కీలకపాత్రలో కన్పించనుంది.. హర్షవర్ధన్ సంగీతం అందిస్తున్నారు. కార్యక్రమంలో హీరో ఆర్కే సాగర్, దర్శకుడు రాఘవ్ ఓంకార్ శశిధర్, నిర్మాత రమేష్ కరుటూరి తదితరులు మాట్లాడారు.

# 'భరతనాట్యం' రిలీజ్ డేట్

సూర్యతేజ ఏలే డెబ్యూ మూవీ భరత నాట్యం.. దొరసాని ఫేమ్ కేవీఆర్ మహేంద్ర దర్శకత్వంలో పిఆర్ ఫిల్మ్స్ బ్యానర్‌పై పాయల్ సరాఫ్ నిర్మించారు.. మీనాక్షి గోస్వామి హీరోయిన్‌గా నటించింది.. ఈచిత్రంలో వైవా హర్ష, హర్షవర్ధన్, అజయ్ ఘోష్, సలీం ఫేకు, టెంపర్ వంశీ తదితరులు నటిస్తున్నారు.. లీడ్‌పెయిర్‌పై చిత్రీకరించిన రొమాంటిక్ నంబర్ చేసావు..ఏదో మాయ..ను విడుదల చేశారు.. అంతేకాకుండా విడుదల తేదీని ప్రకటిం చారు.. ఏప్రిల్ 5న వేసవిలో భరతనాట్యం ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది.. తన కథలో హీరోలా జీవితంలో చాలా సమస్యలను ఎదురొకనే ఔత్సాహిక ఫిల్మ్ మేకర్‌గా ఇందులో సూర్యతేజ కన్పించబోతున్నారు.. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు..



**సాయిరామ్ శంకర్, యషా శివకుమార్, హెబ్బాపటేల్ హీరోహీరోయిన్లుగా లక్ష్మీనారాయణ పొత్తూరు సమర్పణలో సాయితేజ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నవీన్‌రెడ్డి దర్శకత్వంలో దేవరాజ్ పొతూరు నిర్మించిన చిత్రం వెయ్ దరువెయ్... మార్చి 15న విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో హీరో సాయిరామ్ శంకర్ మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే..**

దర్శక నిర్మాతలు కలిసి ఈసినిమా చేయాలనుకున్నారు. స్క్రిప్టు అంతా రెడీ అయ్యింది.. నేను కూడా సినిమా చేయాలనుకుంటున్నాను... అపుడు కార్తీక్ అనే కామన్ ఫ్రెండ్ మమ్మల్ని కలిశాడు.. అలా సినిమా ట్రాక్ ఎక్కింది. వెయ్ దరువెయ్.. అనేది కమర్షియల్ టైటిల్ అయిన్పపటికీ దానికి జస్టిఫికేషన్ ఉంటుంది. అలాగే హీరో క్యారెక్టర్ జోవియల్‌గా ఉంటుంది.. సమాజంలో ఓ సమస్యపై హీరో చేసే



## 80శాతం కామెడీ

చిన్నపాటి పోరాటమే ఈచిత్రం.. బంపర్ ఆఫర్ మూవీ నా బాడీ లాంగ్వేజ్‌కి తగ్గట్టు ఉండే చిత్రం.. ఆ తర్వాత ఈ కథ నాకు అలా అన్పించింది.. కామెడీ నాకు బాగా ఇష్టం.. ఈచిత్రం విషయానికొస్తే ఇందులో 80శాతం కామెడీ ఉంటుంది. నేను వరుస చిత్రాలు చేస్తున్నాను.. అయితే అవన్నీ రిలీజ్‌కు సిద్ధమవుతున్నాయి.. మార్చి 15న వెయ్ దరువెయ్ రిలీజ్ అయితే వచ్చే నెలలో కొ పథకం ప్రకారం మే నెలలో రీసౌండ్ రిలీజ్ అవుతుంది. ఈ మూడు సినిమాలు చేయటానికి ఐదేళ్ల సమయం పట్టింది... అందుకు కారణం మధ్యలో కోవిడ్ చాలా బాగా డిస్టబ్ చేసేసింది.. అలా కొన్ని పరిస్థితుల్లో కాస్త గ్యాప్ కన్పిస్తుంది.. వెయ్‌దరువెయ్ మూవీని 35 రోజుల్లో పూర్తిచేశాం.. అందుకు కారణం దర్శకుడు నవీన్‌రెడ్డి, నిర్మాత దేవరాజ్ పోతూరుగారి ప్లానింగ్, ఇందులో నాలుగు పాటలు, ఫైట్స్ ఉన్నప్పటికీ అంత త్వరగా పూర్తి చేయటానికి వారు ముందు చేసుకునన ప్రీప్రొడక్షన్స్ వర్క్‌తో పాటు అందరూ ఇచ్చిన సపోర్ట్ అనేచెప్పాలి. ఆడియెన్స్‌ను సినిమా ఎంగేజ్ చేస్తే చాలు.. సినిమా సక్సెస్‌ను వాళ్లు డిసైడ్ చేస్తారు.. ఫార్మాట్‌లతో వాళ్లకు సంబంధం ఉండదు. నాతోపాటు చాలా మంది స్టార్ యాక్టర్స్ నటించారు.. సత్యం రాజేష్, సునీల్, చమ్మక్ చంద్ర, థర్టీ ఇయర్స్ పృధ్వీ , పోసాని తిదతరులు నటనతో మెప్పిస్తారన్నారు.



## మున్సిపాలిటీలో రూ.14.71 కోట్ల చేయూత నిధులు విడుదల

ఇచ్ఛాపురం, మార్చి 14 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో గత నాలుగు విడతలుగా వైఎస్సార్ చేయూత నిధులు 2329 మందికి 14.71 కోట్ల నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ అయినట్లు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన పురుషోత్తపురంలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు ప్రకాశరావు పట్నాయక్, సచివాలయం కన్వీనర్ సాలిన ఢిల్లీ, కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, చాట్ల పుష్ప, బుద్ధ జగన్ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, మార్చి 14 ప్రభాతవార్త



స్థానిక శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ ఆవరణలో అంతర్జాతీయ గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్కూల్ చైర్మన్ కృష్ణ మూర్తిరెడ్డి ఆధ్వర్యంలో గణిత ఉపాధ్యాయుడు పఠాన శంకర్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెసిపురి, సురేఖపట్నాయక్, రాజ్యలక్ష్మి, లక్ష్మినర్సింహరెడ్డి, తేజస్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు హాల్ టిక్కెట్లు పంపిణీ

ఇచ్ఛాపురం, మార్చి 14 ప్రభాతవార్త



స్థానిక మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు హాల్ టిక్కెట్లు పంపిణీ చేశారు. ఏకాదశి సందర్భంగా జగన్నాథస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి పంపిణీ చేశారు. 15 ఏళ్లుగా విద్యార్థులకు సేవలందిస్తున్న రికార్డు అసిస్టెంట్ తిప్పన జనార్దనరెడ్డిని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

## పంజావీధి పాఠశాలలో డైనింగ్ హాల్ ప్రారంభం

ఇచ్ఛాపురం, మార్చి 14 ప్రభాతవార్త



పంజావీధి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకం డైనింగ్ హాలును ఏర్పాటు చేశారు. ఎంఈఓ కె.అప్పారావు డైనింగ్ హాల్‌ను ప్రారంభించారు. హెచ్‌ఎం ధనలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ సురేష్‌కుమార్, కళ్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ విధులు సక్రమంగా నిర్వహించాలి

ఇచ్ఛాపురం, మార్చి 14 ప్రభాతవార్త



పోలింగ్ విధులు సక్రమంగా నిర్వహించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి బి.సుదర్శనదొర అన్నారు. 33 మంది సెక్టార్ ఆఫీసర్లు మరో 33 మంది రూట్ ఆఫీసర్లకు ఈవిఎంలు వినియోగించే విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈవిఎంల ప్రదర్శన చేపట్టారు.

## ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించండి

ఇచ్ఛాపురం, మార్చి 14 ప్రభాతవార్త



ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలని టౌన్ ఎస్సై వి.సత్యనారాయణ కోరారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలైన బాలకృష్ణాపురం, రత్తకన్నలో రూట్ మార్చ్ నిర్వహించారు. రూరల్, టౌన్ మరియు పారా మిలటరీ బలగాలతో గ్రామాల్లో పర్యటించారు.

## విద్యార్థుల ప్రతిభకు అభినందించిన ప్రిన్సిపాల్ బమ్మిడి అప్పారావు

కంచిలి, మార్చి 14 ప్రభాతవార్త



11వ ఆలిండియా చిల్డ్రన్స్ మరియు యూత్ ఆర్ట్ కాంపిటేషన్ కం పెయింటింగ్ ఎగ్జిబిషన్ ఈ నెల 2వ తేదీన విజయవాడలో నిర్వహించారు. ఈ పెయింటింగ్ కాంపిటేషన్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం కంచిలి విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ 15, సిల్వర్ మెడల్స్ 15, మెరిట్ సర్టిఫికేట్లు 88 మంది విద్యార్థులు పొందారు. పెయింటింగ్ కాంపిటీషన్‌లో గోల్డ్ మెడల్స్ 15, సిల్వర్ మెడల్స్ 15 ఒక విద్యార్థికి ఆలిండియా స్థాయిలో చిత్రకళ రత్న గోల్డ్ మెడల్ వచ్చింది. మెరిట్ సర్టిఫికేట్స్ 83 మందికి వచ్చాయి. విద్యార్థులకు హెచ్‌ఎం బమ్మిడి అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ డి.మల్లికార్జునరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు బహుకరించారు. ఉత్తమ ఆర్ట్ ఉపాధ్యాయుడు డి.మన్మథరావు, ఆర్ట్ టీచర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## తాగునీటి పథకాల నిర్మాణాలకు భూమిపూజ, శంకుస్థాపన

కంచిలి, మార్చి 14 ప్రభాతవార్త



కంచిలి మండలం కొల్లూరు గ్రామ సచివాలయం, పంచాయతీ పరిధిలో సిర్లిలి గ్రామ సామాజిక మండపం ప్రాంగణంలో 15వ ఆర్థిక సంఘం పంచాయతీ నిధులు సుమారు 2.5 లక్షల వ్యయంతో గ్రామీణ తాగునీటి పథకం నిర్మాణంకు అలాగే పురుషోత్తపురం గ్రామ సచివాలయం పరిధిలో గల ఆర్.గెద్దలపాడు అమ్మవారి గుడి ప్రాంగణంలో 15వ ఆర్థిక సంఘం, ఎంపీపీ నిధులు 2 లక్షల వ్యయంతో తాగునీటి పథకం నిర్మాణంకు స్థానిక సర్పంచ్‌లు రేఖా లక్ష్మీనారాయణ, తులసి మోహన్‌రెడ్డిల అధ్యక్షతన ఎంపీపీ పైల దేవదాసురెడ్డి చేతుల మీదుగా గురువారం భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పైల మాధవరెడ్డి, పైల రాజయ్య, మద్ది ఢిల్లీరావు, సిర్లిలి, ఆర్.గెద్దలపాడు గ్రామాల పెద్దలు, వార్డు మెంబర్లు, యువకులు, మహిళలు, వైస్సార్ సీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత

కంచిలి, మార్చి 14 ప్రభాతవార్త



కంచిలి మండలం మకరాంపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 18న జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్టి బాబూరావు ఆధ్వర్యంలో స్థానిక నేత మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు కుమారుడు వజ్జ ప్రవీణ్ సాగర్ గురువారం విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, స్కేలు, మెండర్లను అందజేశారు. ఈ సందర్భంగా వజ్జ ప్రవీణ్‌సాగర్ మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్ష రాస్తున్న విద్యార్థిని విద్యార్థులందరూ ఎటువంటి ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలపై దృష్టి పెట్టి పబ్లిక్ పరీక్షలు బాగా రాసి శతశాతం ఉత్తీర్ణత సాధించి మీ తల్లిదండ్రులకు, మన పాఠశాలకు, ఉపాధ్యాయులకు, మన గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలంటూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమణ, సోమేశ్వరరావు, సూర్యనారాయణ, పీఈటీ పీడీ వందా, మీనాక్షి, మంజు, గ్రామ యువత ఎలుసూరి నాగేశ్వరరావు, తమరాల షణ్ముఖరావు, మళ్ల సుందరరావు, ఎలుసూరి పార్వతీశం, బెందాళం విజయ్, బొడ్డ అనిల్, వజ్జ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణలో విగ్రహాల ఆవిష్కరణలో పాల్గొన్న వైకాపా నేతలు

కొత్తూరు, మార్చి 14 ప్రభాతవార్త



మండలంలో మదనాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో పాఠశాల ఆవరణలో గురువారం జరిగిన పలు విగ్రహావిష్కరణ కార్యక్రమాల్లో కొత్తూరు మండల వైకాపా నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వైకాపా నేతలు మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతీదేవి గొప్పతనాన్ని వివరించారు. దీంతో పాటు జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. ఈ మేరకు మహాత్మాగాంధీ దేశం కోసం చేసిన సేవ గురించి దేశ స్వాతంత్ర్యం కోసం పాటుపడిన తీరును కొనియడారు. కార్యక్రమంలో కొత్తూరు పిఏసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, బూర్లె శ్రీనివాసరావు, వైకాపా నేతలు గండివలస ఆనందరావు, సారిపల్లి హరి, మెట్టూరు బిట్ 2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, ఒంద్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర, బమ్మిడి మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి రామకృష్ణలతో సహా గ్రామస్తులు,పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుంటిభద్రకు వాటర్ ట్యాంక్‌ను మంజూరు చేసిన వైస్ ఎంపిపి లోతుగెడ్డ

కొత్తూరు, మార్చి 14 ప్రభాతవార్త



కొత్తూరు మండలం కుంటిభద్ర పంచాయతీ కేంద్రానికి స్థానిక సర్పంచ్ అగతముడి పావని రంజిత్ కుమార్, అగతముడి సుశీల నాగేశ్వరరావుల విన్నపం మేరకు కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు మండల పరిషత్ నిధులు నుంచి వాటర్ ట్యాంక్ మంజూరు చేశారు. రానున్న వేసవిలో పంచాయతీలో నీటి ఎద్దడి ప్రజల దాహార్తిని తీర్చడానికి ఎంతో కృషి చేసిన వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావుకు సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రారంభ కార్యక్రమాన్ని లోతుగెడ్డ కొబ్బరికాయ కొట్టి గురువారం చేపట్టారు. అనంతరం కార్యక్రమంలో ఎంపీటీసీ, సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి బోర్ మంజూరు చేసిన ఎంపీపీ సవర సావిత్రికి పంచాయతీ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి సవర రమేష్, లోతుగెడ్డ తాతబాబు, లోతుగెడ్డ ఇందిరరామ్, చల్ల ధర్మారావు, పడాల వెంకట కృష్ణ, కలమట తిరుపతిరావు, గొర్లె ఆఫీసురావు (వైస్ సర్పంచ్), పిన్నింటి కృష్ణారావు, దుప్పల వాసు, గేదెల రామయ్య, పిన్నింటి నీలయ్య, అగతముడి ఉమ (గ్రామ సంఘం అధ్యక్షురాలు) ఇసై లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల బంగారు భవిష్యత్తుకు భరోసాగా నిలిచిన ఘనత జగనన్నదే : రెడ్డి శాంతి

కొత్తూరు, మార్చి 14 ప్రభాతవార్త



రాష్ట్రంలో మహిళల బంగారు భవిష్యత్తుకు భరోసాగా నిలిచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిదేనని స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి పునరుద్ఘాటించారు. గురువారం మండల కేంద్రంలోని నివగాం ప్రధాన రహదారి మార్గంలో ఏర్పాటు చేసిన నాలుగో విడత వైఎస్సార్ చేయూత కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. మహిళల అభివృద్ధి కోసం ఎన్నో రకాల పథకాలు చేపట్టి అమలు చేస్తానని 2014లో అధికారం చేపట్టిన చంద్రబాబు ఐదేళ్ల కాలంలో మహిళలకు చేసిందేమిటో చెప్పాలని సవాల్ విసిరారు. మహిళల కోసం ఏమీ చేయలేక చివరకు నట్టేట ముంచారని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అలా కాదని ఎన్నికల సమయంలో మహిళల ఆర్థికాభివృద్ధికి ఏఏ పథకాలు చేపడతామని చెప్పారో ఈ ఐదేళ్ల కాలంలో చెప్పినవన్నీ తూచా తప్పకుండా అమలు చేసి మహిళా పక్షపాతిగా ఆయన నిలిచారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనను కొనియాడారు. ఈ ఐదేళ్ల కాలంలో వైఎస్ జగన్ చేయూత పథకం ద్వారా మహిళలను లక్షాధికారులు చేశారని రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రానికి మళ్లీ రెండో దపా ముఖ్యమంత్రి జగనన్నే ఖాయమని ఆమె స్పష్టంచేశారు. రెండోసారి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి మహిళలందరినీ కోటీశ్వరులు చేయడం ఖాయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మహిళలకు పిలుపునిచ్చారు. అనంతరం వైఎస్సార్ చేయూత పథకం కింద రూ.11.40 కోట్ల చెక్కును అందజేశారు. తదుపరి ముఖ్యమంత్రి జగనన్న చిత్ర పటానికి మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల వైకాపా నేతలు, పలువురు సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ వెలుగు ఏపీఎం సిబ్బంది సచివాలయ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

## యువత హుందాతనాన్ని పెంచే ఎక్స్‌ట్రీమ్ 125 ఆర్

### న్యూలుక్‌తో అదిరిపోయే అద్భుత ఫ్యూఛర్స్-వరం ఆటో సెంటర్‌లో ఘనంగా పరిచయ కార్యక్రమం

శ్రీకాకుళం, మార్చి 14 ప్రభాతవార్త



టూవీలర్స్‌లలో యూత్ కోసం హిరో మోటో కార్పో హిరో ఎక్స్‌ట్రీమ్ 125 ఆర్ పేరిట సరికొత్త డిజైన్, స్టైలిష్‌గా పరిచయం చేసింది. ఈ మేరకు గురువారం సాయంత్రం శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో గల వరం ఆటో సెంటర్‌లో హిరో ఎక్ స్ట్రీమ్ 125 ఆర్ పరిచయ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ యూట్యూబర్ అరవింద్ సింగ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఎక్స్‌ట్రీమ్ 125 ఆర్ బైక్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేశారు. అనంతరం తొలి ముగ్గురు కొనుగోలుదారులకు బైక్ తాళాలను అతిథులు చేతుల మీదుగా అందజేశారు. యువత హుందాతనాన్ని మరింత పెంచే విధంగా ఎక్స్‌ట్రీమ్ 125 ఆర్ బైక్‌ను తయారు చేశారని ఇది శుభపరిణామం అని ప్రముఖ యూట్యూబర్ అరవింద్ సింగ్ అన్నారు. లుక్స్ షార్ప్‌గా, బోల్డ్‌గా కనిపిస్తుండడం దీని ప్రత్యేకత కావడం మరో విశేషమని అన్నారు. అందరికీ అనుకూలంగా ఉండే విధంగా తయారు చేసిన ఎక్స్‌ట్రీమ్ 125 ఆర్ టూ వీలర్‌ను అందరూ ఆదరించాలని ఆయన కోరారు. వరం ఆటో సెంటర్ అధినేత అంధవరపు ప్రసాదరావు మాట్లాడుతూ ఫ్యుయెల్ ట్యాంక్ డిజైన్ అగ్రెసివ్‌గా ఉంటుందని, స్ప్లిట్ స్టైల్ సీట్స్, స్ప్లిట్ గ్రాబ్ రెయిల్స్ వంటివి వస్తున్నాయన్నారు. ఫ్రంట్‌లో డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్, ఎల్‌సిడి ప్యానెల్ వంటివి ఉన్నాయన్నారు. ఈ కొత్త బైక్‌లో కోబాల్ట్ బ్లూ, ఫయర్స్టార్మ్ రెడ్, స్టాలియన్ బ్లాక్ కలర్స్ ఉన్నాయన్నారు. ఎప్పటి వలే కస్టమర్లు తమను ఆదరించి ప్రోత్సహిస్తారని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వరం ఆటో సెంటర్ జనరల్ మేనేజర్ ఎం.వెంకటరావు, మెకానిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహనరావు, డిఎస్‌ఎం గుణాకర్, వర్క్స్ మేనేజర్ రాజశేఖర్, సత్యం, పలువురు మెకానిక్ సోదరులు, కస్టమర్లు, వరం ఆటో సెంటర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధుల పట్ల ప్రజల్లో చైతన్యం కలగాలి

శ్రీకాకుళం, మార్చి 14 ప్రభాతవార్త




కిడ్నీ వ్యాధుల గురించి ప్రజల్లో చైతన్యం కలిగించడానికి కిడ్నీ ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయరాదనే ఉద్దేశ్యంతో కిడ్నీల రక్షణే అందరి ప్రథమ ధ్యేయం అనే నినాదంతో గురువారం మెడికవర్ హాస్పిటల్స్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నెఫ్రోలజిస్ట్ డాక్టర్ ఆర్.రంగనాధరావు మాట్లాడుతూ మారిన జీవన శైలి, సమయానికి తినకపోవడం, నీరు ఎక్కువగా తాగకపోవడం, వ్యాయామం చేయకపోవడం కిడ్నీ సమస్యలకు కారణాలవుతున్నాయని అన్నారు. ప్రతి సంవత్సరం ప్రతి ఒక్కరు ఆరోగ్యపరీక్షలు నిర్వహించరోవడం ద్వారా వ్యాధులను ముందుగానే అరికట్టవచ్చని అన్నారు. డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ కిడ్నీలు మానవ శరీరంలోని ప్రధాన అవయవాలలో ఒకటి. రక్తాన్ని శుద్ధి చేసి అందులో నుంచి హానికరమైన మలినాలను తొలగించి తిరిగి శుద్ధమైన రక్తాన్ని శరీరానికి అందించే కీలకపాత్ర కిడ్నీలు పోషిస్తున్నాయని అన్నారు. కిడ్నీ వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే అది కిడ్నీ ఫెయిల్యూర్‌గా మారే అవకాశం చాలా ఎక్కువని అన్నారు. కిడ్నీ వ్యాధుల మీద చైతన్యం పెంచుకోవడమే కాకుండా ప్రత్యేకంగా కిడ్నీ ఆరోగ్యానికి సంబంధించిన ఆహారాన్ని, శ్రద్ధను పెంపొందించుకునే యోచన చేయాలని, 30 ఏళ్లు పైబడిన వారు, బీపీ, షుగర్ ఉన్న వారు ప్రతి సంవత్సరం కనీసం ఒకసారి కిడ్నీ స్క్రీనింగ్ చేయించుకోవాలని ఆయన సూచించారు. యురాలజిస్ట్ డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ కిడ్నీసేవలకు ప్రత్యేక విభాగం ప్రత్యేక స్క్రీనింగ్ ప్యాకేజీలు, అనుభవజ్ఞులైన డాక్టర్లు, అత్యుత్తమ సాంకేతిక కలిగిన వ్యాధి నిర్ధారణ పరికరాలు మెడికవర్ హాస్పిటల్స్‌లో ఉన్నాయని, లక్షలాది మందికి డయాలసిస్ సేవలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ డాక్టర్ సిహెచ్ సాగరిక, ఇతర వైద్య మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ఎత్తుకుని ముద్దాడితే మన బిడ్డవుతాడా...!

### టిడ్కో ఇళ్లుపై టీడీపీ ఘాటు విమర్శ

ఆముదాలవలస, మార్చి 14 ప్రభాతవార్త



ఎవరో కన్నబిడ్డను ఎత్తుకుని ముద్దాడితే మన బిడ్డవుతుందా లేక మన వారసత్వం అవుతుందా అని టిడ్కో ఇళ్ల పంపిణీపై తెలుగుదేశం పార్టీ నాయకులు ఘాటు విమర్శ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులను ఎంపిక చేసి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర కమిటీ ఆమోదం తెలిపిన తర్వాత టిడ్కో ఇళ్లు నిర్మిస్తే ఆ నిర్మానాలను వైసీపీ ఘనతగా చెప్పుకోవల్సిన ఆవశ్యకత ఏర్పడిందని మున్సిపాలిటీ నాయకులు తమ్మినేని విద్యాసాగర్, బోర గోవిందరావు, సంపదరావు మురళీధరరావు, కూన అప్పలనాయుడులు ఎద్దేవా చేశారు. గురువారం టిడ్కో ఇళ్లను టీడీపీ బృందం పరిశీలించింది. అసంపూర్తిగా ఉన్న భవనాలను వైసీపీ రంగులు వేసి ఆ తర్వాత వైసీపీ కార్యకర్తలకు అందజేయడం ఎన్నికల జిమ్మిక్కు అని విమర్శించారు. రెండు రోజుల్లో ఎన్నికల నియామావళి సమీపిస్తున్న వేళ ఇటువంటి ప్రారంభోత్సవాలకు స్పీకర్ స్థానంలో ఉన్న తమ్మినేని సీతారాం ఉపక్రమించడం మందిది కాదని హితవు పలికారు. టీడీపీ హయాంలో 70శాతం పనులు పూర్తి చేస్తే ఎన్నికలు నేపథ్యంలో వైసీపీ అధికారం చేపట్టి ఐదేళ్లయినా ఒక్క ఇటుక కూడా వేయకుండానే వైసీపీ రంగులు వేసి ప్రారంభించడం సిగ్గు చేటని ఆక్షేపించారు. టిడ్కో ఇళ్లలో అవినీతి వెలికి తీసేందుకు ఐదేళ్లు పట్టిందని తమ్మినేని చెప్పడం ఎంత వరకు సమంజసం అన్నారు. అధికారంలో ఉన్న మీరు అవినీతి అక్రమాలు ఉంటే ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. వైసీపీ రంగులు వేసి ఇది మేమే కట్టామని ప్రగల్బాలు పలికితే ప్రజలు నమ్మరని పెద్దలు గ్రహించాలన్నారు. మోసపూరిత ప్రారంభోత్సవాలు చేసి ప్రజలను నమ్మించే ప్రయత్నాలు మానుకోవాలని అన్నారు. గతంలో రిజిస్టర్ అయిన పేర్లు వారి పేరున్న బ్యాంకు ఖాతాలు ఇప్పటికీ వారు చెల్లిస్తున్న వడ్డీ ఇవన్నీ ఒక్కసారి జీవోలో చూడాలని హితవు పలికారు. గతంలో పేర్లు ఉన్న ఏ ఒక్క లబ్ధిదారు డీలా పడవద్దని రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించి తిరిగి రవికుమార్ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వైసీపీ రంగులు మార్చి నిజమైన లబ్ధిదారులకు అందిస్తామని మామీ ఇచ్చారు. విజయ నిర్మల కనస్ట్రక్షన్ కంపెనీ వారు 43 కోట్ల రూపాయలతో నిర్మించే ఈ గృహ సముదాయాన్ని అసంపూర్తిగా ఉండగా ఆదర బాదరగా ప్రారంభించి 130మందికి ధృవీకరణపత్రాలు అందించడం వెనుకున్న రహస్యం వైసీపీ చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం వారు చేస్తున్న దురాగతాలను ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్పడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని శ్రీదేవి, నాగళ్ల మురళీధర్, తదితరులు ఉన్నారు.

## టీడీపీతోనే అభివృద్ధి

కోటబొమ్మాళి, మార్చి 14 ప్రభావతార్త



తెలుగుదేశం ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణలు అన్నారు. గురువారం మండలంలోని విశ్వనాథపురం పంచాయతీ పరిధి సిందిరిపేట దువ్వారపుపేట, సింహాద్రిపురం గ్రామాల్లో టీడీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌సిక్స్‌లోని పథకాలు గురించి ఇంటింటా వివరించారు. ముఖ్యంగా టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యునిగా కింజరాపు అచ్చెన్నాయుడును, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యునిగా రామ్మోహన్‌నాయుడులను అత్యదిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలు విసిగిపోయారని, తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారని వారన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్రి అప్పారావు, దుంగ లక్ష్మణరావు, హరిశ్చంద్రపురం పంచాయతీ మాజీ సర్పంచ్ టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, గొలివి ప్రభాకరరావు, దువ్వారపు సింహాచలం, పట్ట సింహాచలం, సిమ్మ నారాయణ, పల్లి రాంబాబు, అచ్చయ్యరెడ్డి, తదితరులు ఉన్నారు.

## వైసీపీ అభ్యర్థులను గెలుపుకు కష్టపడి పని చేయాలి

ఆముదాలవలస, మార్చి 14 ప్రభాతవార్త




ఆముదాలవలస నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమ్మినేని సీతారాంను, ఎంపీగా పోటి చేస్తున్న పేరాడ తిలక్‌లను గెలుపునకు కష్టపడి పని చేయాలని ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చిన్నచిన్న మనస్పర్ధలు ఉంటే వాటిని పక్కన పెట్టి ఐక్యంగా పని చేయాలని క్యాడర్‌కు సూచించారు. ఆముదాలవలస గురువారం నిర్వహించిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలు ఓటర్లను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని వారు అధికారంలో ఉండగా 2014 నుంచి 2019 వరకు టీడీపీ నేతలు ఏ విధంగా ప్రజల సంపదను దోచుకున్నారన్నది కళ్లారా చూశామని తిరిగి వారి మాయమాటలు నమ్మి అధికారం కట్టబెడితే ప్రజలు అన్ని విధాలా నష్టపోతారని వారికి అవగాహన కల్పించారన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వాలంటీర్లు, బూత్ కమిటీ కార్యకర్తలు, వైకాపా ప్రభుత్వం ద్వారా చేసిన సంక్షేమం వివరించాలన్నారు. విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలను పెంచేలా సీఎం జగన్ పని చేస్తున్నారని విద్య, వైద్యం, తాగునీరు, శ్రీకాకుళం జిల్లాకు అందుతుందంటే ఇదంతా సీఎం జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న కృషి ఫలితమేనన్నారు. నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన కొనసాగాలని ప్రతి ఒక్కరు కలిసి పని చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్, స్థానిక ఎమ్మెల్యే తమ్మినేని సీతారాం తదితరులు మాట్లాడుతూ ప్రతి పేదవాడికా మేలు జరిగేలా వైకాపా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ అందించిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో విజయం సాధించేలా అంతా సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గానికి చెందిన వైకాపా నాయకులు సువ్వారి గాంధీ వర్గం హాజరు కాలేదు. అదే విధంగా మరో నాయకుడు చింతాడ రవికుమార్ తొలుత సమావేశానికి హాజరు కానప్పటికీ చివరి నిమిషంలో విచ్చేశారు. స్థానికంగా నిర్వహించిన సమావేశానికి విచ్చేసిన నాయకులను కలిసి పలు అంశాలను చర్చించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ వైకాపా నాయకులతో పాటు కళింగ కార్పోరేషన్ చైర్మన్ దుంపల లక్ష్మణరావు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లమ్మ తల్లి గ్రామదేవత పండగలు

కోటబొమ్మాళి, మార్చి 14 ప్రభాతవార్త



మండలంలోని చిన్నసాన గ్రామంలో గ్రామ దేవత శ్రీఎల్లమ్మతల్లి పండగలు శనివారం నుంచి సోమవారం వరకు మూడు రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించబడునని ఆ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి బోనెల ఎల్లయ్య తెలిపారు. శనివారం ఉదయం కుంకుమపూజలు, ప్రత్యేకపూజలు, అలాగే ఆదివారం ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించబడునని మధ్యాహ్నం అమ్మవారి ఆలయం ఆవరణలో అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేయబడునని ఆయన అన్నారు. భక్తులందరు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ఆమె కృపా కటాక్షములు, ఆశీస్సులు పొందగలరని ఎల్లయ్య కోరారు.

15-3pg10fOS.qxd:15-3pg10fOS.qxd 1/1/02 8:51 AM Page 1



# ఐపిఎల్ బరిలో ఆరెంజ్ ఆర్మీ




## కమిన్స్ కెప్టెన్సీలో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు తలరాత మారేనా?

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** మరో తొమ్మిది రోజుల్లో ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 ప్రారంభం కానుంది. ఇప్పటికే జట్లన్నీ తమ ఫ్రాంచైజీకి చెందిన కాంపౌండ్లకు చేరుకుని ప్రాక్టీస్ సెషన్లను ప్రారంభింప చేశాయి. అయితే ఈ ఐపీఎల్ బరిలో దిగే జట్లతో సన్ రైజర్స్ హైదరాబాద్ కూడా కోటి. పేరుకు తెలుగు జట్టే అయినా అంతా విదేశీ ఆటగాళ్లే ఎక్కువగా ఉంటారు. ఇప్పటి వరకూ కేవలం ఒక్కసారి మాత్రమే ఈ జట్టు ట్రోఫీని ముద్దాడింది. ఈ జట్టు తలరాత మారాలని ఎన్నో ఏళ్లుగా అభిమానులు ఆశిస్తున్నా ఊసూరుమనిపిస్తూనే ఉంది. అయితే తాజాగా సీజన్ కోసం కీలక మార్పులతో ఆరెంజ్ ఆర్మీ బరిలోకి దిగబోతోంది. కొత్త కెప్టెన్ ఆస్ట్రేలియా స్టార్ ప్లేయర్ ప్యాట్ కమిన్స్ సారథ్యంలో టైటిలే లక్ష్యంగా బరిలోకి దిగనుంది. గత కొన్ని సీజన్లుగా అభిమానులను తీవ్రంగా నిరాశపరుస్తున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఐపీఎల్ 2023లోనూ పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థాయిలో నిలిచిపోయింది. అంతకు ఉందు రెండు సీజన్లలో ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ పరిస్థితుల్లో మినీ వేలంలో ఆసిస్ స్టార్ ప్లేయర్ పాట్ కమిన్స్‌ను 20.50 కోట్ల రూపాయలు పెట్టి మరీ కొనుగోలు చేసి ఐపీఎల్ వేలం చరిత్రలోనే ఇది రెండో అత్యధిక కొనుగోలుగా నిలిచింది. దీంతో జట్టు సారథ్య బాధ్యతలను అతడికే అప్పగించింది. వన్డే వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియాను విజేతగా నిలిపిన కమిన్స్ సన్‌రైజర్స్ తల రాతా కూడా మార్చుతాడని అంతా ఆశిస్తున్నారు. గతంలో డేవిడ్ వార్నర్ సారథ్యంలో 2016లో ఆరెంజ్ ఆర్మీ విజేతగా నిలిచింది. ఆ తర్వాత నుండి కెప్టెన్లు, జెర్సీలు మారాయే తప్ప జట్టుకు టైటిల్ మాత్రం రాలేదు. అయితే ప్రపంచ కప్‌లో తమ జట్టును విజేతగా నిలబెట్టిన కమిన్స్ ఆటతీరు టీ20ల్లో ఆశాజనకంగా లేదు. మరోవైపు ఈ కొత్త సీజన్ కోసం ఆరెంజ్ తమ జట్టు కూర్పును కూడా మార్చనుంది. ఓపెనర్‌గా ఆసిస్ స్టార్ ప్లేయర్ ట్రావిస్ హెడ్ బరిలోకి దిగొచ్చు. అతడికి జోడీగా అభిషేక్ శర్మను పంపే చాన్స్ ఉంది. దేశవాళీ క్రికెట్‌లో అభిషేక్ శర్మ అద్భుతంగా రాణిస్తున్నాడు. కాబట్టి ఓపెనర్‌గా అతడి వైపే మొగ్గు చూపొచ్చని భావిస్తున్నారు. ఇక నెంబర్ 3వ స్థానం కోసం మయాంక్ అగర్వాల్, రాహుల్ త్రిపాఠీ మధ్య గట్టి పోటీ ఉంది. కానీ టీమ్ మేనేజ్మెంట్ మాత్రం త్రిపాఠీకి ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే దక్షిణాఫ్రికా హార్డ్ హిట్టర్ హెన్రిచ్ క్లాసెన్ నాలుగో స్థానంలో దిగే ఛాన్స్ ఉంది. ఐదో స్థానం కోసం షహబాజ్ అహ్మద్, వాషింగ్టన్ సుందర్, అబ్దుల్ సమద్ మధ్య పోటీ నెలకొంది. వీరిలో ఎవరిని సెలెక్ట్ చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. తర్వాత స్థానంలో పాట్ కమిన్స్ బ్యాటింగ్‌కు దిగొచ్చు. తదుపరి మార్కో జాన్సన్ లేదా శ్రీలంక ఆల్ రౌండర్ వనిందు హాసరంగాలో ఒకరిని తీసుకునే వీలున్నట్లు తెలుస్తోంది.

## ఉమెన్ ప్రీమియర్‌లో లాస్ట్ బెర్త్ కోసం ముంబాయి, ఆర్సీబీ ఫైట్







### నేటి మ్యాచ్‌లో తేలనున్న ఫైనల్‌కు చేరే జట్టు!

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** మహిళా ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ముగింపు దశకు చేరుకుంది. మార్చి 15న జరిగే మ్యాచ్‌లో నెగ్గిన జట్టు ఫైనల్‌లో ఢిల్లీతో తలపడనుండగా, ఓడిన టీమ్ టోర్నీ నుండి నిష్క్రమిస్తుంది. నెగ్గిన జట్టు మార్చి 17న ఢిల్లీతో ఫైనల్‌లో తలపడాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 23న ప్రారంభమైన టోర్నీలో లీగ్ మ్యాచ్‌లు ముగిశాయి. ఆఖరు లీగ్ మ్యాచ్‌లో గుజరాత్‌పై ఢిల్లీ 7 వికెట్ల ఘన విజయం సాధించింది. దీంతో ఐదు జట్లతో ఆరంభమైన టోర్నీలో మూడు జట్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించగా, రెండు టీమ్‌లు ఇంటిబాట పట్టాయి. ఈ టోర్నమెంట్‌లో 8 మ్యాచ్‌ల్లో అత్యధికంగా 6 విజయాలు సాధించిన ఢిల్లీ క్యాపిటల్స్ నేరుగా ఫైనల్‌కు దూసుకెళ్లింది. కాగా ఢిల్లీ వరుసగా రెండో సీజన్‌లోనూ ఫైనల్‌కు చేరడం విశేషం. ఇక పాయింట్ల టేబుల్‌లో వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచిన ముంబాయి ఇండియన్స్ (5 విజయాలు), రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు (4 విజయాలు) ఎలిమినేటర్ మ్యాచ్‌లో అమీతుమీ తేల్చుకోనున్నాయి. అయితే రెండోసారి టైటిల్ నెగ్గి గిఫెండింగ్ ఛాంపియన్ హోదాను నిలబెట్టుకోవాలని ముంబాయి ఆశిస్తుండగా, ఎలాగైనా తొలిసారి కప్పును చేజిక్కించుకోవాలని ఢిల్లీ, బెంగుళూరు జట్లు పట్టుదలతో ఉన్నాయి. కాగా, ఇప్పటికే ఫైనల్ చేరిన ఢిల్లీ జట్టు టైటిల్‌కు ఒక్క అడుగు దూరంలో ఉండగా, ముంబాయి, బెంగుళూరు రెండు మ్యాచ్‌ల్లో తప్పక నెగ్గాల్సి ఉంది. కాగా ఈ టోర్నమెంట్‌లో పేవల ప్రదర్శన కనపర్చిన యూపీ వారియర్స్ (3 విజయాలు), గుజరాత్ జెయింట్స్ (2 విజయాలు) లీగ్ దశలోనే ఇంటిబాట పట్టాయి. ఇక ప్రస్తుత ఎడిషన్‌లో అత్యధిక పరుగుల జాబితాలో ఢిల్లీ కెప్టెన్ మెగ్ లానింగ్ టాప్‌లో ఉంది. లీగ్‌లో 8 మ్యాచ్‌లు ఆడిన లానింగ్ 308 పరుగులు చేసింది. ఈ జాబితాలో వరుసగా ఆల్ రౌండర్ దీప్తి శర్మ 295 పరుగులు, బెత్ మూనీ 285 పరుగులు, షఫాలీ వర్మ 265 పరుగులు, స్మృతి మంధాన 259 పరుగులతో టాప్ 5లో ఉన్నారు. మరోపక్క బౌలింగ్‌లో మారిజాన్ కాప్ 11 వికెట్లతో అగ్రస్థానంలో ఉంది.

# విదేశీ బోర్డులతో టైఅప్ కాకుండా నియంత్రణ




## 18న బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్ భేటీ

**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** విదేశీ బోర్డులతో నేరుగా టైఅప్ కాకుండా రాష్ట్రాల క్రికెట్ సంఘాలను నిరోధించే దిశగా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు బిసిసిఐ సిద్ధమవుతోంది. శిక్షణా శిబిరాలు, పోటీలు నిర్వహించేందుకు విదేశీ బోర్డులను నేరుగా కాంటాక్ట్ అవ్వవద్దని స్పష్టం చేస్తోంది. వాటికి సంబంధించిన అన్ని ప్రతిపాదనలూ తమ ద్వారానే జరగాలని బిసిసిఐ భావిస్తోంది. ఈ నెల 18వ తేదీన బిసిసిఐ అపెక్స్ కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఇందులో విదేశీ బోర్డుల వ్యవహారంపై కీలక నిర్ణయం తీసుకోనుంది. ఢిల్లీ, పుదుచ్చేరితో సహా వివిధ రాష్ట్రాల క్రికెట్ సంఘాలు విదేశీ బోర్డులు, అసోసియేటెడ్ దేశాలతో చర్చలు జరిపింది. ఢిల్లీ అండ్ డిస్ట్రిక్స్ క్రికెట్ అసోసియేషన్ నేపాల్ బోర్డుతో ఇప్పటికే ప్రతిపాదనలు కూడా స్వీకరించింది. ఇక క్రికెట్ సంబంధిత కార్యకలాపాల కోసం రాష్ట్ర యూనిట్లు తప్పనిసరిగా విదేశీ బోర్డులను భాగస్వామ్యం చేసుకోవచ్చుని, అయితే ఈ వ్యవహారాలన్నీ మాతృ సంస్థ అయిన భారతన క్రికెట్ కంట్రోల్ బోర్డు ద్వారానే వాటి ప్రతిపాదనలు వెళ్లాలని స్పష్టం చేస్తోంది. కాగా వచ్చే టీ 20 ప్రపంచకప్ ముందు ఎక్స్‌పోజర్ ట్రిప్ కోసం నేపాల్ భాతర్‌కు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నేపాల్ క్రికెట్ అసోసియేషన్ అధికారులు గత నెలలో బిసిసిఐ కార్యదర్శి జైషాతో సమావేశం అయ్యారు. అలాగే బిసిసిఐ కూడా గతంలో అసోసియేట్ నేషన్స్‌కు సహాయం చేసింది. కరోనా సమయంలో అఫ్గానిస్తాన్, డెహ్రాడూన్, గ్రేటర్ నోయిడాలో శిక్షణ సదుపాయలను వాడుకున్నాయి.

## రంజీల్లో ముంబైదే టైటిల్

### నెరవేరిన ఎనిమిదేళ్ల కల




**హైదరాబాద్, మార్చి 14, ప్రభాతవార్త:** రంజీల్లో తిరుగులేని ముంబై మరోసారి చాంపియన్‌గా అవతరించింది. ఐదు రోజుల పాటు ఉత్కంఠ రేపిన రంజీ ఫైనల్లో ముంబై రఫ్ఫాడించింది. హోరాహోరీగా జరిగిన ఫైనల్లో 169 పరుగుల తేడాతో విదర్భను మట్టి కరిపించి 8 ఏండ్ల తర్వాత టైటిల్‌ను కైవసం చేసుకుంది. అక్షయ్ వద్కార్ 102 పరుగులతో సెంచరీ చేసి పోరాడినా తనుష్ కొటియాన్ దెబ్బతో విదర్భను కుప్పకూల్చాడు. దాంతో ముంబై ఖాతాలో 42వ రంజీ టైటిల్ వచ్చి చేరింది. సొంత ప్రేక్షకుల సమక్షంలో ముంబై సారథి అజింక్యా రహానే టైటిల్ అందుకున్నాడు. సెంచరీ హీరో ముషీర్ ఖాన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకోగా, తనుష్ కొటియాన్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు గెలుపొందాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఓపెనర్ పృథ్వీ షా 44 పరుగులు, శార్దూల్ ఠాకూర్ 75 పరుగుల హాఫ్ సెంచరీతో 224 రన్స్ కొట్టిన ముంబైని బౌలర్లు ఆదుకున్నారు. విదర్భను 105 పరుగులకే ఆలౌట్ చేసి అధిక్యం అందించారు. ఆ తర్వాత ముషీర్ ఖ్రాన్ 136 పరుగులు, శ్రేయస్ అయ్యర్ 95 పరుగులు, రహానే 73 పరుగుల అద్భుత పోరాటంతో విదర్భకు భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం విదర్భ బ్యాటర్లు కూడా మేమేమీ తక్కువ కాదన్నట్లు దంచి కొట్టారు. ఓపెనర్లు అథర్వ తైడే 32 పరుగులు, ధ్రువ్ శోరే 28 పరుగులతో శుభారంభం ఇచ్చారు. నాలుగో రోజు అసమాన పోరాటంతో 5 వికెట్ల నష్టానికి రన్స్ చేసింది. ముంబైకి చెమటలు పట్టించిన బరోడా బ్యాటర్లు ఐదో రోజు నిలబడలేకపోయారు. అక్షయ్ వద్కర్ 102 పరులతో సెంచరీ చేయగా, హర్ష్ దుబే 65 పరుగులతో చెరేగినా, తర్వాత వచ్చిన వాళ్లు విఫలమయ్యారు. తనుష్ కొతియన్ దెబ్బకు విదర్భ 368 పరుగులకే కుప్పకూలింది. దాంతో 169 పరుగుల తేడాతో గెలపొందిన ముంబై ఎనిమిదేళ్ల తర్వాత చాంపియన్‌గా అవతరించింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

## 7 నిమిషాల్లో ఉద్యోగాలు ఫట్!

**వాషింగ్టన్, మార్చి 14:** టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోతలు కొనసాగుతూనే ఉన్నాయి. గతేడాది ఆర్థిక మాంద్యం భయాలతో వేలాది మందిని తొలగించిన సంస్థలు, ఇప్పుడు కృత్రిమ మేధని అందిపుచ్చుకునేందుకు మళ్లీలేఆఫ్‌లు మొదలు పెట్టాయి. తాజాగా టెక్ దిగ్గజం ఐబిఎం తమ సంస్థలో కొంత మందికి ఉద్వాసన పలికింది. ప్రకటన రావడంతో ఉద్యోగులు షాక్‌కు గురయ్యారు. ఐబిఎం చీఫ్ కమ్యూనికేషన్ ఆఫీసర్ జనాథన్ అదాషేక్ ఇటీవల సమావేశం నిర్వహించి, మార్కెటింగ్, కమ్యూనికేషన్ విభాగాల్లో లేఆఫ్‌లు చేస్తున్నామని ప్రకటించినట్లు కంపెనీకి చెందిన విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఎంతమందిని తొలగించారన్న దానిపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. దీనిపై ఐబిఎం ఇంకా అధికారిక ప్రకటన ఇవ్వలేదు. కాగా రానున్న యేళ్లలో చాలా ఉద్యోగాల స్థానంలో కృత్రిమ మేధను భర్తీ చేయాలని నిర్ణయించుకున్నట్లు గతేడాది కంపెనీ సిఇఒ అరవింద్ కృష్ణ వెల్లడించిన విషయం విదితమే. ఇందుకోసం కొత్త నియామకాలను నిలిపివేయనున్నట్లు తెలిపారు. 'రానున్న ఐదేళ్లలో కంపెనీలో దాదాపు 30 శాతం ఉద్యోగుల స్థానంలో ఏఐని తీసుకురానున్నాం. ఇందుకోసం మానవ వనరుల వంటి విభాగాల్లో నియామకాలను తగ్గించడం లేదా నిలిపివేయడం చేస్తాం' అని ఆయన ప్రకటించారు. ఐబిఎం ఇప్పటికే గతేడాది పలు విభాగాల్లో వేలాది మందిని తొలగించింది. ఐబిఎం సహా పలు ప్రముఖ కంపెనీల్లో ఈ యేడాది కూడా లేఆఫ్‌లు కొనసాగుతున్నాయి. 2024లో ఇప్పటివరకు 200లకుపైగా సంస్థలు దాదాపు 50వేల ఉద్యోగాల కోతలు ప్రకటించినట్లు లేఆఫ్స్‌డాట్‌పై వెబ్‌సైట్ ద్వారా తెలుస్తోంది.




మార్కెటింగ్, కమ్యూనికేషన్స్ డిపిజన్లలో లేఆఫ్‌లు ప్రకటించింది. అయితే కేవలం ఏడు నిమిషాల సమావేశంలో ఈ తొలగింపులపై

**ముంబై, మార్చి 14:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు గురువారం లాభాల్లో ముగి సాయి. వరుస నష్టాలు ఎదుర్కొం టున్న స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ సూచీలు కూడా రాణించాయి. అదానీ గ్రూప్ స్టాక్స్ కూడా గురువారం లాభపడ్డాయి. అదానీ ఎనర్జీ 10 శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ 10శాతం, అదానీ టోటల్ గ్యాస్ 11 శాతం చొప్పున లాభపడ్డాయి. ఉదయం సెన్సెక్స్ 72,570.10 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై చివరికి 335.39 పాయింట్ల లాభంతో 73,097.28 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 148.95 పాయింట్లు పెరిగి 22,146.65 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 192 పాయింట్లు నష్టపోయింది. ఈ సమయంలో నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి 930 పాయింట్లు పెరిగింది. ఇదే క్రమంలో స్మాల్‌క్యాప్ సూచి 493 పాయింట్ల వృద్ధిని నమోదు చేసింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.82గా ఉంది. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, ఇన్ఫోసిస్, భారతీఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు ముఖ్యంగా లాభపడ్డాయి. యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంత ర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ 84.63 డాలర్ల వద్ద నిలవగా, బంగారం ఔన్స్ ధర 2,174 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. గోపాల్ స్నాక్స్ గురువారం 13శాతం డిస్కౌంట్‌తో ఎక్చేంజీల్లో లిస్టయ్యింది. ఇష్యూ ధర రూ.401 కాగా, రూ.351 వద్ద ఎన్ఎస్ఇలో, రూ.350 వద్ద బిఎస్ఇ లో లిస్టయ్యింది. తర్వాత కాస్త పుంజు కుని 365 రూపాయల వద్ద ముగిసిం ది. రూ.652 కోట్లు సమీకరించేందుకు ఐపిఒకు రాగా, 9.02 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది.




## జిడిపి అంచనాలు పెంచిన ఫిచ్ రేటింగ్స్..




**న్యూఢిల్లీ, మార్చి 14:** దేశ జిడిపి వృద్ధిరేటు అంచనాలను ప్రముఖ రేటింగ్ సంస్థ ఫిచ్ రేటింగ్స్ పెంచింది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం కాబోయే వచ్చే ఆర్థిక సంవత్సరంలో 7 శాతం వృద్ధి నమోదు కావొచ్చని అంచనా వేసింది. దేశీయంగా పెరిగిన డిమాండ్, వ్యాపారం స్థిరంగా కొనసాగుతుండడం వంటివి అందుకు కారణంగా పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 7.8శాతం వృద్ధి నమోదు కావొచ్చని పేర్కొంది. ప్రభుత్వ అంచనా 7.6శాతం కంటే ఇది అధికం. గడచిన మూడు త్రైమాసికాలుగా దేశీయంగా 8శాతం కంటే అధికంగా వృద్ధి నమోదవుతున్న వేళ, చివరి త్రైమాసికంలోనూ అదే ఒరవడి కొనసాగొచ్చని ఫిట్చ్ పేర్కొంది. మొత్తం ఆర్థిక సంవత్సరానికి 7.8 శాతంగా నమోదు కావొచ్చని తెలిపింది. దేశీయ డిమాండ్, పెట్టుబడులు కొనసాగుతుండడం వంటివి వృద్ధికి ఊతం ఇవ్వనున్నాయని పేర్కొంది. ఈ యేడాది చివరి నాటికి ద్రవ్యోల్బణం 4శాతానికి దిగి వస్తుందని అంచనా వేసింది. ఈ యేడాది రెండో అర్ధభాగంలో ఆర్‌బిఐ 50 బేసిస్ పాయింట్ల మేర కీలక రేట్లను తగ్గించొచ్చని అంచనా కట్టింది. 2024లో ప్రపంచ జిడిపి 2.4శాతం మేర వృద్ధి చెందొచ్చని పేర్కొంది.

## శ్రీ కర్ణి ఫ్యాబ్‌కామ్ ఐపిఒ ఓకే

**ముంబై, మార్చి 14:** శ్రీ కర్ణి ఫ్యాబ్‌కామ్ ఐపిఒ స్టాక్ మార్కెట్లో అద్భుతమైన లిస్టింగ్‌ను నమోదు చేసింది. కంపెనీ 14.53 శాతం ప్రీమియం రేటుకు జాబితా చేయబడి ఇన్వెస్టర్లను సంతోషంలోకి నెట్టేసింది. ఎన్ఎస్ఇల ఎస్ఎంఇ కేటగిరీలో ఒక్కో షేరు ధర రూ.260 వద్ద జాబితా చేయబడింది. దీంతో సంస్థ షేరు 5శాతం పెరిగింది. మొత్తానికి కంపెనీ ఐపిఒపై బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లు తొలిరోజు 20శాతానికిపైగా లాభాన్ని అందుకున్నారు. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఐపిఒ మార్చి 6 నుంచి మార్చి 13 వరకు తెరిచి ఉంది. వాస్తవానికి కంపెనీ ఐపిఒ ప్రైస్‌బ్యాండ్ ధరను రూ.220-రూ.227గా నిర్ణయించిన విషయం విదితమే. ఇదే క్రమంలో లాట్ పరిమాణాన్ని 600 షేర్లుగా నిర్ణయించింది. ఎవరైనా ఇన్వెస్టర్ కనీస పెట్టుబడిగా రూ.1,36,200 ఇన్వెస్ట్ చేశారు. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.42.49 కోట్లను సమీకరించింది. ఇందుకోసం 18.72 లక్షల కోట్ల ఈక్విటీ షేర్లను జారీచేసింది.




## స్వల్పంగా తగ్గిన టోకు ద్రవ్యోల్బణం

**ముంబై, మార్చి 14:** వాణిజ్య,పరిశ్రమల మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన డేటా ప్రకారం, భారత టోకుధరలసూచి ఆధారిత ద్రవ్యోల్బణంజనవరిలో 0.27 శాతం నుంచి ఫిబ్రవరిలో 0.2 శాతానికి స్వల్పంగా తగ్గింది. ఇంధనం, విద్యుత్, ఉత్పాదక ఉత్పత్తుల వంటి నిత్యావసర వస్తువుల ధరలు తగ్గడం అందుకు దోహదపడ్డాయి. ఇది ఆర్థికవేత్తల అంచనాలకు అనుగుణంగానే నమోదైంది. బియ్యం, పప్పులు, కూరగాయలు, ఉల్లి, బంగాళాదుంపల ధరలు పెరగడం ద్వారా ఆహార ద్రవ్యోల్బణం జనవరిలో 6.85శాతం నుంచి ఫిబ్రవరిలో 6.95శాతానికి స్వల్పంగా పెరిగింది. ఇంతకుముందు డిసెంబర్ నెలలో ఇది గరిష్ట స్థాయి 9.38 శాతంగా నమోదైంది. కూరగాయల ద్రవ్యోల్బణం జనవరిలో 19.71 నుంచి 19.78 శాతానికి, పప్పుధాన్యాల ద్రవ్యోల్బణం 16.06శాతం నుంచి 18.48శాతానికి పెరిగింది. అదే ఫిబ్రవరిలో ఆహారేతర వస్తువుల ధరలు మాత్రం 6.92 శాతం తగ్గాయి. ఇంధనం-విద్యుత్ ధరలు 1.59శాతం, తయారీ ఉత్పత్తుల ధరలు 1.27శాతం తగ్గాయి. వినియోగదారుల ధరలసూచి ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం ఫిబ్రవరిలో ఒక బేసిస్‌పాయింట్లు తగ్గి 5.09శాతానికి చేరింది. ఇది జనవరినెలలో 5.1శాతంగాఉంది. ఇది ఆర్‌బిఐ లక్ష్యమైన 4శాతం కంటే ఎక్కువగానే ఉంది.

## బ్యాంక్ ఆఫ్ ఇండియాపై ఆర్‌బిఐ కొరడా

**ముంబై, మార్చి 14:** కొన్ని రెగ్యులేటరీ నిబంధనలను పాటించనందుకు బ్యాంక్ ఆఫ్ ఇండియాపై 1.4 కోట్ల రూపాయల జరిమానా విధించినట్లు భారతీయ రిజర్వ్ బ్యాంకు వెల్లడించింది. ఆర్‌బిఐ చర్యలు బ్యాంకు ఆఫ్ ఇండియా షేర్లలో అల్లకల్లోలం కొనసాగింది. ఇంట్రాడేలో బ్యాంకు స్టాక్ ధర 8.52శాతం పతనమైన తర్వాత రూ.128.25కి పడిపోయాయి. ఇన్వెస్టర్లు ప్రస్తుతం ఆర్‌బిఐ చర్యల కారణంగా కంపెనీ పనితీరుపై ఓ కన్నేసి ఉంచుతున్నారు. ఇదే క్రమంలో రిజర్వ్ బ్యాంకు మరో ప్రైవేట్ బ్యాంకింగ్ సంస్థపై కూడా చర్యలు తీసుకుంది. బంధన్ బ్యాంకు తన సూచనలు పాటించనందుకుఆర్‌బిఐ రూ.29.55 లక్షలు జరిమానాగా విధించింది. 'డిపాజిట్‌లపై వడ్డీ రేటు', 'బ్యాంకుల్లో కస్టమర్ సర్వీస్', రుణాలపై వడ్డీ రేటు, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీల నియమాలు, 2006 నిబంధనల ఉల్లంఘనకు సంబంధించిన ఆర్‌బిఐ ఆదేశాలను పాటించనందుకు బ్యాంకు ఆఫ్ ఇండియాపై పెనాల్టీ విధించబడింది. ఇదే క్రమంలో ఎన్‌బిఎఫ్‌సిపై ఇండోస్టార్ కేపిటల్ ఫైనాన్స్ లిమిటెడ్‌పై కూడా చర్యలు తీసుకుంది. రిజర్వ్ బ్యాంకు ఆదేశాలప్రకారం 2016లో మోసాలను పర్యవేక్షించడం, కెవైసి ఆదేశాల్లోని కొన్ని నిబంధనలను పాటించనందుకు రూ.13.60 లక్షల పెనాల్టీ విధించినట్లు రిజర్వ్ బ్యాంకు ప్రకటించింది. పైన పేర్కొన్న అన్ని సందర్భాల్లోనూ రెగ్యులేటరీ సమ్మతిలో లోపాల కోసం జరిమానాలు విధించబడ్డాయి.




# వాణిజ్యం

## రిలయన్స్ చేతికి పారామౌంట్ వాటా

**న్యూఢిల్లీ, మార్చి 14:** భారత టివి వ్యాపారంలో తమకున్న వాటాలు రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు విక్రయించనున్నట్లు అమెరికాకు చెందిన పారామౌంట్ గ్లోబల్ గురువారం ప్రకటించింది. ఈ మేరకు ఇరు సంస్థల మధ్య 'నిశ్చయాత్మక ఒప్పందం' కుదిరినట్లు వెల్లడించింది. దీనికి నియంత్రణా సంస్థల అనుమతులు లభించాల్సి ఉన్నట్లు తెలిపింది. అలాగే కొన్ని షరతులు కూడా విధించుకున్నట్లు వాటికి ఇరు సంస్థలు కట్టుబడితేనే ప్రక్రియ పూర్తవుతుందని స్పష్టం చేసింది. వయాకామ్ 18 మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌లో పారామౌంట్ గ్లోబల్‌కున్న 13.1 శాతం వాటాను రూ.4,286 కోట్లతో కొనుగోలు చేసేందుకు ఒప్పందం ఖరారు చేసుకున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్ ఎక్చేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. మరోవైపు రిలయన్స్, వయాకామ్ 18, స్టార్ డిస్నీ మధ్య ఏర్పాటు చేయదలచిన జాయింట్ వెంచర్ పూర్తయిన తర్వాతే తాజా కొనుగోలు ఒప్పందం అమల్లోకివస్తుందని యుఎస్ ఎక్చేంజీలకు పారామౌంట్ తెలియచేసింది. కొనుగోలు ప్రక్రియ ముగిసిన తర్వాత కూడా పారామౌంట్ తమ కంటెంట్‌ను వయాకామ్18కు అందిస్తుందని వెల్లడించింది. ఈ కొనుగోలు ప్రక్రియ పూర్తయితే వయాకామ్‌లో రిలయన్స్ వాటా 70.49 శాతానికి పెరుగుతుంది. రిలయన్స్ షేరు గురువారం 0.50శాతానికి పైగా పెరిగి రూ.2,881వద్ద ట్రేడవుతోంది. ఇప్పటికే భారత్‌లో తమ మీడియా వ్యాపార కార్యకలాపాలను విలీనం చేయనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్, అమెరికాకు చెందిన వాల్ట్ డిస్నీ కంపెనీలు ప్రకటించిన విషయం విదితమే. పలు భాషల్లో 120 టివి ఛానళ్లు, రెండు ప్రముఖ ఒటిటి ప్లాట్‌ఫామ్‌లు, దేశవ్యాప్తంగా 75 కోట్ల మంది వీక్షకుల సంఖ్యతో భారత మీడియా, వినోద రంగంలో అతిపెద్ద సంస్థగా ఇది నిలుస్తుంది. 'ఒప్పందంలో భాగంగా స్టార్ ఇండియాలో వయాకామ్ 18 మీడియా వ్యాపారం విలీనం అవుతుందని ఇరు సంస్థలు తెలిపాయి. విలీనానంతరం సంస్థ విలువ రూ.70,352 కోట్లుగా ఉండొచ్చని అంచనావేసింది. అలాగే సోనీ, నెట్‌ఫ్లిక్స్ లాంటి సంస్థలతో పోటీపడేందుకు విలీనానంతర సంస్థలో రూ.11,500కోట్లు పెట్టుబడిగా పెట్టేందుకు రిలయన్స్ అంగీకరించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No.1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.